● దసరా ఏర్పాట్లు షురూ

దుర్గమ్మ ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న స్టీల్ బారికేడ్లు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
20
అమరావతి కృష్ణా
మంగళవారం 29 ఆగస్టు 2017



విజయోత్సాహంతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు కేక్ తినిపిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన మంత్రులు, ఎమ్మెల్సీలు

పెనుగంచిప్రోలులో టీడీపీ విజయోత్సవం

బెట్టింగ్ మోత

నంద్యాలలో గెలుపోటములపై జిల్లాలో కోట్లలో బెట్టింగ్

- సర్వేలకు ముందు గెలుపుపై ధీమాతో 1కి మూడు రెట్లు ఆఫర్ చేసి భారీగా నష్టపోయిన వైసీపీ
- ఫలితాలతో ఫుల్ జోష్‌లో టీడీపీ

నంద్యాల విజయోత్సాహం జిల్లానూ తాకింది. అక్కడ బెట్టింగుల మోత ఇక్కడ మోగింది. అధికార పార్టీ క్యాడర్ జేబులనూ నింపింది. పార్టీ ఓటమికి బెట్టింగ్ నష్టం తోడై వైసీపీ క్యాడర్ కుంగిపోయింది. ఎన్నిక సమయంలో అక్కడ గెలుపోటములపై జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల్లో బెట్టింగ్‌లు జరగ్గా.. టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోయాయి. గుడివాడలో వైసీపీ శ్రేణులు భారీ బెట్టింగ్‌ల పర్వానికి తెరతీశాయి. మొవ్వ, పామర్రు, గుడివాడల్లో ఒక్క రోజులోనే కోటి రూపాయల మేర బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది.

8 లో

ముచ్చటగా మూడోసారి..

- భూసేకరణ గడువు మరో ఏడాది పొడిగింపు
- 14,427 ఎకరాలకు నోటిఫికేషన్ జారీ
- అమలవుతున్న భూసమీకరణ ప్రక్రియ

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : పోర్టు, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అవసరమైన భూములకు సంబంధించిన భూ సేకరణ గడువును మరో ఏడాది పాటు పొడిగించారు. ఇందుకు సంబంధించి ముచ్చటగా మూడోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. 14427 ఎకరాలకు కలెక్టర్ లక్ష్మీకాంతం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. పోర్టు, పరిశ్రమల కోసం తొలుత 2015 ఆగస్టు 29న భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో భూ సమీకరణ ద్వారా సంబంధిత భూములు సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. అయితే భూ సేకరణ గడువు మంగళవారంతో (మిగతా 12వ పేజీలో)

రహస్య బెల్ట్

- ఫోన్లలో ఆర్డర్లు - ఇళ్లకు వెళ్తున్న సీసాలు
- అసలు ధరపై రూ.20, 30 వసూలు
- ప్రభుత్వ సర్వేలో భిన్నాభిప్రాయాలు
- మద్యం అమ్మకాలపై 41 శాతం మంది అసంతృప్తి
- సమయం కుదించడంపై 88 శాతం మంది హ్యాపీ

9 లో

తగ్గిన పాడి

- సబ్సిడీ రద్దుతో రైతుల ఆందోళన
- పరిమితంగా రుణాలు
- వ్యయానికి భయపడి పాడిపరిశ్రమకు దూరమవుతున్నరైతులు

19 లో

సన్న, చిన్నకారు రైతులు పాడిపరిశ్రమ చేపట్టేందుకు ప్రభుత్వ సహకారం కొరవడింది. ఈ ఏడాది పాడి పశువులకు రుణాలు ఇచ్చే క్రమంలో సబ్సిడీలు పూర్తిగా రద్దు చేయడం వలన మధ్య తరగతి రైతులు పాడి పశువులు పొందే అవకాశం కోల్పోయారు. రుణాలపై పొందే పాడి పశువులను హర్యానా నుంచి కొనుగోలు చేయాల్సి ఉండగా, రూ. 50 వేల నుంచి రూ. లక్ష వ్యయంతో పాడి పశువులను కొనలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో గ్రామాల్లో పాడి గణనీయంగా తగ్గిపోతోంది.

భాషే... మన ఉనికి

● నేడు తెలుగు భాషా దినోత్సవం

● మాతృభాషలోనే మన మూలాలు
● అది మరచిన నాడు మన సంస్కృతికీ దూరమవుతాం

'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా'.. నాకు తెలుగు రాదని నిస్సిగ్గుగా చెప్పుకునే ఆంధ్రులకు ప్రముఖ కవి కాళోజీ వేసిన చురక ఇది. మాతృభాషలో ఆలోచించలేనివారు, మాతృభాషలో మాట్లాడలేని వారు, మాతృభాషలో చదవలేనివారు, రాయలేని వారు పరాయి భాషలో తమ సృజనాత్మకతను ఎలా చాటగలరన్నది భాషా శాస్త్రవేత్తలు వేస్తున్న ప్రశ్న. మాతృభాషలో పట్టు సాధించిన నాడే అన్య భాషలపై పట్టు సాధించగలం. పొరుగున ఉన్న రాష్ట్రాలు తమ భాషకు తొలి ప్రాధాన్యమిస్తుంటే, మనం మాత్రం అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన మన భాషను వదిలి, పరాయి భాష వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్నాం. భాషకు దూరమయిన తరువాత సహజంగానే మన సంస్కృతికీ దూరమవుతాం. మనదైన భాషను మరచిపోయాక మన ఉనికే ప్రశ్నార్థకమవుతుంది.. ఈ కఠోర వాస్తవాన్ని ఇప్పటికీ గుర్తించకుంటే తరువాత మనం వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ ప్రయోజనం ఉండదని భాషాభిమానులు, భాషావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఏ దేశమేగినా ఉన్న ఊరిని, కన్నవారిని, అమ్మ భాషను మరువని వారు మాత్రమే తమ ప్రాంత ఘనతను ప్రపంచానికి చాటగలుగుతారు. లేని నాడు ఉనికినే కోల్పోతారని హెచ్చరిస్తున్నారు. పండితులకే పరిమితమైన గ్రాంథిక భాష నుంచి 'వ్యావహారికం' వైపు తెలుగువారిని నడిపించిన గిడుగు పుట్టిన నేల ఇది. ఆయన పుట్టిన ఆగస్టు 29వ తేదీని ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం...

విజయవాడ కల్చరల్ : తెలుగు భాష తియ్యదనం... తెలుగు జాతి గొప్పతనం... తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం... తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా... తెలుగు మరచిపోతే వాళ్లని నీవు మరిచినట్టురా... అన్నాడో సినీకవి. ఆంగ్లంపై పెరుగుతున్న వ్యామోహం మనల్ని అమ్మ భాషకు దూరం చేస్తోంది. తెలుగు భాషను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలే పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని 'నిర్బంధం' చేస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలలు ఆంగ్లాన్ని బోధించడమే పనిగా పెట్టుకున్నాయి. చాలా మంది ఆంగ్లంలో మాట్లాడటం ఫ్యాషన్‌గా, తెలుగులో మాట్లాడటం నామోషీగా భావిస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తెలుగులో మాట్లాడినందుకు జరిమానాలు విధించటం, శిక్షించడం కూడా చూస్తూనే ఉన్నాం. చాలా విద్యాసంస్థలు కేవలం తెలుగును ఒక భాషగా మాత్రమే బోధిస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో తెలుగు భాష ప్రమాదంలో పడిందా... అని ప్రశ్న వేసుకుంటే నిజమనే అనిపిస్తుంది. చదువు విజ్ఞానం కోసం కాదు.. సంపాదనకే అనే భావన నేడు తల్లిదండ్రుల్లో ఉంది. అందుకే తెలుగు మాధ్యమంలో చదివితే ఉన్నత ఉద్యోగాలకు దూరమవుతారనే అపోహతో తెలుగు భాషకు పిల్లల్ని పూర్తిగా దూరం పెట్టేస్తున్నారు. వాస్తవానికి మాతృభాషలో చదవడం, రాయడం వచ్చిన వారు మాత్రమే పరాయి భాషలను తేలిగ్గా నేర్చుకోగలరనేది వాస్తవం.

తెలుగు అడుగు.. గిడుగు...

తెలుగు భాషకు అసలు సిసలైన చిరునామా ఆయన. 'వచనాన్ని' వందలమందికి అందించిన ఆద్యుడు. ఆయనే గిడుగు వెంకట రామమూర్తి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. పండితుల భాషగా ఉన్న గ్రాంథిక భాషను కాదని, వ్యావహారిక భాషనే రాజ్య భాషగా చేసేందుకు ఉద్యమించి, విజయం సాధించిన భాషవేత్త. అందుకే గిడుగును అచ్చ తెలుగు పిచ్చర పిడుగు అని తెలుగు ప్రజలు ముద్దుగా పిలుచుకుంటారు. వ్యవహారిక భాష కోసం ఆయన ప్రత్యేకంగా 'తెలుగు' అనే మాసపత్రికను నడిపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 1925లో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో నాలుగు గంటలపాటు ప్రసంగించి గ్రంథాల్లోని ప్రయోగాలను ఎత్తి చూపి, తన వాదానికి అనుకూలంగా ఆ సభలో తీర్మానం చేయించిన ఘనుడు. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతిఒక్కరికి దక్కింది. గిడుగు 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా ముఖలింగక్షేత్ర సమీపంలోని పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. ఆయన జన్మదినాన్ని ప్రభుత్వం మాతృభాషా దినోత్సవంగా నిర్వహిస్తోంది.

మన భాష మృతభాషగా మారిపోతుంది

అమ్మ భాషను తర్వాతి తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే. అందుకే కనుమరుగువుతున్న తెలుగు పదాలను సేకరించి భద్రపరచడంతో పాటు, నేటి ఆంగ్ల వైజ్ఞానిక పదజాలానికి తగిన తెలుగు పదాలను గ్రహించాలి. నేడు అంతర్జాల వినిమయం పెరుగుతోంది. దాని అవసరాలకు తగినట్లు తెలుగు లిఖిత ప్రతులను, శాస్త్ర భాషను అభివృద్ధి చేసి అందుకు సంబంధించిన గ్రంథాలను తీసుకురావాలి. అవి బోధనలో వాడాలి. తద్వారా తెలుగు అభివృద్ధి మరింత వేగవంతం అయి నేటితరం వారిలో ఎక్కువ మందికి అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వాలు ప్రజల్లో మాతృభాషపై అభిమానం పెంపొందించే భాషా దినోత్సవాలు జరపాలి. తెలుగులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేయాలి. ప్రస్తుతం 27 శాతం మంది పిల్లలు మాత్రమే తెలుగు మాధ్యమంలో చదువుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మన భాష మృతభాషగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచంలోని 6000 భాషలలో 3000 ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయాని, 2025 నాటికి భారతదేశంలో కేవలం ఐదు భాషలు (హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, మలయాళం) మాత్రమే మిగులుతాయని ఐక్యరాజ్య సమితి విద్య సాంస్కృతిక సంస్థ పేర్కొంది. ఇదే నిజమైతే మన భాష మనకు మిగలదు.

– ఈమని శివనాగిరెడ్డి, సిఈవో విజయవాడ కల్చరల్ సెంటర్

భాష దూరమైతే మూలాలు దూరమైనట్లే

చల్లపల్లి : తెలుగు భాష దూరమైతే మన మూలాలు దూరమైనట్లే. భాష మీద ప్రేమ ముఖ్యం. తెలుగుభాష మీద ప్రేమ సెంటిమెంట్ కాదు. భాషకు దూరమైతే తెలియకుండానే సంస్కృతికి దూరమవుతాం. ఇంట్లో మాట్లాడుకునే భాష ప్రాథమిక భాష. ఆంగ్లంపై మక్కువ పెంచుకుంటే తెలుగులో రెండు వేల పదాలను ఇంట్లో నేర్చుకుని వాక్య నిర్మాణం చేసుకునే అవకాశం లేకుండా పోతుంది. నేటితరాన్ని ఇంగ్లీష్ మీడియంవైపు మళ్లించటం మంచిది కాదు. తెలుగు మీడియంలో చదివిస్తూ ఇంగ్లీష్ నేర్పించటం చాలా ఉత్తమం. తెలుగు చదవటం ద్వారానే సృజనాత్మకత ఉంటుంది. పిల్లలకు ఏడేళ్లు వచ్చే వరకూ వేరే భాష నేర్పించరాదు. భాషకు పునాదులు పడే వయసు అది. ఆ తర్వాతే ఏ భాషైనా నేర్పించవచ్చు. హైస్కూల్ సెక్షన్ వరకూ తెలుగు మీడియంలో విద్యాబోధన చేసి.. ఇంగ్లీష్ మీద పట్టు సాధించేలా తర్ఫీదు ఇవ్వవచ్చు. పోగొట్టుకున్న భాషను మళ్లీ పొందాలంటే తెలుగు మీడియంవైపు దృష్టిసారించాల్సిందే.

– డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, జిల్లా జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సభ్యులు

తెలుగు రాని తరాన్ని తయారు చేస్తున్నారు

పాలకులకు చిత్తశుద్ధి ఉంటే మాతృభాషాభివృద్ధిపై దృష్టి సారించాలి. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలవారూ మాతృభాష కోసం పరితపిస్తున్నారు. మన రాష్ట్రంలో మాత్రం ప్రాథమికంగానే తెలుగు మాధ్యమం లేకుండా చేస్తున్నారు. ఇంటర్ వరకు తెలుగు మాధ్యమంలో విద్యావిధానాన్ని తీసుకువస్తామని సిఎం చంద్రబాబు గత రెండేళ్లుగా తెలుగు భాషా దినోత్సవం రోజున చెప్పుకొచ్చారు. తీరా ప్రాథమిక దశలోనే తెలుగును తుంచుతుంటే మాతృభాష ఇంకెక్కడ బ్రతుకుతుంది? అధికార భాషా సంఘం, అకాడమీలను ఏర్పాటు చేసి, తెలుగురాని తరాన్ని తయారు చేసే ప్రయత్నం చేస్తుంటే ఉపయోగమేముంది?

– డాక్టర్ గుమ్మా సాంబశివరావు – సాహితీవేత్త

బోధనా భాషకే బ్రతుకు

ప్రస్తుతం ఏ భాష బ్రతికి ఉండాలన్నా బోధనా భాషగా అది విద్యా విధానంలో ఉండాలి. అలా ఉంటేనే ఆ భాష చిరంజీవిగా వర్ధిల్లుతుంది. ప్రాథమిక విద్యలోనే తెలుగును తొలగిస్తే పదేళ్లకు అంతా తెలుగు మాట్లాడటం మానేస్తారు. రానున్న తరానికి తెలుగు అంటే తెలియని స్థితి ఏర్పడుతుంది. తెలుగు భాషను ఇంటర్మీడియట్ వరకు బోధన భాషగా అమలు చేస్తే తప్ప మరో మార్గం లేదు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివే ఏ విద్యార్థికీ తెలుగు అంటే తెలియదు. కాస్తో కూస్తో పల్లెటూళ్లలోను, వెనుకబడిన వర్గాల విద్యార్థుల్లోనూ తెలుగుభాష నిలిచి ఉంది. ప్రపంచ మార్కెట్ దృష్ట్యా ఉద్యోగాల ముసుగులో మాతృభాషను మరువటం ద్రోహమే.

– గారపాటి ఉమామహేశ్వరరావు – సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్...

అపారమైన జ్ఞాననిధి తెలుగు సొంతం

ఏ సాహిత్యంలో లేని జ్ఞాన నిధి, ఆధ్యాత్మిక వైభవం తెలుగు భాషలోనే ఉంది. ఒక అన్నమయ్య సంకీర్తనలు.. త్యాగరాజ కృతులు.. సంగీతానికే సూత్రాలు. వేమన, పోతన, పద్యాలు సామాజిక, జీవన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. అటువంటి సాహిత్య సంపదను వదిలి పరభాషను నేర్చుకోవడం అజ్ఞానమనే చెప్పాలి. అన్నమాచార్య, త్యాగరాజస్వామి వంటి వాగ్గేయకారుల కీర్తనల ద్వారా, తెలుగు భాష ఒకవైపు గొప్పగా ప్రవహిస్తుంది.

– తాళ్లపాక శేషాధర రవి ఆచార్యులు (అన్నమయ్య 12వ వారసుడు)

ఆలోచనలో మార్పు రావాలి

తల్లిదండ్రుల ఆలోచనలో మాతృభాష పట్ల మార్పు రావాలి. ప్రభుత్వం కొంత వరకే చేయగలదు. ప్రాధికార సంస్థ అమలు జరిగిన తరువాత భాషా పరంగా ఎదురయ్యే అనేక అడ్డంకులకు పరిష్కారాలు ఆలోచిస్తుంది. తద్వారా వాటి అమలుకు కృషి చేస్తుంది. ప్రాధికారిక సంస్థ, అకాడమీలు అన్ని రంగాల్లో తెలుగు భాషను అమలు చేసే విధంగా తెలుగులో వాడే ఆంగ్ల పదాలకు ప్రత్యామ్నాయంగా నిఘంటువును తీసుకొస్తుంది.

–జి.వి.పూర్ణచంద్, కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

జీతాలు చెల్లించండి

బకాయిలపై అర్జీలకు కలెక్టర్ స్పందన

మీకోసంలో అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం-టౌన్: ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో తాను పనిచేసిన ఆరు నెలల కాలానికి జీతం ఇప్పించాలని కలెక్టర్ బి. లక్ష్మీకాంతంను ఆపరేటర్ ఫాతిమున్నీసాబేగం కోరారు. సోమవారం మీకోసంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంకు పలువురు బాధితులు వినతిపత్రాలు సమర్పించారు. దీనిపై కలెక్టర్ స్పందించి సమస్యను వెంటనే రిజిస్ట్రారుకు చెప్పి జీతాలు చెల్లించాలని ఆదేశించారు. చాలాకాలంగా జీతాల కోసం ఫాతిమున్నీసాబేగం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.

● కలెక్టరేట్‌లో ఆర్వోప్లాంట్‌లో పనిచేస్తున్న రవికుమార్ తనకు ఏడాదిగా చెల్లించాల్సిన జీతం బకాయిలు అందలేదని వినతిపత్రం సమర్పించారు.

● బందరు మండలం తాళ్ళపాలెం జడ్పీ హైస్కూల్ రికార్డు అసిస్టెంట్ కె. రామచంద్రమూర్తి తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేశానని, తనకు అందాల్సిన బకాయిలు చెల్లించాలని కోరాడు.

● ఉయ్యూరు ఆర్టీసీ డిపో వద్ద పాత వంతెన కూలి పోయేందుకు సిద్ధంగా ఉందని, ఈ వంతెనకు మరమ్మతులు చేయించాలని న్యాయవాది కంచర్లపల్లి శివరామప్రసాద్ కోరారు.

● బంటుమిల్లి మండలం మణిమేశ్వరం గ్రామానికి చెందిన దాసి బాలమ్మ తన తండ్రికి ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమి అడంగల్ 1బిలో తన తండ్రి మరణించినందున వారసులు అయిన అర్జీదారు పేరు చేర్చాలని, దౌర్జన్యంగా పొలం ఆక్రమించు కోడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ ఇవ్వగా, కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారానికి ఆర్డీవోను ఆదేశించారు.

● ఉండ్రాజవరపు సుకన్య స్టాఫ్‌నర్సు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసినట్టు, తన భర్త విడాకులకు కోర్టు నోటీసు ఇచ్చారని, ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ కలెక్టర్‌కు ఇవ్వగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీసీహెచ్ఎస్‌ను ఆదేశించారు.

● పెడన మండలం కూడూరు గ్రామానికి చెందిన కాగిత కృష్ణకుమారి వ్యవసాయ పంపుసెట్ మంజూరుకు అర్జీ ఇవ్వగా, కలెక్టర్ స్పందించి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ● తోట్లవల్లూరుకు చెందిన కె. ధనకోటేశ్వరరావుకు కలెక్టర్ పక్కా గృహం మంజూరు చేశారు. ● అవనిగడ్డకు చెందిన తుంగల రజని అంధురాలు, ఆమె ఇద్దరు పిల్లలు కూడా అంధులు, కంటి వైద్యం చేయించాలని కోరగా, వీరికి తక్షణం అవసరమైన వైద్యం చేయించాలని కలెక్టర్ డీఎంహెచ్‌వోను ఆదేశించారు.

సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, ఆర్డీవో సాయిబాబు, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖర్ రాజు, జడ్పీ సీఈవో శ్రీదేవి, డీఎస్‌వో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను ప్రతిబింబించిన ఏకపాత్రాభినయం

మచిలీపట్నం- కల్చరల్: మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వార్షికోత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా ముగిశాయి. వార్షికోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల ఏకపాత్రాభినయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సోమవారం రాత్రి ప్రముఖ నటుడు వేంపాటి రమేష్ వేదికపై నేను విషాదాన్ని అభినయించారు. విస్సన్నపేట కళాకారుడు పిల్లి కృష్ణమూర్తి ప్రదర్శించిన నేను రిక్షావాడిని ఏకపాత్ర అందర్నీ కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో సాహితీబంధు చలమలశెట్టి కోటేశ్వరరావు, సంస్థ అధ్యక్షుడు చలమలశెట్టి గాంధీ, కార్యదర్శి శ్రావణం లక్ష్మీపతి, న్యాయనిర్ణేత పుల్లారావు, బి.వి. నాగలక్ష్మి, తదితరులు ప్రసంగించారు. అనంతరం వేముల సూరిబాబు, కొట్టి రామారావు, విశ్వనాథ శాంతకుమారిలను సత్కరించారు.

వార్షికోత్సవ ముగింపు సభలో ప్రసంగిస్తున్న చలమలశెట్టి గాంధీ

నేను విషాదాన్ని, రిక్షావోడు పాత్రలను ప్రదర్శిస్తున్న రమేష్, కృష్ణమూర్తి

జడ్పీ సీఈవో శ్రీదేవిని కలిసి అభినందిస్తున్న జడ్పీ ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీనివాస్ తదితరులు

జడ్పీ సీఈవోగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

(మచిలీపట్నం- ఆంధ్రజ్యోతి): జడ్పీ సీఈవోగా శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ ఉద్యోగులు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా సీఈవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ నాయకులు దారపు శ్రీనివాస్, లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు సీఈవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

SI's & కానిస్టేబుల్స్

VRO's | PS's | గ్రూప్-IV | రైల్వేస్

TM New Batch on: 30th AUG. @ 10 AM

విజయసాధన VICTORY INVITES YOU స్టేడి సర్కిల్ 2/7 బ్రాడీపేట, ☎: 2240433, 92931 77737 గుంటూరు.

★ గత సెలక్షన్స్ నందు 3750కి పైగా కానిస్టేబుల్స్, 150కి పైగా SI's సాధించిన సంస్థ విజయసాధన.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నూజివీడు బ్రాంచి

డి.నెం. 17-1, ద్వారకా పేరడైస్ ఎదురుగా, హనుమాన్ జంక్షన్ రోడ్డు, నూజివీడు, కృష్ణా జిల్లా - 521201. ఫోన్ : 08656 - 235669. e-mail: iob2966@iob.in

స్వాధీనపు ప్రకటన

(IV వ అనుబంధము, 8(1) నిబంధన క్రింద -స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్సు 2002 లోని సెక్షన్ 13(12), నిబంధన 3 తో కూడి, సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకం చేసిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు,** అధీకృత అధికారి (Authorised Officer), వారి బ్రాంచి నందు ఋణగ్రహీతలు / తనఖాదారులు/ హామీదారులు **1. శ్రీ కంఠమనేని నారాయణరావు,** తండ్రి లేటు వెంకటేశ్వరరావు, **2. శ్రీమతి కంఠమనేని శ్రీదేవి,** భర్త కంఠమనేని నారాయణరావు, డి.నెం. 1-59-1/3, ప్లాట్ నెం.178, LIG Sec - 2, యమ్.వి.పి. కాలనీ, విశాఖపట్టణం-530017 (ఇక నుండి 'ఋణగ్రహీతలు'గా సూచిస్తారు) వారు బ్యాంకుకు **ది.26.04.2017** నాటికి బకాయి పడిన మొత్తము **రూ.1,51,99,985/- (ఒక కోటి యాభై ఒక్క లక్ష తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా నోటీసు అందిన 60 దినములలో చెల్లింపమని, **ది.26.04.2017 న డిమాండు నోటీసు** జారీ చేయడమైనది.

(1) బకాయిదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, పైన పేర్కొన్న చట్టంలోని, 8వ నిబంధనతో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **ది.24.08.2017** వ తేదీన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకొనడమైనదని, బకాయిదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(2) ఈ ఆస్థులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా బకాయిదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని యిందు మూలముగా హెచ్చరించడమైనది. ఏవేని లావాదేవీలు జరిపినట్లయితే అవి **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు ది.26.04.2017** తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తము **రూ.1,51,99,985/-** ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥ తో సహా ఛార్జీలకు లోబడి ఉంటాయి. పైన తెలిపిన డిమాండ్ నోటీసు జారీచేసిన తేది నుండి తరువాత చెల్లించినవి మినహాయించ వలెయును. స్వాధీనపు నోటీసు ప్రకారం బకాయి మొత్తము **రూ.1,58,97,665/-** దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥ తో సహా ఛార్జీలకు లోబడి ఉంటాయి.

(3) సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే సమయము గురించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ను బకాయిదారులు గమనించగలరు.

స్థిరాస్థి వివరములు

పెద్దవాల్తేరు, విశాఖపట్టణం మండలం పరిధి, వెంకోజీపాలెం గ్రామం, హెచ్/ఓ మద్దిలపాలెం (యమ్.వి.పి. కాలనీ లేఅవుట్ సెక్టార్-2), ఆర్.యస్.నెం. 17/పి & 18/పి లో మొత్తము 167 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలములో నిర్మించబడిన 1800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి బిల్డింగ్ (గ్రౌండ్ & మొదటి ఫ్లోర్‌లు. మరియు విశాఖపట్టణం జిల్లా, విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్, సెక్టార్-2 యమ్ వి పి కాలనీ లేఅవుట్, (జాయింట్ సబ్ రిజిస్టర్ ఆఫీస్, విశాఖపట్టణం) డి.నెం.1-59-1/3, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 433/2000 తేది 17/02/2000 ప్రకారం **శ్రీమతి కంఠమనేని శ్రీదేవి** గారికి చెందిన ప్లాట్ నెం.LIG 178. దీనికి హద్దులు :- తూర్పు : ప్లాట్ నెం.177, దక్షిణం : 20 అ॥ రోడ్డు, పడమర : ఓడిడి బిట్ నెం 15, LIG - 179, ఉత్తరం : ప్లాట్ నెం.188.

స్థలము : నూజివీడు
తేది : 24.08.2017

సం/-
అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్.

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. రుణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో ఋణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **సెప్టెంబర్ 8, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత ఋణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా ఋణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనను తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : గుడివాడ	
061105003591, 061105004125	మనోజ్ సూరపనేని
061105004118	వెలగల అజయ్ కుమార్
061105002429, 061105002445	వెంకటేశ్వరరావు డి
061105004095	పూర్ణ చంద్ర ప్రసాద్ కోగంటి
061105004120, 061105004123	వై. బాలాజీ
061105003368	నయన మారుతి క్రిష్ణ
061105003586, 061105003588, 061105004124	సూరపనేని జ్యోతి
061105003589, 061105003590, 061105004126	చైతన్య సూరపనేని
061105003583, 061105003584, 061105003585	శరత్ కుమార్ సూరపనేని
061105004127	రామ్‌గోపాల్ బత్తుల
శాఖ పేరు : గుడూరు	
069205006472	నేరెళ్ల క్రిష్ణవేణి
069205005142	మణి U
069205007480	గౌతం క్రిష్ణ B
069205005011	పటాన్ నదీమ్
069205006642	అనాల సిద్దార్థ
069205007495	బట్టల శ్రీనివాసుల రెడ్డి
శాఖ పేరు : జగ్గయ్యపేట	
179705000859	బారెడు సోమేశ్వర రావు
179705002059	రమేష్ కనగాల
శాఖ పేరు : కైకలూర్, ఆంధ్రప్రదేశ్	
377405000176	ఘంటసాల వెంకన్న బాబు
శాఖ పేరు : కంచికచర్ల	
068605003804	షేరాలి షేక్
068605005163	శ్రీనివాసరావు పేర్ల
068605009022	అనిల్ కుమార్ బడ్డి
068605009020	వీర్ వసంతరావు ఎర్రబాబు
068605009074	రంగారావు వెలకుమల్లి
068605009044	ములుగు కిరణ్ కుమార్
శాఖ పేరు : కావలి	
069305009212	పటాన్ హమీద
069305008871	పొలిశెట్టి శ్రీనివాసులు
069305008851	మతకల సురేష్
069305007696	బిజ్జం శ్రీనివాసులు రెడ్డి
శాఖ పేరు : కొవ్వూరు	
377905000068	తిరుమల రెడ్డి వాసిరెడ్డి
377905000035, 377905000053	బాపా శంకర్
377905000059	అమృతబాయ్ చవన్
377905000062	పైడిమర్రి వెంకట రమణమ్మ
377905000072	గుడిడి సన్యాసిరావు
శాఖ పేరు : నాయుడుపేట	
069405005061	సయ్యద్ అబ్దుల్ రెహమాన్
069405006072	మాలకొండయ్య అబ్బూరు
069405006109	రవీంద్ర బాబు గుమ్మడి
069405005093, 069405005096	నల్లిపూడి సుచిత్ర
069405005042	పెద్ద కొమ్మారమ్మ
069405006095	షేక్ జస్మిన్
069405006311	షేక్ షాజహాన్
శాఖ పేరు : నెల్లూరు	
631005016607	గోపాలయ్య గుమ్మడి
631005016593, 631005016594, 631005016595	సోరె మునీంద్ర నాథ్
631005016617	వల్లభనేని రాజేష్
631005016592	షేక్ నజీర్ బాషా
631005016583	షేక్ ముజమిల్ అహ్మద్
శాఖ పేరు : నెల్లూరు - వేదాయపాలెం	
250305000109	చిరంజీవి కె
250305000111	మౌనిక కాసారం
శాఖ పేరు : విజయవాడ	
630605118548	ప్రదీప్ కుమార్ దాట్ల
630605118528	ఆదినారాయణ నంబాల
630605120215	జీవన్ బొల్లారం
630605120186	బన్నా సాత్
630605120197	మోసెస్ కోట
630605120208	యలమంచిలి కవిత
శాఖ పేరు : విజయవాడ - భారతినగర్	
665205600807	వి పద్మజ
శాఖ పేరు : విజయవాడ - ఏలూరు రోడ్	
180305000942	వెంకట నాగరాజా నదిరి
శాఖ పేరు : విజయవాడ - ఒన్‌టౌన్	
030305004084	JSLS రేష్మా
030305004089	కుమారి దూలం

సెప్టెంబర్ 8, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్ సైట్/లు కు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంకును సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 29.08.2017
ప్రదేశం : క్రిష్ణ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

సినిమాలు

చల్లపల్లి: సాగర్: అర్జున్‌రెడ్డి, **కోమల:** వివేకం, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 31 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 29న

(ఆగస్టు 28వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

'నంద్యాల' విజయంపై దివిసీమలో సంబరాలు

- టపాసులు పేల్చి సందడి చేసిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు
- పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు
- కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ

ఘంటసాల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించటం పట్ల ఆ పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. కొడాలి మొవ్వ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో ఉపసభాపతి బుద్ధప్రసాద్ కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2019 ఎన్నికల్లో కూడా పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతికార్యకర్త కృషి చేయాలన్నారు. ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, వెంకటరమణ, భానుప్రకాష్, పరాత్పరరావు, రామాంజ నేయులు, వెంకట రామకృష్ణ, చలపతి, వెంకట్రావ్, సూరపనేని శివరామప్రసాద్ పాల్గొన్నారు.

చల్లపల్లి..

చల్లపల్లి: నంద్యాలలో టీడీపీ ఘన విజయం సాధించటంతో మండలంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. మండల కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిమ్మగడ్డలో కేఈబీ కెనాల్ వద్ద ఉపసభాపతి బుద్ధప్రసాద్ కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలు పంచిపెట్టారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సందడిచేశారు.

చల్లపల్లి సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలకు బుద్ధప్రసాద్ స్వీట్లు తినిపించి తెలుగుదేశం విజయంపై సంతోషం వ్యక్తంచేశారు. పెద్దఎత్తున బాణా సంచా పేల్చారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఉపసర్పంచ్ ఎం. నాని, మోర్ల ప్రసాద్, కోనేరు బలరాం, రావి చిట్టి, వాసిరెడ్డి రాకేష్, తొట్టెంపూడి పెదబాబు, మల్లి, ప్రభుదాస్, ప్రదీప్, నబీఘోరి పాల్గొన్నారు. తొలుత పడమర వీధిలో రావి చిట్టి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చారు.

నాగాయలంక..

నాగాయలంక: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీ సాధించటం పట్ల పలువురు నేతలు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై తొలిరౌండ్ నుంచి అధిక్యతను సాధించి 27 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిచినందుకు తెలుగుయువత ఆధ్వర్యంలో సెంట్రల్‌లో విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి విశ్వనాథపల్లి భిక్షం పూలమాలలు వేయగా, కేక్‌ను మండల అధ్యక్షుడు తుంగల కోటేశ్వరరావు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. బాలవర్థిరావు, తెలుగుమహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తలశిల స్వర్ణలత, శివరామకృష్ణ, జీవరత్నం, శ్రీనివాసప్రసాద్, వేణుగోపాలరావు, సబ్బినేని మహేష్, లకనం నాగాంజనేయులు, షేక్ జాని, మోకా బుచ్చిబాబు, చిట్టా శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, మాదివాడ అర్జునరావు, చుండూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ రాజీవ్‌చౌక్..

అవనిగడ్డ: స్థానిక రాజీవ్‌చౌక్‌లో నేతలు టపాసులు పేల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిని ఓడించటానికి చేసిన కుయుక్తులు ఫలించలేదన్నారు. యాసం చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, గాజుల మురళీకృష్ణ, చిలకా శ్రీనుబాబు, అబ్దుల్ బషీర్, గుడివాక నరహరి, దామెర్ల సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా, మండల కార్యాలయంలో నంద్యాల ఎన్నికల ఫలితాలను జడ్పీటీసీ సభ్యులు కె.వెంకటేశ్వరరావుతోపాటు పలువురు ఆసక్తిగా తిలకించారు.

కోడూరు..

కోడూరు: 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందనడానికి నిదర్శనంగా నంద్యాల ఫలితాన్ని పేర్కొనవచ్చునని ఎంపీపీ మాచర్ల భీమయ్య తెలిపారు. ఈ మేరకు ప్రధాన సెంటర్ ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు పర్యవేక్షణలో కార్యకర్తలు టపాసులు కాల్చి అభిమానులకు స్వీట్లు పంచారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నంద్యాల ఉపఎన్నిక గెలుపు సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు.. నాయకులు, కార్యకర్తలతో కలసి స్థానిక వెంకటేశ్వరస్వామి, షిర్డిసాయి బాబా ఆలయాల్లో త్రేక పూజలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలుగుయువత నాయకులు వేములపల్లి రాజేష్, డీసీ ఉపాధ్యక్షుడు కాగిత రామారావు, చింతల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవనిగడ్డలో మిఠాయిలు పంచుతున్న టీడీపీ నాయకులు. నాగాయలంకలో.. తుంగల కోటేశ్వరరావు

అభివృద్ధికే ఓటర్లు బ్రహ్మరథం: బుద్ధప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

ఘంటసాల: ప్రజలు టీడీపీ వైపే ఉన్నారనటానికి నంద్యాల ఉపఎన్నిక తేటతెల్లం చేసిందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. కొడాలి మొవ్వ మార్కెట్ యార్డులో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల ప్రజలు వ్యతిరేకతభావంతో ఉన్నారని వైసీపీ నేతలు ప్రచారం చేసినా.. నేటి తీర్పు ప్రజలు టీడీపీకే అనుకూలంగా ఉన్నట్లు వ్యక్తమైందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ఓటర్లు బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం చంద్రబాబు ముందు చూపు గల నేత అన్నారు. డెల్టా ఎడారిగా మారకుండా పట్టిసీమ ద్వారా సస్యశ్యామలం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నాయకు లు, కార్యకర్తలతో ఆయన వేర్వేరుగా సమావేశమై సమీక్షించారు.

రైతు ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత

సీపీఎం జిల్లా కార్యదర్శి రఘు

కోడూరు : రైతు ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక.. చేసిన అప్పులు తీర్చలేక ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఒక పక్క వ్యవసాయానికి పెట్టుబడులు పెరగటం, సకాలంలో నీరు లేక పంటలు ఎండిపోవటంతో వారు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు పోషణ గడవక రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా రైతు కుటుంబాలకు ప్రభుత్వాలు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు చేయూతనివ్వకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెజెంట్ల శ్రీనివాసరావు, నారాయణరావు, మెండు కృష్ణారావు, తమ్మా రత్తయ్య, చక్కా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

- ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వే

పెదకళ్లేపల్లి (మోపిదేవి): పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని వెంకటాపురంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలను గ్రామస్థులకు వివరించారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వలేకుండా నిరంతరం శుభ్రం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి విజయబాబు ఆధ్వర్యంలో హెల్త్‌సూపర్‌వైజర్ పార్థసారథి హెల్త్ అసిస్టెంట్ షఫీఉల్లాఖాన్, ఏఎన్ఎం కరుణ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇప్పించండి

- 'మీకోసం'లో ఏడు అర్జీలు

మోపిదేవి: స్థానిక మండల కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఏడు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో స్వర్ణభారతి చెప్పారు. కె.కొత్తపాలెం పరిధిలోని పడమడ మాలపల్లికి చెందిన దళితులకు 1976లో ఇచ్చిన భూములకు సంబంధించిన పట్టాలు ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పోయాయని, నూతన పట్టాలు ఇప్పించాలని కోరుతూ బాధితులు వినతిపత్రాన్ని అందించారు. మెరకనపల్లి పంచాయతీ శివారు చిరువోలు గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలంటూ అర్జీ అందజేశారు. గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని పలు గ్రామాల ప్రజలు వినతిపత్రాలు అందించారు. తహసీల్దార్ విమలకుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవో స్వర్ణభారతికి వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

ప్రజానాయకుడు 'రావెళ్ల'కు ఘన నివాళి

మంగళాపురం(చల్లపల్లి): ప్రజానాయకుడు దివంగత రావెళ్ల కృష్ణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. టీడీపీ మండల నేత దివంగత రావెళ్ల కృష్ణ 16వ వర్ధంతిని మంగళాపురంలో సోమవారం నిర్వహించారు. రావెళ్ల కుమారులు ఉదయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీహైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను ఇరిగేషన్ ఏఈ రావెళ్ల రవికిరణ్ అందచేశారు. రావెళ్ల విజయ్‌కుమార్, డొక్కు నాగబాబు, సతీష్, పేరం నాంచారయ్య, ముచ్చు సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ విజయవంతం కోరుతూ..

చల్లపల్లి: సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన గోడపత్రికలను తహసీల్దార్ బి.భిక్షారావు సోమవారం ఆవిష్కరించారు. ఆర్ఐ కిరణ్మయి, వీఆర్వో వెంకటేశ్వరరావు, ఘంటసాల కృష్ణమోహన్, కొండాయిగుంట వెంకటేశ్వర రావు, మత్తి గోపాలకృష్ణ, పాగోలు వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

చల్లపల్లి: గణేశ ఉత్సవాల్లో భాగంగా నిమ్మలతోట శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవాలయం వద్ద సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆదర్శనీయులు కమలాకరరావు

బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

నిమ్మగడ్డ (చల్లపల్లి): ఆదర్శనీయులు స్వర్గీయ మాలెంపాటి కమలాకరరావు అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. కరకట్టపై నిమ్మగడ్డ వద్ద విజయవాడకు చెందిన విజయ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ మాలెంపాటి వెంకటేశ్వరరావు (డాక్టర్ ఎంవి.రావు) ఆర్థిక సహకారంతో నిమ్మగడ్డకు చెందిన ఆయన సోదరుడు కమలాకరరావు జ్ఞాపకార్థం చల్లపల్లి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌షెల్టర్‌ను సోమవారం బుద్ధప్రసాద్ ప్రారంభించారు. అసాధారణ వ్యక్తిత్వం కలిగిన కమలాకరరావు చదువుకున్న తర్వాత ప్రభుత్వ ఉద్యోగంవైపు వెళ్లకుండా యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో చల్లపల్లిలో వర్క్‌షాపును ప్రారంభించటం గొప్ప విషయమన్నారు. మాలెంపాటి మరణించి నాలుగు దశాబ్దాలు దాటినా ఆయన స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన సోదరుడు డాక్టర్ ఎంవి.రావును అభినందించారు. కమలాకరరావు సతీమణి భారతీదేవి హైదరాబాద్‌లో అనేక సంస్థలు నెలకొల్పి ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ ఎంవి.రావు అధ్యక్షతన జరిగిన సభలో కేసీపీ సీవోవో జి.వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, ఎంపీపీ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ పరుచూరి సురేష్, ఎంపీటీసీ సభ్యుడు గోపాలకృష్ణ, సొసైటీ అధ్యక్షులు వెంకట నరసయ్య, యార్లగడ్డ శ్రీనివాసరావు, తొట్టెంపూడి పెదబాబు, డీజీఎం ఎం.రామ్మోహనరావు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన కల్పించాలి

పులిగ్డడ (అవనిగడ్డ రూరల్): అవయవదానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని, ఇందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని దివిసీమ రోటరీక్లబ్ చైర్మన్ రావి ప్రభుదాసు విజ్ఞప్తి చేశారు. పులిగడ్డ ఇరిగేషన్‌శాఖ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి రోటరీక్లబ్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించటంలో రోటరీక్లబ్ సభ్యులు కృషి చేయాలన్నారు. అవయవదానంతో మరొకరికి మేలు చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో క్లబ్ కార్యదర్శి బండే రాఘవ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా సబ్‌జోన్ క్రీడా పోటీలు

అవనిగడ్డ: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చల్లపల్లి సబ్‌జోన్ వ్యాయామోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ఆదివారం విద్యార్థినులకు కబడ్డీ పోటీలు నిర్వహించగా, సోమవారం బాలురకు నిర్వహించారు. ఈ పోటీలు ఆద్యంతం రసవత్తరంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శితోపాటు పలువురు వ్యాయామోపాధ్యాయులు మాట్లాడుతూ జ్ఞాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అవనిగడ్డలో జరుగనున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

విజేతలు వీరే..

కబడ్డీ బాలికల విభాగంలో.. విన్నర్‌గా జడ్పీహెచ్‌ఎస్ కె.కొత్తపాలెం.. రన్నర్స్‌గా నాగాయలంక, బాలుర విభాగంలో నాగాయలంక విన్నర్స్, మొవ్వ జడ్పీహెచ్‌ఎస్ రన్నర్స్‌గా నిలిచింది. బాలుర 100 మీటర్ల పరుగుపందెంలో.. మోపిదేవి ఏపీఆర్‌ఎస్‌కు చెందిన ఎల్‌టి.నాగవర్మ, పి.సుధీర్‌కుమార్, పులిగడ్డ ఏపీఆర్ ఎస్‌కు చెందిన జి.రేవంత్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ.. 800 మీటర్ల విభాగంలో ఏపీఆర్‌ఎస్ మోపిదేవికి చెందిన ఎల్.సాయికుమార్, ఏ.అనిల్ కుమార్, పులిగడ్డ ఏపీఆర్‌ఎస్‌కు చెందిన సిహెచ్.సిద్ధిరాజులు ప్రథమ, ద్వితీయ, తృతీయ,

ఉత్కంఠ భరితంగా జరుగుతున్న కబడ్డీ పోటీ

లాంగ్‌జంప్‌లో.. ఏపీఆర్‌ఎస్ మోపిదేవి విద్యార్థి టి.తాండవ ప్రథమ, ద్వితీయ బహుమతి పి.సుధీర్‌కుమార్, తృతీయ బహుమతి ఏపీఆర్‌ఎస్ పులిగడ్డ విద్యార్థి జి.రేవంత్, షార్ట్‌పుట్‌లో.. ప్రథమస్థానం ఏపీఆర్‌ఎస్ పులిగడ్డకు చెందిన బి.స్వామి, ద్వితీయ స్థానంలో మోపిదేవి ఏపీఆర్‌ఎస్‌కు చెందిన పి.సుధీర్‌కుమార్, తృతీయ స్థానం ఏపీఆర్‌ఎస్ పులిగడ్డ విద్యార్థి డి.రాజాలు దక్కించుకున్నారు. డిస్కస్ త్రోలో.. ఏపీఆర్‌ఎస్ పులిగడ్డకు చెందిన బి.స్వామి, డి.రాజాలు ప్రథమ, ద్వితీయ స్థానాలు, మోపిదేవి ఏపీఆర్‌ఎస్‌కు చెందిన పి.నాగచందులు తృతీయ స్థానాన్ని సాధించారు.

బాలికల విభాగం 100 మీటర్లలో.. మోపిదేవి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ఎం.నాగలక్ష్మి, తలగడదీవికి చెందిన కె.హర్షిత, కె.హేమలతలు వరుస స్థానాలు సాధించారు. 400 మీటర్ల విభాగంలో పెడసనగల్లుకు చెందిన పి.శృతిలయ, కె.అంజనావతిలు తలగడదీవికి చెందిన సిహెచ్.అశ్వతిలు వరుస స్థానాలు సాధించారు. లాంగ్‌జంప్‌లో మోపిదేవికి చెందిన ఎం.నాగలక్ష్మి, పెడసనగల్లుకు చెందిన కె.అంజనావతి, అవనిగడ్డ విద్యానికేతన్‌కు చెందిన డి.జాన్సీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, షాట్‌పుట్‌లో మోపిదేవి విద్యార్థి యు.శిరీష, తలగడదీవికి చెందిన సిహెచ్.ఐశ్వర్య, బి.కీర్తిలు వరుస స్థానాల్లో నిలిచారు. డిస్కస్ త్రోలో తలగడదీవికి చెందిన బి.కీర్తి, మోపిదేవికి చెందిన యు.శిరీష, విద్యానికేతన్ అవనిగడ్డకు చెందిన ఎస్.రిషితవల్లిలు వరుస స్థానాలను సాధించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పూర్ణశక్తికేంద్రం నిర్వాహకులు

నేటి బాలికలే రేపటి మాతృమూర్తులు

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): నేటి బాలికలే రేపటి తరం మాతృమూర్తులని, ఆడపిల్లల జనాభా నిష్పత్తిని పెంచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పూర్ణశక్తి కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ పులవర్తి జ్యోతిర్మయి విజ్ఞప్తి చేశారు. సోమవారం రామచంద్రపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని సర్పంచ్ జిన్నాబత్తిన అన్నమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ లింగనిర్ధారణ ద్వారా ఆడపిల్లలైతే బిడ్డలను చంపే హక్కు ప్రభుత్వం ఎవరికీ కల్పించలేదన్నారు. ఆడపిల్లల జనాభాను పెంపొందించే కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. మండల కో-ఆర్డినేటర్ పి.మహాలక్ష్మి, పలువురు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు

కోడూరు: గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం వేణుగోపాలపురంలో వర్మ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్.. నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులతో కలసి రహదారుల వెంబడి మొక్కలు నాటారు. అనంతరం వేణుగోపాలపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశానికి మంచిపేరు

మొక్కలు నాటుతున్న మండలి బుద్ధప్రసాద్

వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయన్నారు. కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి లంకే ప్రసాదరావు, ఎంపీపీ భీమయ్య, సర్పంచ్ స్వాతి, నీటిసంఘాల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సోమశేఖరరావు, పెద్దిభాస్కరరావు, సాలెంపాలెం పీఏసీఎస్ అధ్యక్షుడు బాబురావు, ఎంఈవో రామదాసు, ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గణనాథులకు పూజలు

అవనిగడ్డ రూరల్: మోదుమూడిలో తోట జగన్మోహనరావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వంతెన వద్ద చలువ పందిరిలో ప్రతిష్ఠించిన వినాయకుని విగ్రహానికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. పులిగడ్డ గౌడపాలెం యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో గౌడపాలెంలో సందడి వాతావరణం నెలకొంది.

అవనిగడ్డ ఆర్యవైశ్య సంఘం..

అవనిగడ్డ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక సినిమాహాలు సెంటర్‌లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని మేళతాళాలతో తీసుకెళ్లి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

మోదుమూడిలో గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

మౌలిక వసతులు కల్పించండి

లంకమ్మమాన్యం, రాజశేఖరపురం కాలనీల్లో సీపీఎం పాదయాత్ర

తహసీల్దార్, ఎంపీడీవోలకు కాలనీప్రజలతో కలిసి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రఘు

అవనిగడ్డ: స్థానిక లంకమ్మమాన్యం, రాజశేఖరపురం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు మాట్లాడుతూ, అవనిగడ్డ పంచాయతీ పరిధిలో లంకమ్మ మాన్యం, రాజశేఖరపురం చాలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాలనీలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా....నేటి వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో పాలకులు, అధికారుల్లో చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు, రేషన్ దుకాణం లేకపోవటం తదితర సమస్యలతో ఈ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రివేళల్లో ప్రజలు విషసర్పాలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆటస్థలాన్ని మెరక చేయాలని, ఇందిరమ్మ ఇళ్లకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని రఘు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్ల పరిష్కారం కోసం తహసీల్దార్ ఆసియానాయక్, ఎంపీడీవో సునీతాశర్మలకు వినతిపత్రాలు అందజేశారు. సీపీఎం దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కార్యదర్శి బండే ఆదిశేషు, పరాంకుశం రవికుమార్, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

కోటీశ్వరులకు కాపలాదారులుగా టీడీపీ, వైసీపీ:'ముప్పాళ్ల'

చల్లపల్లి: రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాల్లో ఉన్న టీడీపీ, వైసీపీలు కోటీశ్వరులకు కాపలాదారులుగా మారాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ వినియోగదారుల, ఏజెంట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్య బస్సుయాత్ర సోమవారం చల్లపల్లి చేరుకుంది. కొత్తమాజేరు వద్ద ఘనస్వాగతం పలికిన ఏజెంట్లు, బాధితులు బైక్ ర్యాలీతో బస్‌యాత్రను చల్లపల్లికి తోడ్కొని వచ్చారు. స్థానిక ఏటీఎం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముప్పాళ్ల ప్రసంగిస్తూ, అధికార, ప్రతిపక్షాలు రెండూ అగ్రిగోల్డ్ యజమానుల అవ్వాస్‌కు రెండు భుజాలుగా వ్యవహరిస్తున్నా యని ఆవేదన వ్యక్తంచేశారు. జీవచ్ఛవాలుగా బతుకుత్ను ప్రతి వినియోగదారుడు, ఏజెంట్ రోడ్డుమీదకు వచ్చి పోరాటం చేస్తేనే ప్రయోజనం కలుగుతుందన్నారు. రూపాయి పెట్టుబడి లేకుండా అల్పాదాయ వర్గాలు, నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని 22వేల కోట్ల టర్నోవర్ చేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యం చేసిన ద్రోహం దుర్మార్గ చర్య అన్నారు. ఈ చర్యతో రాష్ట్రవ్యాప్తంగా 135మంది మృతి చెందితే ఒక్క ఎమ్మెల్యే పరామర్శించకపోవటం శోచనీయమన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వజన మాట్లాడుతూ, కేవలం రూ.11.50కోట్లు వెచ్చించి రూ.20వేల లోపు కట్టిన బాధితులకు న్యాయం చేయాలని కోర్టు సూచించినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు.

సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.తిరుమలరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీ.నాయుడు, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, సురేంద్రనాథ్ బెనర్జీ, రామారావు, ఘంటసాల ఆదిశేషు, పరుచూరి వెంకన్నబాబు, రావి బాబూరావు, దగాని సంగీతరావు, సాంబశివరావు, సురేష్‌లు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 22335

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 9985411619

దసరా ఏర్పాట్లు షురూ

మహామండపం వద్ద గార్డెన్ నిర్మాణం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సంబంధించిన పనులతో పాటు, ఇప్పటికే తలపెట్టిన మరి కొన్ని అభివృద్ధి పనులు కూడా చకచకా సాగుతున్నాయి

● సిమెంట్ రోడ్డుగా ఘాట్‌రోడ్డు నిర్మాణం

తారురోడ్డుగా ఉన్న ఘాట్‌రోడ్డును సిమెంట్‌రోడ్డుగా మారుస్తున్నారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మిగతా పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది మేలో సుమారు రూ.5 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఫుట్‌పాత్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చైనావాల్ వద్ద వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఘాట్‌రోడ్డులో ఆంజనేయస్వామి గుడికి ఎగువన పిట్టగోడ నిర్మాణం కొనసాగుతోంది.

● ఘాట్ రోడ్డులో స్టీల్ బారికేడ్లు

ఘాట్‌రోడ్డులో క్యూల కోసం స్టీల్‌బారికేడ్లను వినియోగిస్తున్నారు. స్టీల్ బారికేడ్లు ఇప్పటివరకు మహామండపంలో 5, 4 అంతస్తుల్లో ఉన్నాయి. గతంలో క్యూల కోసం ఆర్అండ్‌బికి చెందిన ఇనుపబారికేడ్లను వాడేవారు. స్టీల్ బారికేడ్లు చూడడానికి అందంతో పాటు, గాయాలు కావడం, వస్త్రాలు చినగడం ఉండదని, స్టీల్ బారికేడ్లు దేవస్థానానికి చెందినవే కావడంతో అదనంగా వ్యయం చేయాల్సిన పనిలేదని అధికారులు పేర్కొన్నారు.

● పెర్గోలా పనులు ప్రారంభం

పెర్గోలా పనులు ప్రారంభమయ్యాయి. పురావస్తు శాఖ అభ్యంతరాల మేరకు అక్కన్న మాదన్న గుహల ఎదురుగా అర్జున వీధిలో ఎడమవైపు పెర్గొలా పనులను నిలిపివేశారు. దీనికి ఎదురుగా (అదర్‌సైడ్)రోడ్డులో కుడివైపున పెర్గోలా నిర్మాణాలు ఊపందుకున్నాయి. పెర్గోలా పూర్తయితే అర్జునవీధికి సరికొత్త హంగు వస్తుంది. అమ్మవారి ఆలయానికి మహామండపం మీదుగా వెళ్ళే ఈ మార్గం సుందరాకృతి దాల్చనున్నది. రూ.8 కోట్ల వ్యయంతో దాదాపు 350 మీటర్ల మేరకు పెర్గొలా నిర్మాణాలు చేపట్టాలని తొలుత నిర్ణయించారు. అయితే ఇప్పుడు వందమీటర్ల నిడివిలో అదర్ సైడ్ పెర్గొలాను నిర్మిస్తున్నారు. ఉత్సవాల సమయంలో పెర్గొలాను అందంగా అలంకరిస్తారు. రాతి స్తంభాలతో చక్కని డిజైన్‌తో నిర్మాణాలు చేస్తున్నారు.

● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్, తలనీలాల పాయింట్

సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ పాయింట్, తలనీలాల సమర్పణ పాయింట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అక్కడ వున్న మట్టిని తొలగించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. క్యూలలో భక్తజనం ఎక్కువైనపుడు హోల్డింగ్ పాయింట్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి మరల భక్తజనాలను రెగ్యులర్ క్యూలోకి తరలిస్తారు. హోల్డింగ్ పాయింట్ పక్కనే తలనీలాల సమర్పణకు ఏర్పాట్లు చేస్తారు.

మహామండపం పక్కన మినీ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ఎవరైనా సేద తీరాలనుకుంటే ఈగార్డెన్‌లోకి వెళ్ళవచ్చు. గార్డెన్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రానైట్ రాళ్ళను అంచులుగా పేర్చి అందమైన పూల మొక్కలను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. పనులు కొద్దిరోజుల క్రితం

పనులు ప్రారంభమయ్యాయి, దసరా నాటికి ప్రారంభించేలా పనులు చేస్తున్నారు. దీనికి రూ.75 లక్షల వ్యయం చేస్తున్నారు.

● రెండేళ్ల వరకు మల్లేశ్వరాలయం లేనట్టే..

మల్లేశ్వరాలయం మరో రెండు సంవత్సరాలకు గాని సిద్ధం కాదని తెలుస్తోంది. మల్లేశ్వరాలయం చుట్టూ ఉన్న నిర్మాణాలను ఇప్పటికే పడగొట్టారు. ముఖ్యంగా మల్లేశ్వరాలయం దక్షిణంవైపున ఉన్న ప్రాకారాలను కూల గొట్టారు. మూడు కోట్ల వ్యయంతో శివాలయ నిర్మాణ పనులను మే నెలలో ప్రారంభించారు. అయితే దిగువ నుంచి ఎగువకు ప్రత్యేక పిల్లర్లు వేసి, ఆలయాన్ని గతంలో కంటే ఎక్కువ వైశాల్యంతో తీర్చి దిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు సంవత్సరాలకు గాని ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈలోగా మల్లేశ్వరస్వామి అంశను చొప్పించి ప్రతిష్ఠించిన ప్రత్యేక స్ఫటికలింగాన్ని దర్శించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉపాలయమైన నటరాజస్వామి ఆలయానికి ఎదురుగా స్ఫటికలింగంతో ప్రత్యేక మందిరం ఉంది..

● అండర్ గ్రౌండ్ సబ్‌వే

దుర్గాఘాట్‌లో కృష్ణానదిలో స్నానం చేసిన భక్తులు ఘాట్‌రోడ్డుకు చేరుకునేందుకు వీలుగా సబ్‌వేను నిర్మిస్తున్నారు. దీనిని కూడా దసరా ఉత్సవాల నాటికి సిద్ధం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోడ్డుపైన ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొనకుండా, భక్తులు సబ్‌వే లోనుంచే కొండవద్దకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఈ సబ్‌వేకు అనుకుని ఉన్న కొండ భాగాన్ని పటిష్ఠ పరచాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

● పాత బొడ్డుబొమ్మ సెంటర్ వద్ద

పాతబొడ్డుబొమ్మ సెంటర్ వద్ద రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం పిల్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ రోడ్డంతా గుంట్లు పడింది. ఇటుగానే కెనాల్‌రోడ్డులో వినాయకుడి గుడి వద్ద నుంచి ప్రారంభమైన క్యూలు వెళతాయి. ఈ రోడ్డును బాగు చేయాలంటే అటు ఆర్ అండ్ బి గాని, ఇటు జాతీయ రహదారి విభాగం గాని, ఎవరిదైతే వారు బాగు చేయాల్సి ఉంటుంది. సమన్వయ కమిటీ సమావేశం జరిగితేనే గాని రోడ్డును ఎవరు బాగుచేయాలన్నదానిపై స్పష్టత రాదని చెబుతున్నారు.

● కుమ్మరిపాలెం సెంటర్

ఫ్లై ఓవర్ కారణంగా కుమ్మరిపాలెం సెంటర్ అస్తవ్యస్తంగా మారింది. కుమ్మరిపాలెంలో పాత రోడ్డునుంచి వాహనాలను అనుమతించడం లేదు. ముఖ్యంగా ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా దుర్గగుడి ఘాట్‌రోడ్డు పక్క నుంచి కుమ్మరిపాలెం వరకు ఉన్న రోడ్డులో ఒక భాగం బాగా మట్టిరోడ్డుగా మారింది. నిరంతరం వాహనాలు తిరుగుతూ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో గిరిప్రదక్షణ చేయాలనుకునే భక్తులకు ఇబ్బంది కరంగా మారనున్నది. భక్తుల కోసం ఒక డెడికెటేడ్ మార్గాన్ని ఇప్పటి నుంచే రూపొందించకపోతే ఇబ్బందులు పడాల్సిందే.

● రామరాజ్యనగర్ సెంటర్

గట్టువెనుక సొరంగ మార్గానికి సమీపాన ఉన్న రామరాజ్యనగర్ సెంటర్ కూడా రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. గిరి ప్రదక్షణ చేసే భక్తులు ఈ మార్గం ద్వారానే కబేళారోడ్డువైపు, చనుమోలు వెంకట్రావ్ ఫ్లై ఓవర్ వైపు వెళ్ళి పాలఫ్యాక్టరీ మీదుగా కెటీరోడ్డు, బ్రాహ్మణవీధి, రథం సెంటర్‌ల మీదుగా తిరిగి కొండకు చేరుకోవాల్సి ఉంటుంది. దుర్గగుడి ఫ్లై ఓవర్ నిర్మాణం సందర్భంగా రామరాజ్యనగర్ సెంటర్ ట్రాఫిక్ రద్దీతో ఉంటోంది. గొల్లపూడి నుంచి వాహనాలు, వన్‌టౌన్ నుంచి సొరంగంలోంచి వచ్చే వాహనాలు అన్నీ కూడా ఈ సెంటర్‌నుంచే వస్తాయి. దసరా సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదా భక్తుల కోసం ఒక డెడికేటెడ్ లైనునుగాని ఏర్పాటు చేయాల్సి వుంది.

● ఘాట్‌రోడ్డులో స్టీల్ బారికేడ్లు ● చురుగ్గా పెర్గోలా నిర్మాణం

● మహామండపం పక్కన గార్డెన్ ● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ ఏరియా

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

దసరా ఉత్సవాల పనులను ప్రారంభించాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఘాట్‌రోడ్డులో ఈసారి స్టీల్‌బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నాం. యదావిధిగా కెనాల్‌రోడ్డులోని వినాయకుడి గుడినుంచి క్యూలు ఘాట్‌రోడ్డు వరకు, ఈతరువాత అమ్మవారి దర్శనం కోసం టికెట్ క్యూలు, ఉచిత క్యూలు ఉంటాయి. అశోక్‌స్తంభం ప్రాంతంలో పాదచారులకు ఇబ్బంది లేకుండా గతంలోలా ఇనుపమెట్ల బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నాం. ఈసారి మంచినీటిని కూడా ప్యాకెట్లలో కాకుండా డ్రమ్ముల్లో ఉంచి పంపులద్వారా పట్టుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నాం. విద్యార్థులు, పిల్లలు మంచినీటి విలువ తెలుసుకోకుండా పిచికారీ చేస్తూ అడుకుంటున్నారు. పైగా ప్యాకెట్ల కంటే డ్రమ్ముల ద్వారా నీరుచౌకగా కూడా ఉంటుంది. ఘాట్‌రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. రోడ్డు పటిష్టత దృష్ట్యా దసరా ఉత్సవాల వరకు రోడ్డునువినియోగంలోకి తీసుకురావడం లేదు. ఘాట్‌రోడ్డుతో పాటు పలు పనులు కూడా పూర్తవుతున్నాయి. ఒకటో తేదీ నుంచి కెనాల్‌రోడ్డులో బ్యారికేడ్లను, క్యూలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

– దుర్గగుడి ఈఈ భాస్కర్

కుమ్మరిపాలెం సెంటర్‌లో ప్రస్తుత పరిస్థితి

పెర్గోలా పనులు

ఘాట్‌రోడ్డులో బారికేడ్లు

వచ్చే ఎన్నికలకు వైసీపీ ఖాళీ

● మంత్రులు అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి, దేవినేని, నారాయణ ఆనందబాబు, ఉమ ● ఉండవల్లి కరకట్ట వద్ద టీడీపీ నేతల సంబరాలు

కరకట్ట వద్ద కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు, విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రులు

తాడేపల్లి: తెలుగుదేశం పాలనపై నమ్మకంతోనే నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. నంద్యాల ఫలితాల సందర్భంగా సోమవారం ఉండవల్లి సీఎం నివాసానికి విచ్చేసిన మంత్రులు అచ్చెన్నాయుడు, నక్కా ఆనందబాబు, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఉండవల్లి కరకట్ట వద్ద కొద్దిసేపు విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలు భారీఎత్తున బాణాసంచా కాల్చి విజయోత్సవం నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నంద్యాల ఫలితంతోనైనా ప్రతిపక్షం కళ్లు తెరవాలన్నారు. ముఖ్యమంత్రిని తిడితే ఓట్లు రాలవని వైసీపీ నేతలు గుర్తించాలని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లోగా వైకాపా ఖాళీ అవ్వడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. నంద్యాల ఫలితంతో ప్రభుత్వ బాధ్యత ఇంకా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో 2019 ఎన్నికలకు సిద్ధమవుతామని చెప్పారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటింటికీ తిరిగినా ప్రజలు తిరస్కరించారని, జగన్ ఇప్పటికైనా తన ధోరణి మార్చుకుని హుందాగా వ్యవహరించాలన్నారు. మరోమంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా వున్నారని మరోసారి స్పష్టమైందన్నారు. అరాచకాలు, అలజడులు సృష్టించే వారికి నంద్యాల ఫలితం తగిన గుణపాఠమన్నారు. జగన్ 15 రోజులు నంద్యాలలో మకాం వేసి ప్రచారం చేసినా ప్రజలు అతన్ని నమ్మలేదని వ్యాఖ్యానించారు. మరోమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు ఓట్లు వేయరని, అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని, ఇకనైనా జగన్‌మోహనరెడ్డి అండ్ కో పార్టీ గుర్తించాలన్నారు. నంద్యాల ఎన్నికలను 2019 రెఫరెండంగా జగన్ పేర్కొన్నారని, ఆయన అన్నట్టుగానే న్యాయం, ధర్మం వైపు నంద్యాల ఓటర్లు నిలబడి టీడీపీకి అఖండ మెజార్టీ చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల జడ్పీటీసీ దండమూడి శైలజారాణి, టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండమూడి మనోజ్‌కుమార్, షేక్ కాలేషా, మండల తెలుగు యువత అధ్యక్షురాలు వేములపల్లి మంజుషా శ్రీహరి, ఆయా ప్రాంతాల నుంచి విచ్చేసిన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల సంబరాలు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉండవల్లి కరకట్ట వద్ద వున్న సీఎం చంద్రబాబు నివాస ప్రాంతానికి చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చి నృత్యాలు చేశారు. ఇదే సమయంలో మంత్రులు, టీడీపీ నేతలు అక్కడకు రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం మరింత పెరిగింది. కొద్దిసేపటికి ముఖ్యమంత్రి సచివాలయం వెళ్లేందుకు కాన్వాయ్ ద్వారా ఉండవల్లి కరకట్ట వద్దకు రాగా అక్కడ వున్న కార్యకర్తలను చూచి ఆయన కారు దిగి అందరికీ అభివాదం చేసి వెళ్లిపోయారు.

సీఎం నివాసం సమీపంలో కార్యకర్తల సంబరాలు

రసవత్తరంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. సోమవారం సాయంత్రానికి సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగాల్లో పోటీలు ముగిశాయి. వాటికి సంబంధించి విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు.

సబ్ జూనియర్స్ విభాగంలో

సబ్ జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన గిత్తలు ప్రథమ స్థానాన్ని, కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహనన్‌రావు ఎడ్లు ద్వితీయ స్థానం, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన డీవీఆర్ మెమోరియల్ దేవభక్తుని సుబ్బారావుకు చెందిన ఎడ్లు తృతీయ స్థానంలో నిలిచాయి. కృష్ణా జిల్లా ముvva గ్రామానికి చెందిన చేతన్ గిత్తలు నాలుగో, కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లికి చెందిన చిలకపాటి రాజీవ్‌కు చెందిన ఎడ్లు ఐదో స్థానంలో నిలిచాయి.

పోటీలో తలపడుతున్న ఎడ్లు

వ్యవసాయ విభాగంలో..

వ్యవసాయ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండల కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లు ప్రథమ, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన దేవభక్తుని సుబ్బారావు ఎడ్లు ద్వితీయ, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమంగళూరుకు చెందిన తనుబోతు రవిశంకర్‌రెడ్డి ఎడ్లు తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లికి చెందిన మోటమర్రి జక్రియ్య గిత్తలు నాలుగో, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండముడుగుల హర్షవర్ధన్ గిత్తలు ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు నగదు బహుమతులు అందజేశారు.

దసరా ఉత్సవాల నిర్వహణకు సమాయత్తం

● చీఫ్ సెక్రటరీతో సమావేశానికి సన్నద్ధం ● ఆ తర్వాతే దుర్గగుడి ట్రస్ట్‌బోర్డు సమావేశం
● అంతరాలయ దర్శన టికెట్ రూ.150కి తగ్గింపుపై చర్చ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రానున్న దసరా ఉత్సవాల నిర్వహణ, ఇతర అంశాలపైన రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ వద్ద చర్చించేందుకు దుర్గగుడి అధికారులు సమాయత్తమవుతున్నారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు అమ్మవారి అంతరాలయ దర్శనం టికెట్ ధర రూ.300 నుంచి రూ.150కు తగ్గించాలని ప్రతిపాదించింది. అయితే తొలి సమావేశంలో ఇదే అంశం ప్రస్తావనకు వచ్చినా తీర్మానం రూపంలో ఉంటే ఆలోచిద్దామని దేవస్థానం అధికారులు చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు ఇదే అంశాన్ని చీఫ్ సెక్రటరీకి వివరిస్తే ఆయన రూ300 రుసుం కొనసాగిస్తారన్న అభిప్రాయంతో అధికారులున్నారు. ట్రస్ట్‌బోర్డు మాత్రం రూ.150 మాత్రమే ఉండాలని పట్టుబడుతున్నారు. చీఫ్ సెక్రటరీతో వచ్చేనెల ఒకటో తేదీన సమావేశం జరిగే అవకాశం ఉన్నట్టు దేవస్థానం వర్గాల సమాచారం. ఆతర్వాత 3, 4 తేదీల్లో ట్రస్ట్‌బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. ఉత్సవాలలో భక్తులకు సదుపాయాలపై కూడా ట్రస్ట్‌బోర్డు సభ్యులు సమీక్షిస్తున్నట్టు తెలుస్తోంది. బోర్డుసభ్యులు అమ్మవారి ఉత్సవాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, సాధారణ సమయంలో కూడా భక్తులు మెచ్చేలా గుడిలో ఏర్పాట్లు ఉండాలనే అంశంపై వివిధస్థాయిల్లో నిపుణులతో చర్చిస్తున్నారు.

డబ్బు కొట్టు..
పోస్టు పట్టు!

● శాప్ కోచ్ పదవులకు రూ.50వేలు డిమాండ్
● మధ్యవర్తులుగా అవుట్ సోర్సింగ్ ప్రతినిధులు
● బెంబేలెత్తుతున్న అభ్యర్థులు
● మంత్రి రవీంద్ర వద్దకు పరుగులు
● విజిలెన్స్ కోర్టుకు కోచ్ కేసు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : క్రీడా దినోత్సవం సాక్షిగా కోచ్ పదవుల పందేరం బట్టబయలైంది.. శాప్ అధికారుల నిర్లక్ష్యంతో అవుట్‌సోర్సింగ్ ముసుగులో కోచ్ పదవులను మార్కెట్లో విక్రయానికి పెట్టారు. 'కడితే కట్టు లేకపోతే లేదు, ఏంటీ డిస్కషన్, నువ్వు కాకపోతే ఇంకొకళ్లు' అంటూ అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు ప్రశ్నించిన అభ్యర్థులపై ఎదురుదాడికి దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. న్యాయం చేయాలంటూ వారు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించారు. కోచ్ పదవులకు అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు రూ.50వేలు కడితేనే పోస్టింగ్ ఆర్డరు ఇస్తామన్న అవుట్‌సోర్సింగ్ వ్యవహారంపై విజిలెన్స్ సీరియస్ అయింది. అవుట్‌సోర్సింగ్ నిర్వాహకుల తీరును వ్యతిరేకిస్తూ క్రీడా మంత్రి రవీంద్రను కలిసేందుకు సుమారు 17మంది అభ్యర్థులు విజయవాడకు సోమవారం చేరారు. అయితే ఆయన కాకినాడలో ఉన్నారని తెలియడంతో అభ్యర్థులు అక్కడి నుంచి శాప్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడా సరైన స్పందన రాకపోవడంతో అదే సమయంలో అక్కడకు వచ్చిన విజిలెన్స్ అధికారులకు అభ్యర్థులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పూర్తి వివరాలను సేకరించిన విజిలెన్స్ డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీసు ఆర్.విజయపాల్ అక్కడికక్కడే శాప్ అధికారులకు, అవుట్ సోర్సింగ్ నిర్వాహకులతో ఫోన్లో సంభాషించారు.

పాల్వంచలో పదనిసలు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం 100 మంది కోచ్‌ల నియామకం కోసం అభ్యర్థులను పర్‌ఫెక్ట్ అవుట్‌సోర్సింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ద్వారా ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు. ఏపీలో నియామకాలను తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాల్వంచలో నిర్వహించారు. దీనిపై పలువురు ప్రశ్నించగా తమ బ్రాంచ్ కార్యాలయం పాల్వంచలో ఉన్న కారణంగా ఇంటర్వ్యూలు కూడా అక్కడే నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సమాధానమిచ్చారు. అయితే అసలు తతంగం తర్వాత మొదలయింది. ఇంటర్వ్యూలు పూర్తి చేసి మొదటి దఫా 38 మందిని ఎంపిక చేశారు. వారందరినీ ఒక్కొక్కరు రూ.50వేలు చెల్లించాల్సిందిగా కోరారు. అయితే ఏ ప్రాతిపదికన డబ్బు అడుగుతున్న విషయం కూడా అభ్యర్థులకు తెలియజేయలేదు. ఈ నెల 22న ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కోచ్ నియామకాలకు ఎలాంటి డబ్బు డిమాండ్ చేసినా తనను సంప్రదించాలని ప్రకటించడంతో, ఆయన్ను కలిసి సమస్యను వివరించాలన్న ఉద్దేశంతో అభ్యర్థులు విజయవాడకు చేరుకున్నారు.

మాట మార్చిన అవుట్‌సోర్సింగ్

డబ్బు అడిగిన విషయాన్ని ఒప్పుకున్న నిర్వాహకులు ఆ మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ కింద వసూలు చేస్తున్నట్టు చెబుతున్నారు. రెండేళ్ల బాండ్ పిరియడ్‌లోపు ఉద్యోగం మానేస్తే రూ.50వేలు వెనక్కు ఇవ్వబోమని, కొనసాగేవారికి మాత్రమే ఇస్తామంటూ స్పష్టం చేస్తున్నారు. అయితే ఆ విషయాన్ని అభ్యర్థులకు ముందుగా ఎందుకు చెప్పలేదంటూ డీఎస్పీ ప్రశ్నించగా, నిర్వాహకుల వద్ద సమాధానం లేదు. వెంటనే నిబంధనల్లో ఆ నియమాన్ని చేర్చి అభ్యర్థులకు వివరిస్తామని విజిలెన్స్ అధికారికి చెబుతున్నారు.

మాకేం సంబంధం లేదు

విషయం తెలుసుకున్న శాప్ అధికారులు ఆ వసూళ్లకు శాప్‌కు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. తమను కలిసిన అభ్యర్థులకు కూడా అదే చెప్పామని అంటున్నారు. అయితే అభ్యర్థుల వివరణ అందుకు భిన్నంగా ఉంది. సమస్యను శాప్ దృష్టికి తీసుకెళ్లగా "కట్టమంటే కట్టండి, లేకపోతే మానేయండి. మాకేం సంబంధం, అది మీ ఇష్టం" అంటూ స్పష్టత లేని సమాధానాలు చెబుతున్నారంటూ ఆరోపిస్తున్నారు. డబ్బులు చెల్లించిన వారికి కేవలం ఒక రశీదును అందిస్తూ బాండ్ పిరియడ్ అయిన తరువాత కలవమని నిర్వాహకులు చెబుతున్నారని అభ్యర్థులు వివరిస్తున్నారు. ఇప్పటికే విజయవాడకు చెందిన ఇద్దరు కబడ్డీ మహిళా క్రీడాకారులు ఇలా చెరో రూ.50వేలు చెల్లించినట్టు సమాచారం. అభ్యర్థుల ఆరోపణలను నమోదు చేసుకున్న విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించారు.

చర్యలు తప్పవు : విజిలెన్స్ డీఎస్పీ

అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు చెప్పే సమాధానాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఏ ప్రశ్న అడిగినా ఇకనుంచి అమలు చేస్తామంటూ చెబుతున్నారు. డబ్బు వసూలుకు, శాప్ అధికారులకు మాత్రం ఏం సంబంధంలేదని అంటున్నారు. సమస్యను మంత్రి సమక్షానికి కూడా తీసుకెళతాం. అభ్యర్థుల ఫిర్యాదుమేరకు కేసును పరిశీలించి, ఆరోపణ నిర్ధారణ అయితే సంస్థ టెండరును రద్దుచేయడమో, లేదా అభ్యర్థులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలు తీసుకుంటాం.

క్రీడా సంబరాలు

సెపక్ తక్రా

జలక్రీడల ప్రదర్శన

- ఏడాదిగా ఊపందుకున్న జిల్లా క్రీడాభివృద్ధి
- రానున్న కాలంలో మరింత ముందుకు
- చొరవ తీసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అధికారుల నిర్లక్ష్యంతో జిల్లా క్రీడలకు ముసురు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఒలింపిక్ క్రీడల్లో వరుస బంగారు పతకాలు సాధించిన హాకీ ఎవరెస్ట్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తుంటారు. ఆ క్రీడాకారుణ్ణి గుర్తుచేసుకుంటూ ప్రతీఏటా పలు క్రీడలు నిర్వహిస్తారు. జిల్లాలో 'క్రీడా వికాసాల పేరిట క్రీడా మైదానాల అభివృద్ధి, రూ.5లక్షల చొప్పున 248 మైదానాల మరమ్మతులు, అకాడమీల ఏర్పాటు' ఇదీ ఏడాదిగా జిల్లా క్రీడా రంగం అభివృద్ధిపై స్థితిగతులు. మంగళవారం క్రీడా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని క్రీడా ప్రత్యేకతలపై "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక కథనం.

అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని ఇబ్బందికర సంఘటనలు మినహా జిల్లా క్రీడారంగానికి ఈ సంవత్సరం ప్రోత్సాహకరంగానే ఉందని చెప్పాలి. బ్యాడ్మింటన్ నుంచి పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, ఆర్చరీ నుంచి అర్జున అవార్డు కైవసం చేసుకున్న అమూల్యమైన ఘటనలు కూడా ప్రస్తుత సంవత్సరంలోనే జరిగాయి. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నగరంలోని విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

● ముఖ్యమంత్రి చొరవతో

నవ్యాంధ్రను క్రీడాంధ్రగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆశయాల మేరకు 13 జిల్లాలకు ప్రత్యేక అర్హతలు కల్పిస్తూ పలు సౌకర్యాలను క్రీడా శాఖ మంత్రి, శాప్ అధికారుల నేతృత్వంలో నిర్ణయాలు జరిగాయి. రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో 11 క్రీడలకు సంబంధించి క్రీడా రంగాలకు సంబంధించిన అకాడమీల ఏర్పాటుకు రంగం సిద్ధం కాగా, అందులో రెండు క్రీడలకు ఒక అకాడమీ గుడివాడకు మంజూరయింది. జలక్రీడలకు సంబంధించి రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో అకాడమీల స్థాపనకు ఎంపిక చేయగా, జిల్లాలోనే రెండు ప్రాంతాలను గుర్తించారు. విజయవాడ సమీపంలోని ఫెర్రీలో ఈ జలక్రీడ నిమిత్తం మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించగా, నాగాయలంకలో 67 సెంట్ల స్థలాన్ని మంజూరు చేశారు. విజయవాడలో ప్రారంభించనున్న జలక్రీడా అకాడమీకి సంబంధించిన నమూనా కార్యక్రమాన్ని మంత్రి కొల్లు రవీంద్ర పున్నమిఘాట్ వద్ద ప్రారంభించారు. త్వరలో అకాడమీ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్నట్లుగా మంత్రి ప్రకటించారు.

● అధికారుల తప్పిదాలు

రాష్ట్ర ప్రభుత్వ కృషికి క్రీడాధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందించడంలేదనే చెప్పాలి. ప్రతీ అసోసియేషన్‌కు పోటీ సంఘాల పేరుతో తలనొప్పులు నానాటికీ పెరుగుతున్నా.. పరోక్షంగా సమర్థిస్తున్నారే తప్ప పరిష్కరించడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాప్ కోచ్‌ల నియామక పద్ధతిని అస్తవ్యస్తంగా నిర్వహించి, అడ్డంగా దొరికిపోయిన అధికారులు తప్పిదాన్ని ఎండీ బంగార్రాజు నెత్తిన పెట్టబోయారు. అదికాస్తా రివర్స్ అవడంతో చతికిలపడ్డారు. ఇలా కొన్ని చిన్న విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వార్తల్లోకెక్కుతున్నారు.

● క్రీడా దినోత్సవ ప్రత్యేకతలు

జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కబడ్డీ, హాకీ, వాలీబాల్ క్రీడలను పలు క్రీడా అసోసియేషన్ల తరఫున 28వ తేదీన నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథుల ద్వారా బహుమతులు అందజేయనున్నారు. అలాగే జిల్లా నుంచి అర్జున, ద్రోణాచార్య అవార్డులు సొంతం చేసుకున్న వారికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

బెట్టింగ్ మోత మోగింది

- గెలుపోటములపై జిల్లాలో కోట్లలో బెట్టింగ్ ● బెజవాడలోనూ భారీగా
- టీడీపీ, వైసీపీ ... 1-3 , 1-1, 1- 2 రెట్లు ● సర్వేలకు ముందు 1కి మూడు రెట్లు వైసీపీ ఆఫర్ ● సర్వేల తర్వాత 1 కి 2, ఎలక్షన్ ముందు 1కి1 తగ్గిన వైసీపీ
- ఉప ఎన్నికల పలితాలతో భారీగా నష్టపోయిన వైసీపీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాల ఉప ఎన్నిక కృష్ణాజిల్లాలో బెట్టింగ్ మోత (బ్యాంగ్) మోగించింది. గెలుపోటములపై జిల్లా, నగర వ్యాప్తంగా కోట్లాది రూపాయలలో బెట్టింగ్ జరగ్గా.. నంధ్యాల ఉప ఎన్నికల ఫలితాల నేపథ్యంలో వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోగా.. తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో లబ్ధి పొందాయి. నంధ్యాల ఎన్నికలు టీడీపీ, వైసీపీలకు రాజకీయంగా ఎంత వేడి పుట్టించాయో బెట్టింగ్ జోరుతో అంతగా పతాక స్థాయికి తీసుకు వచ్చి .. ఎన్నికల ఫలితాల తీర్పుతో వైసీపీకి అంతులేని ఖేదాన్ని మిగిల్చి పెట్టింది.

ఉప ఎన్నికల నేపథ్యంలో, జిల్లాలోని గుడివాడలో వైసీపీ శ్రేణులు తమ పార్టీయే గెలుస్తుందన్న ధీమాతో బెట్టింగ్‌ల పర్వానికి తెరతీశాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ పార్టీ గెలుస్తుందని లక్ష రూపాయల పందెం కాస్తే రెండు లక్షల రూపాయలను ఇస్తామంటూ రెచ్చగొట్టాయి. మొవ్వ, పామర్రు , గుడివాడలలో భారీగా ఈ తరహా బెట్టింగ్‌లు జరిగాయి. ఒక్క రోజులోనే కోటి రూపాయల మేర బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది. వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు భారీగా 1 - 2 బెట్టింగ్‌కు పాల్పడగా... ఇదే సందర్భంలో విజయవాడలో ఏకంగా 1- 3 బెట్టింగ్‌కు పాల్పడ్డారు. ఇవన్నీ సర్వేల ముందు వరకు జరిగిన బెట్టింగ్‌లు.

అయితే సర్వేల తర్వాత వైసీపీ శ్రేణులు మళ్ళీ 1 - 3 ఆఫర్ నుంచి 1 - 2 ఆఫర్‌కు తగ్గారు. ఎన్నికల ముందు రోజు 1 - 1 ఆఫర్‌కు వైసీపీ శ్రేణులు పరిమితమయ్యాయి. ఆది నుంచి టీడీపీ శ్రే ణులను కవ్విస్తున్న వైసీపీ శ్రేణులకు ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు టీడీపీ శ్రేణుల నుంచి బెట్టింగ్‌లో ప్రతి సవాల్ ఎదురైంది. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుస్తుందన్న సర్వే ఫలితాలతో పాటు, పార్టీ పరిశీలకుల అభిప్రాయాలు, రాజకీయ విశ్లేషకుల వాదనలను దృష్టిలో ఉంచుకుని ధీమాతో టీడీపీ శ్రేణులు కూడా సై అన్నాయి. లక్షకు రెండు లక్షల ఆఫర్‌తో కవ్వించాయి. దీంతో భారీగా బెట్టింగ్‌లు జరిగాయి. మొదటి ఐదు రౌండ్లకు సంబంధించి భారీగా బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది. రౌండ్ రౌండ్‌కు టీడీపీ ఆధిక్యతలో నిలవటంతో .. వైసీపీ శ్రేణులలో నైరాశ్యం అలుముకుంది. ప్రతి రౌండ్‌లోనూ టీడీపీ దూసుకు పోవటం.. భారీ మెజారిటీతో విజయం సాధించటం జరిగింది. ఈ పరిణామంతో జిల్లాలోని వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోయాయి. బెట్టింగ్‌లో కోట్లాది రూపాయలు పోగొట్టుకోవటంతో పాటు.. ఆ పార్టీ పరాజయంతో శ్రేణులు కుమిలిపోగా, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఫుల్ జోష్‌తో ఉన్నాయి.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విద్యాధరపురం : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జోనల్ కమిటి సమావేశం సోమవారం భవానీపురంలోని పున్నమి ఘాట్‌లో జరిగింది.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.అబ్రహం, కెఇ శాస్త్రి మాట్లాడుతూ విజయవాడ జోన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను సేకరించి వాటి పరిష్కారానికి రాష్ట్ర కమిటి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. తొలుత నూతన జోనల్ కమిటీని నియమించారు. జోనల్ అధ్యక్షుడుగా ఎస్.యోహన్, కార్యదర్శిగా జి.ఎస్.భూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.శ్రీనివాసరావు, కోశాధికారిగా డిఎన్‌వి మల్లేశ్వరరావు, నాయక్‌తో పాటు 15 మందితో కూడిన జోనల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎ.థామస్, జోనల్ నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కల్నల్ రాములు

విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలి

చిన్న ఆవుటపల్లి(గన్నవరం): వైద్య విధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యాయనంచేసి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కల్నల్ రాములు వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. మండల పరిధిలోని చిన్న ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో రాష్ట్రంలోని 7జిల్లాల్లో గురుకుల పాఠశాలల్లో వైద్య సేవలు అందిస్తున్న నర్సులకు సోమవారం వైద్య విధానంలో వస్తున్న మార్పులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఐఎంఎ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లి కరుణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్‌ఎన్ మూర్తి, సూపరింటెండెంట్ చందర్, ఏవో తాతినేని వెంకట సుబ్బారావు(టీవీఎస్), డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అవినీతి పార్టీ నేతలకు బుద్ధి చెప్పారు

నంధ్యాల ఉప ఎన్నిక విజయోత్సవంలో టీడీపీ నేతలు

విజయవాడ: నంధ్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా జిల్లా టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ నేతలు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ అవినీతి పరులకు ప్రజా స్వామ్యవ్యవస్థలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగే అర్హత లేదని నంధ్యాల ప్రజలు తమ ఓటుతో చెప్పారన్నారు. వేల కోట్ల అక్రమాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి టీడీపీ ప్రభుత్వంపై అసత్యాలు, అభూత కల్పనలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.

ముఖ్య మంత్రికి జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

నంధ్యాల ఉప ఎన్నిక ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపాలంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన అనుచిత వాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ డిమండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో జగన్ ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా సీఎంపై విమర్శలు చేశారని మండిపడ్డారు. టీడీపీనిగెలిపించిన నంధ్యాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సంబరాల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

జిల్లాలో రహస్య బెల్ట్

● ఫోన్లలో ఆర్డర్లు - ఇళ్లకు వెళ్తున్న సీసాలు ● అసలు ధరపై రూ.20, 30 వసూలు ● ప్రభుత్వ సర్వేలో భిన్నాభిప్రాయాలు ● మద్యం అమ్మకాలపై 41శాతం మంది అసంతృప్తి

ఆంధ్రజ్యోతి, విజయవాడ : 'బెల్టు' మీద బతకడం నేర్చిన కొందరు ఇంకా దాన్ని వదల్లేకపోతున్నారు. ఈ షాపులను పూర్తిగా ఏరివేయాలని సర్కారు సంకల్పించినప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు చేశారు. బడ్డీ కొట్ల ముసుగులో నడుస్తున్న బెల్టులను తొలగించారు. బెల్టు షాపుల నుంచి వచ్చే ఆదాయాన్ని రుచి మరిగిన వ్యాపారులు చాటుమాటుగా వాటిని నడిపిస్తున్నారు. ఇళ్లలోనే గ్లాసులను గలగల లాడిస్తున్నారు. మనిషితో పని లేకుండా సెల్‌ఫోన్లలో కథ నడిపించేస్తున్నారు. ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చిన తర్వాత బెల్టు షాపులకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 15 షాపులు, రెండు బార్ల లైసెన్స్‌లను రద్దు చేశారు. బెల్టు షాపులకు సంబంధించి 172 మందిని అరెస్టు చేసి, 168 కేసులు నమోదు చేశారు. మరో 1860 మందిపై బైండోవర్ కేసులు పెట్టారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ఇంకా దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అయినా కొన్ని గ్రామాల్లో రహస్యంగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. కొత్త మద్యం విధానం ముందున్న పరిస్థితి కంటే ఇప్పుడు కొంత మెరుగుపడినప్పటికీ కొందరి ప్రముఖుల అండదండలతో బెల్టు వ్యవహారం అత్యంత రహస్యంగా నడుస్తోంది.

సమయాలు కుదించడంతో సంతోషం

కొత్త మద్యం విధానం, జిల్లాలో అమలు జరుగుతున్న విధానంపై ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 12 ప్రశ్నలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది. అందులో మద్యం అమ్మకాల సమయాలను రాత్రి 11 నుంచి 10 గంటల వరకు తగ్గించడంపై 88శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 2615 మందిని ప్రశ్నించగా 2313 మంది నిర్ణయం మంచిదేనని చెప్పారు. 271 మంది బాగోలేదని, మరో 31 మంది తమకేమీ తెలియదని జవాబిచ్చారు. బెల్టు షాపుల నియంత్రణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై మొత్తం 8,718 మంది అభిప్రాయాలను సేకరించారు. అందులో 51శాతం మంది అంటే 4,450 ఇంకా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. 37 శాతం, అంటే 3187 మంది బెల్టు షాపుల సంఖ్య తగ్గిందన్నారు. 355 మంది తమకు తెలియదని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్దగా ప్రభావం చూపడం లేదని 726 మంది సమాధానం చెప్పారు. జిల్లాలో మద్యం అమ్మకాలను నియంత్రించాలని 8941 మంది (93శాతం) మంది అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రెండు మార్గాల్లో...

కేసు కావాలంటే కేసు.... మూడు కేసులు కావాలంటే మూడు కేసులు... ఇదీ ఒకప్పటి పరిస్థితి. బెల్టు మాట వినిపించకుండా చేయాలంటే మద్యం అమ్మకాలను నియంత్రించాలని ప్రభుత్వం భావించింది. ఏ బ్రాండ్ అయినా ఆరు సీసాలకు మించి అమ్మడానికి వీల్లేదని నిబంధనలు విధించింది. ఒకప్పుడు బెల్టు షాపుల్లోకి కేసుల కొద్దీ సీసాలను తీసుకొచ్చిన వ్యాపారులు ఇప్పుడు కొత్త ఎత్తుగడ మొదలుపెట్టారు. మద్యం షాపుల వ్యాపారులకు ఫోన్లలో ఆర్డర్లు ఇవ్వడం మొదలుపెట్టారు. వాటిని రహస్యంగా ఇళ్లలోకి తరలిస్తున్నారు. షాపులోని సిబ్బందే వాటిని తరలిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నందిగామ, నూజివీడు, జగ్గయ్యపేట, చల్లపల్లి ప్రాంతాల్లో ఈ తరహా వ్యవహారం సాగుతున్నట్లు సమాచారం. ఇలా చేసినందుకు సీసాపై ఎమ్మార్పీ కంటే రూ.20 నుంచి 30లు అధికంగా వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. దీన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు కొట్టిపారేస్తున్నారు. దీనిపై నిఘా పెట్టామని, ప్రస్తుతం ఎక్కడా అలాంటి ఛాయలు కనిపించడం లేదని చెబుతున్నారు. కొంతమంది బెల్టు వ్యాపారులు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేసుకుని మందు కోసం పంపుతున్నారు. ఒకరిని షాపునకు పంపడం ఆరు సీసాలు తెప్పించుకోవడం, మళ్లీ అదేవ్యక్తిని రెండోసారి పంపడం చేస్తున్నారు. ఇలా సరుకు సంఖ్యను పెంచుకుంటున్నారు. మూడో కంటికి తెలియకుండా ఇళ్లలో రహస్యంగా మందు విక్రయిస్తున్నారు.

మా దృష్టికొచ్చింది

సత్యప్రసాద్, ఉపకమిషనర్, ఎక్సైజ్ శాఖ

ఫోన్లలో ఆర్డర్లు తీసుకుని లిక్కర్‌ను కొంతమంది మద్యం వ్యాపారులు సరఫరా చేస్తున్నారన్న విషయం మా దృష్టికొచ్చింది. దానిపై నిఘా పెట్టాం. పక్కాగా అన్నీ పరిశీలిస్తున్నాం. ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాల్లోగానీ, నివాస గృహాల మధ్యగానీ రహస్యంగా బెల్టు షాపులు నడిపితే ప్రజలు మాకు ఫిర్యాదు చేయవచ్చు.

కాలం చెల్లిన బస్సులతో అగచాట్లు

● సిద్ధార్థ వైద్య కళాశాలలో మూలనపడిన రెండు వాహనాలు ● కొత్త వాటికి మోక్షం లేదు ● భయాందోళనలో వైద్య విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రి : కాలంచెల్లిన బస్సులతో వైద్య విద్యార్థులు కళాశాల నుంచి పాత ఆస్పత్రికి, అక్కడి నుంచి సిద్ధార్థ వైద్య కళాశాలకు భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. సిద్ధార్థ వైద్య కళాశాలకు మూడు బస్సులున్నాయి. వాటిలో రెండింటికి కాలం చెల్లడంతో సంబంధిత అధికార్లు పక్కన పెట్టారు. ఉన్న ఒక్క బస్సులోనే విద్యార్థులు రోగులకు సేవలందించడానికి రోజూ వైద్య కళాశాల నుంచి పాతప్రభుత్వాస్పత్రికి వెళ్తున్నారు. అక్కడ విధులు ముగించి తిరిగి కళాశాలకు చేరుకుంటారు. ఈవిధంగా ఒక్క బస్సే రోజుకు మూడుసార్లు వైద్య కళాశాల నుంచి పాత ప్రభుత్వాస్పత్రికి విద్యార్థులను తీసుకువెళుతుంది. ఈ బస్సు కాలపరిమితి కూడా ఎప్పుడో ముగిసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. దీంతో ఏ క్షణమైనా బ్రేక్ ఫెయిల్ అయితే విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇటీవల అనేక మంది విద్యార్థులు ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. వైద్య కళాశాలకు చెందిన బస్సులకు కాలం చెల్లిందని సంబంధిత అధికారులకు తెలిపినా చర్యలు తీసుకోకపోవడంపై పలువురు వైద్య విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి కామినేని మాటలు నీటి మూటలేనా?

ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ దృష్టికి ఈ సమస్యను ఇటీవల పలువురు వైద్య విద్యార్థులు తీసుకువెళ్లారు. త్వరలో కళాశాలకు కొత్త బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నా హామీ మాత్రం నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

ఆందోళనలో వైద్య విద్యార్థులు, సిబ్బంది

కాలం చెల్లిన బస్సులో విద్యార్థులను తరలించడం సమంజసం కాదని సంబంధిత ఉద్యోగులు అధికార్లకు తెలిపినా ప్రయోజనం శూన్యమని తెలుస్తోంది. కేవలం పది కిలోమీటర్లు దూరం కూడా లేని పాతప్రభుత్వాస్పత్రికి వెళ్లడం వల్ల వచ్చే ప్రమాదం ఏమీ లేదని ఒక అధికారి అన్నట్లు సమాచారం. ప్రమాదానకి పది కిలో మీటర్లు అవసరం లేదు వంద అడుగుల్లోనే జరగరానిది జరిగితే మా పరిస్థితి ఏమిటని వైద్య విద్యార్థులు విమర్శిస్తున్నారు.

పట్టించుకోని ఎంసీఐ బృందాలు

పలు దఫాలుగా ఎంబీబీఎస్, పీజీ సీట్లు పెంచడానికి తగు సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయా లేవా అన్న విషయంలై ఇటీవల కొత్త, పాత ప్రభుత్వాస్పత్రుల్లో ఎంసీఐ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. వాటిల్లో బ్లడ్‌బ్యాంక్, లైబ్రరీ, ఆపరేషన్ థియేటర్లు వైద్య విద్యార్థుల వసతి సౌకర్యాలు పరిశీలించారు. ఎవరూ కూడా బస్సుల పరిస్థితి పరిశీలించకపోవడం విమర్శలకు తవిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు విద్యార్థులు, సిబ్బంది సంక్షేమం దృష్ట్యా కాలం చెల్లిన బస్సులను పక్కనపెట్టి కొత్త బస్సులను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని వారు కోరారు.



ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే : శశాంక్, ప్రిన్సిపాల్

విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. వారి సౌకర్యార్థం ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుని నడిపే ప్రయత్నం మొదలు పెట్టాం. అందుకు సంబంధించిన ఫైల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ (డీఎంఈ) కార్యాలయంలో ఉంది. ఆదేశాలు రాగానే బస్సు ఏర్పాటు చేస్తాం.

అర్ అండ్ బీ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు, పక్కన బూరగడ్డ రమేష్‌నాయుడు, ఫణికుమార్ తదితరులు

2019లోనూ ఇవే ఫలితాలు

● అభివృద్ధి, సంక్షేమానికే నంద్యాల ప్రజలు పట్టం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు అర్జునుడు

మచిలీపట్నం రూరల్ : 2019లో కూడా తెలుగుదేశం పార్టీయే విజయఢంకా మోగిస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. అర్ అండ్ బీ అతిథి గృహంలో నంద్యాల విజయంపై సోమవారం విలేకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వల్లే ప్రజలు పట్టం కట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత, పాలనా దక్షతపై నమ్మకంతో పార్టీని గెలిపించారన్నారు. జగన్ చేసిన పనికిమాలిన విమర్శలను ప్రజలు అసృహించుకున్నారన్నారు. ఇక నుంచైనా ఆయన వాస్తవాలు మాట్లాడాలనీ, ఆర్థిక నేరగాళ్లకు, ప్రజల సొమ్ములు దోచుకున్న వారికి మద్దతు పలకరన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు.

ఐరన్ లెగ్ రోజాను వెంటేసుకుని తిరిగే ఆయనకు కాకినాడలో కూడా పరాభవం తప్పదన్నారు. మూడేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు పట్టం కట్టారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు అన్నారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పి.వి.ఫణికుమార్, లంకిశెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం అర్జీల పరిష్కారంలో జిల్లా ముందంజ : కలెక్టర్

విజయవాడ : 'మీ కోసం' అర్జీలు పరిష్కరించడంలో జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 22 వేల అర్జీలకుగాను ఇప్పటివరకు 12 లక్షల 16 వేలు పరిష్కరించామన్నారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. టెలీ కాన్ఫరెన్సులు, సమీక్షా సమావేశాలు నిర్వహించి అర్జీలు పరిష్కరించడంతో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

క్రీడా అకాడమీల్లో ప్రవేశానికి ఎంపికలు రేపటి నుంచి

లబ్బీపేట స్పోర్ట్స్ : క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొల్పనున్న ఆకాడమీల్లో ప్రవేశం కోసం ఈనెల 30, 31 తేదీల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి.రమణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం (గుడివాడ), కోడెల శివప్రసాదరావు స్టేడియం (నరసరావుపేట) ఆకాడమీల్లో ప్రవేశానికి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో పైతేదీల్లో ఎంపిక జరుగుతుందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పేర్కొంది. జిల్లా స్థాయిలో పాల్గొనలేకపోయిన బాలబాలికలు (18ఏళ్ల లోపు వారు) రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాంశాల్లో నైపుణ్యం ఉన్న ధృవపత్రాలతో నేరుగా రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనవచ్చని, మున్సిపల్, తహసీల్దార్, పాఠశాల, పంచాయతీ వారు జారీ చేసిన జనన ధ్రువీకరణపత్రం, పదో తరగతి మార్కుల జాబితాతో రాష్ట్ర కీడ్రా అకాడమీ ఎంపికకు హాజరు కావచ్చన్నారు. పాల్గొనే క్రీడాకారులకు రవాణా చార్జీలు, దినసరి భత్యం, దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి వసతి కల్పిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఎంపికకు హాజరు కావాలన్నారు.

క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపిక నేటి నుంచి

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 విభాగం కార్యదర్శి సిహెచ్.శేషు, ఆర్ఐవో ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈనెల 29వ తేదీ బాక్సింగ్, తైక్వాండో, 30న హాకీ, 31న ఫుట్‌బాల్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు. 31వ తేదీ రైఫిల్ షూటింగ్‌లో ఉదయం ఆరు గంటలకు లైలా గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో ఎంపికలు జరుగుతాయని, హాజరయ్యే వారు ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలలో రెగ్యులర్ ఇంటర్ చదువుతూ 1999 జనవరి ఒకటి తర్వాత పుట్టిన వారై వుండాలని, పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలన్నారు.

'మీ ఇంటికి మీ భూమి'

అర్జీలు 34 వేలు

- సెప్టెంబరు నుంచి పరిష్కార పత్రాలు జారీ
- వీడియోకాన్ఫరెన్సులో కలెక్టర్ శాఖలవారీ సమీక్ష

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఈనెల 1 నుంచి జిల్లాలో ప్రారంభమైన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా 34,353 అర్జీలు రైతుల నుంచి అందాయని కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా శాఖల పనితీరును ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'మీఇంటికి మీభూమి' రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. అర్జీలకు సంబంధించిన పరిష్కార పత్రాలు సెప్టెంబరు నుంచి వీఆర్వోలు అమలు చేస్తారన్నారు. అన్ని శాఖలు ప్రణాళికాబద్ధంగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రతి పంచాయతీలో సాలెడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో పది సెంట్ల భూమిని తక్షణం సేకరించాలన్నారు. దీని ద్వారా ఇంటింటి నుంచి చెత్త సేకరించే ప్రక్రియ చేపడతామన్నారు. డిసెంబరు నాటికి అన్ని పంచాయతీల్లో ఈ ప్రక్రియ మొదలు కావాలన్నారు. ప్రయోగాత్మకంగా

వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పెదపారుపూడి, నిమ్మకూరు, ఆత్కూరు పంచాయతీలలో ఈ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. డిసెంబరు నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఇంకా నిర్మించాల్సిన అంగన్‌వాడీ భవనాల కోసం ఆయా గ్రామాలలో ఐదు సెంట్ల భూమిని సేకరించేందుకు తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టులో పైలెట్ ప్రాజెక్టుగా రాగి జావతో పాటు చిక్కి పంపిణీ అన్న అమృతహస్తం పథకం ద్వారా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబరు 1న కంకిపాడు మండలంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. అలాగే విలేజ్ నర్సరీ కోసం పది సెంట్ల భూమిని, మండలంలో పల్లెవనం కోసం 50 సెంట్ల భూమిని సేకరించే బాధ్యతలు తహసీల్దార్లు తీసుకోవాలన్నారు.

'ఉపాధి' నిధులు రూ.16 కోట్లు విడుదల

ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన వేతన బకాయిలు రూ.16 కోట్లు మంజూరయ్యాయని ఆయా నిధులను కూలీల ఖాతాలకు సక్రమంగా జమ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జలసిరి కింద మంజూరైన బోర్‌వెల్స్‌కు తక్షణం విద్యుదీకరణ జరిగే విధంగా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంట సంజీవనికి ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి పంచాయతీలో ఐదు నుంచి పది పంట సంజీవని గుంతలు తవ్వాలన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ 84 శాతం పూర్తి

జిల్లాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ 84 శాతం పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. నూరుశాతం పూర్తికి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖాధికారులకు సూచించారు. వైరల్ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సకాలంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే నివారించడం సాధ్యమవుతుందన్నారు. తీవ్రతను బట్టి ఆయా చోట్ల వైద్యశిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేషన్ రుణాలను సమీక్షిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా 26203 యూనిట్లను లబ్ధిదారులకు అందించేవిధంగా సంబంధిత అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఘంటసాల, గుడివాడ తహసీల్దార్లకు షోకాజ్‌లు

వీడియో కాన్ఫరెన్సులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు తహసీల్దార్లకు షోకాజ్‌లు జారీచేస్తూ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. వీడియో కాన్ఫరెన్సు జరుగుతుండగా, ఘంటసాల, గుడివాడ తహసీల్దార్ల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో జరుగుతున్న సమీక్ష గురించి ఆరా తీశారు. సమీక్షలో నిమగ్నం కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ హెచ్చరించారు. అధికారులు తీరు మార్చుకోపోతే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

'మీకోసం' అర్జీల పరిష్కారంలో మనమే టాప్

మీ కోసం అర్జీల పరిష్కారంలో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ లక్ష్మీకాంతం వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే మీ కోసం అర్జీల పరిష్కారం కృష్ణాలోనే అధికంగా జరుగుతోందన్నారు. సమిష్టి కృషితో దీనిని మరింత వేగవంతం చేయాలన్నారు. అలాగే ఈ-ఆఫీస్ అమలు భేషుగ్గా ఉందన్నారు. రెవెన్యూశాఖ ద్వారా 23 వేలు, పంచాయతీరాజ్ శాఖ 15 వేలు, జడ్పీ 5వేల ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారా పరిష్కరించడం చరిత్రలో ఇదే ప్రప్రథమమన్నారు. కలెక్టరేట్‌లో కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటుకు వెయ్యి చదరపు గజాల స్థలం కేటాయించాలని, ఆ స్థలంలో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భవనం ఏర్పాటు చేసి రెవెన్యూ, పోలీసు శాఖలు అక్కడ నుంచి మానిటరింగ్ చేస్తారన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లాలో మరింత ఉధృతం చేయాలన్నారు. ఇప్పటి వరకు కోటి 93 లక్షల మొక్కలు నాటామని, నవంబరు నాటికి ఆ సంఖ్య మూడు కోట్లకు చేరాలన్నారు. పల్లెనిద్ర కార్యక్రమం అధికారులంతా చేపట్టాలని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. చిన్నాపురంలో 17 సమస్యలు గుర్తించగా, తొమ్మిదింటిని పరిష్కరించామని, మిగిలిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మచిలీపట్నంలో ట్రాఫిక్ సమస్యలపై సత్వర చర్యలు చేపట్టి పదిరోజుల్లో మార్పులు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **81421 30517**

AJB-398653

☞ Govt. Regd. 100% Genuine మీ బంగారం బ్యాంకుల నుండి తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. సెల్ : **96520 89999**

AJB-398663

☞ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : **93999 82777**

AJB-392179

సినిమా ఛాన్స్

☞ **గౌతమ్ ఆర్ట్స్ వారి ప్రొడక్షన్ నెం.2** ఊహల్లో జీవితాలు చిత్రంలో నటించుటకు హీరో, హీరో ఫ్రెండ్స్-4, విలన్స్-3, కావలెను. సంప్రదించండి. సెల్ : **98669 97829,**

AJB-398665

COMMERCIAL SPACE

☞ పెనమలూరు సెంటర్‌లో 3000 Sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ for Lease or Rent. బ్యాంక్స్ & సూపర్ మార్కెట్స్ సంప్ర. సెల్ : **94901 95439, 94413 32222**

AJB-392177

REAL ESTATE

☞ **నవ్యాంధ్ర రాజధాని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్** & IT పార్క్ దగ్గరలో చెన్నై - కలకత్త హైవే ప్రక్కన నివాసాలకు అనుకొని తక్కువ ధరలో స్పాట్ బుకింగ్‌పై వెంచర్ ఓపెనింగ్ : 27-8-17, సండే సందర్భంగా 5 గ్రా. గోల్డ్ కాయిన్ కలదు. సెల్ : **81210 55998**

AJB-398578

PLOTS FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. 4,900/-, 8,200/- మీ సొంతం సంప్ర. సెల్ : **95057 22843**

AJB-362

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో** 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్‌లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్: **99493 73454**

AJB-478

WANTED

★ **విజయవాడ** ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులో పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. ఏదైనా డిగ్రీ. జీతం రూ. 15 వేలు. **9379920404**

AJQ-120699

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

చిల్లకల్లులో వ్యాపారి కుచ్చుటోపి

- రూ.కోటిన్నరతో కుటుంబ సభ్యులతో పరారీ
- లబోదిబోమంటున్న బాధితులు
- పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం

జగ్గయ్యపేట రూరల్: మండలంలోని చిల్లకల్లులో రూ.కోటిన్నరకు కుచ్చుటోపిపెట్టి ఓ వ్యాపారస్తుడు కుటుంబంతో పరారైన సంఘటన స్థానికంగా సంచలనం కలిగించింది. బాధితుల కథనం ప్రకారం.. గుజరాత్ రాష్ట్రం పోర్‌బందర్ ప్రాంతానికి చెందిన పి. శైలేష్ పది సంవత్సరాల క్రితం వినాయక విగ్రహాలను తయారు చేసేందుకు చిల్లకల్లు వచ్చాడు. అతడు చిల్లకల్లు మండల కార్యాలయానికి సమీపంలో స్థలం కొని ఇల్లు నిర్మించుకున్నాడు. వ్యాపార అవసరాల కోసం ఒకరికి తెలియకుండా మరొకరి నుంచి అలా 30 మంది నుంచి కోటిన్నర వరకు అప్పుగా తీసుకున్నాడు. ఈ ఏడాది వినాయక విగ్రహాలు పెద్దఎత్తున అమ్ముడుపోవడంతో డబ్బులు అడిగిన వారందరికి సోమవారం డబ్బులు తీసుకువెళ్లాలని చెప్పాడు. ఉదయం అతని నివాసానికి రాగా ఎక్కడి సామాను అక్కడే వదిలేసి కుటుంబ సభ్యులతో పరారైనట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న బాధితులంతా అతని ఇంటి వద్దకు చేరుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. శైలేష్‌కు అప్పుగా ఇచ్చినవారిలో కోటీశ్వరుల నుంచి కూలీనాలీ చేసుకునేవారు కూడా ఉండటం విశేషం. గ్రామానికి చెందిన వనమ్మ అనే వృద్ధురాలు ఇటీవల రెండు లక్షల రూపాయలు ఇచ్చానని లబోదిబోమని విలపిస్తుంది. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె పెళ్లి కోసం దాచుకున్న డబ్బు విగ్రహాలకు పెట్టుబడి తక్కువైందని, వెంటనే సద్దుబాటు చేస్తామంటే ఇచ్చామని ఇప్పుడు ఏమిచేయాలో పాలుపోవడంలేదని వాపోయాడు. శైలేష్ ఇల్లు కూడా తాకట్టులో ఉన్నట్లు సమాచారం.

వ్యాపారి శైలేష్ ఇంటి వద్ద కూర్చున్న బాధితులు

ముచ్చటగా మూడోసారి..

(మొదటి పేజీ తరువాయి)

ముగియనున్న నేపథ్యంలో దానిని మరో 12 నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోర్టు, పరిశ్రమలకు అవసరమైన భూములను తొలుత భూసేకరణ ద్వారా తీసుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. దానిలో భాగంగానే 2015 ఆగస్టు 29న భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిపై రైతుల నుంచి అప్పట్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో భూసేకరణకు బదులుగా భూ సమీకరణ తెరపైకి వచ్చింది. ఆ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ రైతుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే వస్తోంది. ఫలితంగా భూ సేకరణ గడువును ప్రతి ఏడాది పెంచుతూ వస్తున్నారు. రెండేళ్లుగా పొడగింపు కార్యక్రమం జరుగుతోంది. పోర్టు, పరిశ్రమల ఏర్పాటు కోసం నోటిఫికేషన్ ఏర్పాటు చేసినప్పటికీ మొదటి ప్రాధాన్యత పోర్టు నిర్మాణానికి ఇవ్వడంతో సంబంధిత భూములు భూ సమీకరణ ద్వారా తీసుకోవడం జరుగుతోంది. పోర్టు కోసం దాదాపు 5300 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, వీటిలో ప్రభుత్వ అసైన్డ్ భూములు 3014.43 ఎకరాలు కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు ఇప్పటికే అప్పగించారు. మిగిలిన ప్రైవేటు పట్టా భూములు 2282.20 ఎకరాలకు భూ సమీకరణ జరుగుతుండగా, ఇప్పటి వరకు 600 ఎకరాలకు మాత్రమే రైతుల నుంచి అంగీకార పత్రాలు లభించాయి. మిగిలిన భూముల కోసం కసరత్తు జరుగుతోంది.

ఎంయూడీఏ అధికారులతో పాటు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందుకోసం కృషి చేస్తున్నారు. ఈనేపథ్యంలో భూ సమీకరణకు రైతులు ముందుకు రాకపోతే భూ సేకరణ ద్వారా పోర్టు భూములు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. దానిలో భాగంగానే భూసేకరణ నోటిఫికేషన్ గడువు పొడిగింపు జరుగుతోంది.

14427 ఎకరాలకు నోటిఫికేషన్ జారీ...

పోర్టు, పరిశ్రమల కారిడార్‌కు సంబంధించి 14427 ఎకరాల పట్టాభూములకు జారీ చేసిన నోటిఫికేషన్ గడువు మరో ఏడాది పాటు పొడగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. వీటిలో పోర్టుకు సంబంధించిన భూములు 2282.20 ఎకరాలు ఉండగా, ఆయా భూములు మేకావానిపాలెంలో 89.77 ఎకరాలు, గోపువానిపాలెంలో 712.86 ఎకరాలు, కరగ్రహారంలో 741.39, మంగినపూడిలో 392.05, పోతేపల్లిలో 33.18, తవిసిపూడిలో 412.95 ఎకరాలు ఉన్నాయి. అలాగే ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించిన 12144.86 ఎకరాలు బందరు మండలంలో 20 గ్రామాలతో పాటు పెడన మండలం కాకర్లమూడిలో ఉన్నాయి. ఆయా గ్రామాల వారీగా ఇండస్ట్రియల్ కారిడార్ భూములు గోపువానిపాలెంలో 120.94 ఎకరాలు ఉండగా, మంగినపూడిలో 478.36 ఎకరాలు, తవిసిపూడిలో 1496.07, పోతేపల్లిలో 234.34, కరగ్రహారం 656.24, మేకావానిపాలెం 426.37, పల్లెతుమ్మలపాలెం 102.58, రుద్రవరం 136.63, కొత్తపూడి 618.19, పోలాటితిప్పలో 389.72, బందరు వెస్ట్ 1275.37, గుండుపాలెంలో 95.3, గోకవరం 527.55, పొట్లపాలెం 572.69, బొర్రపోతుపాలెం 687.9, బుద్దాలపాలెం 859.31, కోన 2071.97, అరిసేపల్లి 376.99, హుస్సేన్‌పాలెం 144.86, మాచవరం 68.38, పెడన మండలం కాకర్లమూడిలో 804.29 ఎకరాలు ఉన్నాయి.

దారి కనుక్కోండి

జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..

నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.

కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?

ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!

కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

స్ఫూర్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి

సామాజిక పింఛన్ల సొమ్ము స్వాహా

- తిరువూరు మునిసిపల్ కార్యాలయ ఉద్యోగి నిర్వాకం
- లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన సొమ్ము మాయం
- 2015 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకు డీఆర్‌డీఏకు జమ కాని వైనం
- దర్యాప్తుపై మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు

తిరువూరు: ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు భరోసా కల్పించేందుకు నెలనెల అందిస్తున్న పింఛను సొమ్మును లక్షల్లో మునిసిపల్ కార్యాలయ ఉద్యోగి కైంకర్యం చేసినా అధికారులు పట్టించుకోక పోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నెలవారి అందిస్తున్న పింఛను నగదును లబ్ధిదారులకు ప్రతినెల ఒకటి నుంచి 10 లోగా అందించాలి. ఒక లబ్ధిదారుడు ఒక నెల అందుబాటులో లేక పోతే తదుపరి నెలలో రెండు నెలల పింఛను సొమ్ము అందిస్తుంటారు. పింఛను సొమ్ము పంపిణీ చేయగా మిగిలిన నగదును డీఆర్‌డీఏ శాఖకు జమ చేయాల్సి ఉంటుంది. తిరువూరు మునిసిపాలిటిలో 2015 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకు మిగిలిన పింఛను సొమ్ము నేటికీ డీఆర్‌డీఏ శాఖకు అందిన దాఖలాలు లేవు. ఈ ఏడాది మే 19న, జులై 4న డీఆర్‌డీఏ సిబ్బంది మునిసిపల్ కార్యాలయంకు వచ్చి పింఛను సొమ్ముపై ఆరా తీయడంతో పెద్దమొత్తంలో నగదు గోల్‌మాల్ అయినట్లు వెలుగు చూసింది. పట్టణ పరిధిలో మొత్తం 2,184 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో వృద్ధాప్య పింఛన్లు 682, వితంతు పింఛన్లు 1,134, అభయహస్తం పింఛన్లు 61, దివ్యాంగుల పింఛన్లు 277, గీతకార్మికుల పింఛన్లు 30 ఉన్నాయి. ఇందుకు గాను నెలకు రూ.22,40,500 మునిసిపాలిటికి ప్రభుత్వం నిధులు ఇస్తుంది.

ఈ కార్యాలయంలో ఎ-1, ఎఫ్-1 సీట్లు పర్యవేక్షిస్తున్న ఒక ఉద్యోగి ఈ నగదు డ్రా చేసి కార్యాలయంలో మరికొందరు ఉద్యోగుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ నిమిత్తం అందించేవాడు. ఈ ఉద్యోగులు పంపిణీ అనంతరం మిగిలిన నగదు సదరు ఉద్యోగికి అందించేవారు. అలా మిగిలిన నగదు డీఆర్‌డీఏ శాఖకు ఈ ఏడాది మార్చి వరకు జమ అయిన దాఖలాలు లేవు. సొమ్ము నియమించారు. ప్రస్తుతం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పట్టణంలో పింఛన్ల లబ్ధిదారుల బ్యాంక్ ఎకౌంట్లకు మరల్చడంతో నగదు సక్ర మంగా వారికి చేరుతోంది.

కొన్ని సాంకేతికపరమైన సమస్యలతో 56

తిరువూరు మునిసిపల్ కార్యాలయం

దుర్వినియోగం సమాచారం డీఆర్‌డీఏ సిబ్బంది గుర్తించి మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసేందుకు మునిసిపల్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కార్యాలయంలో ఒక ఉద్యోగిని దర్యాప్తు చేయాలని స్థానిక అధికారులు ఆదేశించినా ఆ ఉద్యోగి తన వల్ల కాదని తేల్చి చెప్పడంతో మునిసిపల్ మేనేజర్‌నే దర్యాప్తు అధికారిగా మందికి ట్యాబుల ద్వారా అందిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా మిగిలిన పింఛను సొమ్ము డీఆర్‌డీఏ శాఖకు పంపక పోవడంపై మునిసిపల్ కమిషనర్ జి.రఘు కుమార్‌ను వివరణ కోరగా, తాను ఈ విషయంపై సంబంధిత ఉద్యోగికి నోటీసు పంపటం జరిగిందని, లబ్ధిదారుల జాబితా ప్రకారం పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ సాయికృష్ణ

ఎస్పీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎస్.సాయికృష్ణ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి యడవల్లి లక్ష్మణరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రొటోకాల్‌లో భాగంగా జిల్లాకు వచ్చిన అధికారులు జిల్లా జడ్జిని కలవాల్సి ఉంటుంది. దీనిలో భాగంగా ఎస్పీ జిల్లా జడ్జిని కలిశారు - **మచిలీపట్నం-లీగల్**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నందిగామరూరల్: మండలంలోని ఐతవరం జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. కంచికచర్ల మండలం కునికినపాడు గ్రామానికి చెందిన వట్టికొండ సుబ్బారావు(45) నందిగామలో నివాసం ఉంటున్నాడు. స్వగ్రామానికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా, బైక్ అదుపు తప్పి అదే మార్గంలో వస్తున్న బస్సును ఢీకొట్టడంతో కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతిచెందిన సుబ్బారావు

అశ్లీల నృత్య ప్రదర్శన నిర్వాహకులపై కేసు

నూజివీడు రూరల్: నూజివీడు మండలం పాతరావిచర్ల గ్రామంలో అశ్లీల నృత్య ప్రదర్శనపై పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలోని లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక చలువ పందిళ్ల వద్ద ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో గుడివాడ నుంచి తీసుకు వచ్చిన యువతి అశ్లీల నృత్య ప్రదర్శనలు చేస్తుండగా దాడిచేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు నూజివీడు రూరల్ ఎఎస్సై ఎస్.ఆర్.కె.రెడ్డి తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బొర్రా సాంబశివరావు, బెజవాడ సత్యనారాయణ, మరీదు హరిబాబు, మరీదు మల్లికార్జునరావు, మరీదు సీతారామయ్య, మరీదు నాగరాజు, బెజవాడ సాంబశివరావుతో పాటు యువతిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న నిర్వాహకులు

మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి వారం జైలు

నూజివీడు: నూజివీడు పట్టణంలో ఈనెల 26, 27 తేదీల్లో జరిపిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 8 మంది పట్టుబడ్డారని పట్టణ ఎస్సై కుమార్ తెలిపారు. వారిని సోమవారం నూజివీడు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఐదుగురికి రూ.1,500 జరిమానా, మరో ముగ్గురికి ఏడురోజుల పాటు జైలు శిక్షను విధించారని తెలిపారు.

అదృశ్యమైన విద్యార్థి తండ్రికి అప్పగింత

నూజివీడు రూరల్: అదృశ్యమైన నూజివీడు మండలం వెంకటాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని పోలీసులు సోమవారం తండ్రికి అప్పగించారు. కళాశాలలో చదువుతున్న రాజమండ్రికి చెందిన కోరుమిల్లి జగదీష్‌కుమార్ ఈనెల 22న అదృశ్యమైనట్లు నూజివీడు రూరల్ పోలీసుస్టేషన్‌లో తండ్రి శ్రీనివాస్ 24న ఫిర్యాదు చేశారు. నూజివీడు రూరల్ పోలీసులు గాలించి జగదీష్‌కుమార్ ఆచూకీ కనుగొని తండ్రికి అప్పగించారు.

భార్య ప్రవర్తనతో భర్త ఆత్మహత్యా యత్నం

ముసునూరు: భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని ఊరు నుంచి వెళ్లిపోవడంతో మనస్తాపం చెందిన భర్త ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ముసునూరు ఎస్సై కె.శివరాయణ తెలిపిన వివరాల ప్రకారం, ముసునూరు మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన దాకరపు నాగరాజు భార్య అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. వారిద్దరు గ్రామం నుంచి వెళ్లిపోవడంతో మనస్తాపం చెందిన నాగరాజు ఆదివారం మధ్యాహ్నం పురుగులమందు తాగాడు. అతడిని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

భార్యను రోకలిబండతో కొట్టి చంపిన భర్త

వివాహేతర సంబంధం నేపథ్యం ● పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగుబాటు

గంపలగూడెం: మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్యను భర్త రోకలిబండతో మోది హత్య చేశాడు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి పెనుగొలను దళితవాడలో జరిగింది. మండలంలోని పెనుగొలను దళితవాడకు చెందిన కమలకుమారి (27)కి ఇనుపనూరి లక్ష్మయ్యతో 14 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు సంతానం ఉన్నారు. లక్ష్మయ్య లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా పెనుగొలను గౌడబజారులో ఉంటున్న వ్యక్తితో కమలకుమారి వివాహేతర సంబంధం పెట్టుకొంది. ఈ వ్యవహారంపై భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. లక్ష్మయ్య భార్యను పుట్టిల్లు అయిన పుట్రేలకు పంపించి వేశాడు. పెదమనుషులు పంచాయితీ పెట్టి మరలా కమలకుమారిని భర్త వద్దకు పంపించారు. అయినప్పటికీ ఆమె వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారంపై తేల్చడానికి పథకం వేసిన లక్ష్మయ్య లారీకి వెళుతున్నానని బయలుదేరి వెళ్లాడు. మధిరకు సమీపంలో గల ఆత్కూరు అడ్డరోడ్డు వద్ద నుంచి తిరిగి ఇంటికి వచ్చాడు. భార్యను తలుపు తీయమని అడగ్గా వెంటనే తీయలేదు. అనుమానంతో పదేపదే తలుపుకొట్టడంతో కమలకుమారి తలుపుతీసింది. నీళ్ళుపెట్టమని భార్యకు చెప్పి లక్ష్మయ్య ఇంట్లో ఉన్న వ్యక్తి కోసం వెతకడం మొదలుపెట్టాడు. మంచం కిందనే ఉన్న వ్యక్తిపై అక్కడే ఉన్న రోకలిబండతో లక్ష్మయ్య దాడిచేయగా అక్కడి నుంచి ఆ వ్యక్తి పరారయ్యాడు. కమలకుమారి తలపై లక్ష్మయ్య రోకలిబండతో గట్టిగా మోదడంతో తీవ్రగాయాలైన ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. వెంటనే తన ఇద్దరు పిల్లలతో లక్ష్మయ్య పోలీసుస్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. తిరువూరు సీఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలి తల్లి నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కమలకుమారి మృతదేహం (ఇన్‌సెట్‌లో) కమలకుమారి పాతచిత్రం

తోట్లవల్లూరులో కోడి పందేలపై దాడి

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు శివారు కనకదుర్గమ్మ కాలనీలో సోమవారం కోడి పందేలపై ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో దాడి చేశారు. ఇద్దరు పందెంరాయుళ్లను అరెస్టు చేసి రెండు కోడిపుంజులను, రూ.430 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బావమరిది దాడిలో బావకు గాయాలు

నూజివీడు రూరల్: నూజివీడు మండలం కొత్తరావిచర్ల గ్రామంలో భార్యా భర్తల మధ్య వివాదం నేపథ్యంలో సోమవారం బావపై బావమరిది దాడిచేసి గాయపరిచాడు. పాతరావిచర్ల గ్రామంలోని రైసుమిల్లు నుంచి తాను బియ్యం తీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో బావమరిది లావు రాంబాబు కొందరు వ్యక్తులతో కలిసి తనను పొలాల్లోకి లాక్కెళ్ళి కొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు బీమరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీమరాజును చికిత్స నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. దీనిపై దర్యాప్తు చేయనున్నట్లు నూజివీడు రూరల్ ఎఎస్సై ఎస్.ఆర్.కె.రెడ్డి తెలిపారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = --------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20
సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178
సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832
ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: విఐపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

రోడ్లపై దమ్ము చక్రాలతో తిరుగుతున్న ట్రాక్టర్లు ● గోతులు పడి పాడవుతున్న రోడ్లు

మచిలీపట్నం-రూరల్: ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో యథేచ్ఛగా తిరుగుతుండటంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. దమ్ము చక్రాల తాకిడికి రోడ్లపై ఏర్పడిన గోతుల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని చిన్నాపురం నుంచి కె.పి.టి.పాలెం వరకు వేసిన తారు రోడ్డుపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో ధ్వంసమై వాహనదారులకు నరకప్రాయంగా మారింది. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో వేసిన అతి తక్కువ కాలానికే రోడ్లు పాడవుతున్నాయి. దాదాపు పది గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లకు బిగించిన దమ్ము చక్రాలు రోడ్డుకు తగలకుండా ఉండేందుకు కొన్ని పరికరాలను బిగించాల్సి ఉంటుంది. అయితే ట్రాక్టర్ల యజమానులకు అవగాహన లేక వాటిని ఉపయోగించడం లేదు. రోడ్లపై గుంతలు పడితే వాటిని పూడ్చటానికి ఏళ్లు పడుతుందని, అప్పటి వరకు ఈ నరకయాతన తప్పదని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగకుండా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దమ్ము చక్రాలతో పాడైన వాడపాలెంలోని ప్రధాన రహదారి

కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

కలెక్టరేట్ వద్ద దళిత నాయకుల దీక్షలు

మచిలీపట్నం-టౌన్: మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం బందరు దళిత సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దళిత జేఏసీ నాయకుడు మారుమూడి విక్టర్‌ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. రాజకీయ పార్టీల కతీతంగా నాయకులు జక్కుల ఆనందబాబు, బి.రామారావు, రాజేశ్వరరావు, ప్రాణ్, వినోదరావు, చంద్రశేఖర్, ఎం.కోటేశ్వరరావు, మధుకర్, కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, గణేష్, కుమారి, లింగం ఫిలిఫ్, బేతపూడి రవి, పాండు, యువరాజు, చక్రపాణి తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ఇంటి వద్దకు వచ్చిన పూల మొక్కలను కొంటున్న మహిళలు

పూల మొక్కలకు డిమాండ్

మచిలీపట్నం-టౌన్: వర్షాకాలం కావడంతో పట్టణంలో పూల మొక్కలు పెంచడంపై మహిళలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. స్థానిక కోనేరుసెంటర్, గాంధీబొమ్మ సెంటర్, రైతుబజార్ల వద్ద పూలమొక్కలు దొరుకుతున్నాయి. మొక్కలు పెంచేవారికి పురపాలక సంఘం ప్రధాన పార్కులో ఉచితంగా మొక్కలు ఇస్తున్నారు. ఇంటింటికీ తిరిగి మొక్కలు అమ్మేవారు కూడా వస్తుండటంతో మహిళలు తమకు నచ్చిన మొక్కలను కొంటున్నారు. గులాబి, మల్లి, చేమంతి మొక్కలు ఎక్కువగా అమ్ముడవుతున్నాయి.

విద్యార్థులకు శ్లోక పఠనం పోటీలు

మచిలీపట్నం-టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొజ్జిలిపేట ట్రాన్స్‌ఫారం సెంటర్‌లోని వినాయక చవితి పందిరిలో సోమవారం శ్లోకాల పఠన పోటీలు నిర్వహించారు. రాజుపేట లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు భవ్య తేజస్వి, యశశ్రీ బహుమతులు సాధించారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

మచిలీపట్నం-రూరల్: నంద్యాలలో టీడీపీ ఘన విజయంతో మండలంలోని గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు మేళతాళాలతో సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో టీడీపీ నాయకులు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. డప్పులు వాయిస్తూ కార్యకర్తలు సందడి చేశారు. చిన్నాపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, చిట్టిపాలెం, పోలాటితిప్ప తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు తీసుకున్నారని, కార్పొరేషన్ల రుణాలు, రైతులు, మహిళలకు రుణమాఫీతో ప్రజాభిమానం చూరగొన్నారని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. సమాజంలో కక్ష సాధింపులకు పాల్పడేవారిని, అహంకారంతో మాట్లాడేవారిని ప్రజలు అసహ్యించుకుంటారని జగన్ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి లక్ష్మణ్, నీటి సంఘ అధ్యక్షుడు వీరంకి నాగమునీశ్వరరావు, పొలాటితిప్ప గ్రామ సర్పంచ్ మోకారాజు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుల హర్షం

మచిలీపట్నం-టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సులేమాన్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బుట్టాయిపేటలోని కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నంద్యాలలో ఎన్నికల ప్రచారానికి మంత్రి రవీంద్ర, తాను వెళ్ళామని, ఆ సమయంలో ముస్లిం మైనారిటీ ఓటర్లు తమ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కాపుగంటి గోపీ, షేక్ మౌలాలి, అల్లాభక్షు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో సంబరాలు చేస్తున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యకర్తలు

కొత్త మొక్కలు నాటారు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మచిలీపట్నం-టౌన్: కలెక్టరేట్ ప్రాంగణంలో సమావేశపు గది ఎదురుగా కలెక్టర్ లక్ష్మీకాంతం నాటిన మొక్క ఎండిపోయిందని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితం కావడంతో కలెక్టరేట్ అధికారులు స్పందించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో సోమవారం కొత్త మొక్కలు నాటారు. మిగిలిన మొక్కలకు నీళ్ళు పోశారు.

బాల భటులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలి

మచిలీపట్నం-టౌన్: బాల భటులకు పాఠశాలల్లో ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలని డా.ఉడత్తు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్కౌట్ ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న టీచర్లకు ఉడత్తు శ్రీనివాసరావు ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. కాలువల్లో, చెరువుల్లో పడిన వారికి చేయవలసిన ప్రథమ చికిత్సపై ఆయన అవగాహన కల్పించారు. పక్షవాతం వచ్చే ముందు రోగికి ఉండే లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.కైలాసపతి, శ్రీనివాసరావు, రాజు, రజియాబేగం, వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటలో రెండో రైతుబజారు

మునిసిపల్ పాఠశాల వెనుక ఉన్న స్థలంలో ఏర్పాటుకు నిర్ణయం

మచిలీపట్నం-టౌన్: రెండు లక్షల జనాభా ఉన్న బందరు ప్రజల అవసరాలకు మరో రైతు బజారు అవసరమని గుర్తించిన ప్రజాప్రతినిధులు స్థానిక రాజుపేట మునిసిపల్ పాఠశాల వెనుక ఉన్న స్థలంలో రెండో రైతుబజారు ఏర్పాటుకు నిర్ణయించారు. జన్మభూమి సభల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రి రవీంద్ర రెండో రైతుబజారు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ప్రస్తుత రైతు బజారుకు దివిసీమ నుంచి ఎక్కువగా రైతులు కూరగాయలు తీసుకు వస్తుంటారు. రాజుపేట రైతుబజారుకు కూరగాయలను తీసుకు వచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నారు. దీంతో పురపాలక సంఘం రైతుబజారుకు కావలసిన స్థలాన్ని మార్కెటింగ్ శాఖకు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఇక మార్కెటింగ్ శాఖ రైతు బజారుకు కావలసిన షెడ్లు, కార్యాలయం, కంప్యూటర్లు, తూనికలు వగైరా సమకూర్చ వలసి ఉంది. స్థలాన్ని పరిశీలించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ వారంలో రానున్నారు.

రైతుబజారుకు రాజుపేట మునిసిపల్ స్కూల్ వెనుక ఎంపిక చేసిన స్థలం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతారు. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,00,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా

	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)

స్పైస్‌జెట్

హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)

ట్రూజెట్

హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

ప్రకాష్‌కు గిడుగు పురస్కారం

గుడివాడ (రాజేంద్రనగర్) : తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ కవి, రచయిత చలపాక ప్రకాష్‌కు గిడుగు రామ్మూర్తి అందజేస్తున్నట్టు తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్‌బి. ప్రసాద్ సోమవారం తెలిపారు. స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి పంతులు 135వ జయంతి నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో భాషాభిమానులు, సాహితీవేత్తలు పాల్గొనాలని కోరారు.

సైకాలజిస్టుల ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీధర్, రాజేష్

బి. శ్రీధర్

రాజేష్

గుడివాడ (రాజేంద్రనగర్) : సమాజంలోని మానసిక రుగ్మతలను పారదోలేందుకు సైకాలజిస్టులకు శిక్షణ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్స్ ఫెడరేషన్(ఏపీఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఉపాధ్యాయుడు బి.శ్రీధర్, ఏఎన్‌ఆర్ కళాశాల అధ్యాపకుడు సిరిపురపు రాజేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏఎన్‌ఆర్ డీఈడీ కళాశాల అధ్యాపకుడు మన్నే మహంతి ముఖర్జీ ఎన్నికయ్యారు. విజయవాడలోని త్రివేణి మహిళా డిగ్రీకళాశాలలో ఆదివారం రాత్రి ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా మహంతి, రాజేష్‌లను సోమవారం ఏఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ కోశాధికారి కె.ఎస్.అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సిరిపురపు శంకర్, వైస్ ప్రిన్సిపాల్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.రాజశేఖర్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేడు మానసిక రోగాలు అధిక మయ్యాయని, వాటి నివారణకు ఏపీఎఫ్ శ్రమిస్తుందన్నారు. వ్యాకులత, ఒత్తిడి, ఆందోళన, ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యవంతుల్ని చేస్తూ వాటి బారిన పడకుండా ఏపీఎఫ్ సమాజ హితం కోసం పలు సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తుందన్నారు.

మద్యం షాపు తొలగించాలని ధర్నా

మచిలీపట్నం-టౌన్ : పెడన కొత్తపేట రైల్వేగేటుకు దగ్గరలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలంటూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఉభయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. సీపీఎం నాయకులు మూర్తి రాజు, సీపీఐ నాయకులు కట్టా హేమసుందరరావు, బి.భ్రమరాంబ, బి.జయనాగలక్ష్మి, విజయదుర్గ, హేమలత, వసంతకుమారి, లక్ష్మీకుమారి, శ్యామలాంబ, సరోజిని తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రజక సంఘం

కలెక్టరేట్ వద్ద రజక వృత్తిదారుల ధర్నా

మచిలీపట్నం-టౌన్ : రజక సొసైటీలకు సబ్సిడీపై రుణాలు ఇవ్వాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం పట్టణశాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కాటూరి నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో సంఘ నాయకులు సిహెచ్.వెంకట రెడ్డియ్య, పి.వెంకటేశ్వరరావు, ఎం.హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. రజకులకు సామాజిక రక్షణ కల్పించాలని, గ్రామాల్లో దోబీ ఖానాలు ఏర్పాటు చేయాలని పేద రజకులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, 50 ఏళ్లు పైబడిన పేద రజకులకు పింఛను సౌకర్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.

విజయవాడ, నెహ్రూనగర్ ఉద్దిపేటకు చెందిన ఉడుముల రామోజీ గాంధీ స్వాతంత్ర్య సమరయోధుల పింఛను అప్లికేషన్ పెట్టి ఏళ్ల తరబడి కలెక్టరేట్‌కు తిరుగుతున్నాడు. ఈ రోజు మీ కోసంలో స్వాతంత్ర్య సమరయోధుల పింఛను ఇప్పించాలని అర్జీ ఇచ్చి దిగాలుగా వెళుతున్న రామోజీ గాంధీ మచిలీపట్నం-టౌన్)

శ్రీకృష్ణుడి పడక సీను ప్రదర్శనలో ఆచంట బాలాజీనాయుడు, కళాకారులు

అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శనలు

చల్లపల్లి : స్థానిక శ్రీలక్ష్మీ గణపతి స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న గణేశ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన పౌరాణిక నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విజయవాడ జై శ్రీషణ్ముఖ నాట్యమండలి నిర్వాత, నంది అవార్డు గ్రహీత, ప్రముఖ కళాకారుడు ఆచంట బాలాజీనాయుడు ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన జరిగింది. మయసభలో సుయోధన సార్వభౌముని ఏకపాత్రాభినయాన్ని ఆచంట అత్యద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకున్నారు. తన హావభావాలతో సుయోధుని పాత్రకు జీవంపోశారు. అనంతరం శ్రీకృష్ణుని పడక సీనును ప్రదర్శించగా, సుయోధునిగా బాలాజీనాయుడు, అర్జునుడిగా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన గోపవరం శ్రీనివాసరావు, శ్రీకృష్ణుడుగా నెల్లూరుకు చెందిన బి.శ్రీనివాసరావులు నటించి మెప్పించారు. ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వికలాంగుడికి మూడు చక్రాల సైకిలు పంపిణీ

మచిలీపట్నం-టౌన్ : మీ కోసంలో మూడు చక్రాల సైకిలు కోసం కలెక్టర్ లక్ష్మీకాంతంకు కలిదిండి మండలం మట్టగొయ్యకు చెందిన కె.శ్రీనివాసరావు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ వెంటనే స్పందించి వికలాంగుడికి మూడు చక్రాల సైకిలు పంపిణీ చేశారు.

తగ్గిన పాడి

మేలు జాతి పాడి పశువులు

● సబ్సిడీ రద్దుతో రైతుల ఆందోళన

● పరిమితంగా రుణాలు

● వ్యయానికి భయపడి పాడి పరిశ్రమకు దూరమవుతున్న రైతులు

ఆంధ్రజ్యోతి, గుడివాడ : ఈ ఏడాది పాడి పశువులకు రుణాలు ఇచ్చే క్రమంలో సబ్సిడీలు పూర్తిగా రద్దు చేయడం వలన గ్రామాల్లో పాడి పశువుల పెంపకంపై ప్రభావం కనిపిస్తోంది. గతంలో పాడి పశువులు, మినీ డైరీలు ఏర్పాటు చేసుకునే సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం రుణాలు ఇప్పించడంతోపాటు 25 శాతం సబ్సిడీ ఉండేది. అదే ఎస్సీ, ఎస్టీలైతే 50 శాతం సబ్సీడీ లభించేది. ప్రస్తుతం సబ్సిడీ పూర్తిగా తీసేసి మండలానికి 14 పాడి పశువులకు రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం సంకల్పించింది. ఇది కూడా జన్మ భూమి కమిటీల అమోదం పొందడం, బ్యాంక్‌ల్లో తమ వ్యక్తిగత పరపతి ద్వారానే రుణాలు పొందాల్సి ఉండడం వలన జిల్లాలో ఎక్కువ శాతం మండలాల్లో చిన్న సన్నకారు రైతులు రుణాలపై పాడి పశువులను పొందలేకపోతున్నారు. మరో వైపు రుణాలపై పొందే పాడి పశువులను హర్యానా నుంచి కొనుగోలు చేయాల్సి ఉంది. సన్న, చిన్నకారు రైతులు ఆసక్తి కనబరచనందున 2016-17కు సంబంధించి సన్న, చిన్న కారు రైతులకు రుణాలపై పాడి పశువులు అందడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు పాడి పశువులను రూ. 50 వేల నుంచి రూ. లక్ష వ్యయంతో కొనలేక చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో పసుగ్రాసాన్ని పెంచి కిలో రూ. 1 కే అందించే పథకం ఎగువ మధ్య తరగతి, పెద్ద రైతులకు మాత్రమే ఉపయోగపడుతోంది. ప్రభుత్వం పాడిపరిశ్రమకు సంబంధించి సబ్సిడీ ఎత్తివేయడం పట్ల సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పరపతి ఉంటేనే...

గతంలో ప్రభుత్వం సబ్సిడీపై పాడి గేదెలు అందించే క్రమంలో బ్యాంక్‌లపై ఒత్తిడి తెచ్చేది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు సబ్సిడీ అందిస్తూ బ్యాంక్ రుణాలపై పాడి పశువులను ఇప్పించడం వలన అనేక కుటుంబాలు జీవనోపాధి పొందేవి. ప్రస్తుతం సబ్సిడీ కూడా ఎత్తివేయడం వలన గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పాడిపరిశ్రమకు దూరమవుతున్నారు. గ్రామాల్లో సైతం ప్యాకెట్‌పాలు లభ్యమవుతున్నాయి. మరో వైపు సామాన్య, మధ్య తరగతి రైతులకు బ్యాంక్‌లలో రుణం లభించడమంటే సాధ్యమయ్యే పనికాదు. ప్రస్తుతం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండలానికి 14 పాడిపశువులను బ్యాంక్ రుణాలపై పంపిణీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది.

అధిక ఖర్చు...

బ్యాంక్ రుణం ద్వారా సామాన్య, మధ్య తరగతి రైతులు సమకూర్చుకునే పాడి పశువులను హర్యానా నుంచి మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం మండలానికి స్వల్ప సంఖ్యలో యూనిట్‌లు కేటాయించడం వలన, బ్యాంక్‌ల నుంచి సొంత పరపతితోనే రుణాలు పొందాల్సి ఉన్నందున రైతులు ముందుకు రావడంలేదు. ఆయా మండలాల్లో స్వల్పంగా మంజూరైన పాడి గేదెలను హర్యానా నుంచి కొనుగోలు చేసి తీసుకురావాలంటే తడిసి మోపెడవుతోంది. ఫలితంగా ప్రభుత్వం కేటాయించిన యూనిట్‌లు పూర్తిగా రైతులు వినియోగించుకునే పరిస్థితి కనిపించడంలేదు.

కలెక్టర్‌ను కలసిన ఏఎస్పీ

మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను సోమవారం అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ కలిశారు.

- మచిలీపట్నం-టౌన్

బుడమేరు ఆయకట్టు రైతుల ధర్నా

మచిలీపట్నం-టౌన్ : నష్టపరిహారం చెల్లించాలంటూ కలెక్టరేట్ వద్ద బుడమేరు ఆయకట్టుకు చెందిన పెదపారుపూడి మండలం మోపర్రు రైతులు, ఉంగుటూరు మండలం రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఎం.హరిబాబు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు ఈ ధర్నాకు నాయకత్వం వహించారు. ఇంకా 60 కోట్ల రూపాయల వరకు బకాయిలు అందవలసి ఉందని రైతు నాయకులు పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతుల నుంచి రెవెన్యూ అధికారులు శిస్తులు తగ్గించుకుని కట్టించుకోవడం లేదన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలి

● డీబీపీఎస్ ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దళిత బహుజన పరిరక్షణ సంఘం

మచిలీపట్నం-టౌన్ : ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం దళిత బహుజన పరిరక్షణ సంఘం (డీబీపీఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శిబిరాన్ని సంఘ రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగేశ్వరరావు ప్రారంభించి ప్రసంగించారు. గుడివాడ డివిజన్‌లో 78 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఇంకా 125 మందిని అరెస్టు చేయాలన్నారు. నూజివీడులో 68 కేసుల్లో 119 మందిని, బందరులో 44 కేసుల్లో 115 మంది, అవనిగడ్డలో 25 కేసుల్లో 37 మంది, నందిగామలో 30 కేసుల్లో 36మందిని అరెస్టు చేయవలసి ఉందన్నారు. ధర్నాలో దళిత సంఘాల నాయకులు ఎగ్గోని గాంధీ, ఆశీర్వాదం, ఎం అబ్రహం, ఎం.ప్రసాద్, రత్నరాజు, జార్జి, మోషే, ఎలీషా, జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లతో కందకు నష్టం

● రైతులు తక్షణ నివారణ చర్యలు చేపట్టాలి

ఆకుమచ్చ తెగులు సోకిన కందతోట

తెగులుతో మాడిపోతున్న కందమొక్కలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండలంలో కంద సాగుని రైతులు సుమారు 1500 ఎకరాలు వరకు సాగు చేస్తున్నారు. లంక పొలాల్లో కందతోటలు ఏపుగా పెరురుగుతున్నప్పటికీ చాలాచోట్ల తెగుళ్ల ఆశిస్తున్నాయి. తెగుళ్ల సోకితే సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఉద్యానశాఖ అధికారిణి శ్రీలక్ష్మి చెపుతున్నారు. లేకపోతే పంట దిగుబడిపై ప్రభావం చూపి రైతులకు నష్టం చేకూర్చే ప్రమాదం ఉందన్నారు.

ఆకుమచ్చ తెగులు : వర్షాకాలంలో కందకు ఎక్కువగా ఆకుమచ్చ తెగులు ఆశిస్తుంది. ముందుగా పసుపురంగు మచ్చలు ఏర్పడి క్రమేపి గోధుమరంగులోకి మారి మొక్క ఎదుగుదల లోపించి ఎండిపోతుంది. దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు 3గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కాండం లేక మొదలు కుళ్లు: వర్షపు నీరు లేదా మురుగు నీరు నిల్వ ఉంటే కాండం కుళ్లి క్రమేపి మొక్క చనిపోతుంది. ఇలాంటి పరిస్థితి ఎదురైనపుడు ట్రైకోడెర్మావిరిడిని యూరియా, వేపపండిలో కలిపి మొక్క మొదళ్లలో వేయాలి.

శ్రీలక్ష్మి, ఉద్యానశాఖ అధికారిణి

మొజాయిక్ తెగులు : ఈ తెగులు దుంపల ద్వారా లేక పేనుబంక ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు పత్రహరితాన్ని కోల్పోయి తెలుపు పసుపు రంగు మచ్చలు ఏర్పడి ఆకులు కుచించుకుపోతాయి. దీని నివారణకు లీటరు నీటిలో డైనోతోవెట్ మందుని 2 ఎంఎల్‌ని కలిపి పిచికారి చేయాలి. నాటేటప్పుడే ఆరోగ్యకరమైన దుంపలను ఎంపిక చేసుకుంటే ఈ సమస్య ఉండదని శ్రీలక్ష్మి తెలిపారు.

విజయవాడ : వెంకటస్వర్ణప్యాలెస్ 2K A/c dts

విజయవాడ : జి3 రాజ్‌యువరాజ్ 4K A/c dts
విజయవాడ : జయరామ్ A/c dts
విజయవాడ : ఊర్వశి INOX 2K A/c dts
విజయవాడ : మీరజ్ సినిమాస్ 2K A/c dts
బస్‌స్టేషన్ : వై. స్క్రీన్స్ A/c dts
లబ్బీపేట : సినీపోలీస్ 2K A/c dts
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్ 2K A/c dts
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్ 4K A/c dts
పటమట : LEPL INOX 2K A/c dts
పాయకాపురం : రవీంద్ర సినిమాస్ 2K A/c dts
పోరంకి : శ్రీనివాస A/c dts
రోజూ 2 ఆటలు : 11-30, 6-30
మచిలీపట్నం : బృందావన్ A/c dts
గుడివాడ : మినిబొమ్మరిల్లు A/c dts
నందిగామ : విజయ A/c dts

G3 Movies LLP release



విజయవాడ : శకుంతల 2K A/c dts

విజయవాడ : శైలజ 2K A/c dts
విజయవాడ : జి3 రాజ్‌యువరాజ్ 4K A/c dts
విజయవాడ : ఊర్వశి INOX 2K A/c dts
విజయవాడ : మీరజ్ సినిమాస్ 2K A/c dts
బస్‌స్టేషన్ : వై. స్క్రీన్స్ A/c dts
లబ్బీపేట : సినీపోలీస్ 2K A/c dts
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్ 2K A/c dts
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్ 4K A/c dts
పటమట : LEPL INOX 2K A/c dts
వన్‌టౌన్ : సౌమ్య dts
భవానీపురం : నీలిమ dts
పాయకాపురం : రవీంద్ర సినిమాస్ 2K A/c dts
పాయకాపురం : స్వర్ణలక్ష్మి A/c dts
గుణదల : రామ్‌గోపాల్ UFO
పటమట : శ్రీదుర్గామహల్ UFO
పోరంకి : వెంకటకృష్ణ A/c dts
కంకిపాడు : శ్రీరామచంద్ర dts
ఉయ్యూరు : శాంతి dts
పామర్రు : శివరామ్ dts
చల్లపల్లి : సాగర్ dts
మచిలీపట్నం : సిరికృష్ణ 2K A/c dts
అవనిగడ్డ : రామకృష్ణ dts
నాగాయలంక : శాంతి dts
గుడివాడ : శ్రీలక్ష్మి 2K A/c dts
గుడ్లవల్లేరు : రామకృష్ణ dts
కైకలూరు : వెంకటరమణ dts
హనుమాన్‌జంక్షన్ : శ్రీకృష్ణాటాకీస్ A/c dts
నూజివీడు : సత్యనారాయణ A/c dts
ఆగిరిపల్లి : అనుడీలక్స్ dts
ఇబ్రహీంపట్నం : వెంకటేశ్వర dts
కంచికచర్ల : శ్రీనివాస A/c dts
నందిగామ : లక్ష్మీప్రసన్న dts
జగ్గయ్యపేట : కమల A/c dts
తిరువూరు : వెంకటేశ్వర 2K A/c dts
విస్సన్నపేట : శ్రీరామ్ dts
మైలవరం : సంఘమిత్ర dts

CRAYONZ release

టీడీపీ విజయోత్సవం

నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందినందుకు సోమవారం జిల్లాలో పలుచోట్ల టీడీపీ నాయకులు విజయోత్సవం నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

తిరువూరులో కేక్ కట్‌చేస్తున్న నల్లగట్ల స్వామిదాసు

బందరులో స్వీట్లు తినిపించుకుంటున్న చైర్మన్ బాబాప్రసాద్, కొనకళ్ల బుల్లయ్య, టీడీపీ నేతలు

చల్లపల్లి సెంటర్‌లో స్వీట్లు తినిపిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

పామర్రులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కల్పన

నందిగామ గాంధీ సెంటర్‌లో విక్టరీ సింబల్ చూపుతున్న శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య

గుడ్లవల్లేరులో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు

కలిదిండిలో టీడీపీ నేతల ర్యాలీ

గుడివాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయోత్సవం జరుపుకుంటున్న చైర్మన్ యలవర్తి, టీడీపీ నాయకులు

నూజివీడులో టీడీపీ నేతల బైక్ ర్యాలీ

కంచికచర్ల వద్ద జాతీయ రహదారిపై సంబరాలు

వినాయకుడికి 50 కిలోల తాపేశ్వరం లడ్డూ బహూకరణ

కలిదిండిలో వినాయకుడికి 50 కిలోల తాపేశ్వరం లడ్డూను బహూకరిస్తున్న దాత బత్తుల హనుమంతరావు తదితరులు

కలిదిండి : కలిదిండి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి వ్యాపారవేత్త బత్తుల హనుమంతరావు కుమారుడు మణికంఠగుప్తా ఆర్థిక సాయంతో రూ. 25 వేలు విలువగల 50 కిలోల తాపేశ్వరం లడ్డూను సోమవారం బహూకరించారు. అనంతరం లడ్డూను రిక్షాపై ఊరేగించారు. లడ్డూకు ఈ నెల 31వ తేదీన వేలంపాట నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలి

క్రీడాకారులను అభినందిస్తున్న బొబ్బిలి కొండలరావు

నూజివీడు టౌన్ : గ్రామీణ స్థాయి నుంచి క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తేనే విద్యార్థి సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని, జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.శకుంతలాదేవి అన్నారు. సోమవారం నూజివీడు విక్టోరియా టౌన్ హాల్లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14, అండర్ -17 బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 30పాఠశాలల నుంచి 325మంది క్రీడాకారులు హాజరుకాగా బాస్కెట్‌బాల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి కొండలరావు, పీఈటీలు జి.సుభాష్‌చంద్రబోస్, వి.నాగరాజు, సతీష్, ఎస్.లక్ష్మి, వి.వనజ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికొకరు

అవనిగడ్డ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ తుంగల పోతురాజుకు భార్య, ఇద్దరు పిల్లలు. భార్య రజని పుట్టి అంధురాలు. కూతురు శివపార్వతి, కుమారుడు గిరిబాబులు కూడా అంధులుగానే పుట్టారు. కుమారునికి పింఛను, వైద్యసహాయం కోసం సోమవారం మీకోసంలో కలెక్టర్‌ను కలవటానికి ఒకరి వెంట ఒకరు చేయిపట్టి వస్తున్న పోతురాజును చూసిన ప్రజలకు కన్నీరు తెప్పించింది.

ఫొటో : వంగరశర్మ, ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం)

12న కీలక సమావేశాలు

సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు, ఎంపీలు

సమావేశానికి వెళుతున్న డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం - సీఎం ఎడప్పాడి పళనిస్వామి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉపముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వంల నేతృత్వంలో జరిగిన ఆ పార్టీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల సమావేశం తీర్మానించింది. ఎడప్పాడి వర్గంతో మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం వర్గం విలీనమైన తర్వాత దినకరన్ పార్టీపై పట్టు సాధించేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. తన వర్గంలోని 19 మంది శాసనసభ్యులతో ముఖ్యమంత్రి ఎడప్పాడికి మద్దతు ఉపసంహరించుకునేలా చేసి, ఆ మేరకు గవర్నర్‌కు వారి ద్వారా లేఖలు అందజేశారు.

ఈ పరిస్థితుల్లో దినకరన్ పార్టీలో అయోమయం నెలకొనేలా ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి పార్టీపదవిని, మంత్రులకున్న పార్టీ పదవులను వరుసగా తొలగిస్తున్నారు. ఇప్పటికే ఐదుగురు మంత్రులతోపాటు శాసనసభ్యులను సైతం పార్టీ పదవుల నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో పార్టీ మార్గదర్శక కమిటీ కన్వీనర్ ఒ.పన్నీర్‌సెల్వం అధ్యక్షతన స్థానిక రాయపేటలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, పార్టీ ప్రిసీడియం చైర్మన్ మధుసూదన్, మాజీ మంత్రి కేపీ మునుస్వామి, మంత్రులు దిండుగల్ శ్రీనివాసన్, జయకుమార్, సీవీ షణ్ముగం, ఎంపీ మైత్రేయన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా శశికళను, దినకరన్‌లను శాశ్వతంగా తొలగించడం కోసం చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు. సుమారు రెండు గంటలపాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు తీర్మానాలు ఆమోదించారు. తొలుతగా దినకరన్ పార్టీపరంగా చేస్తున్న నియమకాలు చెల్లవంటూ మంత్రి డి.జయకుమార్ ఓ తీర్మానం ప్రతిపాదించారు. మాజీ ముఖ్యమంత్రి జయలలిత హయాంలో పార్టీలో క్రమశిక్షణ ఉండేదని, ఇటీవలి కాలంలో పార్టీ నియనిబంధనలకు విరుద్ధంగా డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన దినకరన్ చేస్తున్న నియమాకాలు చెల్లవని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దినకరన్‌ను ఈనెల 10న పార్టీ నుంచి తొలగించామని, ప్రస్తుతం దినకరన్ పార్టీలో అయోమయం నెలకొనేలా కొత్త నియమాకాలు, తొలగింపులు చేపడుతున్నారని ఆరోపించారు. దినకరన్ చేస్తున్న నియామకాలు, మార్పులు పార్టీకి వర్తించవని పేర్కొన్నారు. అంతేకాకుండా జయలలిత గతంలో నియమించినవారు పార్టీ పదవులలో కొనసాగుతారని ఈ తీర్మానంలో స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఇప్పటి దాకా శశికళను పార్టీ ప్రధాన కార్యదర్శిగాను, దినకరన్‌ను డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగాను అంగీకరించలేదని, అలాంటప్పుడు వీరిరువురు చేస్తున్న నియమకాలు, తొలగింపులు కూడా చెల్లవని తీర్మానంలో స్పష్టం చేశారు. ఇక పార్టీ పత్రిక 'నమదు ఎంజీఆర్'ను, జయా టీవీని స్వాధీనపరచుకునేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు మైత్రేయన్ రెండో తీర్మానాన్ని ప్రతిపాదించారు. జయ తీవ్రంగా శ్రమించి లక్షలాది మంది పార్టీ కార్యకర్తల విరాళాలతో ఏర్పాటు చేసిన జయాటీవీ, పార్టీ పత్రిక 'నమదు ఎంజీఆర్' ప్రత్యర్థివర్గం చేతుల్లో ఉన్నాయని, ఈ రెండు ప్రసార మాధ్యమాలను స్వాధీనం చేసుకునేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మైత్రేయన్ పేర్కొన్నారు. మంత్రి సీవి షణ్ముగం చేసిన మూడో తీర్మానంలో.. వీలైనంత త్వరగా పార్టీ కార్యనిర్వాహక మండలి, సర్వసభ్య సమావేశాలను నిర్వహించాలని కోరారు. ఈ రెండు సమావేశాలను నిర్వహించి పార్టీలో తమకున్న పట్టును రుజువుచేసుకునే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం పార్టీ సీనియర్ నాయకులు, కోటాను కోట్లమంది కార్యకర్తలు పార్టీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కొత్త కార్యవర్గాలను ఎంపిక చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారని, వారి కోరిక మేరకు కార్యనిర్వాహక మండలి, సర్వసభ్య మండలి సమావేశాలను జరపాలని ప్రతిపాదించారు. నాలుగో తీర్మానాన్ని పన్నీర్‌సెల్వం వర్గానికి చెందిన మాజీ స్పీకర్ పీహెచ్ పాండ్యన్ ప్రతిపాదించారు. ఆ తీర్మానంలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత తన తర్వాత కూడా వందేళ్లపాటు పార్టీ చెక్కుచెదరకుండా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారని, ఆమె ఆశయాన్ని నెరవేర్చేలా పార్టీని క్రమశిక్షణతో నడిపించాలని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్ శతజయంతి ఉత్సవాలకు కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, ఆ స్ఫూర్తితోనే పార్టీని, ప్రభుత్వాన్ని క్రమశిక్షణతో నడిపేందుకు చర్యలు తీసుకోవాలని పీహెచ్ పాండ్యన్ ప్రతిపాదించారు. ఈ నాలుగు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం ప్రకటించారు.

శశికళ తొలగింపే తరువాయి: మంత్రి జయకుమార్

ఈ సమావేశానంతరం మంత్రి డి.జయకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో పార్టీ పదవి నుంచి శశికళను బహిష్కరించనున్నట్లు ప్రకటించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో కీలకమైన నాలుగు తీర్మానాలు చేశామని, అందులో ప్రధానమైనది పార్టీ సర్వసభ్య మండలి సమావేశాన్ని త్వరలో నిర్వహించి ఆమెను తొలగించడమేనని అన్నారు. ఇక రోజురోజుకు పార్టీ పదవులను తొలగించే దినకరన్‌కు కూడా అడ్డుకట్ట వేశామని, ఆయన చేస్తున్న నియామకాలేవీ పార్టీకి వర్తించవని తీర్మానం చేశామని, మెజారిటీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల మద్దతుతో ఆ తీర్మానం నెరవేరిందన్నారు.

అదేవిధంగా ప్రస్తుతం పార్టీ ఆశయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న జయా టీవీ, నమదు ఎంజీఆర్ పత్రికలను సైతం స్వాధీనం చేసుకునేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జయకుమార్ పేర్కొన్నారు.

దినకరన్‌కు మద్దతిచ్చి మనసు మార్చుకుని సమావేశానికి వెళుతున్న ఎమ్మెల్యే ఏకే బోస్- సమావేశానికి వెళుతున్న ఎంపీ సత్యభామ

సమావేశానికి వెళుతున్న శాసనసభ్యులు

పార్టీ కార్యాలయం వద్ద గుమికూడిన కార్యకర్తలు

పార్టీ నేతలను ఆహ్వానిస్తూ కేరళ చండీ మేళం వాయిస్తున్న కళాకారులు

కృష్ణారావుకు 'గిడుగు రామ్మూర్తి' పురస్కారం

నేడు ఏపీ సీఎంచే ప్రదానం

ఆంధ్రజ్యోతి, చెన్నై: తెలుగుభాష కోసం ద్రావిడదేశం అధ్యక్షుడు వి.కృష్ణారావు చేస్తున్న సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన్ని 'గిడుగు రామ్మూర్తి పంతులు' పురస్కారానికి ఎంపిక చేసింది. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును బహూకరించనుంది. విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు తెలుగుభాష దిన వేడుకలు ప్రారంభమవుతాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అధ్యక్షత వహించనుండగా, ఏపీ రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ మంత్రి భూమా అఖిలప్రియ నేతృత్వం వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ ప్రభుత్వ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సీఈఓ డాక్టర్ విజయభాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

మీరు సరే ... మా సంగతేంది?

ఓపీఎస్‌పై మధుసూదన్ , సెమ్మలై అసంతృప్తి

ఇ.మధుసూదన్ - సెమ్మలై

ప్యారీస్: ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఓపీఎస్ కోసం ధైర్యంగా నిలబడినా తమకు పదవుల్లో న్యాయం జరగలేదని అన్నాడీఎంకే సీనియర్ నేతలైన ఇ.మధుసూదన్ , ఎమ్మెల్యే సెమ్మలై తీవ్ర అసంతృప్తితో వున్నారు. జయలలిత ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో అన్నాడీఎంకే ప్రిసీడియం చైర్మన్‌గా ఇ.మధుసూదన్ , సేలం జిల్లా పార్టీ కార్యదర్శిగా సెమ్మలై పనిచేశారు. జయ మరణంతో అన్నాడీఎంకేలో ఏర్పడిన చీలికల కారణంగా ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వంలు రెండు వర్గాలుగా విడిపోయారు. తీవ్ర ప్రయత్నాల అనంతరం ఈ వర్గాలు ఇటీవలే విలీనమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో పార్టీ పదవుల పంపకాలపై ఓపీఎస్ వర్గం డిమాండ్ చేసింది. ఇందులో ఓపీఎస్‌కు డిప్యూటీ సీఎం, మార్గదర్శక కమిటీ చైర్మన్ పదవులను ఇచ్చారు. అయితే, మంత్రి పదవిని ఆశించిన సెమ్మలై, పార్టీ ప్రిసీడియం చైర్మెన్ పదవి వస్తుందని నమ్మకంతో ఉన్న ఇ.మధుసూదన్ నిరాశ చెందారు. దీంతో నిరాశకు గురైన వీరిని శాంతపరచేందుకు ఓపీఎస్ నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల ఉత్తర చెన్నైలో ఉన్న మధుసూదన్ ఇంటికి వెళ్లిన ఒ.పన్నీర్‌సెల్వం కొంతసేపు చర్చించారు. ఆయన్ను బుజ్జగించేందుకు ప్రయత్నించినట్టు సమాచారం. అయినా మధుసూదన్ అలక వీడలేదని సమాచారం. సెమ్మలైను కూడా ఓదార్చేందుకు ఓపీఎస్ ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఓపీఎస్ అనుచరవర్గ నేతల స్థితి 'వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదన్నట్టు' తయారైందని అన్నాడీఎంకే వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

సబర్బన్ రైలు ఢీకొని

ముగ్గురు యువకుల దుర్మరణం

కోడంబాక్కం రైల్వేస్టేషన్ వద్ద దుర్ఘటన





కార్తీ-మనోజ్- ప్రశాంత్ (ఫైల్ ఫొటోలు)

ఆంధ్ర జ్యోతి, చెన్నై: అజాగ్రత్త ముగ్గురు యువకుల నిండు ప్రాణాలను బలి గొంది. నిర్లక్ష్యంగా రైలు పట్టాలు దాటేం దుకు యత్నించిన ముగ్గురు యువకులను రైలు ఢీకొనడంతో వారు దుర్మరణం చెందారు. ఆదివారం అర్ధరాత్రి కోడంబాక్కం రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటన వివరాలిలా వున్నాయి... కోడంబాక్కంకు చెందిన కార్తీ (22), అజీస్ నగర్‌కు చెందిన మనోజ్ (21), డైరెక్టర్ నగర్‌కు చెందిన ప్రశాంత్ (20) ఆదివారం సాయంత్రం తమ స్నేహితులతో కలిసి బయటకు వెళ్లారు. ఈ ముగ్గురూ రాత్రి 11.30 గంటల ప్రాంతంలో తమ ఇళ్లకు వెనుదిరిగారు. వారు కోడంబాక్కం రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా అటుగా తాంబరం వెళ్తున్న రైలు వారిని ఢీకొంది. దీంతో అల్లంత దూరానికి ఎగిరిపడిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే అశువులుబాశారు. తాంబరం రైల్వే ఇన్‌స్పెక్టర్ కళైసెల్వి ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి మృతదేహాలను స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మద్యం మత్తులో వున్న యువకులు ముగ్గురూ చేతులు పట్టుకుని అతికష్టంమీద రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. కానీ ఇంతలోనే రైలు రావడంతో ప్రమాదానికి గురయ్యారు. సమీపంలోనే వున్న ఆలయం నుంచి మైకు ద్వారా భక్తిగీతాలు వస్తుండడంతో ఆ శబ్దంలో రైలు వస్తున్న చప్పుడును యువకులు గుర్తించలేకపోయినట్టు పోలీసులు భావిస్తున్నారు.

మురుగన్ ను దీక్ష విరమించమని కోరండి

నళినిని కోరిన జైలు అధికారులు

మురుగన్ భార్య నళిని

వేలూరు: మురుగన్ చేపట్టిన దీక్షను విరమించేలా అతడి తో మాట్లాడాలని అతడి భార్య నళినిని జైలు అధికారులు కోరారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకేసులో 26 ఏళ్లుగా వేలూరు పురుషుల కారాగారంలో మురుగన్, మహిళల కారాగారంలో అతడి భార్య నళిని యావజ్జీవశిక్ష అనుభవిస్తున్నారు. జైలు జీవితం విరక్తి చెందిందని పేర్కొన్న మురుగన్ తాను సజీవసమాధి అయ్యేందుకు అనుమతిం చాలని జైలు అధికారులు, ముఖ్యమంత్రికి లేఖలు రాశారు. వారి నుంచి స్పందన లేకపోవడంతో మురుగన్ 11 రోజులు గా దీక్ష చేపట్టారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం క్షీణించడంతో వైద్యులు గ్లూకోజ్‌ను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతడు దీక్ష విరమించాలంటూ జైళ్ల శాఖ ఏడీజీపీ శైలేంద్రబాబు మురుగన్ ను విజ్ఞప్తి చేశారు. అలాగే, మురుగన్ తరపు న్యాయవాది పుహళేంది కూడా మురుగన్ ను సంప్రదించి దీక్ష విరమించాలని కోరారు. ఈ నేపథ్యంలో మురుగన్ దీక్ష విరమించేలా అతడితో మాట్లాడాలని అతడి భార్య నళినిని మహిళ జైలు సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి కోరారు. అలాగే, మురుగన్ కోసం దైవప్రార్థనలు చేసిన ఖైదీలతో కూడా జైలు అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

టాస్మాక్ దుకాణానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద మహిళల ధర్నా

తిరునల్వేలి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

టి.నగర్: తిరునల్వేలి నగరం తచ్చనల్లూరులో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ మద్యం దుకాణాన్ని మూసివే యాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట మహిళలు ధర్నా నిర్వహించారు. తచ్చనల్లూరులో సుమారు వెయ్యి కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో కార్మికులే అధికంగా ఉన్నారు. నెల రోజులకు ముందు ఆ ప్రాంతంలో మద్యం దుకాణం ప్రారంభించడంతో కార్మికులు తమ రోజువారీ సంపాదనను మద్యం కోసమే ఖర్చుపెడుతున్నారు. దీనికితోడు ఆ ప్రాంతానికి చేరువగా ఉన్న స్కూలుకువెళ్లే విద్యార్థినుల పట్ల మందుబాబులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ దుకాణాన్ని మూసివేయాలని సంబంధిత అధికారులకు స్థానిక మహిళలు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహం చెందిన మహిళలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మద్యం దుకాణాన్ని మూసివేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

కొడైకెనాల్‌లో అక్రమ కట్టడాలు

నివేదిక కోరిన హైకోర్టు

ప్యారీస్: దిండుగల్ జిల్లాలో వేసవి విడిది కేంద్రమైన కొడైకెనాల్‌లో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నవంబర్ 10వ తేదీలోపు కొడైకెనాల్ మున్సిపాలిటీ కమిషనర్‌ను హైకోర్టు సోమవారం ఆదేశించింది. కొడైకెనాల్‌కు చెందిన మహమ్మద్ అలి జిన్నా హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో, షణ్ముగపురం ప్రాంతంలో తాను నిర్మిస్తున్న భవనానికి ఎటువంటి ప్రకటనలు లేకుండా మున్సిపాలిటీ అధికారులు సీలు వేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ భవనాన్ని కూల్చివేసేందుకు చేపట్టిన ప్రయత్నాలను స్టే విధించాల్సిందిగా పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్ ను సోమవారం విచారణకు స్వీకరించిన హైకోర్టు న్యాయమూర్తులు ఎం.సత్యనారాయణన్, ఎన్.శేషసాయిలతో కూడిన బెంచ్ పిటిషనర్ కోరికను పది వారాలలోపు పురపాలక సంఘం పరిశీలించాలని, అప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆదేశించింది. కొడైకెనాల్‌లో ఉన్న అక్రమ కట్టడాలను పరిశీలించి నవంబర్ 10 లోపు నివేదిక దాఖలు చేయాలని ఆ మున్సిపాలిటీ కమిషనర్‌కు న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉపాధ్యాయుల వేధింపులకు విద్యార్థిని బలి

వాషర్‌మెన్‌పేట: పాఠశాలలో ఉపాధ్యాయుల వేధింపుల కారణంగా మనస్తాపానికి గురైన విద్యార్థిని మేడపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాలు.. తిరునల్వేలిజిల్లా పాళయంకోట కోట్టూర్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ కుమార్తె హజ్రా(12) అదే ప్రాంతంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. సోమవారం ఉదయం వేకువజామున మిద్దెపైకి వెళ్లిన హజ్రా కిందికి దూకి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడివున్న చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి మార్గంమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని విచారణ జరిపి హజ్రా పాకెట్‌లో వున్న ఉత్తరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ లేఖలో.. తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు తీవ్రంగా మందలిస్తున్నారని, తనను అనుచిత వాఖ్యలతో దూషించారని, అది తనకు మనోవేదనను కలిగిస్తోందని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసివుందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న మృతురాలి

విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న భవనం. ఇన్‌సెట్‌లో మృతురాలు హజ్రా

కుటుంబీకులు, బంధువులు సంబంధించిన ఉపాధ్యాయులను అరెస్టుచేయాలని ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా చేయడంతో అక్కడ కలకలం నెలకొంది. పోలీసులు ఉపాధ్యాయులపై చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాలతో ఎంబీబీఎస్ సీటు

నలుగురిని విచారించనున్న పోలీసులు

ప్యారీస్: నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాలతో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న నలుగురు విద్యార్థులపై చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. దీనిపై పోలీసు విచారణ జరుపునున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. 2017-18వ విద్యాసంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యకళాశాలలు, దంత వైద్య కళాశాలలు, ప్రైవేటు వైద్యకళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల కౌన్సెలింగ్ జరుగుతోంది. ఇందులో కేరళ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో చదువుకొని 'నీట్' పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు పలువురు ర్యాంకుల జాబితాలో చోటుచేసుకున్నారు. వీరిలో పొరుగు రాష్ట్రాల్లో చదువుకుంటున్న రాష్ట్రానికి చెందిన విద్యార్థులు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా, కేరళ రాష్ట్రానికి చెందిన 9 మంది విద్యార్థులు అక్కడున్న వైద్య కళాశాలలు, రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఎంబీబీఎస్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారు తమిళనాడులో నివసిస్తున్న నకిలీ నివాసపత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. వీరితో పాటు వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రేటర్ చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఈ నెల 24న విల్లుపురం జిల్లాకు చెందిన అంజద్‌అలి అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపాలని కమిషనర్ ఏకే విశ్వనాథన్ జారీ చేసిన ఉత్తర్వులతో కేంద్ర నేర విభాగ అధికారుల బృందం విచారణకు సిద్ధమైంది. ఎంబీబీఎస్ సీట్లు పొందిన కేరళ రాష్ట్రానికి చెందిన 9 మంది విద్యార్థుల్లో నలుగురు నకిలీ నివాసపత్రాలు సమర్పించారని, వారిపై విచారణ అనంతరం చట్టపర మైన చర్యలుంటాయని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

లండన్ బస్సు ప్రమాదంలో ముగ్గురు తమిళుల మృతి

మృతదేహాల కోసం బంధువుల ఎదురుచూపు

ప్యారీస్: లండన్ కు విహారయాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురు తమిళుల మృతదేహాలను పంపేలా చర్యలు చేపట్టాలని వారి బంధువులు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కాంచీపురం పిళ్లయార్‌పాళయంకు చెందిన పన్నీర్‌సెల్వం (63), ఆయన సోదరి తమిళ్‌మణి, బావ అరుణ్‌సెల్వం, తంజావూరు జిల్లా కుంభకోణానికి చెందిన నలుగురు, కేరళ రాష్ట్రానికి చెందిన మరి కొంతమందితో కలసి లండన్ కు విహారయాత్రకు వెళ్లారు. శనివారం తెల్లవారుజామున వీరు ప్రయాణం చేస్తున్న మినీ బస్‌ను రెండు కంటైనర్లు ఢీకొనడంతో కాంచీపురం వాసులు సహా ఎనిమిది మంది మృతిచెందారు. ఈ నేపథ్యంలో కాంచీపురం మృతుల కుటుంబానికి చెందిన బంధువులు సోమవారం ఉదయం కలెక్టర్‌ను సంప్రదించి మృతదేహాలను లండన్ నుంచి త్వరితగతిన తరలించి, తమకు అప్పగించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

వృద్ధురాలి అకౌంట్ నుంచి రూ.1.67 లక్షల మోసం

వేలూరు: ఓ వృద్ధురాలికి ఫోన్ చేసి ఏటీఎం వివరాలు తెలుసుకున్న అగంతకుడు ఆమె అకౌంట్ నుంచి రూ.1.67 లక్షలను డ్రా చేయడంతో ఆ వృద్ధురాలు బోరున విలపిస్తోంది. పాతకాట్పాడికి చెందిన లక్ష్మి (65)కి సోమవారం ఉదయం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాము బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, మీ ఆధార్, పాన్ కార్డు నెంబర్లు చెప్పాలని కోరిన అగంతకుడు ఏటీఎం రహస్య నెంబరును కూడా కోరాడు. బ్యాంకు అధికారులని నమ్మిన లక్ష్మి వారు అడిగిన వివరాలను తెలియజేసింది. కాసేపటికి ఆమె అకౌంట్ నుంచి రూ.1.67 లక్షలు డ్రా అయినట్లు సెల్‌ఫోన్ కు మెసేజ్ రావడంతో దిగ్భ్రాంతి చెందిన ఆమె బ్యాంకు అధికారులకు తెలియజేసింది. అనంతరం తనకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తూత్తుకుడిలో డీఎంకే లాయర్ కారు దహనం

టి.నగర్ : తూత్తుకుడిలో డీఎంకే న్యాయవాదికి చెందిన లగ్జరీ కారును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పెట్రోలు పోసి తగులబెట్టారు. తూత్తుకుడి మీనాక్షిపురం ప్రాంతంలో నివసిస్తున్న సురేశ్ కుమార్ (45) డీఎంకే జిల్లా సాహిత్య విభాగం కార్యదర్శిగా, న్యాయవాదిగా ఉన్నారు. ఆదివారం రాత్రి సురేశ్ కుమార్ తన ఇంటి ఎదుట కారును పార్కింగ్ చేసి ఇంట్లో నిద్రించారు. అర్ధరాత్రి బైకుపై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆ ఇంటి ప్రాంగణంలో చొరబడి, కారుపై పెట్రోలు పోసి నిప్పంటించి మెరుపువేగంతో పారిపోయారు. కారు దగ్ధమవుతుండగా చూసి స్థానికులు సురేశ్ కుమార్‌కు తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో ఆ కారు ముందుభాగం పూర్తిగా కాలిపోయింది. మద్దియ బాక్కం పోలీసులు కేసు నమోదు చేసు

దహనమైన కారు

కుని విచారణ జరిపారు. సురేశ్ కుమార్ ఇంటి ముందున్న సీసీటీవీ కెమెరాలో నమోదైన వీడియో దృశ్యాలను పరిశీలించారు. అందులో బైకుపై వచ్చిన ఇద్దరు యువకులు కారుపై పెట్రోలు పోసి నిప్పంటించి పారిపోతుండటం కనిపించింది. ఆ వీడియో ఆధారంగా ఆ ఇద్దరి ఆచూకీ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

గుట్కా, పాన్ మసాలాల స్వాధీనం : ఇద్దరి అరెస్ట్

వాషర్‌మెన్‌పేట: కడలూరు జిల్లా బన్రూటిలో ఆదివారం రాత్రి పోలీసులు జరిపిన వాహన తనిఖీల్లో రూ.10 లక్షల విలువ చేసే గుట్కా, పాన్ మసాలాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. పుదుపేట సమీపంలో యథావిధిగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ కారును అనుమానించిన పోలీసులు దానిని అడ్డుకొని తనిఖీలు నిర్వహించారు. కారు వెనుక సీటు కింద దాచిన గుట్కా, పాన్ మసాలా బస్తాలను గుర్తించి స్వాధీనం చే

అరెస్టయిన నిందితులు, స్వాధీనం చేసుకున్న గుట్కా, పాన్‌మసాలాలు

సుకున్నారు. ఇందుకు సంబంధించి పుదుచ్చేరికి చెందిన హల్సషా, జాహిద్ అరెస్ట్ చేశారు.

తాను మరణిస్తూ... నలుగురికి కొత్త జీవితం

ప్యారీస్: తాను మరణిస్తూ మరో నలుగురికి కొత్త జీవితాన్ని అందించాడు బ్రెయిన్ డెడ్‌కు గురైన 18 ఏళ్ల యువకుడు. తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపంలోని ఆర్‌ఎన్ కండిగలో నివాసముంటున్న మారిముత్తు కుమారుడు ధనుష్కోటి (18) ద్విచక్రవాహనాల మెకానిక్‌గా పనిచేసేవాడు. ఈ నెల 25న బైక్‌పై వెళుతూ ప్రమాదంలో చిక్కుకున్న ధనుష్కోటి తలకు తీవ్రగాయాలవడంతో చికిత్స కోసం స్టాన్లీ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం ధనుష్కోటి బ్రెయిన్ డెడ్ అయినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. దీంతో అతడి కుటుంబసభ్యులు అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. డా.సెంథిల్ నేతృత్వంలోని వైద్యుల బృందం గుండె, కళ్లు, మూత్రపిండాలు, కాలేయం తదితరాలను శస్త్రచికిత్స ద్వారా తొలగించి, నగరంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నలుగురికి అమర్చారు.

రూ.20 లక్షల పాత కరెన్సీ స్వాధీనం

ఐసిఎఫ్: ప్రైవేటు బస్సులో రూ.20 లక్షల పాత కరెన్సీ నోట్లతో ప్రయాణించిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. మదురై మేలమడై చెక్‌పోస్టులో ఆదివారం రాత్రి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. చెన్నై నుంచి మదురైకి బయలుదేరిన ఓ ప్రైవేటు బస్సులో చెంఘిస్కాన్ అనే యువకుడి వద్ద వున్న బ్యాగ్‌ను పోలీసులు తనిఖీ చేశారు. అందులో రూ.500, రూ.1000 పాత నోట్లు వుండడాన్ని గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. పొంతన లేని సమాధానమివ్వడంతో పోలీసులు ఆ యువకుడిని అరెస్టుచేశారు. రూ.20 లక్షల పాత నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

వేలూరు: స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ తరగతులను కలెక్టర్ రామన్ ప్రారంభించారు. విధుల్లో పాటించాల్సిన పథకాలు, ప్రభుత్వ పథకాల అమలు తదితరాలపై ఈ శిక్షణలో బోధించనున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ సుందరరాజన్, జిల్లా రెవెన్యూ అధికారి సెంగోట్టయన్, అసిస్టెంట్ డైరెక్టర్ (శిక్షణ) శ్రీకాంత్, జిల్లా పరిశీలన కమిటీ అధికారి సుమతి సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జలాశయాల్లో పెరుగుతున్న నీటిమట్టం

పెరంబూర్: రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై పరిసర ప్రాంతాల్లో పది రోజులుగా సాయంత్రం సమయాల్లో భారీ వర్షం కురుస్తుండడంతో జలాశయాలు, చెరువుల్లో నీటిమట్టం పెరుగుతోంది. నగరానికి తాగునీరు అందించే చెంబరంబాక్కం, పుళల్, చోళవరం, పూండి జలాశయాల్లో కూడా నీటిమట్టం పెరుగుతోంది. 3,645 మిలియన్ ఘనపుటడుగుల సామర్థ్యం కలిగిన చెంబరంబాక్కం జలాశయంలో ప్రస్తుతం 150 మిలియన్ ఘనపుటడుగుల నీరు ఉంది. జలాశయానికి 90 ఘనపుటడుగుల నీరు వచ్చి చేరుతుండగా, తాగునీటి అవసరాలకు 32 ఘనపుటడుగుల నీటిని విడుదల చేస్తున్నారు. 3,300 మిలియన్ ఘనపుటడుగుల సామర్థ్యం కలిగిన పుళల్ జలాశయంలో ప్రస్తుతం 57 మిలియన్ ఘనపుటడుగుల నీరు ఉంది. జలాశయానికి 40 ఘనపుటడుగుల నీరు వచ్చి చేరుతుండగా, తాగునీటి అవసరాలకు 5 ఘనపుటడుగుల నీటిని విడుదల చేస్తున్నారు. నాలుగు నెలలుగా పూర్తిగా ఎండిపోయిన చోళవరం జలాశయం (పూర్తి సామర్థ్యం 881 మిలియన్ ఘనపుటడుగులు)లో ప్రస్తుతం 19 మిలియన్ ఘనపుటడుగుల నీరు ఉంది. జలాశయంలోకి 23 ఘనపుటడుగుల నీరు వచ్చి చేరుతుండగా, ఇక్కడి నుంచి నీటిని విడుదల చేయడం లేదు. 3,231 మిలియన్ ఘనపుటడుగుల నీటి సామర్థ్యం కలిగిన పూండి జలాశయంలో ప్రస్తుతం 23 మిలియన్ ఘనపుటడుగుల నీరు ఉండగా, జలాశయానికి నీరు రావడం లేదు. వర్షాలు ఇలాగే కొనసాగితే జలాశయాల్లో నీటిమట్టం పెరిగి నగరానికి తాగునీటి ఎద్దడి తప్పే అవకాశముందని ప్రజాపనుల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

పూండి జలాశయం

వైభవంగా వీరాంజనేయ ఆలయ మహా కుంభాభిషేకం

కుంభాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

వేలూరు: అరక్కోణం డివిజన్ ఎస్ఆర్ కండిగైలోని శ్రీవీరాంజనేయ ఆలయ మహా కుంభాభిషేకం సోమవారం వైభవంగా జరిగింది. ఈ ఆలయంలో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు ఇటీవల ముగిశాయి. కుంభాభిషేకంలో తొలుత గో పూజ, పుణ్యావాచకం, రెండో కాలపూజ, గణపతి యాగం, కంభం పూజలు నిర్వహించారు. అనంతరం కుంభాభిషేకం చేపట్టారు. ఈ వేడుకల్లో కలవై సచ్చిదానందస్వాములు, రత్నగిరి బాలమురుగన్ అడిమై స్వాములు, తిరువలమ్ శాంతాస్వాములు సహా వందలాది భక్తులు పాల్గొన్నారు.

ఈస్ట్‌కోస్ట్ మార్గంలో యథావిధిగా రైళ్ల రాకపోకలు

నవజీవన్‌కు అదనపు హాల్ట్ ● హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు

ఆంధ్రజ్యోతి, చెన్నై: ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన కింద పేర్కొన్న రైళ్లు యథావిధిగా నడుస్తున్నాయని రైల్వే అధికారులు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆ రైళ్ల వివరాలు...

1. నెం.12835 హటియా-యశ్వంత్ పూర్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 3)
2. నెం.12836 యశ్వంత్ పూర్- హటియా ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 6)
3. నెం.12889 టాటా-యశ్వంత్ పూర్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 1)
4. నెం.12890 యశ్వంత్ పూర్ - టాటా ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 4)
5. నెం.18637 హటియా - బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 2)
6. నెం.18638 బెంగళూరు కంటోన్మెంట్ - హటియా ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 5)
7. నెం.22837 హటియా - ఎర్నాకుళం జంక్షన్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 4)
8. నెం.22838 ఎర్నాకుళం జంక్షన్ - హటియా ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 7)
9. నెం.12376 అసన్సోల్- చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 6)
10. నెం.12375 చెన్నై సెంట్రల్-అసన్సోల్ ఎక్స్‌ప్రెస్ (సెప్టెంబర్ 9)

తాత్కాలిక హాల్ట్...

చెన్నై నుంచి జోధ్‌పూర్, అహ్మదాబాద్‌లకు నడుపుతున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తాత్కాలిక ప్రాతిపదికన అదనపు హాల్ట్ కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ ప్రకారం నెం,22663/22664 చెన్నై ఎగ్మూర్ - జోధ్‌పూర్ - చెన్నై ఎగ్మూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహారాష్ట్ర లోని చంద్రపూర్ స్టేషన్ లో, నెం. 12655/12656 అహ్మదాబాద్-చెన్నై సెంట్రల్-అహ్మదాబాద్ నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లు మహారాష్ట్రలోని పులగావ్ స్టేషన్ లో రెండు నిమిషాలు ఆగి వెళతాయి. నెలాఖరు నుంచి ఆర్నెళ్లు మార్పులు అమల్లోఉంటాయని అధికారులు తెలిపారు.

ప్రత్యేక రైళ్లు

1. కొచ్చువెలి - సికింద్రాబాద్ :

నెం. 07120 ప్రత్యేక ఛార్జీ ప్రత్యేక రైలు సెప్టెంబర్ 6న రాత్రి 8.30 గంటలకు కొచ్చువెల్లిలో బయల్దేరి, సెప్టెంబర్ 8వ తేదీ వేకువజామున 3 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు కొల్లం, కయంకుళం, చెంగానూర్, తిరువళ, కొట్టాయం, ఎర్నాకుళం టౌన్, అలువా, త్రిసూర్, ఒట్టపాళెం, పాలక్కాడ్, కోయంబత్తూర్, తిరుప్పూర్, ఈరోడ్డు, సేలం, జోలార్‌పేట, వాణియంబాడి, కాట్పాడి, రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, ఖమ్మం, వరంగల్, కాజీపేట స్టేషన్లలో ఆగుతుంది.

2. చెన్నై సెంట్రల్ - తిరువనంతపురం :

నెం.06013 ప్రత్యేక ఛార్జీ ప్రత్యేక రైలు 7న మధ్యాహ్నం 3.15 గంటలకు చెన్నై సెంట్రల్‌లో బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7.45 గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది. మరో మార్గంలో.. నెం.06014 ప్రత్యేక రైలు 6న రాత్రి 7 గంటలకు తిరువనంతపురంలో బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 11.30 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటు ంది. ఈ రైళ్లు అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్డు, తిరుప్పూర్, కోవై, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకుళం టౌన్, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ, చెంగానూర్, కయంకుళం, కొల్లం స్టేషన్లలో ఆగుతాయి.

క్రీడాపోటీల విజేతలకు ప్రశంసలు

విజేతలను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రన్, డైరెక్టర్ ఆనంది

వేలూరు: తిరుపత్తూర్ జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థుల అభినందన కార్యక్రమం సోమవారం సృష్టి పాఠశాలలో జరిగింది. జోలార్‌పేటలో జరిగిన ఈ పోటీల్లో సృష్టి మెట్రిక్ పాఠశాల విద్యార్థుల టీం బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. ఈ టీంలోని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రన్, అకాడమీ డైరెక్టర్ ఆనంది, ప్రిన్సిపాల్ వత్సల విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కుమరన్, వినోద్‌కుమార్, ఓంప్రకాశ్, శేఖర్, గిరిబాబు, ముత్త రసి, కోచ్ రాధాకృష్ణన్ తదితరులు అభినందించారు.

నేటి నుంచి వేలాంకన్ని ఉత్సవాలు

ఐసిఎఫ్: స్థానిక బీసెంట్ నగర్‌లోని అన్నై వేలాంకన్ని పుణ్యక్షేత్రం 45వ వార్షికోత్సవాలు మంగళవారం ధ్వజావరోహణంతో ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా 11 రోజుల పాటు ఈ ఆలయ వార్షికోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాదికి గాను ఉత్సవాలు మంగళవారం సాయంత్రం 5.45 గంటలకు ధ్వజావరోహణంతో ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమాన్ని బిషప్ అరుళ్‌రాజ్ ప్రారంభిస్తారు. సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 7 గంటలకు బిషప్ జార్జ్ ఆంథోనిస్వామి సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 8వ తేదీ మేరీమాత జయంతి, ఆలయ 45వ వార్షిక ఉత్సవాలు జరగనున్నాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రార్థనలు, సాయంత్రం 5.30 గంటలకు మేరీమాత ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ట్రాఫిక్ మార్పులు

వేలాంగన్ని ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం, 3వ తేదీ, 7వ తేదీల్లో అధిక సంఖ్యలో భక్తులు రానుండడంతో భద్రత దృష్ట్యా ఆ మూడు రోజులు ట్రాఫిక్ మార్పులు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

- ముఖ్యంగా ఊరేగింపు వెళ్లే మార్గమైన బీసెంట్ నగర్‌లోని 6వ అవెన్యూ, 4వ మెయిన్ రోడ్డు, 2, 5 అవెన్యూల్లోని వీధుల్లో వాహన రాకపోకలకు అనుమతి నిషేధించారు.
- సాయంత్రం 4 గంటల నుంచి ఎంజీ రోడ్డు 7వ అవెన్యూ జంక్షన్ నుంచి ఆరవ అవెన్యూ, నాల్గవ మెయిన్ రోడ్డు జంక్షన్ నుంచి నాల్గవ మెయిన్ రోడ్డు, మూడవ అవెన్యూ జంక్షన్ నుంచి ఆలయం మీదుగా వాహనాలు వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు.
- శాస్త్రీనగర్ మొదటి అవెన్యూలోని ఎల్‌బీ రోడ్డు, దామోదరపురం నుంచి బీసెంట్ నగర్ రోడ్డు మీదుగా వాహనాలు వెళ్లేందుకు నిషేధం విధించారు.

వాహన పార్కింగ్

ఉత్సవాలకు వాహనాల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం 32, 33వ క్రాస్ వీధుల్లో వున్న కార్పొరేషన్ క్రీడా మైదానాల్లో వాహన పార్కింగ్ ఏర్పాటు చేశారు. దిగువ పేర్కొన్న వీధుల్లో ఒక వైపు మాత్రమే వాహనాలను నిలిపేందుకు అనుమతించారు.

- బీసెంట్ నగర్ 4వ అవెన్యూ - కస్టమ్స్ 2వ క్రాస్ వీధి
- ఐదవ అవెన్యూ ఊరూర్ కుప్పం రోడ్డు - 32వ క్రాస్ వీధి
- 24, 25, 26, 27, 28, 17, 21 క్రాస్ వీధులు - ఎలియెడ్స్ బీచ్ ఆరవ అమెన్యూ (కోసి కార్నర్ నుంచి ఐదవ అవెన్యూ జంక్షన్ వరకు
- సాయంత్రం 4 గంటల నుంచి ఎంటీసీ బస్సులు మాత్రమే డాక్టర్ ముత్తులక్ష్మి రోడ్డు నుంచి బీసెంట్ అవెన్యూ రోడ్డు ఎడమవైపు వెళ్లేందుకు అనుమతించారు
- బీసెంట్ అవెన్యూ వెళ్లే ఎంటీసీ బస్సులు ఎల్‌బీ రోడ్డు, ఎంజీ రోడ్డు, బీసెంట్ నగర్ ఒకటవ మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్‌ను చేరుకుని వెలుపలికి వెళ్లే మార్గంగా తిరువాన్మి యూర్, శాస్త్రీనగర్ ఒకటవ అవెన్యూకు చేరుకుంటాయి
- రాత్రి 8 గంటలకు పైగా ఎల్‌బీ రోడ్డును వన్ వేగా వినియోగించుకోవాలి. అడయార్ ఫ్లైవోవర్ నుంచి తిరువాన్మియూర్ సిగ్నల్ మీదుగా వెళ్లే వాహనాలు ఎల్‌బీ రోడ్డు మీదుగా అనుమతిస్తారు
- తిరువాన్మియూర్ సిగ్నల్ నుంచి ఎల్‌బీ రోడ్డుకు వచ్చే వాహనాలు ఎల్‌బీ రోడ్డు ఇందిరానగర్ మూడవ అవెన్యూ జంకన్ లో మలుపు తిరిగి ఇందిరానగర్ ఒకటవ అవెన్యూ, కస్తూరిబాయి నగర్ మూడవ క్రాస్ వీధి మీదుగా సర్దార్ వల్లభాయి పటేల్ రోడ్డుకు చేరుకుంటాయి
- సర్దార్ వల్లభాయి పటేల్ రోడ్డు నుంచి కస్తూరిబాయి రోడ్డు మూడవ క్రాస్ మీదుగా వాహనాల రాకపోకలకు నిషేధం విధించారు. ఎల్‌బీ రోడ్డు మీదుగా వాహనాలకు అనుమతించారు.

నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతూ బీఎస్పీ ఆందోళన

ఆందోళన చేస్తున్న బీఎస్పీ కార్యకర్తలు

వేలూరు: నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ బహుజనసమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ, కేవలం సీబీఎస్ఈ పాఠ్యపథకంలో చదివే విద్యార్థులకు మేలుచేకూర్చేలా కేంద్రప్రభుత్వం నీట్ పరీక్షను ప్రవేశపెట్టిందన్నారు. ఇందుకు అనుగుణంగా స్టేట్ బోర్డు సిలబస్‌లో కూడా మార్పులు చేయాలని రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని ఆరోపించారు. నీట్ పరీక్షతో పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదముందని, కనుక ఈ పరీక్షను వెంటను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆ పార్టీకి చెందిన 50 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఢిల్లీకి ఈపీఎస్, ఓపీఎస్

అఫిడవిట్లతో వెనక్కి

ప్యారీస్: అన్నాడీఎంకే పార్టీ నుంచి వీకే శశికళ నటరాజనX ను శాశ్వతంగా తప్పించడానికి ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం ప్రణాళిక సిద్ధం చేశారు. జయలలిత మరణంతో శశికళను అన్నాడీఎంకే పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు ధృవీకరిస్తూ గతంలో ఆ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి అఫిడవిట్లు సమర్పించారు. ఈపీఎస్, ఓపీఎస్‌లు విలీనం కావడంతో శశికళను పార్టీ నుంచి శాశ్వతంగా తప్పించడానికి ప్రణాళిక రూపొందించారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం వీరివురు మంగళవారం స్వయంగా ఢిల్లీ చేరుకొని కేంద్ర ఎన్నికల కమిషనX కార్యాలయంలో శశికళకు మద్దతుగా ఇచ్చిన అఫిడవిట్లను వెనక్కి తీసుకోనున్నట్టు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

ప్రభుత్వాస్పత్రుల్లో ఆధునిక పరకరాలు

మంత్రి మణికంఠనX

వాషర్‌మెనX పేట: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వసతులు అందించేలా ఆధునిక పరికరాలను అందజేయనున్నట్టు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి మణికంఠనX తెలిపారు. ఆయన ఆదివారం సాయంత్రం రామనాథపురంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మణికంఠనX మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జయలలిత ప్రారంభించిన ఆరోగ్యబీమా పథకంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రజలు లబ్ధిపొందేలా చర్యలు చేపట్టామన్నారు. రామనాథపురం జిల్లాలోని ప్రభుత్వాస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో రూ.30 లక్షల వ్యయంతో ఆధునిక పరికరాలను అందించామన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు బ్లడ్ బ్యాంక్‌లను ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో చిన్నారుల కోసం ప్రత్యేక వార్డును ప్రారంభించనున్నామన్నారు. పేదలకు కూడా మెరుగైన వైద్య అందించేలా సీఎం ఎడప్పాడి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

త్వరలో అధికార మార్పిడి: ఎమ్మెల్యే వసంతకుమార్

వాషర్‌మెన్‌పేట: అన్నాడీఎంకేలో నెలకొన్న గందరగోళం కారణంగా రాష్ట్రంలో ప్రజలు అధికార మార్పిడి కోరుకుంటున్నట్టు కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచX .వసంతకుమార్ జోస్యం పలికారు. విల్లుపురం జిల్లా ఉళుందూర్‌పేటలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతులు, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పట్టించుకోకుండా అధికా పార్టీ నేతలు పోటీపడడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడితే రాష్ట్రంలో త్వరలో అధికార మార్పిడి చోటుచేసుకుంటుందని ఆయన జోస్యం పలికారు. కొలనులు, చెరువుల పూడికతీత పనుల్లో కుంభకోణం చోటుచేసుకుందని, ఇందుకు అధికా పార్టీనేతలే బాధ్యులని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే 234 నియోజకవర్గాలలో తమ పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా వుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మెజార్టీ నిరూపించుకుంటుంది

ఎడప్పాడి ప్రభుత్వంపై శరతX కుమార్ ధీమా

పెరంబూర్: అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి ప్రభుత్వం మెజార్టీ నిరూపించుకుంటుందని సమత్తువ మక్కల్ కట్చి అధ్యక్షుడు, సినీ నటుడు శరతX కుమార్ అభిప్రాయపడ్డారు. ఆయన సోమవారం కరూర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, అన్నాడీఎంకే నుంచి వెళ్లిపోయిన మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తిరిగి పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. ఎంజీఆర్ స్థాపించి, జయలలిత బలోపేతం చేసిన పార్టీలో అందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు. ఏం ఆశించి దినకరనX వర్గ ఎమ్మెల్యేలు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అధికార పార్టీలో నెలకొన్న సంక్షోభాన్ని అనుకూలంగా మలచుకుని దొడ్డిదారిన అధికారంలోకి రావాలనే డీఎంకే ప్రయత్నాలు ఫలించవన్నారు. ఒకవేళ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే సీఎం ఎడప్పాడి పళనిస్వామి మెజార్టీ సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. తనకు అన్నాడీఎంకే అంటే అభిమానమని, కానీ, తాను ఏ వర్గంలో లేనన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో కేంద్రప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.

పదవుల పాకులాటపైనే నేతల దృష్టి: టి. రాజేందర్

వాషర్‌మెనX పేట: పదవులను కాపాడుకొనేందుకు అన్నాడీఎంకే నేతలు కృషి చేస్తున్నారే తప్ప ప్రజల సమస్యల కోసం కాదని లక్ష్య డీఎంకే అధ్యక్షుడు టి.రాజేందర్ ఎద్దేవా చేశారు. కాంచీపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, అధికార అన్నాడీఎంకే బీజేపీ కనుసన్నల్లో కొనసాగుతోందని, బలహీనమైన ఆ పార్టీ ఓపీఎస్‌తో చేతులు కలపడంతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నా, చెరువులు, కొలనుల్లో పూడికతీత లేకపోవడంతో నీరు వృధాగా పోతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించని అధికార పార్టీ నేతలు పదవుల కోసం పాకులాడుతున్నారన్నారు. మరి కొందరు ఎమ్మెల్యే రిసార్టుల్లో జాలీగా తిరుగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారని మండిపడ్డారు.

ఢిల్లీలో 43వ రోజుకు

రాష్ట్ర రైతుల ధర్నా

అంబత్తూర్: ఢిల్లీ జంతర్‌మంతర్‌లో రాష్ట్ర రైతులు చేపట్టిన ధర్నా సోమవారం 44వ రోజుకు చేరుకుంది. రాష్ట్రంలో కరవుతో అల్లాడుతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని, కావేరి నిర్వహణ మండలి ఏర్పాటు, కావేరి జలాలను అందించేలా కర్ణాటక ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, నదుల అనుసంధానం చేపట్టాలని కోరుతూ రాష్ట్ర రైతులు ఢిల్లీలో ధర్నా చేపట్టారు. అలాగే, నెడువాసల్, కదిరామంగళం, వడక్కాడు గ్రామాల్లో ఓఎనX జీసీ చేపట్టిన ముడిచమురు వెలికితీతను శాశ్వతంగా నిలిపివేయాలని కోరుతూ దక్షిణాది రాష్ట్రాల నదుల అనుసంధాన రైతుల సంఘం అధ్యక్షుడు అయ్యాకన్ను నేతృత్వంలో దేశరాజధాని ఢిల్లీలో 43 రోజులుగా రైతులు వివిధ రూపాల్లో

పుర్రె, ఎముకలతో ర్యాలీ చేపట్టిన రాష్ట్ర రైతులు

నిరసనలు తెలుపుతున్నారు. సోమవారం ఉదయం మనిషి పుర్రె, ఎముకలతో ప్రదర్శన నిర్వహించిన రైతులు, ప్రధాని మోదీ రైతులను ఆదుకొనేలా చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు.

జయ ఆశలు నీరు గారుతున్నాయి

రాష్ట్ర రాజకీయంపై లంక ఎంపీ అసంతృప్తి

వాషర్‌మెన్‌పేట: తమిళనాడు అధికారపార్టీ తీరు కారణంగా జయ ఆశలు నీరుగారుతున్నాయని శ్రీలంక ఎంపీ చిన్నతంబి యోగేశ్వరనX అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన సోమవారం మదురైలో విలేఖరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో విశేషంగా జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో పాల్గొనేందుకు తాము మదురైకి వచ్చామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఇరురాష్ట్రాల జాలర్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్చలు జరిపితేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ లంకలో పర్యటించే సమయంలో జాలర్ల సమస్యపై గళం విప్పుతారని నమ్ముకున్న ప్రజల ఆశలు నీరుగారాయన్నారు. లంక తమిళుల కోసం మాజీ ముఖ్యమంత్రి జయలలిత మాత్రమే గళం విప్పారని, ఆమె మృతి అనంతరం ఈ విషయంలో రాష్ట్ర రాజకీయ నేతల వ్యవహారం కారణంగా పట్టువీడిందన్నారు. అంతేకాకుండా అన్నాడీఎంకే పార్టీ నేతల మధ్య విభేదాలు చోటుచేసుకుని అధికారం కొనసాగించడంపై నిర్లక్ష్యం చూపుతు న్నారన్నారు. అన్నాడీఎంకే నేతలందరూ ఒక్కటిగా వుంటూ పాలన సాగించాలన్నదే ప్రజల అభిప్రాయమన్నారు. గతంలో జరిగిన యుద్ధంలో కనుమరుగైన ఈలం తమిళుల ఆచూకీ గుర్తిం చడంలో లంక ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. అదృశ్యమైన వారి కోసం పలు దేశాలలోని తమిళులు ఆందోళనలు,

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలంక ఎంపీ యోగేశ్వరనX

దీక్షలు చేపడుతున్నారని, అయినా లంక ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతవరకు సబబన్నారు.

ఢిల్లీ పెద్దలు ఆడిస్తున్నారు

సర్కారుపై ద్రావిడర్ కళగం అధ్యక్షుడు వీరమణి

ట్రిప్లికేX : రాష్ట్రప్రభుత్వాన్ని ఢిల్లీ పెద్దలు ఆడిస్తున్నారని ద్రావిడర్ కళగం అధ్యక్షుడు వీరమణి ధ్వజమెత్తారు. ఈరోడ్‌లో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ, ఢిల్లీ పెద్దల ఆటలతోనే రాష్ట్రంలో నీట్ పరీక్ష తప్పనిసరిగా మారిందన్నారు. పెరియార్ చేపట్టిన ఉద్యమాలతో అన్ని వర్గాల విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించే అవకాశం లభించిందన్నారు. కామరాజర్ నుంచి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు రాష్ట్రంలో 22 ప్రభుత్వ వైద్యకళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం నీట్ పరీక్షలో తొలి 30 ర్యాంకులు సాధించిన వారిలో ఒకరైనా తమిళ పేరుతో ఉన్నారా అని ప్రశ్నించారు. ప్లస్ టూ పరీక్షల్లో 119.24 కటాఫ్ మార్కులు సాధించిన విద్యార్థిని కూడా ప్రస్తుతం

వైద్యవిద్య చేరే అవకాశం లేకపోయిందన్నారు. నీట్ పరీక్షకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తా మన్నారు. మా పోరాటం హర్యానాలో జరుగుతున్న పోరాటంలా కాకుండా పెరియార్ చూపిన బాటలో నడుపుతా మన్నారు. నీట్ పరీక్షతో కేంద్ర పాఠ్యపథకంలో సంస్కృతాన్ని జోడించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో మతవాదం ప్రవేశించే అవకాశమే లేదని ఆయన పేర్కొన్నారు.

కోయంబేడు పండ్ల మార్కెట్‌లో ఆస్ట్రేలియా మంత్రి

ప్యారీస్: స్థానిక కోయంబేడులోని పండ్ల మార్కెట్‌ను సందర్శించిన ఆస్ట్రేలియా మంత్రి ఆపిల్, ఆరంజ్ పండ్ల దిగుమతిపై వ్యాపారుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోయంబేడు హోల్‌సేల్ మార్కెట్ ప్రాంగణంలో పండ్ల కోసం కేటాయించిన దుకాణాలలో ఆస్ట్రేలియా నుంచి ఆపిల్, ఆరంజి పండ్లు భారీగా దిగమతి చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా వీటి దిగుమతి

ఆస్ట్రేలియా మంత్రి లుక్‌హార్డ్‌సుక్కర్‌తో కరచాలనం చేస్తున్న వ్యాపారులు

గణనీయంగా పడిపోయింది. ఇందువల్ల అమెరికా, న్యూజిలాండ్, చైనా దేశాల నుంచి ఈ పండ్ల దిగుమతి అధికమైంది. దీనిపై కోయంబేడు పండ్ల మార్కెట్ వ్యాపారుల సంఘం ఆస్ట్రేలియా ప్రభుత్వానికి ఇటీవల లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఆ ప్రభుత్వం కోయంబేడు మార్కెట్ వ్యాపారులతో సమీక్షా సమావేశం జరిపేందుకు ఆ రాష్ట్ర మంత్రి లుక్‌హార్ట్‌సుక్కర్ నేతృత్వంలోని బృందం ఆదివారం కోయంబేడు మార్కెట్‌ను సందర్శించి పండ్ల వ్యాపారులతో సమావేశమయ్యారు. రాబోయే కాలంలో తమ దేశం నుంచి అధికస్థాయిలో పండ్ల రకాలను సరఫరా చేస్తామని ఆస్ట్రేలియా బృందం హామీ ఇచ్చిందని వ్యాపారులు తెలిపారు.

పుట్టినరోజు సందర్భంగా విజయకాంతX చే

సంక్షేమ సహాయాలు పంపిణీ

మహిళకు కుట్టుమిషనX అందిస్తున్న విజయకాంతX

పెరంబూర్: విల్లుపురం జిల్లా సెంజిలో సోమవారం డీఎండీకే అధ్యక్షుడు విజయకాంతX జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఉదయం 11 గంటలకు సెంజి చేరుకున్న విజయకాంతX అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం తన పుట్టినరోజు (గత 25వ తేది)న జన్మించిన ఒక మగశిశువు, ఐదుగురు ఆడశిశువులకు తలా ఓ బంగారు ఉంగరం, దుస్తులను అందజేశారు. అలాగే, ఓ పేద మహిళకు కుట్టుమిషనX ను అందజేశారు. ఈ సందర్భంగా విజయకాంతX మాట్లాడకుండా కేవలం అభివాదం చేసిన వెళ్లడంతో కార్యకర్తలు, ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారు.

పేరరివాలనX పెరోల్‌ను రద్దుచేయండి

కలెక్టర్‌కు కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ విభాగం వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించేందుకు వస్తున్న కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ విభాగం కార్యకర్తలు

వేలూరు: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకేసు ముద్దాయి పేరరివాలనX కు ఇచ్చిన పెరోల్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ విభాగం అధ్యక్షుడు అస్లామ్ భాషా సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పేరరివాలనX పెరోల్‌ను రద్దు చేయాలని కోరుతూ పేరరివాలనX ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ మైనార్టీ విభాగం సోమవారం చేపట్టిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అస్లామ్ భాషా కార్యకర్తలతో కలసి కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టర్ రామనX కు వినతిపత్రం సమర్పించారు..

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?

ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!

కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..

నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూతX ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూతX ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూతX సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూతX కుటుంబం ఉంటుంది.

రూతX సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూతX తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూతX ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.

కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూతX ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూతX కల ఫలించే సమయం రానే వచ్చింది. రూతX కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూతX , జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూతX ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూతX ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూతX ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

రంగులు వెయ్యండి

నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం

3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



ప్రముఖం : దుర్గాప్రసాద్

నాన్నే నాకు స్ఫూర్తి

సామాజిక సేవలో తెలుగు బిడ్డ


దుర్గాప్రసాద్

వ్యాపారాభివృద్ధి కోసమే మద్రాసులో అడుగుపెట్టినా.. ఈ నేలపై ఆయనకు సామాజిక దృక్పథం కూడా అలవడింది. సంపాదనలో కొంతభాగం సమాజసేవకు వినియోగించాలని నిర్ణయించి వ్యక్తిగతంగా, లయన్స్ క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అవసరంలో ఉన్న తమ తోటివారిని, పేదల్ని ఆదుకోవాలన్న ఆశయంతో బతికిన తన తండ్రి స్ఫూర్తితో ముందుకెళ్తున్న ఆయనే మామిడిబత్తుల దుర్గాప్రసాద్.

(ఆంధ్రజ్యోతి, చెన్నై)

తల్లిదండ్రుల ఫోటోతో దుర్గాప్రసాద్

ఆంధ్ర రాష్ట్రం కృష్ణజిల్లాలోని మచిలీపట్నం దుర్గాప్రసాద్ స్వస్థలం. వీరిది వ్యాపార కుటుంబం. రాధాకృష్ణమూర్తి- అనసూయదేవి దంపతులకు మూడో సంతానం. ఇద్దరు అన్నయ్యలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. 1956లో రాధాకృష్ణమూర్తి ఫ్యాన్సీ గోల్డ్ కవరింగ్ వర్క్స్ వ్యాపారం ప్రారంభించారు. వ్యాపార విస్తరణ కోసం 1969లో మద్రాసులో కొత్త శాఖ ఏర్పాటు చేశారు. ఉత్తరచెన్నైలోని షావుకారు పేట లో ప్రారంభించిన ఈ దుకాణం నిర్వహణ నిమిత్తం పెద్దన్నయ్య, ఆ తరువాత రెండో అన్నయ్య, చివరిగా 1973లో దుర్గాప్రసాద్ మద్రాసుకు వచ్చారు. 1971-72లో ఎస్ఎస్ఎల్సీ పూర్తి చేసి, మరుసటి ఏడాదే మద్రాస్ రైలెక్కేశారు. వ్యాపారంలో నమ్మకం చాలా ముఖ్యం. బయటి వ్యక్తుల కంటే సొంత మనుషులుంటేనే వ్యాపారం బాగా సాగుతుందన్న ఉద్దేశంతో సోదరులు ముగ్గురూ పాఠశాల విద్య ముగిసిన వెంటనే వ్యాపారంలోకి వచ్చేశారు.

వీరు మద్రాసులో వ్యాపారం చేయడానికి వచ్చినప్పుడు డీఎంకే అధికారంలో ఉంది. వ్యాపారపరంగా పెద్దగా పోటీ కూడా లేదు. ప్యారీస్‌లో గోల్డ్ కవరింగ్ వర్క్స్ హోల్‌సేల్ మార్కెట్ ఉన్నప్పటికీ, ఆంధ్రా నుంచి వచ్చి చెన్నైలో ఈ వ్యాపారం ప్రారంభించిన తొలి కుటుంబం వీరిదే. షావుకారుపేటలోని నారాయణమొదలి వీధిలో ఫ్యాన్సీ గోల్డ్ కవరింగ్ వర్క్స్ అంటే ఇప్పటికీ ఫేమస్సే. 1975లో గుంటూరుకి చెందిన లక్ష్మీసామ్రాజ్యంతో దుర్గాప్రసాద్‌కు వివాహం జరిగింది. ఆ తరువాత మద్రాసులోని ట్రిప్లికేన్ లో స్థిరపడ్డారు. వీరికి ఒకబ్బాయి చక్రపాణి, ఇద్దరు కుమార్తెలు దుర్గామీనాక్షి, యామిని. మామిడిబత్తుల కుటుంబంలో మూడో తరం.. అంటే చక్రపాణి కూడా ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు పెద్దలు. ముగ్గురు పిల్లలకీ పెళ్లిళ్లు చేసి, వారికి మెరుగైన జీవితాన్ని అందించాక.. దుర్గాప్రసాద్ సమాజ సేవ వైపు అడుగులు వేశారు. మెరీనా బీచ్ లో ఉదయపు నడకకు వెళ్లే సమయంలో పరిచయమైన వీనస్ చంద్రన్ , విజయ కుమార్ అనే ఇద్దరు స్నేహితుల ప్రోత్సాహంతో 1996లో లయన్స్ ఆఫ్ బేసిన్ బ్రిడ్జ్‌లో చేరారు. 2005-06లో అధ్యక్షుడిగా, 2010-11లో జోన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత నేత్ర, వైద్య, రక్తదాన శిబిరాలు, అనాథల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమాలు, వృద్ధాశ్రమాలకు కావాల్సిన సామాగ్రి సమకూర్చడం వంటి సేవాకార్యక్రమాలు నిర్వహించేవారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల వ్యాప్తికి కూడా కృషిచేస్తున్నారు. లయన్స్ క్లబ్ తరపున ఈ ఏడాది ఉగాది వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు.

కేన్సర్ బాధితులకు అండగా...

ముఖ్యంగా ఆంధ్రా నుంచి క్యాన్సర్ చికిత్స కోసం మద్రాసు నగరానికి వచ్చేవారికి దుర్గాప్రసాద్ ఎంతో సేవ చేశారు. దక్షిణాదిలోనే కేన్సర్ చికిత్సకు ప్రసిద్ధిగాంచిన అడయార్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు ఆ రోజుల్లో పెద్ద సంఖ్యలో కేన్సర్ బాధితులు చికిత్స నిమిత్తం వచ్చేవారు. వారిలో ఎక్కువశాతం పేదలే ఉండేవారు. ఒక్క రోజులో చికిత్స పూర్తి చేసుకుని, తిరిగి వెళ్లిపోదామన్న ఆలోచనతో వచ్చేవారు. కానీ, కేన్సర్ చికిత్సలు ఒక్క రోజులో పూర్తయ్యేవి కావు. నాలుగైదు రోజులైనా పట్టేది. తెచ్చుకున్న డబ్బులు అయిపోయి రోగులు, వారి కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. ఇలా నగరంలో ఆంధ్రా నుంచి వచ్చే కేన్సర్ బాధితులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి అడయార్‌లో లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత భోజనం, బస సదుపాయం కల్పించారు. ఇది తన జీవితంలోనే అత్యధిక సంతృప్తినిచ్చిందని దుర్గాప్రసాద్ చెప్పేవారు. అలాగే లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 324ఏ5 ద్వారా స్థానిక మైలాపూర్ లజ్ కార్నర్‌లో కిడ్నీలు దెబ్బతిన్న వారికి అతి తక్కువ ధరలకు డయాలసిస్ చికిత్సలు అందిస్తున్నారు.

తండ్రే ఆదర్శం...

ఆ రోజుల్లో మచిలీపట్నంను బందరుగా పిలిచేవారు. దుర్గాప్రసాద్ తండ్రి రాధాకృష్ణమూర్తికి స్వతహాగా సేవాగుణం అధికం. ఒకవైపు వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమవుతూనే ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు తనవంతు కృషి చేసేవారు. కోతల సమయంలో పంట పొలాల్లో చలికి తట్టుకోలేక ఇబ్బందిపడే రైతన్నలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసేవారు. పాఠశాలల్లో పేద పిల్లలకు ఉచితంగా నోటుపుస్తకాలు అందజేసేవారు. 'జీవితంలో కష్టపడితేనే పైకి రాగలం. అలా వచ్చాక మన ప్రవర్తన ఎప్పుడూ నలుగురు మెచ్చేలా, మన చేతులు పదిమందికీ సాయం చేసేలా ఉండాలి' అని తన తండ్రి చెబుతుండేవారని దుర్గాప్రసాద్ ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటుంటారు. ఆ మాటలు దుర్గాప్రసాద్‌పై చాలా ప్రభావం చూపాయి. తన తండ్రి స్ఫూర్తితో సామాజిక సేవకు తన వంతు కృషి చేస్తున్నారు.

ట్రస్టు .. పేద పిల్లలకు విద్యాసాయం..

గత ఫిబ్రవరిలో షష్ఠిపూర్తి జరుపుకున్న దుర్గాప్రసాద్ తన ఇంటి పేరు 'మామిడిబత్తుల' పేరుతో ఒక ట్రస్టు స్థాపించాలని నిర్ణయించుకున్నారు. ఆ విషయం గురించి ఆయన మాట్లాడుతూ... 'ఇప్పటి వరకు వ్యక్తిగతంగాను, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలో పాలుపంచుకున్నా. 60 ఏళ్లు దాటిన తరువాత.. అంటే ఒక తండ్రిగా నా కుటుంబ బాధ్యతలన్నీ నెరవేర్చాక పూర్తిగా సామాజిక సేవకే అంకితమవ్వాలని నిర్ణయించుకున్నా. అందుకోసమే ట్రస్టు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాను. పేద పిల్లల విద్యాభ్యాసానికి అధిక ప్రాముఖ్యతనిస్తాను. ఇకపై ప్రతి సంవత్సరం 10 మంది పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన ఫీజులు వగైరా అందజేయాలని నిర్ణయించుకున్నా. నగరంలోని తెలుగు పాఠశాలలు అర్హులైన పిల్లల గురించి వివరాలు తెలియజేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

ఇక్కడ ఆప్యాయత ఎక్కువ...

'చెన్నైలో భక్తిభావం, సోదరభావం మెండు. ఆంధ్రా నుంచి వచ్చిన మేము 40 ఏళ్లగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడ ఉంటున్నామంటే అదే కారణం. మా నివాసానికి మెరీనా బీచ్ దగ్గరే కావడంతో రోజూ ఉదయం సముద్ర తీరాన నడక మనసుకు ఎంతో ఉల్లాసాన్నిచ్చేది. ఇక్కడి ప్రజలకు ఆప్యాయత కూడా ఎక్కువే. కులమతాల పట్టింపులు లేకుండా మనవాళ్లు, తమిళులు కలిసిమెలిసి జీవిస్తున్నారు. చెన్నైలో నాకు నచ్చిన విషయమిది. ఇక తెలుగు సంఘాలు కూడా ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నాయి' అని చెన్నైతో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు దుర్గాప్రసాద్.

ఫోన్ నెంబర్: 094447 64441

ఉగాది వేడుకల్లో కళాకారులను సత్కరిస్తూ..

కుటుంబ సభ్యులతో...

1 నుంచి ఒరిజినల్ లైసెన్సు తప్పనిసరి

ట్రాఫిక్ విభాగం ఆదేశం
సమ్మె దిశగా లారీ యజమానులు

అడయార్: రాష్ట్రంలో ప్రమాదాలను తగ్గించేందుకు రాష్ట్ర ట్రాఫిక్ విభాగం కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. వాహనచోదకుడి వెంట ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు విధిగా ఉంచుకోవాలని అధికారులు ఆదేశించారు. అలాగే, నిబంధనలు ఉల్లంఘించి వాహనాన్ని నడిపినా, మద్యం సేవించి వాహనాన్ని నడిపినా వాహనచోదకుడితో పాటు, వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇనుము వస్తువులను రవాణా చేసే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, డ్రైవర్‌తో పాటు.. వాహన యజమానిపై కేసు నమోదు చేయనునున్నారు. ఈ నిబంధనలన్నీ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అమలు చేయనున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు అనేక రకాల చర్యలు చేపడుతున్నారు. ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. దీంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ ఏడాది జూలై నెలాఖరుకే 9 వేల పైచిలుకు వాహనచోదకులు రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. ఇటీవల ప్రభుత్వ బస్సు, ఇనుప చువ్వల లారీ ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది గాయపడ్డారు. ఈ ప్రమాదం తర్వాత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇనుప చువ్వల రవాణాను నిషేధించింది.

సమ్మె దిశగా లారీ యజమానులు

వాహనం నడిపే సమయంలో డ్రైవర్ వద్ద ఒరిజినల్ లైసెన్సును విధిగా ఉంచుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాలను లారీ యజమానుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయంపై ఆ సంఘం ప్రతినిధులు స్పందిస్తూ.. ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలోనే అధిక సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయన్నారు. అయితే, డ్రైవర్ వద్ద ఒరిజినల్ లైసెన్సు ఉండాలన్న నిబంధన రాష్ట్ర రవాణా మంత్రి స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోందన్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే సమయంలో ఆ శాఖకు చెందిన వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో కలిసి మాట్లాడాల్సి ఉందన్నారు. కానీ, ఇవేమీ చేయకుండా రవాణా మంత్రి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఒరిజినల్ లైసెన్సును పోగొట్టుకుంటే దానికోసం ఆర్టీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి ఉంటుందన్నారు. వాస్తవానికి పనిలో డ్రైవర్ చేరే సమయంలో అతడి ఒరిజినల్ లైసెన్సును లారీ యజమానులు తీసిపెట్టుకునే, లక్షలాది రూపాయల విలువ చేసే సరుకు లారీని డ్రైవర్‌కు అప్పగిస్తారన్నారు. లారీతో పాటు.. లారీలో వెళ్ళే సరకుకు రక్షణ డ్రైవర్ ఒరిజినల్ లైసెన్సు అని పేర్కొంటున్నారు. ఒరిజినల్ లైసెన్సు డ్రైవర్ వద్ద ఉంటే లారీల్లోని సరకుకు రక్షణ ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మొండిగా ఈ నిర్ణయాన్ని అమలు చేస్తేమాత్రం 14వ తేదీన నామక్కల్‌లో జరిగే లారీ యజమానుల సంఘ సమావేశంలో సమ్మెకు దిగే అంశంపై పరిశీలిస్తామని ఆ సంఘం ప్రతినిధులు ప్రకటించారు.

ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ ప్రకటన రద్దు చేయాలి

హైకోర్టులో ట్రాఫిక్ రామస్వామి పిటిషన్

ప్యారీస్: రాష్ట్రంలో 1వ తేదీ నుంచి ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరని రాష్ట్రప్రభుత్వం వాహనచోదకులకు జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ సంఘ సేవకుడు ట్రాఫిక్ రామస్వామి హైకోర్టును ఆశ్రయించారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు ఎం.సత్యనారాయణ, శేషసాయి డివిజన్ బెంచ్ ముందు సోమవారం హాజరైన ట్రాఫిక్ రామస్వామి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎంఆర్ విజయభాస్కర్ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్‌పై జారీ చేసిన ప్రకటన చట్టవిరుద్ధమని, దీన్ని రద్దు చేయాలని కోరారు. ట్రాఫిక్ పోలీసుల నిర్ణయాన్ని వాహనాల యజమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని విన్నవించుకున్నారు. అయితే, దీనికి అభ్యంతరం తెలిపిన న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేస్తే విచారణకు స్వీకరిస్తామని ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్న తమిళఅరివి మణియాన్ చైర్మన్ జయచంద్రన్

గుమ్మిడిపూండి: మారుతున్న ప్రజల జీవన స్థితిగతులకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని గాంధీయ మక్కల్ ఇయక్కం నిర్వాహకులు తమిళఅరివి మణియాన్ విద్యార్థులకు సూచించారు. పెరియపాళెం సమీపంలోని కన్నిగైపేర్ గ్రామంలోవున్న జేఎన్ ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సభకు కళాశాల చైర్మన్ ఎస్.జయచంద్రన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా తమిళ అరివిమణియాన్, ఐబీఎం సంస్థ నిర్వాహకులు సుబ్రమణి రామకృష్ణ పాల్గొన్నారు. ముందుగా రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు రోజాపూలు ఇచ్చి స్వాగతం పలికారు. అలాగే యూనివర్శిటి పరీక్షలలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు కళాశాల తరపున నగదు బహుమతులు, ఉత్తీర్ణత సాధించడంలో కీలక పాత్ర పోషించిన అధ్యాపకులకు సుమారు రూ.5లక్షల విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తమిళఅరివి మణియాన్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన పరికరాలపై విద్యార్థులు దృష్టి సారించాలని, స్వదేశంలోనే ఉద్యోగాలు చేసి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నవీన్, చైర్ పర్సన్ ఉషా, డైరెక్టర్ నందిని, ప్రిన్సిపాల్ డా.కార్తీక్, ఏవో రవిశంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దినకరన్ దిష్టిబొమ్మ దహనం

దినకరన్ చిత్రపటం, దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్యకర్తలు

ప్యారీస్: రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న టీటీవీ దినకరన్ కు వ్యతిరేకంగా ఈపీఎస్, ఈపీఎస్ మద్దతుదారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. సోమవారం ఉదయం స్థానిక రాయపేటలోని అన్నాడీఎంకే పార్టీ ప్రధాన కార్యాలయం సమీపంలో దినకరన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. ట్రిప్లికేన్, రాయపేట ప్రాంతాలకు చెందిన అన్నాడీఎంకే నిర్వాహకులు, కార్యకర్తలు హఠాత్తుగా చేపట్టిన ఈ ఆందోళన వల్ల ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు సుమారు 40 నిమిషాల పాటు అంతరాయం ఏర్పడింది.

ఈపీఎస్, ఓపీఎస్‌ల దిష్టిబొమ్మలు దహనం

100 మంది అరెస్ట్

ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం దిష్టిబొమ్మలను దహనం చేసిన 100 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అన్నాడీఎంకేలో నెలకొన్న సంక్షోభంతో దినకరన్, ఈపీఎస్, ఓపీఎస్ వర్గాల మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. మదురై మేలూరులో సోమవారం సుమారు 100 మందికి పైగా దినకరన్ మద్దతుదారులు ఈపీఎస్, ఓపీఎస్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేసి వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు 100 మంది ఆందోళనకారులను అరెస్ట్ చేశారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నోటుపుస్తకాల దాతను సత్కరిస్తున్న ముద్దుకృష్ణుడు

గుమ్మిడిపూండి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. గుమ్మిడిపూండి యూనియన్ పాదిరివేడు (పడమర) మాధ్యమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త గిరి వాసన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత పోజుల ముద్దుకృష్ణుడు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల అభివృద్ధి కోసం రూ. లక్ష విరాళాన్ని అందించిన గిరి వాసన్ ను పాఠశాల నిర్వాహకులు సత్కరించారు. అనంతరం 250మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, విద్యాసామగ్రిని గిరి వాసన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని.

విద్యార్థులకు సాయం చేసేందుకు అనేక మంది దాతలు ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ అధ్యక్షురాలు నాగభూషణం, మునుస్వామి, మాజీ యూనియన్ కౌన్సిలర్ కాంచనవీరభద్రం పాల్గొన్నారు.

దినకరన్, ఈపీఎస్ వర్గాల బాహాబాహీ

ట్రిప్లికేన్: విల్లుపురం జిల్లా కళ్లకురిచ్చిలో సోమవారం మధ్యాహ్నం దినకరన్, ఈపీఎస్ వర్గాలు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార అన్నాడీఎంకే ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం వర్గాలు విలీనం కావడాన్ని దినకరన్ వర్గం తీవ్రంగా తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో జిల్లా కార్యదర్శులుగా ఉన్న సీఎం ఎడప్పాడి సహా మంత్రులు, ఎమ్మెల్యేలను తొలగిస్తున్న దినకరన్ వారి స్థానంలో తన వర్గీయులను నియమిస్తున్నారు. దీంతో దినకరన్ తీరును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈపీఎస్, ఓపీఎస్ వర్గాలు దినకరన్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ నేపథ్యంలో విల్లుపురం జిల్లా కళ్లకురిచ్చిలోని ఎంజీఆర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వచ్చిన దినకరన్ వర్గీయులను ఈపీఎస్ వర్గం అడ్డుకుంది. దీంతో ఇరువర్గాల మధ్య తలెత్తిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి పరస్పరదాడులకు దిగారు. పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు.

స్టాన్లీ ప్రభుత్వాస్పత్రిలో ఇద్దరు ఖైదీల మృతి

పెరంబూర్: స్థానిక రాయపురంలోని ప్రభుత్వాసుపత్రిలో అనారోగ్యంతో చికిత్సలు పొందుతున్న ఇద్దరు ఖైదీలు మృతిచెందారు. కాంచీపురం జిల్లా తిమ్మావరం గ్రామానికి చెందిన మురుగేశన్ (46) పలు కేసుల్లో నిందితుడిగా ఉండగా, గత ఏప్రిల్‌లో అతన్ని అరెస్ట్‌చేసిన మాధవరం పోలీసులు పుళల్ జైలుకు తరలించారు. మురుగేశన్ కు ఆదివారం రాత్రి హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో జైలు సిబ్బంది అతన్ని వెంటనే స్టాన్లీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు ఫలించక అతడు మృతిచెందాడు. అలాగే, బెసెంట్‌నగర్‌కు చెందిన నాగరాజన్ (28)ని ఓ కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు పుళల్ జైలుకు తరలించారు. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో నాగరాజన్ కడుపునొప్పితో బాధపడుతుండడంతో అతన్ని వెంటనే స్టాన్లీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు ఫలించక సోమవారం తెల్లవారుజామున అతడు మృతిచెందాడు. ఈ ఘటనలపై జైలర్ జయరామన్ ఫిర్యాదుతో పుళల్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకేరోజు అనారోగ్యంతో ఇద్దరు ఖైదీలు మృతిచెందిన ఘటన జైలు శాఖ అధికారులను కలవరపెట్టింది.

ఒకేరోజు 150 వివాహాలు

వాషర్‌మెన్‌పేట: ప్రసిద్ధిచెందిన సుబ్రమణ్యస్వామి క్షేత్రంలో ఒకే రోజున 150 వివాహాలు జరిగాయి. మదురై జిల్లా తిరుప్పరకుండ్రంలో కొలువుదీరిన సుబ్రమణ్యస్వామిని నిత్యం వేలాది మంది భక్తులు సందర్శిస్తుంటారు. ప్రస్తుతం శ్రావణ మాసం సందర్భంగా భక్తులు ఈ ఆలయంలో శుభకార్యాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం ముహూర్తపైరోజు కావడంతో ఆలయ మండపాల్లో ఒకేరోజు 150 వివాహాలు జరిగాయి. వధూవరుల బంధువులు, స్నేహితులతో ఆలయ ప్రాంగణం, తిరుప్పరకుండ్రం పట్టణం కిటకిటలాడింది. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటుచేశారు.

మురుగన్ కు ద్రవాహారం : వైద్యుల నిర్ణయం

వేలూరు: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న మురుగన్ కు ద్రవాహారం అందించాలని వైద్యులు నిర్ణయించారు. తాను సజీవసమాధి పొందేందుకు అనుమతించాలని కోరుతూ 11 రోజులుగా మురుగన్ వేలూరు జైల్లో దీక్ష చేపట్టారు. రెండు రోజుల నుంచి మురుగన్ కు గ్లూకోజ్ అందిస్తున్న వైద్యులు సోమవారం అతడి ఒంట్లో నీటి శాతం తగ్గడంతో ఓఆర్ఎస్‌ను ఇచ్చారు. మంగళవారం జనరల్ వైద్య బృందం, సైకాలజిస్టులు మురుగన్ కు పరీక్షలు నిర్వహిస్తారని, అనంతరం అతడికి ట్యూబ్ ద్వారా ద్రవాహారాన్ని అందించాలని వైద్యులు నిర్ణయించినట్లు జైలు అధికారులు తెలిపారు.

రేపు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఆంధ్రజ్యోతి, చెన్నై: నగరంలోని విద్యుత్తు లైన్లలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని బోర్డు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

పమ్మాళ్: గురుసామి నగర్, వెంకటేశ్వర నగర్, శాంతి నగర్, చాముండేశ్వరి నగర్, కస్తూరిబాయి నగర్, బాలాజీ నగర్, సిగ్నల్ ఆఫీసు రోడ్డు, వెంకటేశ్వర నగర్ మూడవ వీధి, ఆండాళ్ నగర్, ఇందిర నగర్, కోలపాక్కంలో కొంత భాగం, అన్నాశాలై, ఈశ్వరన్ నగర్‌లో కొంత భాగం, పూంపుహార్ నగర్.

విల్లివాక్కం: టీఎన్ హెచ్ బీ ఫ్లాట్స్ 1, 2, దక్షిణ జాగన్నాథన్ నగర్, నెహ్రూ నగర్, వల్లియమ్మాళ్ నగర్, బలరాంపురం, కుమారస్వామి నగర్, లక్ష్మీ నగర్, సీటీహెచ్ రోడ్డు, సత్య నగర్, అగస్త్యర్ నగర్, సిడ్కో ఇండస్ట్రియల్ ఎస్టేట్, మేట్టు వీధి, శివన్ కోయిల్ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ మాడ వీధులు, పెరుమాళ్ కోయిల్ వీధి, భారతి నగర్, బాలి అమ్మన్ కోయిల్ వీధి, తిరుమంగళం రోడ్డు, వేణుగోపాల్ వీధి, తిరు నగర్, ఎన్ ఆర్ఎన్ కాంపౌండ్ లక్ష్మీపురం, న్యూ ఆవడి రోడ్డు, సీటీహెచ్ రోడ్డు, రాజమంగళం, బాబా నగర్, నార్త్ జగన్నాథన్ నగర్, రామకృష్ణపురం, రాజాజీనగర్‌లో కొంత భాగం.

3 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

వేలూరు: రైల్లో అక్రమంగా తరలిస్తున్న 3 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఓ యువకుడిని అరెస్ట్ చేశారు. జోలార్‌పేట రైల్వేస్టేషన్ లో రైల్వే ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నేతృత్వంలో పోలీసులు ఆదివారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో వచ్చిన బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైల్లో తనిఖీలు చేపట్టగా సీట్ల కింద రేషన్ బియ్యం ఉంచిన బస్తాలను స్వాధీనం చేసుకున్న అధికారులు, వెంకటసముద్రానికి చెందిన ప్రభాకరన్ (26)ను అరెస్ట్ చేశారు.

బీజేపీకి గులాంగా ఎడప్పాడి

తంగతమిళ్‌సెల్వన్ ఆరోపణ

టి.నగర్: రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పోరాడి నిధులు రాబట్టాల్సిన ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి బీజేపీకి గులాముగా మారిపోయారని పుదుచ్చేరి రిసార్ట్‌లో బసచేస్తున్న దినకరన్ వర్గం శాసనసభ్యుడు తంగతమిళ్‌సెల్వన్ ఆరోపించారు. సోమవారం ఉదయం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నాడీఎంకే పార్టీని బీజేపీలో విలీనం చేసిన రీతిలో ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎడప్పాడికి తాము మద్దతు ఉపసంహరించుకున్న లేఖలపై గవర్నర్ తప్పకుండా చర్యలు తీసుకుంటారనే నమ్మకం తమకుందని, ఒక వేళ ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రపతిని కలుసుకుని ఫిర్యాదు చేస్తామన్నారు. ఎడప్పాడి ముఖ్యమంత్రిగా ఎంపిక కావటం చెల్లదని కోర్టులో కేసు వేసిన మాఫాయ్ పాండియరాజన్ కు మంత్రి పదవిని ఎలా ఇచ్చారో తెలియడం లేదన్నారు. ఎడప్పాడి శాసనసభ్యుల సమావేశానికి తమను ఆహ్వానించకపోవడం పార్టీ విధి విధానాలకు వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. మరికొంత మంది శాసనసభ్యులు తమ వర్గంలో చేరటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఎడప్పాడి ప్రభుత్వం అవినీతి ప్రభుత్వమని పదే పదే విమర్శించిన పన్నీర్‌సెల్వం మంత్రివర్గంలో ఉన్నత పదవులు పొందటం విడ్డూరమన్నారు. ఇదిలా ఉండగా దినకరన్ వర్గం శాసనసభ్యులు పుదుచ్చేరి రిసార్ట్‌లో చేరి సోమవారంతో వారం రోజులైంది. ఇప్పటికే వీరు రెండు రిసార్టులలో మకాం మార్చారు.

ఇద్దరు ఐఏఎస్‌లకు స్థానభ్రంశం

ఆంధ్రజ్యోతి, చెన్నై: తమిళనాడు రాష్ట్ర ప్రజాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఐఏఎస్‌లకు స్థానభ్రంశం కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గిరిజా వైద్యనాథన్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... కార్మిక, ఉపాధిశాఖ కార్యదర్శి పి.అముదను బదిలీ చేసి కేడర్ పోస్టులో ఆహార భద్రతా కమిషనర్‌గా, పళని సబ్ కలెక్టర్ డా. ఎస్.వినీత్ ను బదిలీపై కూనూరులోని తమిళనాడు చిన్నతరహా తేయాకు ఉత్పత్తిదారులు, పారిశ్రామిక సహకార తేయాకు కర్మాగారాల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించినట్టు తెలిపారు.

అన్నాడీఎంకేలో విచిత్రం

(మొదటి పేజీ తరువాయి)

ఇక ముఖ్యమంత్రి ఎడప్పాడి వర్గంలోని ఎనిమిది శాసనసభ్యులు కూడా ఎలాంటి కారణాలు పార్టీ అధిష్టాన వర్గానికి తెలుపకుండా సమావేశానికి హాజరుకాలేదు. ముఖ్యమంత్రి ఎడప్పాడికి ప్రస్తుతం 110 మంది శాసనసభ్యులు మద్దతు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నా ఈ సభకు 80 మంది శాసనసభ్యులు మాత్రమే హాజరయ్యారు. పార్లమెంట్ సభ్యులలో కూడా పలువురు ఈ సభలో పాల్గొనలేదు.

న్యాయనిపుణులతో దినకరన్ మంతనాలు

తన వర్గానికి చెందిన 19 మంది శాసనసభ్యులపై అనర్హత వేటు పడకుండా కాపాడేందుకుగాను అన్నాడీఎంకే డిప్యూటీ ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ సీనియర్ న్యాయనిపుణులతో నిరంత రాయంగా చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి ఎడప్పాడి వర్గంతో మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం వర్గం విలీనాన్ని వ్యతిరేకిస్తూ దినకరన్ వర్గంలోని 19 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎడప్పాడికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు గవర్నర్ విద్యాసాగరరావుకు లేఖలు సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ రాజేంద్రన్ దినకరన్ వర్గంలోని 19 మంది శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ స్పీకర్ ధనపాల్‌కు ప్రతిపాదనను పంపారు. ఆ ప్రతిపాదనను స్వీకరించిన స్పీకర్ ధనపాల్ 19 మంది శాసనసభ్యులు వారం లోపున సంజాయిషీ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. స్పీకర్ పెట్టిన గడువు ముగియడానికి ఇక రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది. దినకరన్ వర్గం శాసనసభ్యులు ఇప్పటివరకూ స్పీకర్ సంజాయిషీ పత్రాలు సమర్పించలేదు. పైగా తమపై అనర్హతవేటు పడితే కోర్టుకెళతామని హెచ్చరించారు. ఈ పరిస్థితుల లో తన వర్గం శాసనసభ్యులపై అనర్హత వేటును అడ్డుకునే దిశగా దినకరన్ చర్యలు చేపడుతున్నారు. ఆ మేరకు సోమవారం ఉదయం అడయార్‌లోని తన నివాసగృహంలో సీనియర్ న్యాయవాదులతో మంతనాలు జరిపారు. స్పీకర్‌కు ఎమ్మెల్యేల తరపున సంజాయిషీని ఇవ్వాలా వద్దా అనే విషయంగా దినకరన్ న్యాయవాదులతో సమగ్రంగా చర్చలు జరిపారు.

డీఎంకే ఎమ్మెల్యేలకు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలిగా ఉన్నారు. ఈ సంఘంలో అన్నాడీఎంకేకు 10 మంది, డీఎంకేకు ఆరుగురు, కాంగ్రెస్‌కు ఒకరు చొప్పున సభ్యులు ఉన్నారు. అన్నాడీఎంకేకు ఉన్న 10 మంది సభ్యులలో ఏళుమలై, తంగదురై, జక్కయన్ లు దినకరన్ వర్గంలో ఉండడంతో ఈ సంఘం సమావేశానికి హాజరుకాలేదు. ఈ సంఘంలో సభ్యుడిగా ఉన్న డీఎంకే సభాపక్షనాయకుడు స్టాలిన్ కూడా హాజరుకాలేదు. దీనితో సోమవారం నాటి సమావేశంలో హక్కుల సంఘం అధ్యక్షుడు పొల్లాచ్చి జయరామన్ సహా అన్నాడీఎంకేకు చెందిన ఏడుగురు, డీఎంకే, మిత్రపక్షాలకు సంబంధించి ఆరుగురు శాసనసభ్యులు మాత్రమే పాల్గొన్నారు. ఈ కారణం వల్లే డీఎంకే శాసనసభ్యులను సస్పెండ్ చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు స్టాలిన్ సహా 21 మంది డీఎంకే శాసనసభ్యులకు నోటీసులు జారీ చేశారు.

గుట్కా ప్రదర్శన నేరం కాదు...

సభాహక్కుల సంఘం సమావేశమైన తర్వాత ఆ సంఘంలో సభ్యుడిగా ఉన్న డీఎంకే శాసనసభ్యుడు రఘుపతి అసెంబ్లీ లాబీలో పాత్రికేయులతో మాట్లాడుతూ... శాసనసభలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను ప్రదర్శించడం నేరం కాదని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా గుట్కా తదితర నిషేధిత పొగాకు వస్తువులు విచ్చలవిడిగా అమ్ముతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే వాటిని స్టాలిన్ సహా తమ పార్టీ శాసనసభ్యులు శాసనసభలో ప్రదర్శించారని అన్నారు. అన్నాడీఎంకే ప్రభుత్వం 19 మంది శాసనసభ్యుల మద్దతు కోల్పోయిన పరిస్థితుల్లో బలపరీక్ష నుంచి గట్టెక్కడానికే డీఎంకే శాసనసభ్యులపై వేటు వేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పార్టీ కార్యాచరణ అధ్యక్షుడు స్టాలిన్ ఈ విషయంపై తగుచర్యలు చేపడతారని అన్నారు.

మల్లన్నకు శాస్త్రోక్తంగా సోమవారసేవలు

శ్రీశైలం: శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తం గా నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవా లయ ప్రాంగణంలోని పురాతన మండపంలో వెయ్యిదీపాలు వెలిగించి స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రబద్ధంగా సహస్ర దీపార్చనసేవ నిర్వహించారు. దీపార్చనసేవలో ఆలయ అర్చకులు, వేదపండితలు ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతిపూజలు జరిపారు. తదుపరి ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారికి వెండిరథోత్సవం నిర్వహించారు. ప్రతిసోమవారం జరిగే కళ్యాణోత్సవానికి ముందు సంప్రదాయబద్ధంగా వెండి రథోత్సవ సేవ జరపడం ఆనవాయితీ. ఈ క్రమంలో రాత్రి స్వామిఅమ్మవార్లను వెండిరథంలో అధి ష్ఠింపజేసి ఆలయ ప్రదక్షిణ ద్వారా ఊరేగించారు. వెండిరథోత్సవంలో ఆలయాధి కారులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

హోసూరు

దుకాణ యజమానిపై దుండగుల దాడి

రూ. రెండు లక్షల దోపిడీ

హోసూరు (క్రైం) : నగరంలో అద్దాలు విక్రయించే దుకాణంలో యజమానిపై నలుగురు దాడి చేసి నగదు దోచుకెళ్లారు. స్థానిక బత్తలపల్లికి చెందిన సుందరేశన్ , హోసూరు రింగ్‌రోడ్డు ప్రాంతంలో అద్దాల విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి దుకాణానికి వచ్చిన నలుగురు వ్యక్తులు ఇనుపరాడ్లతో అకస్మాతుగా అతనిపై దాడి చేశారు. తర్వాత గల్లా పెట్టిలో ఉన్న రూ.2 లక్షలు తీసుకుని పరారయ్యారు. దాడిలో గాయపడిన సుందరేశన్‌ను స్థాని కులు హోసూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తర్వాత పోలీసులకు సమాచారం అందిం చడంతో కేసు నమోదు చేసుకున్నారు. ఆ దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

11 పౌండ్ల బంగారు నగల చోరీ

హోసూరు (క్రైం): జిల్లా కేంద్రం సమీపంలో 11 పౌండ్ల నగలు చోరీ జరిగింది. పార్కురైకి చెందిన వాసుదేవన్ బట్టల వ్యాపారి భార్య దేవి మద్దూరు సమీపంలో తన బంధువుల వివాహం కార్యక్రమంలో పాల్గొంది. తర్వాత తిరిగి గ్రామానికి బయలుదేరేందుకు బస్టాప్ వద్ద నిలుచుకున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఈ విషయంపై ఆమె మద్దూరు పోలీసు లకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

హోసూరు మున్సిపల్ కమిషనర్‌గా సెందిల్‌కుమార్

హోసూరు (సిఫ్‌కాట్) : హోసురు మునిసిపాల్టీ కమిషనర్‌గా సెందిల్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు కమిషనర్‌గా ఉన్న బాలక్రిష్ణన్ రిటైర్డ్ అయ్యారు. దీంతో కమిష నర్ పదవి ఖాళీ ఉండడంతో ఆ పదవిని పూరించేందుకు నెల రోజుల పాటు ప్రభుత్వం సమయాన్ని తీసుకుంది. ధర్మపురిలో కమిషనర్‌గా ఉన్న సెందిల్‌కుమార్‌ను హోసూరుకు బదిలీ చేశారు. పదవీ బాధ్యతులు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. చెత్తలేని నగరంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని, అలాగే పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇస్తూ నగర వాసులు ఆరోగ్యంగా ఉండేం దుకు అన్ని విధాలా చర్యలు చేపడతామని తెలిపారు.

నిమజ్జనంపై నిర్లక్ష్యం

హోసూరు : గణేశ్ నిమజ్జనం ఆదివారం జరిగింది. హోసూరు చుట్టుపక్కల ప్రాంతాల వారు కెలవరపల్లి డ్యాంలో నిమజ్జనం చేశారు. అయితే విగ్రహాలను నిమ జ్జనం చేయడానికి అధికారులు క్రేన్లను ఏర్పాటు చేయ లేదు. దీంతో నదిలో ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వినాయక ఉత్సవ కమిటీ వారు నదిలో దిగడానికి భయ పడి గట్టు పక్కనే నిమజ్జనం చేసి వెళ్లిపోయారు. ఈ కారణంగా అనేక వినాయక ప్రతిమలు గట్టు వద్దే తేలుతూ కనిపిస్తున్నాయి. ఆ విగ్రహాలను మట్టితో కాకుండా... ప్లాస్లర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి ఉండటంతో అవి నీటిలో త్వరగా కరిగిపోక.. అలాగే ఉండిపోయాయి.

కెలవరపల్లి డ్యాం గట్టునే ఉన్న గణేశ్ విగ్రహాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

హోసూరు (క్రైం): నగర సమీపంలో ప్రభుత్వ బస్సును లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెం దారు. తిరువణ్ణామలై నుంచి హోసూరు వైపు నకు ప్రభుత్వ బస్సు ఆది వారం రాత్రి బయలుదేరింది. వేకువజా మున 1.30 గంటల స మయంలో హోసూ రు సమీపంలో పేరండపల్లి వద్ద ఈ బస్సు ఇంజన్‌లో సమస్యలు ఏర్పడటంతో డ్రైవర్ బస్సును రోడ్డు ప్రక్కన నిలిపాడు. ఈ సమ యంలో బస్సులో పయణిస్తున్న సురేశ్(25), శంకర్(25) బస్సు దిగి వేరే బస్సులో వె ళ్లేందుకు వచ్చి పోయే వాహనాలను ఆప ుతూ నిలబడ్డారు. ఆ సమయం లో కృష్ణగిరి నుంచి వచ్చిన లారీ వారిపై దూ సుకెళ్లడం తో ఘటన స్థలంలోనే వారిద్దరూ మృతి చెందారు.

బస్సును కూడ ఢీ కొనడంతో బస్సులో ఉన్న నలుగురి ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న హడ్కో పోలీసులు ఆ మృతదే హాలను హోసూరు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లారీ ఢీకొని వృద్ధురాలు...

హోసూరు - బెంగళూరు జాతీయ రహదా రిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మరణించింది. చిన్న యళసగిరిక చెందిన అభిలాంబ (72) స్థానిక దర్గా వద్ద నడచి వెళ్తుండగా ఆ సమయంలో వచ్చిన లారీ ఆమెపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో తలకు గాయాలైన ఆమెను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. సిప్‌కాట్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మూషిక వాహనంపై మహాగణపతి

ఐరాల(కాణిపాకం): వరసిద్ధి వినాయక ఆలయ వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామిని మూషిక వాహనంపై వైభవంగా ఊరేగించారు. కార్యక్రమ ఉభయదారులుగా కాణిపాకం, కాకర్లవారిపల్లె, అగరంపల్లె, కాణిపాకపట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, తిరువణంపల్లె విశ్వకర్మ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. కాగా, ఉదయం ఆలయంలో మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకం నిర్వహించారు. రాత్రి ఉభయదారులు ఉభయ వరస తీసుకురాగా, ఆలయ అలంకార మండలంలో వేద పండితులు ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధుడిని సుందరంగా ముస్తాబు చేసి మూషిక వాహనంపై కొలువుదీర్చారు. స్వామి పురవీధుల్లో విలాసంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

వరసిద్ధుడికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న శ్రీకాళహస్తి ఆలయ ఈవో, చైర్మన్

వరసిద్ధుడికి ముక్కంటి పట్టువస్త్రాల సమర్పణ

శ్రీకాళహస్తి ఆలయం తరపున ఈవో భ్రమరాంబ, పాలకవర్గ చైర్మన్ గురవయ్య నాయుడు సోమవారం ఉదయం వరసిద్ధుడికి పట్టువస్త్రాలను సమర్పించారు. వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు ఏటా ముక్కంటి ఆలయ ం తరపు పట్టువస్త్రాలను అందించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కార్యక్రమంలో ఈవో పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు సూపరింటెండెంట్ స్వాములు, శ్రీకాళహస్తి ఆలయ ప్రధాన అర్చకుడు సంబంధం గురుకుల్, ఇన్‌స్పెక్టర్ రమేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర నాటకం

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. బాపట్లకు చెందిన ఎంఎస్‌ఎన్‌రెడ్డి బృందం నిర్వహించిన సత్యహరిశ్చంద్ర పౌరాణికం ఆహుతులను అలరించింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు కూర్మిపల్లెకు చెందిన రామకృష్ణ ధార్మికోపన్యాసం, 12 నుంచి 2 గంటల వరకు కర్నూల్‌కు చెందిన భాగవతార్ రవిరాజుప్రసాద్ హరికథ, 2 నుంచి 3 గంటల వరకు తిరువూరుకు చెందిన గోదా నరసింహారావు, 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పొందూరి శ్రీహరిప్రసాద్ భక్తి గీతాలాపన, 4 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శాంతిలక్ష్మి కూచిపూడి, నృత్యం, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన కె.పావనిప్రియాంక నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 8 నుంచి 11 గంటల వరకు బాపట్లకు చెందిన ఎంఎస్‌ఎన్‌రెడ్డి బృందం, 11 నుంచి వేకువ జామున 2 గంటల వరకు గారపాడుకు చెందిన జొన్నాదుల సాంబశివరావు బృందం పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు.

ఇరుముడులతో తరలి వస్తున్న భక్తులు

నేడు కాణిపాకంలో...

కాణిపాక ఆలయ బ్రహోత్సవాలలో భాగంగా మంగళవారం వరసిద్ధుడికి శేష వాహనసేవ నిర్వహించనున్నారు. కార్యక్రమ ఉభయదారులుగా కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె కమ్మ వంశస్థులు వ్యవహరించనున్నారు.

పూర్ణాహుతి సమర్పిస్తున్న శివానందలహరిస్వామి

వేడుకగా శివపార్వతుల కల్యాణం

పూర్ణాహుతితో ముగిసిన శతచండీయాగం

తిరుచానూరు : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని కాంక్షిస్తూ శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరిస్వామి ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా తిరుపతి శిల్పారామంలో జరుగుతున్న శతచండీయాగం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం ఉత్సవమూర్తులకు శివానందలహరిస్వామి అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీఅన్నపూర్ణేశ్వరి అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నిత్యార్చన, రుద్రహవనం నిర్వహించారు. మేళతాళాల పూర్ణాహుతిని వేడుకగా నిర్వహించారు. 20 మంది రుత్వికులు వేదమంత్రోచ్ఛరణల మధ్య శతచండీయాగం ముగిసింది. అనంతరం శివపార్వతుల కల్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. కలశోద్వాసన, ఆశీర్వచనం జరిగింది. యాగం విజయవంతంగా ముగియడంతో పీఠాధిపతి శివానందలహరిస్వామి అందరినీ అభినందించి సన్మానించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో శిల్పారామంలో సందర్శకులతో కిటకిటలాడింది. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నదానం చేశారు. త్వరలో కర్నూలు జిల్లా కొలనుభారతి గ్రామంలో సరస్వతి ఆలయంలో శతచండీయాగం నిర్వహిస్తామని స్వామీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణ, టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, టీడీపీ ఆరోగ్య విభాగం కార్యదర్శి డాక్టర్ సుధారాణి, విజయకుమార్‌శర్మ, ప్రతాప్‌కుమార్‌శర్మ, మదనమోహన్‌నాయుడు, శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, పాల్గొన్నారు.

కుటుంబాలతో సహకార బ్యాంక్ ఉద్యోగుల మహా ధర్నా

నిరసన ర్యాలీ, ధర్నాలో పాల్గొన్న సహకార బ్యాంక్ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు

ప్యారీస్: సహకార ప్రాథమిక బ్యాంకులు, నగర ప్రాథమిక బ్యాంకులు, రేషన్ దుకాణాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారికి పింఛన్ ప్రకటించాలన్న డిమాండ్‌తో సోమవారం సహకార బ్యాంక్ ఉద్యోగులు తమ కుటుంబాలతో మహా ధర్నా నిర్వహించారు. స్థానిక ఎగ్మూర్‌లోని రాజారత్నం స్టేడియం ముందు వేలాది మంది ఉద్యోగులు గుమిగూడారు. వారు ర్యాలీగా సచివాలయానికి బయల్దేరగా వారిని మధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారుల తరపున ఐదుగురు ప్రతినిధులను పోలీసులు తమ వాహనంలో సచివాలయానికి తరలించి కోర్కెలతో కూడిన వినతిపత్రం సమర్పించేందుకు సహకరించారు. ముందుగా ఈ ఆందోళనకు నేతృత్వం వహించిన ముత్తుపాండ్యన్ విలేఖరులతో మాట్లాడుతూ, ప్రాథమిక, నగర సహకార బ్యాంకులు, రేషన్ దుకాణాల్లో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు పింఛను అందించాలని, వాణిజ్య బ్యాంకులకులాగే సహకార బ్యాంకులకు రుణ పంపిణీ పథకాన్ని వర్తింపజేయాలన్న తమ కోర్కెలను ప్రభుత్వం పరిశీలించకుండా మౌనంగా ఉందని ఆరోపించారు. తమ న్యాయమైన హక్కుల కోసం కుటుం బసభ్యులతో కలసి ఆందోళన చేపట్టామని, ఇందులో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సహకార బ్యాంక్ ఉద్యోగులు పాల్గొని నిరసన తెలిపారని ముత్తు పాండ్యన్ పేర్కొన్నారు.

ఎంబీబీఎస్ ప్రభుత్వ కోటా సీట్లు ఫుల్

ఐసిఎఫ్: ప్రభుత్వ వైద్య కళాశాలలు, స్వయం ప్రతిపత్తి వైద్య కళాశాలల్లోని ప్రభుత్వకోటా సీట్లలో ఎంబీసీ, బీసీ కోటా సీట్లు మినహా అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. ఈ కళాశాలల్లో ప్రభుత్వ కోటాకు 3,534 సీట్లున్నాయి. స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో నిర్వహణ కోటాలో 592 సీట్లున్నాయి. దంత వైద్య కళాశాలల్లో ప్రభుత్వ కోటా కింద 1198, స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో నిర్వహణ కోటాలో 715 సీట్లున్నాయి. ఈ సీట్ల అడ్మిషన్స్‌గాను కౌన్సెలింగ్ నీట్ పరీక్ష ఆధారంగా చెన్నై మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గత 24వ తేదీ ప్రారంభమైంది. మొదటి రోజున ప్రత్యేక వర్గాల వారి కోసం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 14 సీట్లు, రెండవ రోజున జనరల్ వర్గానికి నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 1029 సీట్లు, మూడవ రోజున 1260 సీట్లు భర్తీ అయ్యాయి. మూడు రోజుల్లో ప్రభుత్వ, స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో వున్న 80 శాతం ప్రభుత్వ కోటా సీట్లు భర్తీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన కౌన్సెలింగ్‌కు 1596 మందిని ఆహ్వానించగా, ఆదిద్రావిడర్, వెనుకబడిన తరగతులకు చెందిన కోటా సీట్లు మినహా అన్ని ఎంబీబీఎస్ సీట్లు మధ్యాహ్నం 12 గంటలలోపే భర్తీ అయ్యాయి. ఈ సీట్లు భర్తీ కావడంతో బీడీఎస్ కోర్సులో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు.

పెళ్లి కాలేదన్న నిరాశతో సేలంవాసి ఆత్మహత్య

బంగారుపాళ్యం: తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి పెళ్లి కాలేదన్న నిరాశతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ నెట్టికంఠయ్య కథనం మేరకు వివరాలు... తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన శంకర్ (40) పదిహేను సంవత్సరాల క్రితం ఉపాధి కోసం బంగారుపాళ్యం చేరుకున్నాడు. దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మండల కేంద్రంలోని మేదర వీధిలో అద్దె గృహంలో ఉంటున్నాడు. కొన్ని సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు ఇతనికి వివాహ ప్రయత్నాలు చేస్తున్నా సఫలం కాకపోవడంతో నిరాశ చెందాడు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి క్షేమ సమాచారాలు తెలుసుకున్నాడు. అనంతరం స్నేహితులు ఫోన్ చేయగా స్పందనలేకపోవడంతో అతడు నివాసమున్న ఇంటివద్దకు చేరుకున్నారు. పిలిచినా లోపలి నుంచి సమాధానం రాకపోవడంతో కిటికీ ద్వారా చూడగా ఉరివేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గదిలో ఉన్న ఫోన్ ద్వారా కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన శంకర్

రూ.20 కోట్ల చేనేత వస్త్రాల నిల్వ

అడయార్: ఉత్తరాది రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్ర ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ వర్షాల వల్ల జనజీవనం స్తంభించడమే కాకుండా, రోడ్డు రవాణా వ్యవస్థ బాగా దెబ్బతింది. ఇది సరుకుల రవాణాపై తీవ్ర ప్రభావం చూపి ంది. ఫలితంగా, రాష్ట్రం నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అయ్యే అన్ని రకాల సరుకులు స్తంభించిపోయాయి. ఇందులోభా గంగా ఈరోడ్, తిరుపూరు జిల్లాల నుంచి ఎగుమతి అయ్యే రూ.20 కోట్ల విలువ చేసే చేనేత వస్త్రాలు నిల్వ ఉండిపోయాయి. ఇదే విషయంపై ఈరోడ్ జిల్లా చేనేత వస్త్ర వ్యాపారులు మాట్లాడుతూ, ఈరోడ్ నుంచి చేనేత వస్త్రాలను ఉత్తరాది రాష్ట్రాలతో పాటు ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటామన్నారు. ఈ ప్రాంతాలకు ప్రతి రోజూ గరిష్ఠంగా రూ.25 కోట్ల విలువ చేసే వస్త్రాలను లారీల్లో పంపుతుంటామన్నారు. అయితే, కొన్ని రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయని, దీంతో అక్కడ నుచి వచ్చే వస్త్రాల కోసం వచ్చే వ్యాపారుల సంఖ్య తక్కువగా ఉండటంతో పాటు.. వ్యాపారం బాగా మంద గించిందన్నారు. ఈ కారణంగా రూ.20 కోట్ల వస్త్రాలు నిల్వ ఉండిపోయాయని వారు పేర్కొంటున్నారు.

సినిమా గైడ్

తెలుగు

ఆనందో బ్రహ్మ: క్యాసినో (2 ఆటలు)

జయ జానకి నాయక: క్యాసినో (2 ఆటలు)

తమిళం

వివేగమ్ - సత్యం, ఎస్కేప్, పలాజో, ఎస్2 త్యాగరాయ, ఎస్2 పెరంబూర్, దేవి, అన్నా, ఉడ్ల్యాండ్, అల్బర్ట్, అభిరామి, సంగం, ఈగ, కమల, ఏవీఎం రాజేశ్వరి, ఉదయం, ఏజీఎస్, భరత్, మాయాజాల్, ఎంఎం థియేటర్, వెట్రి, సంగం, శ్రీ గంగా, మురుగన్, ఐనాక్స్, రోహిణి, బృంద, కాశి, గణేష్, రాఖీ, గణపతిరామ్, గోపీకృష్ణ, లక్స్, శ్రీదేవి కరుమారి.

తరమణి - సత్యం, ఎస్కేప్, పలాజో, లక్స్, మాయాజాల్, పీవీఆర్.

వీఐపి2 - సత్యం, ఎస్కేప్, పలాజో లక్స్, మాయాజాల్.

విక్రమ్‌వేదా - ఎస్కేప్, పలాజో, లక్స్, మాయాజాల్, పీవీఆర్ అంపా, పీవీఆర్ గ్రాండ్ గలాడా, పీవీఆర్ వేళచ్చేరి,

హిందీ

బరేలీ కి బర్ఫీ - లక్స్, సత్యం, ఎస్కేప్, దేవి, పలాజో, కమల, మాయాజాల్, సంగం.

ఏ జెంటిల్మెన్ - సత్యం, ఎస్కేప్, ఐనాక్స్, పలాజో, మాయాజాల్, ఏజీఎస్.

టాయిలెట్ ఏ ప్రేమ్‌కథా - ఎస్కేప్

ఇంగ్లీష్

డార్క్ టవర్ - సత్యం, ఎస్కేప్, ఐనాక్స్, దేవి, పలాజో, పీవీఆర్, మాయాజాల్.

అనబెల్ - సత్యం, ఎస్కేప్, పలాజో, ఏజీఎస్, మాయాజాల్, పీవీఆర్, ఎస్2 పెరంబూర్

24 గంటల ఫార్మసీలు

గ్లోబల్ హాస్పిటల్స్	22777777
ఆయేషా హాస్పిటల్	26426930
అపోలో ఫార్మసీ	9840710000
అప్పసామి మెడికేర్	23633203
బాలాజీ హాస్పిటల్	22343863
ఆక్సిజన్ డెలివరీ	9840477777
బిల్రాత్ హాస్పిటల్ (చెన్నయ్ కలియప్ప)	24641111
చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్	52001800
సిఎస్ఐ కళ్యాణ్	28476433/5229
సిఎస్ఐఆర్ హాస్పిటల్	25951204
హెచ్ఎం హాస్పిటల్	24993052
ఫ్రాంటియర్ లైఫ్‌లైన్	26564224
కెహెచ్ఎం హాస్పిటల్	26212218
మియాట్ హాస్పిటల్	22492288
మలార్ హాస్పిటల్స్	24914023
మార్గరేట్‌సిడ్నీ హాస్పిటల్	22343663/5466
నేషనల్ హాస్పిటల్	25240130
ఫిలిప్స్ హాస్పిటల్	22266501
రాజు హాస్పిటల్	24341901
శివ ఇఎన్‌టి హాస్పిటల్	28260451
సూర్య హాస్పిటల్	23761750
శ్రీరామచంద్రా	24768027/28
సుగం హాస్పిటల్	25733296
శక్తి హాస్పిటల్	28442626/52156633
శ్రీదేవి హాస్పిటల్	24792402
ట్రినిటీ హాస్పిటల్	24991488
విజయా హాస్పిటల్	24802221
జుబేదా హాస్పిటల్స్	26412759/26412539
వెంకటేశ్వర హాస్పిటల్స్	52125212
నేషనల్ హాస్పిటల్స్	25240130/25240131

అత్యవసర సేవల ఫోన్ నంబర్లు

ఫైర్ సర్వీసు	101/28554309 28554311
పోలీస్	100/28555069
ట్రాఫిక్ పోలీస్	103/25385599
ఇండియన్ కోస్ట్ గార్డ్	1718

అంబులెన్స్

గ్లోబల్ హాస్పిటల్స్	24242424
అపోలో హాస్పిటల్స్	1066
అప్పాసామి మెడికేర్	23633203
బాలాజీ హాస్పిటల్	22345282
బోన్‌జాయింట్	26212137
ఇండో మిషన్ హాస్పిటల్	22262244
మద్రాస్ మిషన్ హాస్పిటల్	105911
శ్రీదేవి హాస్పిటల్	105906
సుందరం ఫౌండేషన్	26268844
శ్రీరామచంద్రా	24768402
వి.హెచ్.ఎస్	22541972
సియస్ఐ రెయినీ హాస్పిటల్	25951329

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచన రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో వర్షసూచన

ఐసిఎఫ్: తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశముందని చెన్నై వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దక్షిణ ఆంధ్రా సముద్రతీర ప్రాంతం నుంచి కన్యాకుమారి వరకు ఉత్తర తమిళనాడు దిశగా అల్పపీడనం కొనసాగుతుందని, ఈ కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం, దక్షిణ తమిళనాడులో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. చెన్నైలో మేఘావృతమై కనిపిస్తుందని అక్కడక్కడ సాయంత్రం, రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుందని వారు వివరించారు.

2న గ్రీన్ ట్రిబ్యునల్ భవనం ప్రారంభం

ఐసిఎఫ్: స్థానిక చేపాక్కంలో పునరుద్ధరించిన కల్సా మహల్‌లో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సెప్టెంబర్ 2వ తేదీన ప్రారంభం కానుంది. ఈ ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి కె.పళనిస్వామి, కేంద్ర మంత్రి హర్షవర్ధన్ పాల్గొననున్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ దక్షిణ భారత ధర్మాసనం 2013లో చెన్నైలో ప్రారంభమయింది. అరుంబాక్కంలో వున్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయ భవనంలో తాత్కాలికంగా పనిచేసింది. కేసులు అధనంగా వుండడంతో రెండో ధర్మాసనాన్నికూడా ప్రారంభించారు. వాహన పార్కింగ్, ట్రిబ్యునల్ బెంచ్ లో కుర్చీల వంటి లేకపోవడంతో వేరే స్థలానికి మారాలని న్యాయమూర్తులు నిర్ణయించారు. హైకోర్టు న్యాయవాదులు అరుంబాక్కం వెళ్లి కేసులకు హాజరు కావడానికి కూడా ఇబ్బందులు ఎదురవడంతో పారంపర్య భవనమైన కల్సా మహల్‌కు గ్రీన్ ట్రిబ్యునల్‌ను మార్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. రెండేళ్లగా కల్సా మహల్‌లో కొనసాగుతున్న జీర్ణోద్ధరణ పనులు ముగింపు దశకు చేరుకోవడంతో సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు ట్రిబ్యునల్‌ను సుప్రీం కోర్టు న్యాయమూర్తి ప్రారంభించనున్నారు.

1 నుంచి పశు వైద్య శిబిరాలు

ఐసిఎఫ్: తిరువళ్లూరు జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆ జిల్లా కలెక్టర్ సుందరవల్లి తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పశువులకు వైరస్ క్రిముల వల్ల ఏర్పడే అంటువ్యాధులు, బ్లూ టంగ్, గాలికుంటు వంటి వ్యాధులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్థక శాఖ ఏడాదికి రెండుసార్లు వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి పశువులకు చికిత్సలందిస్తున్నట్లు తెలిపారు. తిరువళ్లూరు జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి 21 రోజులపాటు అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో పశుపోషకులు, రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవచ్చని సూచించారు.

31న పొన్నేరిలో వైద్య శిబిరం

ఐసిఎఫ్: ఎంజీఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో వైద్యశిబిరాన్ని నిర్వహించనుంది. పొన్నేరి సమీపంలోని పంజెట్టిలో జరగనున్న ఎంజీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు మారథాన్, క్రీడా పోటీలను ఇటీవల నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రజాసంక్షేమశాఖ, కుటుంబ సంక్షేమశాఖ, ప్రజా ఆరోగ్య, వ్యాధి నిరోధక శాఖ ఆధ్వర్యంలో పొన్నేరి ప్రభుత్వ బాలుర మహోన్నత పాఠశాలలో గురువారం వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో గుండె, కిడ్నీ, మూత్రపిండాలు, చర్మం, ఎముకల సమస్యలకు, పలు రకాల వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్సలందించనున్నారు.

నేటి నుంచి లక్నో ఎక్స్‌ప్రెస్ సేవలు పునఃప్రారంభం

ఐసిఎఫ్: చెన్నై సెంట్రల్ - లక్నో ఎక్స్‌ప్రెస్ సేవలు మంగళవారం నుంచి పునఃప్రారంభం కానుందని దక్షిణ రైల్వే పేర్కొంది. చెన్నై సెంట్రల్ నుంచి ఉత్తర ప్రదేశ్ లోని లక్నోకు ప్రతి మంగళ, శనివారాలలో లక్నో ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది. పంజాబ్, హర్యానా శాంతి భద్రతలు లోపించడంతో ఈ రైలును మంగళవారం రద్దుచేయనున్నట్లు అధికారులు ఇటీవల ప్రకటించారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రకటనను రద్దుచేసి మంగళవారం వేకువజామున 5.15 గంటలకు రైలు నడపనున్నట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. అలాగే కన్యాకుమారి నుంచి అస్సాం రాష్ట్రం డిబ్రూమార్‌కు 31వ తేదీ నడవవలసిన డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దుచేసినట్లు అధికారులు వివరించారు.

సెట్ పరీక్షల్లో వచ్చే యేడాది నుంచి కొత్త నిబంధన

అడయార్: ప్రొఫెసర్ పోస్టుల అర్హత కోసం నిర్వహించే స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (స్లెట్) పరీక్ష ఉత్తీర్ణత విధానంలో వచ్చే యేడాది నుంచి కొత్త నిబంధనను అమలు చేయనున్నారు. కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో ఉండే లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఉద్యోగాల్లో చేరేందుకు జాతీయ స్థాయిలో నెట్, రాష్ట్ర స్థాయిలో స్లెట్ పరీక్షలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో రాష్ట్ర స్థాయిలో జరిగే పరీక్షలను ప్రభుత్వం ఆదేశం మేరకు కొడైక్కెనాల్‌లోని మదర్ థెరిసా విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల్లో గరిష్ఠంగా మార్కులు పొందిన వారిలో 15 శాతం మందిని మాత్రమే ఉత్తీర్ణులైనట్లుగా ప్రకటిస్తారు. అయితే, వచ్చే యేడాది నుంచి ఈ ఉత్తీర్ణతను ఆరు శాతానికి తగ్గించనున్నారు.

కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న విజయ్ - రజనీకాంతX - టీఎంసీ నేత జీకే వాసనX , సీపీఐ సీనియర్ నేత డి.పాండ్యనX

విశాల్ సోదరికి
తారాలోకం ఆశీస్సులు

సీనియర్ తెలుగు నిర్మాత జి.కృష్ణారెడ్డి కుమార్తె, నటుడు విశాల్ చెల్లెలు ఐశ్వర్య, ఉమ్మిడి కృతిష్‌ల వివాహ విందుకు కోలీవుడ్ సినీ తారలందరూ హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించారు. రాజాఅన్నా మలైపురంలోని మేయర్ రామనాథనX చెట్టియార్ కల్యాణ మండపంలో జరిగిన విందుకి హాజరై వధూవరులకు సినీ, రాజకీయ ప్రముఖుల శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తజంటతో 'ఊర్వశి' శారద

మలయాళ చిత్రంలో
అంజలి కామెడీ

తమిళంలో ఓ వెలుగు వెలిగి ప్రస్తుతం డీలాపడిన తెలుగు తార అంజలి ఇప్పుడు మలయాళంపై దృష్టి సారిస్తోంది. ప్రముఖ మలయాళ దర్శకుడు విను జోసఫ్ తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం 'రోజాపూ'లో అంజలి కీలకపాత్రకు ఎంపికైంది. బిజు మేననX , నీరజ్ మాధవ్, శిల్ప మంజునాథ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అంజలి ఎంపికపై దర్శకుడు మాట్లాడుతూ... తమిళం, కన్నడం తెలిసిన యువతిగా కథలో ముఖ్యమైన పాత్రలో అంజలి పూర్తిగా న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ చిత్రంలో ఆమె కామెడీ కూడా చేయబోతోందని, 'రోజాపూ'లో ప్రేక్షకులు కొత్త అంజలిని చూస్తారని ఆయన చెప్పారు. కాగా, మొత్తం 143 మంది పాత్రధారులు ఈ చిత్రంలో నటిస్తున్నారట. కొన్ని రోజుల క్రితం ఎర్నాకుళంలో 'రోజాపూ' షూటింగ్ ప్రారంభమైంది. మలయాళంలో ఈ చిత్రం మంచి బ్రేక్ ఇస్తుందని అంజలి కూడా ఆశిస్తోంది.

కోల్‌కత్తా బ్యాక్‌డ్రాప్‌లో
'హౌరా బ్రిడ్జ్'

ఐశ్వర్య

కోల్‌కత్తా నగరంలో ఉన్న చారిత్రాత్మక హౌరాబ్రిడ్జి పేరునే టైటిల్‌గా పెట్టి యదార్థ కథతో తమిళంలో ఒక చిత్రం తెరకెక్కిస్తున్నారు. జేఎస్‌కే ఫిలిం కార్పొరేషనX బ్యానర్‌పై జె.సతీష్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ బెంగాలీ నటి ప్రియాంక ఉపేంద్ర, వర్ధమానతార ఐశ్వర్య ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. తమిళం, కన్నడ భాషల్లో ఒకే సారి రూపొందుతున్న ఈ చిత్రానికి హెచX . లోహితX దర్శకత్వం వహిస్తుండగా, నోబినX పాల్ సంగీతం అందిస్తున్నారు. తమిళ సంభాషణలు, పాటలు కపిలనX వైరముత్తు రాస్తున్నారు. సెప్టెంబర్ 4న కోల్‌కత్తా లోనే షూటింగ్ ప్రారంభం కానుంది.

ఆంధ్రజ్యోతి, చెన్నై

'తరమణి'లో మహిళల గొంతు
దర్శకుడికి నటి లిజీ ఆంటోనీ కితాబు

లిజీ ఆంటోనీ

ఇటీవలే విడుదలై మంచి విజయం సాధించిన 'తరమణి' చిత్రంలో పోలీసు అధికారి భార్య పాత్రలో నటించిన లిజీ ఆంటోనీ నటన ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. సన్నివేశాలు తక్కువే అయినా ఆమె ప్రదర్శించిన అభినయం ప్రశంసలందుకుంది. 'తంగ మీనX గళ్'లో స్టెల్లా మిస్ పాత్రలో మెప్పించిన ఆమెకు 'తరమణి' మరింత పేరు తీసుకొచ్చింది. ఆ ఆనందాన్ని లిజీ మీడియాతో పంచుకుంటూ 'చిన్న వయసు నుంచే సినిమాల్లో నటించాలన్న ఆశ ఉండేది. అందుకోసమే క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకున్నాను. 'తంగమీనX గళ్'తో దర్శకుడు రామ్ నన్ను నటిగా పరిచయం చేశారు. ఇప్పటికీ చాలామంది స్టెల్లా మిస్ అనే పిలుస్తుంటారు. ఆ తరువాత దాదాపు 15 చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు నటించినా.. 'తరమణి'తోనే మళ్లీ గుర్తింపు వచ్చింది. ఈ సినిమాతో మహిళల గొంతు వినిపించారు. స్త్రీల సమస్యల్ని, ఆవేదన, బాధల్ని తెరపై చక్కగా ఆవిష్కరించారు. చాలామంది ఈ విషయాల్ని మాట్లాడ్డానికే వెనకడుగు వేస్తుంటారు. కానీ, 'తరమణి' కొత్త ఒరవడి తీసుకొచ్చింది. ఇటువంటి చిత్రాల్లో చిన్న పాత్రయినా ఎక్కువ పేరు వస్తుంది. 'తరమణి' తరువాత అవకాశాలు పెరిగాయి. అయితే నటనకు ప్రాధాన్యమున్న చిత్రాల్లోనే నటించాలనుకుంటున్నాను' అని చెప్పారు.

చిత్రజ్యోతి

8న తెరపైకి
'మాయామోహిని'

సారిక

నటి ఖుష్బూ సోదరుడు అబ్దుల్లా హీరోగా పరిచయమవుతున్న 'మాయామోహిని' చిత్రం సెప్టెంబర్ 8వ తేదీన విడుదల కాబోతోంది. కన్ననX క్రియేషనX్స బ్యానర్‌పై కె.తంగవేలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాసా విక్రమ్ దర్శకత్వం వహించారు. హారర్ థ్రిల్లర్ సబ్జెక్టుతో రూపొందిన ఈ చిత్రంలో సీనియర్ తెలుగు నటి కేఆర్ విజయ ముఖ్య పాత్రలో, 'వేదాళం' ఫేమ్ సారిక, జోతిషా హీరోయిన్లుగా నటించారు. ఇంకా ఇమానX అన్నాచ్చి, బాయ్స్ రాజనX , సిజర్ మనోహర్, మహానది శంకర్ తదితరులు సహాయక పాత్రలు పోషించారు. నిర్మాత తంగవేలు జీవితంలో సంభవించిన కొన్ని సంఘటనల ఆధారంగా 'మాయామోహిని' కథ రాసినట్టు దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి రాజనX సిని మాటోగ్రఫి, ఎం.జయ రాజ్ సంగీతం అందిస్తున్నారు.

'మాయామోహిని' చిత్రంలో ఓ దృశ్యం

సినిమాలు

శ్రీలక్ష్మి	అర్జున్‌రెడ్డి
మిని బొమ్మరిల్లు	విఐపి -2
సింధూర	ఆనందోబ్రహ్మ
శ్రీరామ్	ప్రతిక్షణం
భాస్కర్ 35 ఎంఎం	వివేకం
బొమ్మరిల్లు	విఐపి -2
బాలాజీ	సోగ్గాడే చిన్నినాయన
భాస్కర్ 70 ఎంఎం	జయజానకి నాయక
శ్రీబ్రహ్మ	వాసుకి

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

గుడివాడ టౌన్: అగ్రిగోల్డ్ యాజమాన్యం భూములను అమ్మి బాధితులకు న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రలో భాగంగా సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నెహ్రూచౌక్ సెంటర్ మార్కెట్‌సెంటర్ మీదుగా శరత్ థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం సీపీఐ ఏరియా క్యార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్యక్షన జరిగిన సభలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నార్ల వెంకటేశ్వరరావు, విశ్వనాథరెడ్డిలు మాట్లాడుతూ 32 నెలలుగా అగ్రిగోల్డ్ బాధితులు, కస్టమర్లు వివిధ రూపాల్లో నిరసన చేస్తున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీల వద్దకు వెళ్ళి తమ సమస్యలు విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల తరపున పోరాటం చేస్తున్నామన్నారు. వామపక్షాలు మద్దతు తెలుపుతున్నప్పటికీ ప్రతిపక్షాలు మాత్రం ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. నష్టపరిహారం చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. జగన్ ఈ విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ సీబీఐ దర్యాప్తు చేయాలనడం శోచనీయం అన్నారు.

తమ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని, అధికార పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. జయసింహ, నజీమా, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, రాము, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్య మండలి కళాకారులు పాడిన గేయాలు ఆకట్టుకున్నాయి.

పట్టణంలో అగ్రిగోల్డ్ బాధితుల యాత్ర ర్యాలీ

స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యా కమిటీ

గుడివాడ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వివిధ అంశాలపై ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించాలని ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఎంఈవో కార్యాలయంలో చిట్టిచేతులు - చిన్ని వ్రాతలు కార్యక్రమంపై ఎంఈవో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను ప్రాథమిక, యూపీ పాఠశాల విద్యార్థులకు నిర్వహించాలని చెప్పారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యా కమిటీని ఏర్పాటు చేస్తామని, ఈ కమిటీలో ఆయా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సీఆర్పీలు, పాఠశాలల విద్యాకమిటీల చైర్మన్‌లు ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్‌లు, సీఆర్పీలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు

కష్టమైన సబ్జెక్టుపై ఏకాగ్రత పెట్టాలి

సదస్సులో మాట్లాడుతున్న అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనంత్

గుడివాడ (రాజేంద్రనగర్): విద్యార్థులు ఏ సబ్జెక్ట్ కష్టంగా ఉంటే దానిపై మరింత ఏకాగ్రత పెంచుకోవాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్టుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎ. అనంతకుమార్ అన్నారు. స్థానిక హయగ్రీవ, బాబుసిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో సంఘం ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ శిక్షణా తరగతులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షలపై విద్యార్థులకున్న అనుమానాలను నివృత్తి చేశారు. ఒత్తిడికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కె. శ్యామల, జి. శ్రీనాథ్, సభ్యులు జి. రామకృష్ణ, స్వప్న, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్ర యోజన పేదలకు వరం

గుడివాడ టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర యోజన చిరువ్యాపారులకు, పేదలకు వరంలాంటిదని బీజేపీ నేత సూరే లక్ష్మీనారాయణ(గాంధీ) అన్నారు. స్థానిక కాకర్ల వీధిలో సోమవారం ముద్ర యోజన లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద గుడివాడ నియోజవకర్గంలో 3,400 మందికి రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. మన రాష్ట్రంలోనే గుడివాడ నియోజకవర్గంలో అధిక శాతం మంది దీని ద్వారా లబ్ధి పొందారని చెప్పారు. వార్డు కౌన్సిలర్ అల్లం సూర్యప్రభ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అందిన రుణాలను చిన్న వ్యాపారులు సద్వినియోగం చేసుకొని వ్యాపారాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సోషల్ మీడియా ఇన్‌చార్జి జి.యోగేశ్వరరెడ్డి, చెముటూరి రాజశేఖర్, బొప్పన జక్రయ్య, వైసీ నేత అల్లం రామ్మోహన్‌రావు, బీజేపీ పట్టణ కార్యదర్శి గుంజా సతీష్, కోనేటి వెంకటేష్, దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

పెంజండ్రలో టీడీపీ విజయోత్సవం

గుడ్లవల్లేరు: నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం సాయంత్రం పెంజండ్ర గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బొప్పన శివప్రసాద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ విజయోత్సవంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్‌కు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

వినాయకుడికి విశేష పూజలు

గుడివాడ టౌన్: వినాయక చతుర్థి మహోత్సవం సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో గణపతి మహోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారు హీరంబ గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పాలకవర్గం, భక్తులు విశేష పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి భజన కాలక్షేపం, కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు భక్తులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్. కృష్ణకిషోర్, ధర్మకర్తలు కాగిత వెంకటేశ్వరరావు, పంచుమర్తి శ్రీనివాసరావు, కనుమూరి భుజంగరావు, టి. సూర్యనారాయణ, కట్టా రామశేషు, దారం వెంకటేశ్వరమ్మ, అర్చకులు, కపిలవారి గోపాలశాస్త్రి పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయండి

గుడివాడ టౌన్: భారతీయ జనతా పార్టీని గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని బీజేపీ బందరు పార్లమెంట్ విస్టారక్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావులు అన్నారు. స్థానిక మరీదువారి వీధిలో బూత్ స్థాయి కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో బూత్‌స్థాయి కమిటీల నియామకం జరిగిందని, మిగిలిన కమిటీలు కూడా పూర్తిచేస్తామన్నారు. ప్రజా సమస్యలపై బూత్ కమిటీలు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పేరం శ్రీనివాసరావు, షేక్ హర్షాద్, బూత్‌స్థాయి కమిటీ ఇన్‌చార్జిలు శొంఠి దేవివరప్రసాద్, శొంఠి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతలగుంటలో భారీ వినాయక విగ్రహం

చింతలగుంటలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

గుడ్లవల్లేరు: చింతలగుంట గ్రామంలో గత 25 సంవత్సరాలుగా వినాయక చవితిఉత్సవాలను నిర్వహిస్తున్న పందిరిలో ఈ ఏడాది మండలంలో, గ్రామీణ ప్రాంతాలలో అతిపెద్దగా పదకొండున్నర అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చింతలగుంట గ్రామానికి చెందిన ఈడే చంద్రశేఖర్, బెజవాడ వెంకటేష్, ఈడే నాగార్జున, బెజవాడ దుర్గారావు, బత్తుల ఫణి, లంకా రవి, ఈడే అప్పారావు, నాగరాజు, లంకా బాబి తదితరులు చురుగ్గా పాల్గొంటున్నారు.

కూరగాయల ధరలు

టమోట	30					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	26
బీర	14					కీరదోస	20
బెండ	16	క్యారెట్	46	దోస	12	బీన్స్	52
దొండ	18	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	42
కాకర	12	ఉల్లిపాయలు	23	చేమదుంప	25		
మిర్చి	14	గోరుచిక్కుడు	22	క్యాబేజి	18		

విద్యార్థులకు శ్లోక పఠనం పోటీలు

మచిలీపట్నం-టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొజ్జిలిపేట ట్రాన్స్‌ఫారం సెంటర్‌లోని వినాయక చవితి పందిరిలో సోమవారం శ్లోకాల పఠన పోటీలు నిర్వహించారు. రాజుపేట లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు భవ్య తేజస్వి, యశశ్రీ బహుమతులు సాధించారు.

సినిమాలు
కైకలూరు
వెంకటరమణ : అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి : జయ జానకి నాయక
మాగంటి : వివేకం
ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

కైకలూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నేతల నివాళి

మండవల్లిలో స్వీట్లు పంచుతున్న నేతలు

ముదినేపల్లిలో విజయోత్సవ ర్యాలీలో జయమంగళ

అభివృద్ధికి నిదర్శనమే 'నంద్యాల' విజయం

● వాడవాడలా విజయోత్సవ సంబరాలు

కైకలూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం పట్ల నియోజకవర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తాలూకా సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దఎత్తున టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు బి. విజయలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి నిదర్శనమే నంద్యాల విజయమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావడం వలనే ఘన విజయం సాధించామని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. వైఎస్ ఎంపీపీ ఎంఎ రహీం, మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధ, ఎంపీటీసీ సభ్యుడు పైడిమర్రి రాధాకృష్ణ, సురేష్, ఎండి జాని, ఎంబి ఉస్మాన్, ఎండి అక్బర్, పర్నాస లక్ష్మి, పంది రాధాకృష్ణ, జయమంగళ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ..

కలిదిండి: నంద్యాల ఫలితంపై స్థానిక సెంటర్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, మండల అధ్యక్షుడు జోగిరాజు, జిల్లా కార్యదర్శి రవీంద్ర, ఆలయాల చైర్మన్‌లు బోయిన గోవిందు, పోకల సుబ్బారావు, యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, గంగుల వెంకటేశ్వర రావు, నీటి సంఘం అధ్యక్షుడు ముద్ధం భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లిసెంటర్‌లో భారీఎత్తున బాణాసంచా కాల్చారు. స్వీట్స్ పంపిణీ చేశారు. పార్టీ మండల అధికార ప్రతినిధి గంగునేని వరప్రసాద్, ఏఎంసీ వైఎస్ చైర్మన్ పండుబుజ్జి, శివాలయం చైర్మన్ బండి రంగారావు, మండల పర షత్ మాజీ ఉపాధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, మండవల్లి గ్రామ అధ్యక్షు డు కారి రాజు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి బ్రహ్మాండమైన మెజార్టీ తో గెలుపొందడంతో ముదినేపల్లిలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. మాజీ శాసన సభ్యుడు జయమంగళ వెంకటరమణ, మండల అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి విఠల్, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్‌మోహన్‌రావు, రవికుమార్, పాండురంగారావు , కార్యకర్తలు నాయకులు ఆనందోత్సహాలతో నంద్యాల విజయంపై సంబరాలు జరుపుకున్నారు. పరసా విశ్వేశ్వరరావు, ఏడుకొండలు, ఈడ్పుగంటి రామచంద్ర శ్రీనివాస్, శొంఠి కుమార్‌స్వామి, యర్రా రాంబాబు, దావు నాగరాజు, భూపతి రవీంద్ర, దాసరి చిరంజీవి, ధర్మారావు పాల్గొన్నారు. తొలుత సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

అప్రజాస్వామిక పదజాలాన్ని విరమించుకోవాలి

జగన్‌కు మాజీ ఎమ్మెల్యే జయమంగళ హితవు

ముదినేపల్లి : వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి అనైతిక, అప్రజాస్వామిక పదజాలాన్ని విరమించుకోకపోతే తన రాజకీయ భవిష్యత్‌కు తానే గొయ్యి తవ్వుకున్నట్టు అవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేస్తున్న విమర్శలు జగన్ అహంకారపూరిత విధానానికి అద్దం పడుతున్నదని కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయంపై ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2019 సాధారణ ఎన్నికల విజయంపై జగన్ ఇప్పటి నుంచే ఆశలు వదులుకోవడం మంచిదని సూచించారు.

రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్‌కు మంచి భవిష్యత్‌ను కల్పించాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తుంటే నడిరోడ్డుపై ఆయనను కాల్చి చంపినా పాపంలేదని జగన్ చేసిన దురహంకార వ్యాఖ్యలే ఆయన్ని భ్రష్టు పట్టించాయని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీకి భవిష్యత్ లేదని, టీడీపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని జయమంగళ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి టీడీపీని ఆదరిస్తున్నారని నంద్యాల ఉప ఎన్నికే రుజువుచేసిందన్నారు.

రైతు బజారులో బియ్యం దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ

ప్రజలకు చౌకగా సన్నబియ్యం

కైకలూరు: ప్రజలకు చౌకగా సన్న బియ్యాన్ని అందజేయడంతో పాటు నాణ్యమైన కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకుంటామని ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక రైతు బజారులో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం దుకాణాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ, తక్కువ ధరలకు బియ్యాన్ని విక్రయించేందుకే ఈ దుకాణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ధరలను గమనించి కొనుగోలు చేసుకోవాలన్నారు. నాణ్యమైన కూరకాయలనూ విక్రయిస్తారన్నారు. నిత్యం ధరల పట్టికలు పరిశీనల చేస్తామన్నారు. రైతు బజారు అభివృద్ధి కోసం మరిన్ని నిధులను కేటాయిస్తామని చెప్పారు. తహసీల్దార్ బి.శ్రీనునాయక్, రైస్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరరాజు, ఏఎంసీ సెక్రెటరీ దాసు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

భగవద్గీతపై విద్యార్థులకు పోటీలు

కైకలూరు: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీమన్నారాయణ గోష్టి అధ్యక్షురాలు సిహెచ్. హేమలత ఆధ్వర్యంలో భగవద్గీత 7వ అధ్యాయంపై సోమవారం విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీలో ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఆలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ అడివి వెంకటకృష్ణ, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అన్నదాన పథకానికి రూ.10వేలు వితరణ

ముదినేపల్లి : సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదాన పథకానికి సోమవారం ముదినేపల్లికి చెందిన కోడూరి శ్రీమాత్ నాగశార్వాణి దంపతులు వారి కుమార్తె చిరంజీవి శ్రేష్ఠ చేతుల మీదుగా రూ.10 వేలు విరాళాన్ని అందజేశారు. తొలుత స్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం కోడూరు సైరేంద్రతో కలిసి విరాళాన్ని అర్చకుడు తోలేటి వీరభద్రశర్మకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకుడు దాతలను సత్కరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ముదినేపల్లి: పాఠశాలల్లో మౌలిక వసతులకల్పనకు, ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్‌లు మండల కార్యవర్గంతో కలిసి ఎంఈవో బొడ్డు శ్రీనివాస్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల గౌరవాధ్యక్షుడుగా పి.రాము,

ఎంఈవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.వి. మణేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం యూనియన్ నేతలు ముదినేపల్లి ఉర్దూ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29న మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు కోరారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ముదినేపల్లి: మండలంలోని కొరగుంటపాలెంలో శనివారం రాత్రి ఓ ఇంట్లో జరిగిన దొంగతనంపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన అర్చక శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంట్లో శనివారం అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ముదినేపల్లికి చెందిన ఎ. నాగబాబు అనే యువకుడు దొంగతనానికి పాల్పడి రూ. 20 వేల నగదు ఎత్తుకుపోయాడు. దొంగతనానికి వచ్చిన ఆ యువకుడిని గుర్తించి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కేకలు వేయగా నిందితుడు పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నాగబాబును అరెస్టు చేసి కైకలూరు కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు. మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి అతడికి రిమాండ్ విధించినట్టు చెప్పారు.

కాకినాడలో టీడీపీదే విజయం

సీఎం చంద్రబాబుకు నివేదిక అందజేస్తున్న మాగంటి రామ్‌జి

ముదినేపల్లి: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు మాగంటి రామ్‌జి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, తాను సర్వే చేసి నివేదికను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశానని చెప్పారు. తెలుగు యువత కార్యకర్తలు, నాయకులు కాకినాడలో పార్టీ విజయానికి ఎనలేని కృషి చేస్తున్నారని రామ్‌జి పేర్కొన్నారు. నంద్యాలలో విజయం సాధించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మేళతాళాలతో గణేష్ నిమజ్జనం

మండవల్లి: మండవల్లి సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ మహోత్సవాల్లో భాగంగా సోమవారం నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసు సెంటర్ నుంచి జానపద గీతలు, నృత్యాలు, యువకులు కేరింతల మధ్య నిమజ్జన యాత్ర సాగింది. లడ్డూను సీటీకేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జోన్న లగడ్డ నాగరాజు చేజిక్కించుకున్నారు.

కొండంగి...

కలిదిండి : మండలంలోని కొండంగి గ్రామంలో సోమవారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్ళి ఉప్పుటేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పవల శ్రీనివాస్, జనసేన నాయకులు కాళ్లపాలెం బుజ్జి, పేకేటి వివేకానంద, నిమ్మకాయల శ్రీనివాసరావు, ఇమ్మానేని చైతన్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

ముదినేపల్లి : మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలుచోట్ల లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహిస్తున్నారు. శ్రీహరిపురం ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి భ క్తులు విశేష పూజలు చేశారు. బావాజి మఠం అర్చకుడు ఆచూరి రంగనాధాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు హోమం నిర్వహించారు. వడాలిలో వినాయక విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది. పెదపాలపర్రు, పెదగొన్నూరు, ముదినేపల్లి, సింగరాయ పాలెం తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి.

కొండంగిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న భక్తులు

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

● ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వే

పెదకళ్లేపల్లి (మోపిదేవి): పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని వెంకటాపురంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలను గ్రామస్థులకు వివరించారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వలేకుండా నిరంతరం శుభ్రం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి విజయబాబు ఆధ్వర్యంలో హెల్త్‌సూపర్‌వైజర్ పార్థసారథి హెల్త్ అసిస్టెంట్ షఫిఉల్లాఖాన్, ఏఎన్‌ఎం కరుణ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మరిన్ని వలసలు

◆ వైసీపీ అధినేతపై విశ్వాసం కోల్పోవడంతోనే టీడీపీలో చేరిక

◆ ప్రశాంత్ కిషోర్ రాజకీయ పాఠాలు ఏమయ్యాయి... ఎమ్మెల్యే కల్పన ఎద్దేవా

పామర్రు : వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి త్వరలో మరిన్ని వలసలు ఉన్నాయని, అనేక మంది నాయకులు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్‌పై విశ్వాసం కోల్పోవడంతోనే తనతో సహా అనేక మంది టీడీపీలో చేరారన్నారు. పార్టీ మారిన వారిని తిరిగి పోటీ చేయమని కోరుతున్న వైసీపీ నాయకులకు నంద్యాల ఫలితం గుణపాఠమన్నారు. తాము పోటీ చేసినా ఇదే ఫలితం వస్తుందని గుర్తుంచు కోవాలన్నారు. భారీ ఆధిక్యతతో టీడీపీను గెలిపించిన నంద్యాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నాయకులకు నంద్యాల ఫలితంతో మైండ్ బ్లాంకై నోటికొచ్చిన అసత్య ఆరోపణలు చేస్తూ దిగజారి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ధర్మానికి, అధర్మానికి జరిగిన యుద్ధమని, పరిపాలనపై రిఫరెండమ్ అని మాట్లాడిన జగన్ ఇప్పుడేమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్, రోజా నోరు అదుపు చేసుకోకపోతే ఆ పార్టీ భవిష్యత్ అగమ్యగోచరమేనన్నారు. జగన్ పొరపాటున గెలిస్తే అరాచకమేనని ప్రజలు గుర్తించి, సమర్థ తీర్పు ఇచ్చారన్నారు. కాకినాడలోను ఇదే ఫలితం వస్తుందన్నారు. డబ్బులిచ్చి తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్ రాజకీయ పాఠాలు ఏమయ్యాయంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ అభివృద్ధికి సహకరిస్తూ మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

విజయశేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, యార్లగడ్డ వెంకట్రావు, పెదపూడి నాగేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాండురంగారావు, వల్లూరుపల్లి గణేష్, జోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'మీ-కోసం'కు అధికారులందరూ హాజరుకావాలి

పెదపారుపూడి :'మీ-కోసం'కు అధికారులందరూ తప్పనిసరిగా హాజరవ్వాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో సోమవారం 'మీ-కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నాలుగు అర్జీలు దాఖలు చేసుకున్నారన్నారు. సంబంధిత అధికారులు అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్మార్ట్ విలేజ్ అధికారులు కూడా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. కార్యక్రమానికి వచ్చేటప్పుడు అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండిఎంఎ ఆదిల్, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, పీఆర్‌ఏఈ రాఘవరావు, సూపరింటెండెంట్ జానకిదేవి, కార్యదర్శులు ఎలీషారావు, రాధిక, నరసింహారావు, పూర్ణచంద్రరావు, ఈశ్వరి, పిచ్చియ్య, వీఆర్‌వోలు, ఐసీడీఎస్‌సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రజానాయకుడు 'రావెళ్ల'కు ఘన నివాళి

మంగళాపురం(చల్లపల్లి): ప్రజానాయకుడు దివంగత రావెళ్ల కృష్ణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. టీడీపీ మండల నేత దివంగత రావెళ్ల కృష్ణ 16వ వర్ధంతిని మంగళాపురంలో సోమవారం నిర్వహించారు. రావెళ్ల కుమారులు ఉదయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీహైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను ఇరిగేషన్ ఏఈ రావెళ్ల రవికిరణ్ అందజేశారు.

ఉత్సాహంగా గణేష్ నిమజ్జనోత్సవం

పామర్రు నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న ప్రసన్న విద్యాసంస్థల విద్యార్థులు

కూచిపూడి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కైలే అనిల్‌కుమార్

వీరంకిలాకులో ...

పామర్రు : ప్రసన్న విద్యాసంస్థలు ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని సోమవారం స్థానిక పుల్లేరులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో విగ్రహంతో ఊరేగింపు నిర్వహించగా, వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు వెంకట్రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముఖ్‌కుమార్, అధ్యాపకులు శ్రీనివాసరావు, బాలకిషోర్, బాలదుర్గ, తులసీరమ్య, రమ్యకృష్ణ, సుప్రజ, పందిరి వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బందరురోడ్, కొబ్బరి తోటలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహానికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. వెలమపేట రామాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

వేడుకల్లో పాల్గొన్న కైలే అనిల్‌కుమార్

● **కూచిపూడి :** కూచిపూడి దుర్గానగర్, మొవ్వ గ్రామాల్లో జరిగిన గణేశ నిమజ్జన వేడుకల్లో వైసీపీ పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి కైలే అనిల్‌కుమార్ పాల్గొన్నారు. పలు గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథులకు గ్రామస్థుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చినముత్తేవి, మొవ్వ, కూచిపూడి, పెదపూడి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులు పూజలందు కుంటున్నారు.

● **వీరంకిలాకు (పమిడిముక్కల):** వీరంకిలాకు దిగువ సెంటర్ గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన గణనాథుని సోమవారం గ్రామంలో ఊరేగించి, ఘనంగా నిమజ్జనం చేశారు. యువకులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని, లయబద్ధ చిందులు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించారు. గ్రామోత్సవం అనంతరం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

వానపాములలో ...

● **పెదపారుపూడి :** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం వానపాముల గ్రామంలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గణేష్‌నికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. డప్పు వాయిద్యాల నడుమ యువకుల కేరింతలతో గణనాథుడు గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ నిమజ్జనానికి తరలివెళ్ళాడు. గ్రామస్థులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకొని కొబ్బరికాయలు, బియ్యం సమర్పించారు. మండలంలోని గ్రామాల్లో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు.

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,120 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,714 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

స్టీల్ గ్లాసుల పంపిణీ

జగ్గయ్యపేట: దుర్గాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనంతవరపు రాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం కొడుకు, కోడలు విశ్వనాథ్, శ్రీదుర్గ దంపతులు స్టీల్ గ్లాసులను సోమవారం పంపిణీ చేశారు. దాతలను ఎంఈవో రవీంద్ర, స్కూల్ హెచ్‌ఎం ఎన్‌ఆర్‌పీస్ రెడ్డి, టీచర్ భారతిలు అభినందించారు.

మిలీనియం మార్చ్‌లో ఉద్యోగులు పాల్గొనాలి

జగ్గయ్యపేట:సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన మిలీనియం మార్చ్‌కు ఓపీఎస్ ఉద్యోగులు మద్దతుగా పాల్గొనాలని జిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం కౌన్సిలర్ టీఎల్ నరసింహారావు కోరారు. స్థానిక రెవెన్యూ, అగ్నిమాపక శాఖల కార్యాలయంలో సోమవారం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1న జరిగే మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు లక్ష్యంగా జరిగే ఆందోళనకు ఇతర ఉద్యోగులు మద్దతుగా రావాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను డీటీ కొండలరావు, వీఆర్వోల సంఘం రాష్ట్ర నేతలు నారాయణరావు, ఆర్.శ్రీనివాసరావు ఇతరులతో కలిసి విడుదల చేశారు.

పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల కన్వీనర్‌గా తిరుపతిరావు

జగ్గయ్యపేట: పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల అసోసియేషన్ కన్వీనర్‌గా స్థానిక విశ్వభారతి కళాశాల అధ్యాపకులు, న్యాయవాది జె.తిరుపతిరావును రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు నియమించారు. విజయవాడలో జరిగిన సమావేశంలో తిరుపతిరావుకు నియామక పత్రం అందజేశారు. సైకాలజితో సమాజాభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరారు. విశ్వబారతి జూనియర్ కాలేజిలో జరిగిన కార్యక్రమంలో పలువురు బీసీ నేతలతో కలిసి ఎస్సై ప్రియకుమార్ అభినందించారు. ఎం.రాంబాబుగౌడ్, పద్మా, శివయ్య, బాపిరాజు, రాఘవాచారి, దేవరకొండ శ్రీను పాల్గొన్నారు.

'పేట' వీఆర్వోల అధ్యక్షుడిగా కిశోర్

జగ్గయ్యపేట: మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా మల్కాపురం వీఆర్వో దారం కిశోర్ ఎన్నికయ్యారు. స్థానిక వీఆర్వోల భవన్‌లో జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా టి.బాబురావు, కోశాధికారిగా ఏ.ఏసోబులు ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకులుగా వీఆర్వోల అసోసియేషన్ రాష్ట్రనేతలు ఆర్.శ్రీనివాసరావు, రాంబాబులు వ్యవహరించారు. తహసీల్దార్ డి.చంద్రశేఖర్, డీటీలు కొండలరావు, మనోహర్‌లు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

నంద్యాల బాటలోనే కాకినాడ: తాతయ్య

జగ్గయ్యపేట: నంద్యాలలో ప్రజలను ఎంత రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూసిన విజ్ఞతతో ఓటు చేసి ప్రజలు గెలిపించారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. కాకినాడ నుంచి తాతయ్య స్థానిక విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడారు. నంద్యాల విజయం జగన్ అహంపై ప్రజలు కొట్టిన చెంపదెబ్బగా వ్యాఖ్యానించారు. నంద్యాలలో తాను ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే పార్టీ పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని, విజయం ఖాయమని తెలిసిందన్నారు. నంద్యాల విజయంలో తనకు పాలుపంచుకునే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు, పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడలోను పార్టీ బంపర్ మెజార్టీతో కార్పొరేషన్ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధే గెలిపించింది: సునీత

చంద్రబాబు చేసిన అభివృద్ధే నంద్యాలలో పార్టీని గెలిపించిందని జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జగన్ కల్లబొల్లి మాటలు ప్రజలు విశ్వసించ లేదని, నంద్యాల ప్రజలు రాజకీయ పరిణితికి పార్టీ గెలుపు నిదర్శనమన్నారు.

అవకాశ వాద రాజకీయాలకు చెల్లుచీటి: ముల్లంగి

నంద్యాల విజయం శిల్పా బ్రదర్స్ వంటి అవకాశ వాద రాజకీయ నేతలకు గుణపాఠం అని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి అన్నారు. జగన్ సీఎంపై చేసిన కాల్చాలి, నిలదీయాలి అన్న వ్యాఖ్యలను ప్రజలను ఎంత ఏవగించుకున్నారో ఫలితం తేట తెల్లం చేసిందన్నారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: చారుగుండ్ల కొండా

నంద్యాలలో పార్టీ విజయంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించారని రాష్ట్ర ఆర్యవైశ్య వర్తక వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చారుగుండ్ల కొండా అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. కాకినాడలోను ఆర్యవైశ్యులు టీడీపీకి మద్దతు ఇస్తారని ఆయన తెలిపారు.

కన్నుల పండువగా గణేష్ ఉత్సవాలు

విరజాజి వినాయకుడు

మక్కపేట నుంచి నిమజ్జనానికి తరలివెళుతున్న భక్తులు

లింగగూడెంలో ....

జగ్గయ్యపేట:పట్టణంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామిని విరజాజి పూలతో అలంకరించారు. షరాబు వర్తకసంఘం సభ్యులు పాల్గొనగా అర్చకులు టీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

అలరిస్తున్న కాణిపాకం వినాయకుడు

స్థానిక ఆర్టీసి డిపో సెంటర్‌లో కాణిపాకం వినాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులు నవరాత్రులు నిర్వహిస్తున్నారు.

వాసవీ లైబ్రరి వీధిలో విశేషంగా నవరాత్రులు

స్థానిక వాసవీ లైబ్రరి వీధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్, ఆ వీధి వ్యాపారులు సంయుక్తంగా గత రెండు దశాబ్దాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు ఐకమత్యంతో, సంప్రదాయబద్ధంగా ఉత్సవాలను జరుపుతున్నారు. వినాయక మండపాల్లో అన్నసంతర్పణకు పట్టణంలో శ్రీకారం చుట్టింది ఈ వ్యాపారులే. మంగళవారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు.

● **వత్సవాయి:** గ్రామాల్లో, వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ముక్త్యాల వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు బారులు తీరారు. ఆయా గ్రామాల నుంచి ట్రాక్టర్లపై విగ్రహాలను ఏర్పాటు చేసి పురవీధుల మీదుగా మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. మక్కపేట, పోచవరం తదితర గ్రామాల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలు:** మండలంలోని లింగగూడెంలో ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మూడు రోజులపాటు పూజలందుకున్న వినాయకుడిని సోమవారం మునేటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏనుగుల ధర్మారెడ్డి, బక్కా వెంకటరెడ్డి, బరిగల వెంకట్రామయ్య, బరిగల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గణనాథుడిని స్థానిక మునేటిలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసుకున్న విగ్రహాలకు సోమవారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. రావిరాల గ్రామంలో చిరుమామిళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామోత్సవాన్ని నిర్వహించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

వేదాద్రిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

నంద్యాలలో ఓడింది ప్రజాస్వామ్యం

◆ నైతిక విజయం వైసీపీదే ◆ ఉదయభాను స్పందన

జగ్గయ్యపేట: నంద్యాలలో డబ్బు, అధికారంతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని, నైతిక విజయం తమదేనని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను అన్నారు. తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించిన 21 మంది తమ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి ఎన్నికల్లో విజయం సాధించాలని చంద్రబాబుకు సవాల్ చేశారు. నంద్యాల ఓటమిపై ఉదయభాను తన కార్యాలయంలో స్పందించారు. ఓటర్లకు పింఛన్లు, ఇళ్ల, కార్డులు ఇస్తామని ప్రలోభ పెట్టారని, మాట వినకుంటే రద్దు చేస్తామని బెదిరించారని ఆరోపించారు. నంద్యాలలో ఓడింది వైసీపీ కాదని, ప్రజాస్వామ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు అంతా నంద్యాలలోనే మకాం వేసి, పోలీసులతో డబ్బులు పంచి పెట్టించారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వందల కోట్ల హామీలను గుప్పించిందని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నా, ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్, జిల్లా వైసీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నంబూరి రవి, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉదయభాను తదితరులు

నంద్యాలలో టీడీపీ విజయం

◆ నవ్యాంధ్రకు శుభపరిణామం

◆ టీడీపీ సమన్వయకమిటీ సభ్యుడు చినబాబు

జగ్గయ్యపేటలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న చినబాబు, కార్యకర్తలు

జగ్గయ్యపేట: నంద్యాల విజయం నవ్యాంధ్రకు శుభపరిణామమని నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం చినబాబు అన్నారు. నంద్యాల టీడీపీ విజయం సాధించిన సందర్భంగా చినబాబు ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. తాతయ్య ఇంటి వద్ద నుంచి మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఇంటి వరకు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెట్టెంకు స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతు నంద్యాలలో పార్టీ విజయాన్ని కాంక్షిస్తు తాతయ్య ఎన్నికల ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా నరసింహారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, మారేపల్లి శౌరి, షేక్ సత్తార్, యార్డు డైరెక్టర్ నూకల బాలకృష్ణ, బాలేసైదా, రాచర్ల సతీష్, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 25వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 25వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు - నేనే మంత్రి
తిరుమల - వివేకం
సత్యనారాయణ - అర్జున్‌రెడ్డి
మినీసత్యనారాయణ - జై జానకి నాయక

మీకోసం అర్జీలను స్వీకరిస్తున్న ఆర్డీవో సిహెచ్.రంగయ్య

మీకోసంలో తొమ్మిది అర్జీలు

నూజివీడు : మీకోసంలో సోమవారం తొమ్మిది అర్జీలు అందినట్లు ఆర్డీవో సిహెచ్.రంగయ్య తెలిపారు. రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరుకు చెందిన డి.గంగాధర్‌రావుకు 1983లో ఆర్.ఎస్.నంబర్ 360-6లో 60 సెంట్లు, 7లో 60 సెంట్లు, 8లో 68 సెంట్లుభూమికి పట్టాలివ్వగా గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో సాగు చేసుకోలేక పోవడంతో పక్కనే ఉన్న వీరయ్య, రాములు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. ముసునూరు మండలం లోపూడికి చెందిన కోటగిరి వేణు గోపాలరావు,శేషగిరిరావు, ప్రమీలాకుమారి తదితరులకు వెలగల చెరువు కింద భూములు ఉన్నాయని, ఫీడర్ చానళ్ళను కొందరు పూడ్చి నీరు రాకుండా చేశారని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. డీపీవో బాలయోగి, ఉద్యానవన అధికారి కె. అజయ్‌బాబు, సీడీపీవో మంగమ్మ, వైద్యాధికారిణి కె.జె.వి.కుమారి, సహకార అధికారి శైలజ, ఐకేపి ఏరియా కో ఆర్డినేటర్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హరియాతండా ఉపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

నూజివీడు రూరల్ : హరియాతండా ఎంపీయూపీ పాఠశాల నుంచి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు జె.వెంకటేశ్వరరావు, డి.కోటేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఎం.జయలక్ష్మి, ఇ.అనితలతో పాటు ఓగిరాల తండా ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయుడు పి.వి. శ్రీనివాసరావులను సోమవారం వెంకటాయపాలెం సర్పంచ్ బాణావతు గోప్యా, వైస్ ప్రెసిడెంట్ పి.సువార్త ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.డి.సమర్పణరావు, సిబ్బంది రజినీకుమారి, మణికుమారి, విజయకుమారి, రాజ్యలక్ష్మి, శంకర్‌రావు, మురళీ, శ్రీలక్ష్మి, హేమలత, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్‌లో నూజివీడు విద్యార్థుల ప్రతిభ

నూజివీడు టౌన్ : కృష్ణా వర్సిటీ డిగ్రీ ద్వితీయ సెమిస్టర్ ఫలితాల్లో నూజివీడు విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. శారదా కళాశాల బిఎస్సీ విద్యార్థులు కె.సౌజన్య 381 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్ సాధించగా మౌనిక 373తో ద్వితీయ స్థానం, బీకాంలో బి.ఎన్.వి.ఎస్ సాయి విద్య 256 మార్కులతో బీకాం జనరల్లో పి.నాగరమ్య 258 మార్కులతో టౌన్‌ఫస్ట్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.సంతోష్ తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కె.శంకర్‌రావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నూజివీడు సిద్ధార్థలో

సిద్దార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభచూపినట్లు ప్రిన్సిపాల్ ఎమ్డీ ఇద్రిస్ తెలిపారు. బీఎస్సీ సీబీజడ్ గ్రూపులో విజయశ్రీ 409 మార్కు లు, ఎంపీసీ గ్రూపులో సిహెచ్ లావణ్య 383 మార్కులు, ఎంపీసీఎస్ గ్రూపులో సిహెచ్ అపర్ణ 344 మార్కులు, ఎంఎస్‌సిఎస్ గ్రూపులో బి.రేణుక 315 మార్కులు, బీకాం కంప్యూటర్స్‌లో షేక్ బాజితున్ 254 మార్కులతో ఉత్తమఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ ఇద్రిస్ తెలిపారు. విద్యార్థులను కళా శాల ఛైర్మన్ మేడా మోహన్‌రావు, కర స్పాండెంట్ ఎం.సత్యనారాయణ, డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు తదితరులు అభినందించారు.

చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పేదల ధర్నా

ముసునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ధర్నా

సాగు భూములకు పట్టాలివ్వాలని ధర్నా

సోమవరంలో

చాట్రాయి : సోమవరం గ్రామంలో పేదలు ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో సాగుదారులు చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా సోమవారం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు మాట్లాడుతూ పేద సాగుదారులకు పట్టాలు ఇవ్వడానికి అటవీ చట్టాలు అనుమతించడం లేదని చెబుతున్న అధికారులు భూ స్వాములు కబ్జా చేసిన భూములకు పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. భూస్వాములు ఆక్రమించిన అటవీభూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీసంఘం నాయకులు బూతం మారయ్య, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

రమణక్కపేట పేదలు

ముసునూరు : రమణక్కపేటలో ఎన్నో ఏళ్ళుగా పేదలు సాగు చేసుకుంటున్న అటవీ, బంజరు భూములకు సాగుహక్కుకల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పేదలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ రమణక్కపేటలో ఆర్.ఎస్ నంబర్ 4-33లో 490.64 సెంట్లు 1-1లో 522.66 సెంట్లు భూమి ఉండగా, కేవలం 544 ఎకరాలు నెం.4 నోటిఫికేషన్ చేశారన్నారు. ఈ భూములను గత 70 ఏళ్ళుగా సాగుచేస్తున్న పేదలకు సాగుహక్కుకూడా రికార్డు చేయకుండా రెవెన్యూ, ఫారెస్ట్ యంత్రాంగం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే నోటిఫికేషన్ రద్దు చేసి పేదలు సాగు చేస్తున్న భూములకు ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మీ ఇంటికి మీభూమి గ్రామసభలో ఈ సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా ఆయన స్వయంగా సాగుదారుల భూములను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. త్వరితగతిన పేదల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఐప్వా నాయకురాలు పి.కళావతి, సాయిల శ్రీనివాసరావు, పందెర్ల వెంకన్న, వట్లూరి కోటిలింగం, చందమాల ఇస్మాయేలు, దాసరి శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు భూమిలో ఆక్రమణల తొలగింపు

ముసునూరు : చెక్కపల్లిలోని రైతు భూమి ఆక్రమించుకుని వేసుకున్న గుడిసెలను కోర్టు ఆదేశాలతో సోమవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు తొలగించారు. చెక్కపల్లి గ్రామానికి చెందిన పంతం తులసీ రత్నానికి చెందిన ఆర్.ఎస్.328లో 4 ఎకరాల 22 సెంట్ల భూమి ఉంది. గత నాలుగేళ్ల క్రితం స్థానికులు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారు. తులసీ రత్నం కోర్టును ఆశ్రయించడంతో 2015లో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి తహసీల్దార్ డి.వనజాక్షి కోర్టు ఆదేశాల మేరకు సర్వే చేసి ఆ భూమి తులసీ రత్నంకు చెందినదిగా నిర్ధారించారు. కోర్టు ఆదేశాల మేరకు తహసీల్దార్ కె.బి.సీతారామ్, ఎస్సై కె.శివనారాయణ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించారు. అర్హులైన నిరుపేదలకు ప్రత్నామ్నాయంగా స్థలాన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ఐ మరియన్న, రెవెన్యూ వీఆర్వోలు, ఏఎస్సై ఫ్రాన్సిస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న వారితో ముద్దరబోయిన

11 మందికి సీఎం సహాయం

నూజివీడు : నిరుపేదలకు వైద్య సాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు.

పట్టణంలోని 11 మందికి మం జూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. నూజి వీడుకు చెం దిన వంగల దేవిశరత్ చంద్రకు రూ.38వేలు, సింగళ్ళ నరసింహారావుకు రూ.85 వేలు, షేక్ హసన్‌కు రూ.25వేలు, శనిపురపు సత్య నారాయణకు రూ.26వేలు, రామిశెట్టి నిర్మలా దేవికి రూ.70 వేలు, ఎం.పుష్పావతికి రూ.30 వేలు, నాయుడు వెంకటేశ్వ రరావుకు రూ.60 వేలు, ముసునూరు జగదీష్‌కు రూ.15వేలు, కస్తూరి మురహరికి రూ.46వేలు, వేముల మోషేకు రూ.50వేలు, కోడేటి కల్యాణ్ కు రూ.20 వేలు మొత్తం రూ.4.67 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరకూరి దురా గ్రప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు లాయర్ కుమార్, కృష్ణంరాజు, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, సత్యప్రకాష్, నాగమణి, దేరంగుల పద్మావతి, కందుల సత్య నారాయణ, సమన్వయ కమిటీ సభ్యులు టి.సత్యనారాయణ, జగదీష్, భాస్కర్, గోగినేని మధు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 9985402464

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 9985411773

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11626

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: విఐపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

రోడ్లపై దమ్ము చక్రాలతో తిరుగుతున్న ట్రాక్టర్లు ● గోతులు పడి పాడవుతున్న రోడ్లు

మచిలీపట్నం-రూరల్: ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో యథేచ్ఛగా తిరుగుతుండటంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. దమ్ము చక్రాల తాకిడికి రోడ్లపై ఏర్పడిన గోతుల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని చిన్నాపురం నుంచి కె.పి.టి.పాలెం వరకు వేసిన తారు రోడ్డుపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో ధ్వంసమై వాహనదారులకు నరక ప్రాయంగా మారింది. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో వేసిన అతి తక్కువ కాలానికే రోడ్లు పాడవుతున్నాయి. దాదాపు పది గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లకు బిగించిన దమ్ము చక్రాలు రోడ్డుకు తగలకుండా ఉండేందుకు కొన్ని పరికరాలను బిగించాల్సి ఉంటుంది. అయితే ట్రాక్టర్ల యజమానులకు అవగాహన లేక వాటిని ఉపయోగించడం లేదు. రోడ్లపై గుంతలు పడితే వాటిని పూడ్చటానికి ఏళ్లు పడుతుందని, అప్పటి వరకు ఈ నరకయాతన తప్పదని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగకుండా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దమ్ము చక్రాలతో పాడైన వాడపాలెంలోని ప్రధాన రహదారి

కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

కలెక్టరేట్ వద్ద దళిత నాయకుల దీక్షలు

మచిలీపట్నం-టౌన్: మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం బందరు దళిత సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దళిత జేఏసీ నాయకుడు మారుమూడి విక్టర్‌ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. రాజకీయ పార్టీల కతీతంగా నాయకులు జక్కుల ఆనందబాబు, బి.రామారావు, రాజేశ్వరరావు, ప్రాణ్, వినోదరావు, చంద్రశేఖర్, ఎం.కోటేశ్వరరావు, మధుకర్, కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, గణేష్, కుమారి, లింగం ఫిలిఫ్, బేతపూడి రవి, పాండు, యువరాజు, చక్రపాణి తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ఇంటి వద్దకు వచ్చిన పూల మొక్కలను కొంటున్న మహిళలు

పూల మొక్కలకు డిమాండ్

మచిలీపట్నం-టౌన్: వర్షాకాలం కావడంతో పట్టణంలో పూల మొక్కలు పెంచడంపై మహిళలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. స్థానిక కోనేరుసెంటర్, గాంధీబొమ్మ సెంటర్, రైతుబజార్ల వద్ద పూలమొక్కలు దొరుకుతున్నాయి. మొక్కలు పెంచేవారికి పురపాలక సంఘం ప్రధాన పార్కులో ఉచితంగా మొక్కలు ఇస్తున్నారు. ఇంటింటికీ తిరిగి మొక్కలు అమ్మేవారు కూడా వస్తుండటంతో మహిళలు తమకు నచ్చిన మొక్కలను కొంటున్నారు. గులాబి, మల్లి, చేమంతి మొక్కలు ఎక్కువగా అమ్ముడవుతున్నాయి.

విద్యార్థులకు శ్లోక పఠనం పోటీలు

మచిలీపట్నం-టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొజ్జిలిపేట ట్రాన్స్‌ఫారం సెంటర్‌లోని వినాయక చవితి పందిరిలో సోమవారం శ్లోకాల పఠన పోటీలు నిర్వహించారు. రాజుపేట లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు భవ్య తేజస్వి, యశశ్రీ బహుమతులు సాధించారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

మచిలీపట్నం-రూరల్: నంద్యాలలో టీడీపీ ఘన విజయంతో మండలంలోని గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు మేళతాళాలతో సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో టీడీపీ నాయకులు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. డప్పులు వాయిస్తూ కార్యకర్తలు సందడి చేశారు. చిన్నాపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, చిట్టిపాలెం, పోలాటితిప్ప తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు తీసుకున్నారని, కార్పొరేషన్ల రుణాలు, రైతులు, మహిళలకు రుణమాఫీతో ప్రజాభిమానం చూరగొన్నారని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. సమాజంలో కక్ష సాధింపులకు పాల్పడేవారిని, అహంకారంతో మాట్లాడేవారిని ప్రజలు అస్యహించుకుంటారని జగన్ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి లక్ష్మణ్, నీటి సంఘ అధ్యక్షుడు వీరంకి నాగమునీశ్వరరావు, పొలాటితిప్ప గ్రామ సర్పంచ్ మోకారాజు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుల హర్షం

మచిలీపట్నం-టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సులేమాన్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బుట్టాయిపేటలోని కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నంద్యాలలో ఎన్నికల ప్రచారానికి మంత్రి రవీంద్ర, తాను వెళ్ళామని, ఆ సమయంలో ముస్లిం మైనారిటీ ఓటర్లు తమ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కాపుగంటి గోపీ, షేక్ మౌలాలి, అల్లాభక్షు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో సంబరాలు చేస్తున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యకర్తలు

కొత్త మొక్కలు నాటారు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మచిలీపట్నం-టౌన్: కలెక్టరేట్ ప్రాంగణంలో సమావేశపు గది ఎదురుగా కలెక్టర్ లక్ష్మీకాంతం నాటిన మొక్క ఎండిపోయిందని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితం కావడంతో కలెక్టరేట్ అధికారులు స్పందించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో సోమవారం కొత్త మొక్కలు నాటారు. మిగిలిన మొక్కలకు నీళ్ళు పోశారు.

బాల భటులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలి

మచిలీపట్నం-టౌన్: బాల భటులకు పాఠశాలల్లో ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలని డా.ఉడత్తు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్కౌట్ ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న టీచర్లకు ఉడత్తు శ్రీనివాసరావు ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. కాలువల్లో, చెరువుల్లో పడిన వారికి చేయవలసిన ప్రథమ చికిత్సపై ఆయన అవగాహన కల్పించారు. పక్షవాతం వచ్చే ముందు రోగికి ఉండే లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.కైలాసపతి, శ్రీనివాసరావు, రాజు, రజియాబేగం, వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటలో రెండో రైతుబజారు

మునిసిపల్ పాఠశాల వెనుక ఉన్న స్థలంలో ఏర్పాటుకు నిర్ణయం

మచిలీపట్నం-టౌన్: రెండు లక్షల జనాభా ఉన్న బందరు ప్రజల అవసరాలకు మరో రైతు బజారు అవసరమని గుర్తించిన ప్రజాప్రతినిధులు స్థానిక రాజుపేట మునిసిపల్ పాఠశాల వెనుక ఉన్న స్థలంలో రెండో రైతుబజారు ఏర్పాటుకు నిర్ణయించారు. జన్మభూమి సభల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రి రవీంద్ర రెండో రైతుబజారు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ప్రస్తుత రైతు బజారుకు దివిసీమ నుంచి ఎక్కువగా రైతులు కూరగాయలు తీసుకు వస్తుంటారు. రాజుపేట రైతుబజారుకు కూరగాయలను తీసుకు వచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నారు. దీంతో పురపాలక సంఘం రైతుబజారుకు కావలసిన స్థలాన్ని మార్కెటింగ్ శాఖకు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఇక మార్కెటింగ్ శాఖ రైతు బజారుకు కావలసిన షెడ్లు, కార్యాలయం, కంప్యూటర్లు, తూనికలు వగైరా సమకూర్చ వలసి ఉంది. స్థలాన్ని పరిశీలించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ వారంలో రానున్నారు.

రైతుబజారుకు రాజుపేట మునిసిపల్ స్కూల్ వెనుక ఎంపిక చేసిన స్థలం

ఐ.వై.ఆర్.కృష్ణారావు వాదన అసమంజసం

మచిలీపట్నం-రూరల్: రాజధాని నిర్మాణానికి స్విస్ ఛాలెంజ్ విధానంపై ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐ.వై.ఆర్.కృష్ణారావు వాదన అసమంజసమని టీడీపీ జిల్లా కార్యదర్శి పి.వి.ఫణికుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ సీఎస్‌గా పనిచేసినంతకాలం ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేయకుండా బ్రాహ్మణ కార్పొరేషన్ పదవి నుంచి తొలగించారనే కక్షతో విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్విస్ ఛాలెంజ్ విధానం ప్రభుత్వం బ్లాక్ మనీని వైట్ చేసుకోవడానికి ప్రవేశపెట్టిందని ఐవైఆర్ వ్యాఖ్యానించడం మంచి పద్ధతి కాదన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి నుంచి తప్పించారని వివాదాలు సృష్టించకూడదన్నారు.

ట్రాఫిక్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ త్రిపాఠి

ప్రజలకు పోలీసుల సేవలు చేరువ కావాలి: ఎస్పీ

మచిలీపట్నం-టౌన్: ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ కావాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. స్థానిక పోలీసు కార్యాలయ ఆవరణలో సోమవారం ఎస్పీ ట్రాఫిక్‌పై ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ప్రచార రథం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కృష్ణ, ఎస్‌బిడీఎస్పీ జయరాజు, ఇన్‌చార్జి డీఎస్పీ షేక్ హుస్సేన్, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ రాజేంద్ర బాబు, ఏఆర్ డీఎస్పీ నారాయణరాజు, ట్రాఫిక్ ఎస్సైలు మస్తాన్‌ఖాన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ సైకో ప్రవర్తన మానుకోవాలి

సమావేశంలో పాల్గొన్న టీడీపీ మహిళా విభాగం నేతలు నీరజ, తదితరులు

మచిలీపట్నం-రూరల్: వైసీపీ నేత జగన్ నంద్యాలలో ప్రజలిచ్చిన తీర్పుతో సైకో ప్రవర్తనను విడనాడి మర్యాదగా నడుచుకోవాలని పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ అన్నారు. సోమవారం ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరు చేయడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు 2019లోను విజయం తథ్యమన్నారు. రాజకీయాల్లో రోజా లాంటి నోటి దురుసుతనం వల్ల అప్రతిష్ఠపాలు కావాల్సి వస్తుందన్న సంగతి తెలుసుకోవాలన్నారు. జిల్లా కార్యవర్గ సెక్రటరీ చింత లీలారాణి, పట్టణ కార్యదర్శులు నారగాని వాణి, పైలా కుమారి, వాలిశెట్టి హైమావతి పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 27 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 27 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 27 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 27 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

రైతుబజార్ ధరలు

టమాటో 36.00, వంగ 25.00 బెండ 16.00, పచ్చిమిర్చి 16.00, కాకర 16.00, బీర 15.00, క్యాబేజి 14.00, క్యారెట్ 60.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 13.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 12.00, సొర 8, పొట్ల 10, అరటి 8, చిక్కుడుకాయలు 32, చామ 26.00, మునగ 5, ఆకుకూరలు కట్ట 2.00, కంద 30.00, బీట్‌రూట్ 22.00, కీరదోస 26.00, బీన్స్ 54.00, కాప్సికం 40.00, అలచంద 20.00, విడి గోంగూర కేజి 40.00, చిలకడదుంప 25.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 15.00, కొత్తిమీర 10, పొదీనా 6, మామిడి 10, కొబ్బరికాయలు 16, అల్లం కేజి 62.00, వెల్లుల్లి కేజి 70.00, ముల్లంగి 7.00

టీడీపీ నంద్యాల విజయోత్సవం

మచిలీపట్నం-టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందినందుకు సోమవారం పట్టణంలో విజయోత్సవం నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేశారు. పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కోనేరుసెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కౌన్సిలర్లు బత్తిన దాసు, నారగాని ఆంజనేయ ప్రసాద్, నాయకులు గోపీచంద్, బాషు, ఇలియాస్ పాషా, హసీంబేగ్, హైమావతి, అబ్దుల్ అజీం, అమీర్, రాజు, హసీంబేగ్, బాషు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, చైర్మన్ బాబాప్రసాద్, గోపీచంద్, ఇలియాస్‌పాషా, రమేష్‌నాయుడు తదితరులు, కేక్ కట్ చేసిన చైర్మన్ బాబాప్రసాద్, వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథం, కౌన్సిలర్లు

ఈ - పోస్ ద్వారా ఎరువులు విక్రయించాలి

చిన్నాపురంలో ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారి వెంకటేశ్వరరావు

మచిలీపట్నం-రూరల్: ఈ - పోస్ యంత్రాల ద్వారా ఎరువుల వ్యాపారాలు నిర్వహించకపోతే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నాపురం, ఎన్.గొల్లపాలెం, నెలకుర్రులోని పలు ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించామని ఆయన తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ ఆదేశాల ప్రకారం తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ - పోస్ ద్వారా వ్యాపారాలు నిర్వహించకపోతే ప్రభుత్వం రైతుకు అందించే సబ్సిడీ రాయితీ పక్కదారి పట్టే అ వకాశం ఉందన్నారు. ఆధార్ అనుసంధానంతో రైతులకు అందాల్సిన సబ్సిడీ నేరుగా అందడానికి ఈ - పోస్ ద్వారా లావాదేవిలు కొనసాగించాలన్నారు. విజిలెన్స్ తనిఖీల్లో విక్రయాల్లో అవకతవలు గుర్తిస్తే లైసెన్స్ రద్దు చేసే బాధ్యత వ్యవసాయ శాఖాధికారులకు ఉంటుందన్నారు. చిన్నాపురంలో రెండు షాపుల్లో చిన్నచిన్న పొరపాట్లు ఉన్నాయని, ఎన్.గొల్లపాలెం, నెలకుర్రలలోని రెండు షాపు యాజమానులు వ్యాపారాలు నిర్వహించడం లేదని, వీరిపై చర్యలకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ తహసీల్దారు ఎం.వి.ఇందిరాదేవి, ఏఈవో రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయాలు, చవితి పందిళ్లలో సాంస్కృతిక ప్రదర్శనలు

మచిలీపట్నం-కల్చరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి పట్టణంలోని వివిధ దేవాలయాల్లో, వినాయక చవితి పందిళ్ళలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. బుట్టాయిపేట చిట్టిపిళ్ళరయ్య స్వామి దేవాలయంలో భక్తులు భక్తి కీర్తనలు గానం చేశారు. బొబ్బిలి వేణు గోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో గుడివాడ కళాకారులు శేఖర్ బృందం బుర్రకథ గానం చేశారు. జిల్లా పరిషత్ సెంటర్‌లోని వినాయక దేవాలయం వద్ద మహిళలు భజన నిర్వహించారు.

బొబ్బిలి వేణుగోపాలస్వామి దేవాలయంలో గుడివాడ కళాకారుల బుర్రకథ

ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మచిలీపట్నం-టౌన్: ప్రభుత్వం బడుగు, బలహీన, మైనారిటీ, కాపు వర్గాలకు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. అంబేద్కర్ భవన్‌లో సోమవారం వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్మన్ బాబాప్రసాద్ ప్రారంభించారు. సబ్సిడీపై ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అభ్యర్థులకు బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం

మచిలీపట్నం-టౌన్: ఉపాధి అవకాశాలున్న కోర్సులకు ఆంధ్ర విద్యాపరిషత్ ప్రాధాన్యత ఇవ్వడం ముదావహమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక ఆంధ్రజాతీయ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలను సోమవారం చైర్మన్ బాబాప్రసాద్ ప్రారంభించారు. కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ హరీష్, జ్యోతి, ఏజే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారదాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న బాబాప్రసాద్

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు ✆ 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. ✆ 99854 11574

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా ✆ 99854 11623

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

అయస్కాంతత్వం

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
   ఎ) లోహాలు బి) ఘన
   సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
   ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
   సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
   ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
   సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
   ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
   సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
   ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
   ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
   ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
   ఎ) ఒక చోట కలుసుకోవాలి
   బి) ఒకదానినొకటి ఖండించుకోవు
   సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
   డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
   ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
   సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
    ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
    ఎ) వికర్షణ బి) ప్రేరణ
    సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
    ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
    బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
    సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
    డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
    ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
    సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
    ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
    బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
    సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
    డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
    ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
    సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
    ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
    సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
    ఎ) నికెల్ బి) కోబాల్ట్
    సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
    ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
    సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
    ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
    సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
    ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
    సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
    ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
    సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత అభివాహం
    సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
    ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
    సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
    ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
    బి) 10^{7} ఆంపియర్ - మీటర్
    సి) 1 ఆంపియర్ - మీటర్
    డి) $1/10^{4}$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
    ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
    బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
    సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
    డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
    ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
    బి) భూ అయస్కాంత మూల రాశులు
    సి) భూ అయస్కాంత దిశా రాశులు
    డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
    ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
    ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
    సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
    ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
    సి) ఆంపియర్ / మీటర్ ^{2}
    డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
    ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
    సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
    ఎ) m/2l బి) m x 2l
    సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
    ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
    ఎ) $M = 390\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    బి) $M = 250\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    సి) $M = 210\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    డి) $M = 195\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
    ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
    సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
    ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
    ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
    ఎ) అసమానంగా
    బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
    సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
    ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
    సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
    ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
    సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
    ఎ) అవపాతం బి) దిక్పాతం
    సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
    ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
    సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
    సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
    ఎ) నియాన్ బి) పాదరసం
    సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
    ఎ) బెంగళూరు బి) ముంబై
    సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
    ఎ) పారా అయస్కాంత పదార్థాలు
    బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
    సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

క్షేత్ర స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి

గూడూరు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారని తహసీల్దార్ రోజా పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎన్టీఆర్ గృహకల్పలో పురోగతి, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మ, ఏఈలు ధర్మయ్య, శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ వెంకటేశ్వరరావు, వెలుగు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలకు నిలయం.. బంటుమిల్లి పీఎస్

- 11 మందితోనే నెట్టుకొస్తున్న వైనం
- అరకొర సిబ్బందితో అవస్థలు
- మండల పరిధిలో పెరుగుతున్న దొంగతనాలు

బంటుమిల్లి: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తమ ఇబ్బందులను పరిష్కరించుకుంటారు. అటువంటి పోలీస్‌స్టేషన్ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. బంటుమిల్లి పోలీస్‌స్టేషన్ సమస్యల నిలయంగా మారింది. స్టేషన్ పరిధిలో సిబ్బంది కొరత, ట్రాఫిక్ సమస్య, దొంగతనాలు, స్టేషన్‌లో సెటిల్‌మెంట్లు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై దుర్గా మహేశ్వరరావు ఏ మేరకు సమస్యలు పరిష్కరించగలరో చూడాలి. స్టేషన్‌కు సంబంధించి ఒక ఎస్సై, 24 మంది కానిస్టేబుల్ ఉండాల్సి ఉండగా, కేవలం ఒక ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, 8 మంది కానిస్టేబుల్స్ మాత్రమే ఉన్నారు. కేవలం 11 మందితోనే స్టేషన్ పనిచేస్తోంది. ఉన్న కాస్త సిబ్బంది బందోబస్తు పేరుతో దూర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. దీంతో పాటు వివిధ కేసుల నిమిత్తం పోలీసులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే కేవలం ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. దీంతో గ్రామాల్లో రాత్రిపూట గస్తీ తగ్గిపోయింది. ట్రాఫిక్ నియంత్రణ తప్పింది. లక్ష్మీపురం సెంటర్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోతోంది. దీంతో పాటు పలుమార్లు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పలు దేవాలయాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్నప్పటికీ కేసుల్లో పురోగతి లేదు. స్టేషన్ పరిధిలో సెటిల్‌మెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు దారుడు స్టేషన్‌కు వెళితే, మీ గ్రామంలోని ఫలానా పెద్దమనిషిని తీసుకురమ్మని వెనక్కి పంపించివేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లో పెద్దలు చేసే ఆగడాలపై స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే అది చెత్తబుట్టకే పరిమితమవుతోందని కొందరు ఆరోపిస్తున్నారు. ఎలాంటి రాజకీయ పలుకుబడి, ఆర్థిక స్థితిగతి లేనివారు స్టేషన్‌కు వెళితే న్యాయం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై దుర్గా మహేశ్వరరావు ఏమేరకు సమస్యలు పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే. గతంలో పనిచేసిన ఎస్సైలు, సిబ్బంది మధ్య అనైక్యత, గ్రూపులు, ఉన్నతాధికారుల ప్రమేయం, రాజకీయ జోక్యాల కారణంగా పలువురు వీఆర్‌కి వెళ్లారు. వీటిని దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించే మార్గం చూడాలని పలువురు కోరుతున్నారు.

బంటుమిల్లి పోలీస్‌స్టేషన్

దొంగతనాల నియంత్రణకు కృషి చేస్తా

ట్రాఫిక్ సమస్య నియంత్రణకు సుమారు రూ.15 వేలతో మైకు సెట్లు ఏర్పాటు చేశాం. అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాల నియంత్రణకు కృషి చేస్తాం. స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే రాజకీయ, ఆర్థిక పరమైన వాటికి సంబంధం లేకుండా సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తా. **- దుర్గామహేశ్వరరావు, ఎస్సై**

స్వయం ఉపాధి కోసమే సబ్సిడీ రుణాలు

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో పద్మ, ఎంపీపీ కాసగాని

గూడూరు: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీవో పి.పద్మ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ కార్పొరేషన్లకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌లో 85, కాపు కార్పొరేషన్ ద్వారా 70, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 51, ఎస్టీ కార్పొరేషన్‌కు 4, మైనార్టీ కార్పొరేషన్‌కు 10, క్రిస్టియన్ మైనార్టీకి రెండు యూనిట్లు కలిపి మొత్తం 222 యూనిట్లు మండలానికి మంజూరయ్యాయన్నారు. ఈ రుణాల విలువ 5.14 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలకు 300 మందికి పైగా హాజరై ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. దరఖాస్తులను సెలక్షన్ కమిటీ సభ్యులు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ వాకా అమ్మాజీ, పిచ్చుక విజయ్‌కుమార్, కాట్రగడ్డ రాంబాబు పరిశీలించారు.

పెడన రూరల్‌లో మండల పరిధిలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాలకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ నుంచి 75 మందికి, ఎస్సీ కార్పొరేషన్ నుంచి 38 మందికి, కాపు కార్పొరేషన్ నుంచి 70 మందికి, ఎస్టీ కార్పొరేషన్ నుంచి ఒకటి, మైనార్టీ కార్పొరేషన్ నుంచి ఒకరిని ఎంపిక చేసి జాబితాను సంబంధిత కార్యాలయాలకు పంపారు. సెప్టెంబరు 15వ తేదీలోగా రుణాలు ఎంపిక చేసిన బ్యాంకుల ద్వారా లబ్ధిదారులు ఖాతాలు ప్రారంభించాల్సి ఉంది. ప్రభుత్వం తెలిపిన షెడ్యూల్ ప్రకారం రుణాలు అందేలా కృషి చేస్తున్నామని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

మీ కోసంలో 49 దరఖాస్తులు

మీ కోసంలో పాల్గొన్న అధికారులు

బంటుమిల్లి: సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం ధర్నా నిర్వహించారు. తూర్పు కృష్ణా సీఐటీయూ అధ్యక్షుడు చౌటపల్లి రవి నాయకత్వంలో పెయింటర్స్‌కు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించి, మీ కోసంలో అర్జీ సమర్పించారు. 45 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అజయ్‌ఘోష్, మురళి, రవి పాల్గొన్నారు.

పెడన రూరల్‌లో నాలుగు..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో నాలుగు అర్జీలు అందాయని ఎంపీడీవో కెవి రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ భాస్కరరావు, పీఆర్ ఏఈ ప్రసాద్, ఏవో జోగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

నంద్యాల విజయంపై హర్షం

పెడన: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంపై మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యక్కల శ్యామలయ్య, వహాబ్‌ఖాన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నంద్యాల ఓటర్లు టీడీపీకి పట్టం కట్టారని వారు పేర్కొన్నారు. ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధంలో ధర్మానిదే పైచేయి అవుతుందనడానికి నంద్యాలలో టీడీపీ విజయమే నిదర్శనమన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పెడన రూరల్‌లో నంద్యాలలో టీడీపీ గెలుపు చారిత్రాత్మక విజయమని పార్టీ మండల అధ్యక్షుడు గుడిసేవ రామారావు, డీసీ అధ్యక్షుడు చలపాటి వీరప్రసాద్, కృష్ణా మిల్క్ యూనియన్ సభ్యులు అర్జా వెంకటనగేష్, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ తాతా ఉమబ్రహ్మవిష్ణుమహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జనరంజకమైన పరిపాలనకు నంద్యాల ఎన్నిక ఒక నిదర్శనమన్నారు.

ఆహారజ్యోతి అవగాహన సదస్సులు నేటి నుంచి

గూడూరు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టనున్న ఆహారజ్యోతి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.పద్మ తెలిపారు. గూడూరు మండలానికి సంబంధించి మంగళ, బుధవారాల్లో ఆహారజ్యోతి పథకంపై స్థానిక వెలుగు కార్యాలయంలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భవతులు సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

బంటుమిల్లి: ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆహారజ్యోతి పథకంపై ఈ నెల 29, 30 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎండీవో కళావతి పేర్కొన్నారు. ఆహారజ్యోతి పథకంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు నిర్వహిస్తామన్నారు. మండల పరిషత్, ఐకేపీ, విద్య, వైద్య, తదితర విభాగాలతో అవగాహన సదస్సు ఉంటుందన్నారు. చిరు ధాన్యాలు, పోషక విలువలు గర్భిణులకు, బాలింతలకు ఏ విధంగా దోహదపడతాయో వివరించనున్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

పెడన: పట్టణంలోని మఠం వీధి(13వవార్డు) వినాయక స్వామి ఆలయం వద్ద గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిమజ్జనోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. తొలుత ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో కోరే శ్రీధర్ రూ.10500కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం డప్పు, మంగళవాయిద్యాల నడుమ హుషారైన పాటలతో ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఊరేగింపు అనంతరం స్వామి విగ్రహాన్ని రామరాజుపాలెం పంట కాలువలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు బొడ్డు వేణుగోపాలరావు, పద్మజాకుమారి, ఉత్సవ నిర్వాహకులు కూనపరెడ్డి రంగయ్యానాయుడు, కె.రామకృష్ణ, వాసా వీరాస్వామి, రవి, కుసుమాకరరావు, అశోక్, ఉమా తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మపురం, వీరభద్రపురం ప్రాంతాల్లో కూడా నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి.

కృత్తివెన్నులో మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కృత్తివెన్ను, యండపల్లిలో ఉత్సవాలు కొనసాగుతుండగా, గాంధీనగరం, అడ్డపర్రలో ముగిశాయి. ఉదయం నుంచి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ పురవీదుల్లో ఊరేగించారు. అనంతరం ప్రధాన పంటకాలువలో నిమజ్జనం చేశారు.

పెడన మఠం వీధిలో.. లడ్డూ వేలంలో పాల్గొన్న భక్తులు

బంటుమిల్లిలో గణపతి నవరాత్రులు పురస్కరించుకుని నాల్గో రోజైన సోమవారం పలు గ్రామాల్లోని వినాయక విగ్రహాలను మేళతాళాలు, యువత కేరింతల మధ్య బంటుమిల్లి ప్రధాన కాలువలో నిమజ్జనం చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అర్తమూరు 216 జాతీయ రహదారి పక్కనే వేంచేసిన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణపతికి ఆదివారం రాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 11574

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11623

110 మంది వృద్ధులకు అన్నదానం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద వృద్ధులు 110 మందికి అన్నదానం చేశారు. పోలవరపు సుశీల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, సెక్రెటరీ ఈడ్పుగంటి ప్రసాద్, జోన్ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, దేవిశెట్టి రామకృష్ణ, చావరాల గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులకు ప్రాధాన్యమివ్వండి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో జ్యోతి

గుడివాడ రూరల్: మండలంలో పారిశుధ్య పనులు, మౌలిక వసతుల కల్పనకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఎంపీడీవో కె. జ్యోతి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ మేజర్ పంచాయతీలలో పారిశుధ్య పనులు, తాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మండలాన్ని నూరుశాతం మరుగుదొడ్ల నిర్మించిన గ్రామాలుగా ఈ నెల 31వ తేదీలోపు ప్రకటించుదామని, ఇందుకు ఆయా మండలాల ప్రత్యేకాధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గంటా చిన వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ శైలజ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

పోలిమెట్లలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పద్మావతి దంపతులు

గుడ్లవల్లేరు: పోలిమెట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి ఉత్సవాల్లో స్వామివారికి సమర్పించిన లడ్డూను సర్పంచ్ అట్లూరి పద్మావతి - శ్రీరామచంద్ర ప్రసాద్ దంపతులు పాడుకున్నారు. అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. పోలిమెట్ల నుంచి గుడ్లవల్లేరుకు ఊరేగింపుగా నిమజ్జనానికి వినాయక విగ్రహాన్ని తరలించారు. డప్పులతో బాణాసంచా పేలుస్తూ కుచికాయలపూడి, నూజెళ్ళ, అంగలూరు మీదుగా ఊరేగింపు నిర్వహించి, పుల్లేరులో నిమజ్జనం చేశారు.

నందివాడలో...

నందివాడలో వినాయక విగ్రహం ఊరేగింపు

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పెదలింగాల, చిన లింగాల చేదుర్తిపాడు గ్రామాల్లో వినాయకుడిని ఊరేగించారు. వాడ వాడలా తిరిగి డప్పు వాయిద్యాలతో సందడి చేశారు. వినాయకుడిని బుడమేరులో నిమజ్జనం చేశారు.

నంద్యాలలో గెలిచిన ధర్మం

చైర్మన్ యలవర్తికి స్వీట్లు తినిపిస్తున్న కార్యకర్తలు

బొమ్ములూరులో విలేకరులతో మాట్లాడుతున్న డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

గుడ్లవల్లేరు ప్రధాన కూడలిలో టపాసులు కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

గుడివాడ టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి జరిగిన పోరాటంలో అధర్మాన్ని ప్రజలు మట్టి కరిపించి ధర్మానికి విజయం చేకూర్చారని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) అన్నారు. నంద్యాలలో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల నేతలు సోమవారం హర్షం వ్యక్తంచేస్తూ బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని టీడీపీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ గెడ్డపై కూడా టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మాట్లాడారు. పారిశ్రామికవేత్త నుగలాపు వెంకటసురేష్‌బాబు మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని, అభివృద్ధికి నాంది అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, పొట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, కిలిమి వెంకటరెడ్డి, టీడీపీ నేతలు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, మిక్కిలినేని రమేష్, పరాస నరేష్‌మోహన్, అట్లూరి శశి, అట్లూరి నానాజీ, చింతల ప్రసాద్, అల్లాడ శ్రీనివాసరావు, దేవరపల్లి కోటి, సుమిత్రకుమార్, పంద్రాజు సాంబశివరావు, వెంపల అప్పారావు, కమ్మిలి ప్రకాష్, డి. మణేశ్వరరావు, తెలుగు మహిళా పట్టణాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు

గుడివాడ రూరల్: సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, సీఎం పాలనను ప్రజలు ఆమోదిస్తున్నారనడానికి నిదర్శనమే ఈ గెలుపు అన్నారు. నంద్యాలలో భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) అన్నారు. సోమవారం బొమ్ములూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మిఠాయిలు పంచిపెట్టుకొని బాణాసంచా కాల్చి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, సర్పంచ్ వాసే లక్ష్మీఉన్నారు.

నంద్యాల గెలుపు సీఎం శ్రమ ఫలితం

గుడివాడ టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పడుతున్న శ్రమకు ఫలితమేనని ది గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అన్నారు. నంద్యాలలో టిడిపిపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం అన్నారు. 2020 - 2040 మధ్య రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలపాలని ముఖ్యమంత్రి కఠోర శ్రమకు ఈ విజయం నాంది అన్నారు.

గుడ్లవల్లేరులో...

ముఖ్యమంత్రి పేద, బడుగు వర్గాలకు అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు నంద్యాల ప్రజలు ఆకర్షితులై టీడీపీ అభ్యర్థిని గెలిపించారని ఏఎంసీ మాజీ చైర్మన్ కొసరాజు వెంకటాద్రిచౌదరి అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్‌లో బాణాసంచా పేల్చి మిఠాయిలు, కేకులు పంచిపెట్టారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటాద్రిచౌదరి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చావరాల రాజేశ్వరరావు మిఠాయిలు తినిపించారు. కార్య క్రమంలో పొట్లూరి రవికుమార్, సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు, వై.పి.సి. ప్రసాద్, నవాబు, వల్లభనేని వరప్రసాద్, మాజీ సర్పంచ్ పి. నరసింహారావు, వెంకటేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో...

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల మండల టీడీపీ నాయకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా పార్టీ కార్యదర్శి కాకరాల సురేష్, సీనియర్ టీడీపీ నాయకులు కొల్లి వెంకట కృష్ణారావు, పెదబాబులు మాట్లాడుతూ చంద్రబాబు పనితీరుకు ఉప ఎన్నిక తీర్పు నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తుమ్మల పల్లిలో మండల డీసీ ఉపాధ్యక్షుడు యలమంచిలి సతీష్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, లోకేశ్ సేవా సమితి అధ్యక్షుడు యలమంచిలి నరేన్‌బాబులు బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ వచ్చే ఎన్నికల్లో అడ్రస్ లేకుండా పోతుందన్నారు. 2050 వరకు టీడీపీ ప్రభుత్వమే ఉంటుందన్నారు. రుద్రపాకలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పాలడుగు ధర్మపాల్, గ్రామ ప్రముఖుడు పాలడుగు నానారావు, ఎంపీటీసీ సభ్యుడు జాన్ అంబేద్కర్‌లు నంద్యాలలో టిడిపి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వచ్చే 2019 ఎన్నికల్లో అన్ని సీట్లు టీడీపీ కైవసం చేసుకుంటుందన్నారు. కుదరవల్లిలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, సర్పంచ్ దుర్గా, ఎల్.ఎన్.పురంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సువారి వెంకట రంగారావు, దానేని సన్యాసిరావు, సింగవరపు బాబురావు, నానుపాత్రుని సత్యనారాయణ, తమ్మినేని రోమేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. పోలుకొండలో డీసీ అధ్యక్షుడు బొర్రా సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మానేపల్లి బుజ్జిబాబులు ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేశారు. పెదలింగాలలో సీనియర్ పార్టీ నాయకుడు కలపాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. నందివాడలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు.

పెన్షనర్ల సంఘం వైద్య శిబిరం రేపు

గుడివాడ (రాజేంద్రనగర్): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సంఘ గౌరవ అధ్యక్షుడు పి. సీతారామయ్య సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు కీళ్ల మార్పిడి ఆపరేషన్‌కు నగదు రహిత వైద్యం నిమిత్తం గుంటూరు సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ద్వారా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 11622, 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 03697

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11621

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
   ఎ) లోహాలు బి) ఘన
   సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
   ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
   సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
   ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
   సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
   ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
   సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
   ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
   ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
   ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
   ఎ) ఒక చోట కలుసుకోవాలి
   బి) ఒకదానినొకటి ఖండించుకోవు
   సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
   డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
   ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
   సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
    ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
    ఎ) వికర్షణ బి) ప్రేరణ
    సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
    ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
    బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
    సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
    డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
    ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
    సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
    ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
    బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
    సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
    డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
    ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
    సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
    ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
    సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
    ఎ) నికెల్ బి) కోబాల్ట్
    సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
    ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
    సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
    ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
    సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
    ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
    సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
    ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
    సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత అభివాహం
    సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
    ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
    సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
    ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
    బి) 10^{7} ఆంపియర్ - మీటర్
    సి) 1 ఆంపియర్ - మీటర్
    డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
    ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
    బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
    సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
    డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
    ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
    బి) భూ అయస్కాంత మూల రాశులు
    సి) భూ అయస్కాంత దిశా రాశులు
    డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
    ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
    ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
    సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
    ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
    సి) ఆంపియర్ / మీటర్ ^{2}
    డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
    ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
    సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
    ఎ) m/2l బి) m x 2l
    సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
    ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
    ఎ) $M = 390\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    బి) $M = 250\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    సి) $M = 210\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    డి) $M = 195\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
    ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
    సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
    ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
    ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
    ఎ) అసమానంగా
    బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
    సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
    ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
    సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
    ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
    సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
    ఎ) అవపాతం బి) దిక్పాతం
    సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
    ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
    సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
    సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
    ఎ) నియాన్ బి) పాదరసం
    సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
    ఎ) బెంగళూరు బి) ముంబై
    సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
    ఎ) పారా అయస్కాంత పదార్థాలు
    బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
    సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జులై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : వివేకం

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

రైతు బజారులో బియ్యం దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ

కైకలూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నేతల నివాళి

మండవల్లిలో స్వీట్లు పంచుతున్న నేతలు

ముదినేపల్లిలో విజయోత్సవ ర్యాలీలో జయమంగళ

అభివృద్ధికి నిదర్శనమే 'నంద్యాల' విజయం

● వాడవాడలా విజయోత్సవ సంబరాలు

కైకలూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం పట్ల నియోజకవర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తాలూకా సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దఎత్తున టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు బి. విజయలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి నిదర్శనమే నంద్యాల విజయమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావడం వలనే ఘన విజయం సాధించామని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. వైఎస్ ఎంపీపీ ఎంఎ రహీం, మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధ, ఎంపీటీసీ సభ్యుడు పైడిమర్రి రాధాకృష్ణ, సురేష్, ఎండి జాని, ఎంబి ఉస్మాన్, ఎండి అక్బర్, పర్నాస లక్ష్మి, పంది రాధాకృష్ణ, జయమంగళ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ..

కలిదిండి: నంద్యాల ఫలితంపై స్థానిక సెంటర్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, మండల అధ్యక్షుడు జోగిరాజు, జిల్లా కార్యదర్శి రవీంద్ర, ఆలయాల చైర్మన్‌లు బోయిన గోవిందు, పోకల సుబ్బారావు, యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, గంగుల వెంకటేశ్వర రావు, నీటి సంఘం అధ్యక్షుడు ముద్దం భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లిసెంటర్‌లో భారీఎత్తున బాణాసంచా కాల్చారు. స్వీట్స్ పంపిణీ చేశారు. పార్టీ మండల అధికార ప్రతినిధి గంగునేని వరప్రసాద్, ఏఎంసీ వైఎస్ చైర్మన్ పండుబుజ్జి, శివాలయం చైర్మన్ బండి రంగారావు, మండల పర షత్ మాజీ ఉపాధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, మండవల్లి గ్రామ అధ్యక్షు డు కారి రాజు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి బ్రహ్మాండమైన మెజార్టీ తో గెలుపొందడంతో ముదినేపల్లిలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. మాజీ శాసన సభ్యుడు జయమంగళ వెంకటరమణ, మండల అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి విఠల్, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్‌మోహన్‌రావు, రవికుమార్, పాండురంగారావు , కార్యకర్తలు నాయకులు ఆనందోత్సాహాలతో నంద్యాల విజయంపై సంబరాలు జరుపుకున్నారు. పరసా విశ్వేశ్వరరావు, ఏడుకొండలు, ఈడ్పుగంటి రామచంద్ర శ్రీనివాస్, శొంఠి కుమార్‌స్వామి, యర్రా రాంబాబు, దావు నాగరాజు, భూపతి రవీంద్ర, దాసరి చిరంజీవి, ధర్మారావు పాల్గొన్నారు. తొలుత సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

అప్రజాస్వామిక పదజాలాన్ని విరమించుకోవాలి

జగన్‌కు మాజీ ఎమ్మెల్యే జయమంగళ హితవు

ముదినేపల్లి : వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి అనైతిక, అప్రజాస్వామిక పదజాలాన్ని విరమించుకోకపోతే తన రాజకీయ భవిష్యత్‌కు తానే గొయ్యి తవ్వుకున్నట్టు అవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేస్తున్న విమర్శలు జగన్ అహంకారపూరిత విధానానికి అద్దం పడుతున్నదని కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయంపై ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2019 సాధారణ ఎన్నికల విజయంపై జగన్ ఇప్పటి నుంచే ఆశలు వదులుకోవడం మంచిదని సూచించారు.

రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్‌కు మంచి భవిష్యత్‌ను కల్పించాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తుంటే నడిరోడ్డుపై ఆయనను కాల్చి చంపినా పాపంలేదని జగన్ చేసిన దురహంకార వ్యాఖ్యలే ఆయన్ని భ్రష్టు పట్టించాయని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీకి భవిష్యత్ లేదని, టీడీపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని జయమంగళ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి టీడీపీని ఆదరిస్తున్నారని నంద్యాల ఉప ఎన్నికే రుజువుచేసిందన్నారు.

ప్రజలకు చౌకగా సన్నబియ్యం

కైకలూరు: ప్రజలకు చౌకగా సన్న బియ్యాన్ని అందజేయడంతో పాటు నాణ్యమైన కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకుంటామని ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక రైతు బజారులో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం దుకాణాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ, తక్కువ ధరలకు బియ్యాన్ని విక్రయించేందుకే ఈ దుకాణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ధరలను గమనించి కొనుగోలు చేసుకోవాలన్నారు. నాణ్యమైన కూరకాయలనూ విక్రయిస్తారన్నారు. నిత్యం ధరల పట్టికలు పరిశీలన చేస్తామన్నారు. రైతు బజారు అభివృద్ధి కోసం మరిన్ని నిధులను కేటాయిస్తామని చెప్పారు. తహసీల్దార్ బి.శ్రీనునాయక్, రైస్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరరాజు, ఏఎంసీ సెక్రెటరీ దాసు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

భగవద్గీతపై విద్యార్థులకు పోటీలు

కైకలూరు: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీమన్నారాయణ గోష్ఠి అధ్యక్షురాలు సిహెచ్. హేమలత ఆధ్వర్యంలో భగవద్గీత 7వ అధ్యాయంపై సోమవారం విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీలో ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఆలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ అడివి వెంకటకృష్ణ, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అన్నదాన పథకానికి రూ.10వేలు వితరణ

ముదినేపల్లి : సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదాన పథకానికి సోమవారం ముదినేపల్లికి చెందిన కోడూరి శ్రీమాత్ నాగశార్వాణి దంపతులు వారి కుమార్తె చిరంజీవి శ్రేష్ఠ చేతుల మీదుగా రూ.10 వేలు విరాళాన్ని అందజేశారు. తొలుత స్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం కోడూరు స్త్రైర్యేంద్రతో కలిసి విరాళాన్ని అర్చకుడు తోలేటి వీరభద్రశర్మకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకుడు దాతలను సత్కరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ముదినేపల్లి: పాఠశాలల్లో మౌలిక వసతులకల్పనకు, ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్‌లు మండల కార్యవర్గంతో కలిసి ఎంఈవో బొడ్డు శ్రీనివాస్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల గౌరవాధ్యక్షుడుగా పి.రాము, అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.వి. మణేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం యూనియన్ నేతలు ముదినేపల్లి ఉర్దూ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29న మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు కోరారు.

ఎంఈవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ముదినేపల్లి: మండలంలోని కొరగుంటపాలెంలో శనివారం రాత్రి ఓ ఇంట్లో జరిగిన దొంగతనంపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన అర్చక శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంట్లో శనివారం అర్థరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ముదినేపల్లికి చెందిన ఎ. నాగబాబు అనే యువకుడు దొంగతనానికి పాల్పడి రూ. 20 వేల నగదు ఎత్తుకుపోయాడు. దొంగతనానికి వచ్చిన ఆ యువకుడిని గుర్తించి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కేకలు వేయగా నిందితుడు పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నాగబాబును అరెస్టు చేసి కైకలూరు కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు. మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి అతడికి రిమాండ్ విధించినట్టు చెప్పారు.

కాకినాడలో టీడీపీదే విజయం

సీఎం చంద్రబాబుకు నివేదిక అందజేస్తున్న మాగంటి రామ్‌జి

ముదినేపల్లి: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు మాగంటి రామ్‌జి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, తాను సర్వే చేసి నివేదికను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశానని చెప్పారు. తెలుగు యువత కార్యకర్తలు, నాయకులు కాకినాడలో పార్టీ విజయానికి ఎనలేని కృషి చేస్తున్నారని రామ్‌జి పేర్కొన్నారు. నంద్యాలలో విజయం సాధించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మేళతాళాలతో గణేష్ నిమజ్జనం

మండవల్లి: మండవల్లి సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ మహోత్సవాల్లో భాగంగా సోమవారం నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసు సెంటర్ నుంచి జానపద గీతలు, నృత్యాలు, యువకులు కేరింతల మధ్య నిమజ్జన యాత్ర సాగింది. లడ్డూను సీటీకేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జోన్నలగడ్డ నాగరాజు చేజిక్కించుకున్నారు.

కొండంగి...

కలిదిండి : మండలంలోని కొండంగి గ్రామంలో సోమవారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్ళి ఉప్పుటేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పవల శ్రీనివాస్, జనసేన నాయకులు కాళ్లపాలెం బుజ్జి, పేకేటి వివేకానంద, నిమ్మకాయల శ్రీనివాసరావు, ఇమ్మానేని చైతన్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

ముదినేపల్లి : మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలుచోట్ల లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహిస్తున్నారు. శ్రీహరిపురం ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి భ క్తులు విశేష పూజలు చేశారు. బావాజి మఠం అర్చకుడు ఆచూరి రంగనాధాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు హోమం నిర్వహించారు. వడాలిలో వినాయక విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది. పెదపాలపర్రు, పెదగొన్నూరు, ముదినేపల్లి, సింగరాయపాలెం తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి.

కొండంగిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న భక్తులు

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

● ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వే

పెదకళ్లేపల్లి (మోపిదేవి): పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని వెంకటాపురంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలను గ్రామస్థులకు వివరించారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వలేకుండా నిరంతరం శుభ్రం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి విజయబాబు ఆధ్వర్యంలో హెల్త్‌సూపర్‌వైజర్ పార్థసారథి హెల్త్ అసిస్టెంట్ షఫిఉల్లాఖాన్, ఏఎన్ఎం కరుణ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మరిన్ని వలసలు

◆ వైసీపీ అధినేతపై విశ్వాసం కోల్పోవడంతోనే టీడీపీలో చేరిక

◆ ప్రశాంత్ కిషోర్ రాజకీయ పాఠాలు ఏమయ్యాయి... ఎమ్మెల్యే కల్పన ఎద్దేవా

పామర్రు : వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి త్వరలో మరిన్ని వలసలు ఉన్నాయని, అనేక మంది నాయకులు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్‌పై విశ్వాసం కోల్పోవడంతోనే తనతో సహా అనేక మంది టీడీపీలో చేరారన్నారు. పార్టీ మారిన వారిని తిరిగి పోటీ చేయమని కోరుతున్న వైసీపీ నాయకులకు నంద్యాల ఫలితం గుణపాఠమన్నారు. తాము పోటీ చేసినా ఇదే ఫలితం వస్తుందని గుర్తుంచు కోవాలన్నారు. భారీ ఆధిక్యతతో టీడీపీను గెలిపించిన నంద్యాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నాయకులకు నంద్యాల ఫలితంతో మైండ్ బ్లాంకై నోటికొచ్చిన అసత్య ఆరోపణలు చేస్తూ దిగజారి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ధర్మానికి, అధర్మానికి జరిగిన యుద్ధమని, పరిపాలనపై రిఫరెండమ్ అని మాట్లాడిన జగన్ ఇప్పుడేమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్, రోజా నోరు అదుపు చేసుకోకపోతే ఆ పార్టీ భవిష్యత్ అగమ్యగోచరమేనన్నారు. జగన్ పొరపాటున గెలిస్తే అరాచకమేనని ప్రజలు గుర్తించి, సమర్థ తీర్పు ఇచ్చారన్నారు. కాకినాడలోను ఇదే ఫలితం వస్తుందన్నారు. డబ్బులిచ్చి తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్ రాజకీయ పాఠాలు ఏమయ్యాయంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ అభివృద్ధికి సహకరిస్తూ మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

విజయశేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, యార్లగడ్డ వెంకట్రావు, పెదపూడి నాగేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాండురంగారావు, వల్లూరుపల్లి గణేష్, జోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'మీ-కోసం'కు అధికారులందరూ హాజరుకావాలి

పెదపారుపూడి : 'మీ-కోసం'కు అధికారులందరూ తప్పనిసరిగా హాజరవ్వాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో సోమవారం 'మీ-కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నాలుగు అర్జీలు దాఖలు చేసుకున్నారన్నారు. సంబంధిత అధికారులు అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్మార్ట్ విలేజ్ అధికారులు కూడా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. కార్యక్రమానికి వచ్చేటప్పుడు అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండిఎంఎ ఆదిల్, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, పీఆర్ఏఈ రాఘవరావు, సూపరింటెండెంట్ జానకిదేవి, కార్యదర్శులు ఎలీషారావు, రాధిక, నరసింహారావు, పూర్ణచంద్రరావు, ఈశ్వరి, పిచ్చియ్య, వీఆర్‌వోలు, ఐసీడీఎస్‌సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రజానాయకుడు 'రావెళ్ల'కు ఘన నివాళి

మంగళాపురం(చల్లపల్లి): ప్రజానాయకుడు దివంగత రావెళ్ల కృష్ణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. టీడీపీ మండల నేత దివంగత రావెళ్ల కృష్ణ 16వ వర్ధంతిని మంగళాపురంలో సోమవారం నిర్వహించారు. రావెళ్ల కుమారులు ఉదయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీహైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను ఇరిగేషన్ ఏఈ రావెళ్ల రవికిరణ్ అందజేశారు.

ఉత్సాహంగా గణేష్ నిమజ్జనోత్సవం

పామర్రు నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న ప్రసన్న విద్యాసంస్థల విద్యార్థులు

కూచిపూడి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కైలే అనిల్‌కుమార్

వీరంకిలాకులో ...

పామర్రు : ప్రసన్న విద్యాసంస్థలు ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని సోమవారం స్థానిక పుల్లేరులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో విగ్రహంతో ఊరేగింపు నిర్వహించగా, వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు వెంకట్రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముఖ్‌కుమార్, అధ్యాపకులు శ్రీనివాసరావు, బాలకిషోర్, బాలదుర్గ, తులసీరమ్య, రమ్యకృష్ణ, సుప్రజ, పందిరి వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బందరురోడ్, కొబ్బరి తోటలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహానికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. వెలమపేట రామాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

వేడుకల్లో పాల్గొన్న కైలే అనిల్‌కుమార్

● **కూచిపూడి :** కూచిపూడి దుర్గానగర్, మొవ్వ గ్రామాల్లో జరిగిన గణేశ నిమజ్జన వేడుకల్లో వైసీపీ పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి కైలే అనిల్‌కుమార్ పాల్గొన్నారు. పలు గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథులకు గ్రామస్థుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చినముత్తేవి, మొవ్వ, కూచిపూడి, పెదపూడి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులు పూజలందు కుంటున్నారు.

● **వీరంకిలాకు (పమిడిముక్కల):** వీరంకిలాకు దిగువ సెంటర్ గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్దలతో పూజలు చేసిన గణనాథుని సోమవారం గ్రామంలో ఊరేగించి, ఘనంగా నిమజ్జనం చేశారు. యువకులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని, లయబద్ద చిందులు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించారు. గ్రామోత్సవం అనంతరం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

వానపాములలో ...

● **పెదపారుపూడి :** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం వానపాముల గ్రామంలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గణేష్‌నికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. డప్పు వాయిద్యాల నడుమ యువకుల కేరింతలతో గణనాథుడు గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ నిమజ్జనానికి తరలివెళ్ళాడు. గ్రామస్థులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకొని కొబ్బరికాయలు, బియ్యం సమర్పించారు. మండలంలోని గ్రామాల్లో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు.

పామర్రులో సినిమాలు

శివరామ: అర్జున్‌రెడ్డి
గగన్‌మహల్: ఆనందో బ్రహ్మం

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 32.00, వంగ 28.00, బెండ 12.00, పచ్చిమిర్చి 20.00, కాకర 13.00, బీర 15.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 18.00, క్యారెట్ 46.00, దొండ 18.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 19.00, దోస 12.00, సొర 12/10.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 28.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 27.00, కీర దోస18.00, బీన్స్ 53.00, కాప్సికం 44.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 14/7, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

అభివృద్ధికి ప్రజలిచ్చిన తీర్పు

ఎమ్మెల్యే కల్పన

◆ నాలుగురోడ్ల కూడలిలో బాణాసంచా పేల్చి... విజయోత్సవ సభ నిర్వహణ
◆ కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

కూచిపూడిలో జరిగిన సంబరాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు

తోట్లవల్లూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మిఠాయిలు పంచుకుంటున్న టీడీపీ నేతలు

వెంట్రప్రగడలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కాజ విజయలక్ష్మి

పామర్రు : నంద్యాలలో టీడీపీ గెలుపు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలిచ్చిన తీర్పని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలిలో సోమవారం విజయోత్సవ సభ నిర్వహించారు. కేకు కట్‌చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ తీర్పు వైసీపీ నాయకులకు చెంప పెట్టు వంటిదన్నారు. అపార పరిపాలనాదక్షుడు, సుదీర్ఘ రాజకీయానుభవమున్న సీఎం చంద్రబాబును నోటికొచ్చినట్లు మాట్లాడిన జగన్, రోజాలకు ప్రజలు దిమ్మతిరిగే గుణపాఠం చెప్పారన్నారు. విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్ మాట్లాడుతూ హుందాతనాన్ని విడనాడి, దిగ జారుడుతనంతో విపరీత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులకు నంద్యాల ప్రజలు తగు గుణపాఠం నేర్పారన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకుడు యార్లగడ్డ వెంకట్రావు, తెలుగుయువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు పూలమాలలు వేసి, టీడీపీ జెండాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోటి పాండురంగారావు, వల్లూరుపల్లి గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, ఎఎంసీ మాజీ చైర్మన్ మండపాక శంకర బాబు, మాజీ వైస్ చైర్మన్ జోగి శ్రీనివాసరావు, మొవ్వ అధ్యక్షుడు తాతా ప్రసాద్, టీడీపీ నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, సర్పంచ్ వల్లభనేని వెంకటరత్నం పాల్గొన్నారు.

● కూచిపూడి : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించటం పట్ల పార్టీ శ్రేణులు కూచిపూడి, మొవ్వ గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉప్పులేటి కల్పన, ఎంపీపీ కిలారపు మంగమ్మ, వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, గొట్టిపాటి వెంకట్రావు, నాగదేవ చంద్రహాస్, తాతా ప్రభాకరరావులు పాల్గొనగా, మొవ్వలో జరిగిన కార్యక్రమంలో మండవ కోటేశ్వరరావు, మండవ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు.

నంద్యాల గెలుపు జగన్‌కు చెంపపెట్టు : గురుమూర్తి

● **తోట్లవల్లూరు :** నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సాధించిన ఘన విజయం వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు చెంపపెట్టని రాష్ట్ర ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ గెలుపు అనంతరం తోట్లవల్లూరులో నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ప్రజలు ఓట్లు వేశారని, జగన్ చెప్పినట్టుగా నంద్యాలలో ధర్మమే గెలిచిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నెక్కలపూడి మురళీ, తోట సాయిబాబు, వల్లూరు సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే చాగంటిపాడులో నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కళ్ళం శివారెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, జొన్నల ప్రబాకర రెడ్డి, కళ్ళం వంశీకృష్ణారెడ్డి, ఆళ్ళ సుబ్బారెడ్డి తదితరులు ఎన్టీఆర్ విగ్రమానికి పూలమాలలు వేసి నంద్యాలలో టీడీపీ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు.

● **పెదపారుపూడి :** నంద్యాలలో టీడీపీ గెలుపు వైసీపీకి చెంప పెట్టు అని ఎంపీపీ కాజ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడలో నంద్యాలలో టీడీపీ గెలుపుతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేక్ కట్ చేసిపంపిణీ చేశారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీ గెలుపును ఆపలేకపోయిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపీటీసీ కూచిపూడి జ్యోతి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, వంకినేని శ్రీరాములు, బంగారుబాబు, చలసాని రమేష్‌చౌదరి, సర్పంచ్ బళ్ళా శశికుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **పమిడిముక్కల:** నంద్యాల అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందటంతో టీడీపీ మండల నాయకులు పండుగ చేసుకొన్నారు. సోమవారం వీరంకిలాకు సెంటర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి తమ ఆనందోత్సాహాలను పంచుకొన్నారు. సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు విజయోత్సవ కేక్‌ను కట్ చేసి మండల సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు, నాదెళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మైనేని వెంకట నరేంద్ర, ప్రధాన కార్యదర్శి కొల్లూరి బాబ్జి తదితర నేతలకు తినిపించారు. ఈ సంధర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని వెంకటనరేంద్ర మాట్లాడుతూ వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా గెలుపును అడ్డుకోలేకపోయిందన్నారు.

● **గురజాడ (పమిడిముక్కల):** నంద్యాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయాన్ని గురజాడ తెలుగు యువత ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాలో ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచుకొన్నారు. పలువురు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వీరంకిలాకులో కేక్ తినిపిస్తున్న టీడీపీ మాజీ అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు

పామర్రులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

కూచిపూడి నాట్యం ఎంపీఏ పరీక్షలు ప్రారంభం

పరీక్షలు రాస్తున్న నాట్య విద్యార్థులు

కూచిపూడి : కూచిపూడి నాట్యం మాస్టర్ ఆఫ్ ఫెర్మార్మింగ్ ఆర్ట్ (ఎంపీఏ) మొదటి సంవత్సరం పరీక్షలు కూచిపూడి శ్రీసిద్ధేంద్ర కళాపీఠంలో ప్రారంభమయ్యాయి. భరతశాస్త్రం, సంగీతం, కూచిపూడి క్రమ వికాసం అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 10మంది నాట్య విద్యార్థులు పాల్గొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా కూచిపూడి శ్రీసిద్ధేంద్ర కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగశాస్త్రి, పర్యవేక్షకులుగా చింతా రవిబాలకృష్ణ, యేలేశ్వరపు శ్రీనివాస్, వేదాంతం దుర్గా భవానీలు వ్యవహరించారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పెదపారుపూడి : గ్రామీణ ప్రాంత వాసులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజయా బ్యాంక్ రీజనల్ ఆఫీసర్ ఎంపి సుధాకర్ అన్నారు. మండలంలోని దోసపాడులో సోమవారం విజయబ్యాంక్ బ్రాంచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న బెంగుళూరులో బ్యాంక్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో దోసపాడు, రేమల్లిలో విజయా బ్యాంక్ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత వాసులకు ఈ బ్యాంక్ సేవలు సక్రమంగా అమలయ్యేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కోటగిరి ఫణికుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, రావి వెంకటేశ్వరరావు, మూల్పూరి శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్‌లు వేయించుకోవాలి

పెదపారుపూడి : గాలికుంటు వ్యాధి రాకుండా పశుపోషకులు పశువులకు వ్యాక్సిన్‌లు వేయించుకోవాలని యలమర్రు పశువైద్య సంచాలకులు ఎంఎస్‌ఎ దివాకర్ అన్నారు. మండలంలోని యలమర్రులోని పశువైద్య కేంద్రంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా వ్యాక్సిన్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9,600 గేదెలు, ఆవులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 300 పశువులకు ఈ వ్యాక్సిన్‌ను వేయడం జరిగిందన్నారు. పశుపోషకులు ఇంటివద్ద ఉండి పశువులకు వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. సెప్టెంబర్ 26వ తేదీ వరకు ఈ వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా ఇప్పటికే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో వెంట్రప్రగడ పశువైద్యాధికారి వె.క్రాంతికుమార్, వేణుమాధవి, ఫణి, రైతులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యలమర్రులో పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న ఏడీ దివాకర్

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 88971 35789
ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 22775
మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11621

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$ సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్ సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధ్రువాన్ని ఉంచాల్సిన భూమి ధ్రువం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో------
ఎ) అయస్కాంత ద్వి ధ్రువాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధ్రువాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధ్రువాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్ సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్ సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$ సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$ సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధ్రువం, మరో అయస్కాంత ధ్రువాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధ్రువసత్వం బి) అయస్కాంతత్వం సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధ్రువం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధ్రువం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధ్రువం ధ్రువసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^{4}$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధ్రువం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధ్రువాల వద్ద బి) మధ్యలో సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్ సి) ఆంపియర్ / మీటర్^{2} డి) ఆంపియర్ - మీటర్^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. ధ్రువసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధ్రువాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధ్రువం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = --------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధ్రువాల ధ్రువసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్ సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ. సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్ సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి 2) బి 3) సి 4) సి 5) ఎ 6) బి 7) ఎ 8) బి
9) సి 10) డి 11) ఎ 12) బి 13) సి 14) డి 15) సి 16) ఎ
17) సి 18) ఎ 19) ఎ 20) బి 21) సి 22) బి 23) ఎ 24) సి
25) బి 26) బి 27) బి 28) ఎ 29) సి 30) బి 31) బి 32) బి 33) సి
34) డి 35) బి 36) సి 37) డి 38) సి 39) సి 40) ఎ 41) బి 42) సి
43) బి 44) సి 45) బి 46) బి

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20
సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178
సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832
ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

110 మంది వృద్ధులకు అన్నదానం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద వృద్ధులు 110 మందికి అన్నదానం చేశారు. పోలవరపు సుశీల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, సెక్రెటరీ ఈడ్పుగంటి ప్రసాద్, జోన్ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, దేవిశెట్టి రామకృష్ణ, చాపరాల గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులకు ప్రాధాన్యమివ్వండి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో జ్యోతి

గుడివాడ రూరల్: మండలంలో పారిశుధ్య పనులు, మౌలిక వసతుల కల్పనకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఎంపీడీవో కె. జ్యోతి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ మేజర్ పంచాయతీలలో పారిశుధ్య పనులు, తాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మండలాన్ని నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించిన గ్రామాలుగా ఈ నెల 31వ తేదీలోపు ప్రకటించుదామని, ఇందుకు ఆయా మండలాల ప్రత్యేకాధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గంటా చిన వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ శైలజ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

పోలిమెట్లలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పద్మావతి దంపతులు

గుడ్లవల్లేరు: పోలిమెట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి ఉత్సవాల్లో స్వామివారికి సమర్పించిన లడ్డూను సర్పంచ్ అట్లూరి పద్మావతి - శ్రీరామచంద్ర ప్రసాద్ దంపతులు పాడుకున్నారు. అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. పోలిమెట్ల నుంచి గుడ్లవల్లేరుకు ఊరేగింపుగా నిమజ్జనానికి వినాయక విగ్రహాన్ని తరలించారు. డప్పులతో బాణాసంచా పేలుస్తూ కుచికాయలపూడి, నూజెళ్ళ, అంగలూరు మీదుగా ఊరేగింపు నిర్వహించి, పుల్లేరులో నిమజ్జనం చేశారు.

నందివాడలో...

నందివాడలో వినాయక విగ్రహం ఊరేగింపు

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పెదలింగాల, చిన లింగాల చేదుర్తిపాడు గ్రామాల్లో వినాయకుడిని ఊరేగించారు. వాడ వాడలా తిరిగి డప్పు వాయిద్యాలతో సందడి చేశారు. వినాయకుడిని బుడమేరులో నిమజ్జనం చేశారు.

నంద్యాలలో గెలిచిన ధర్మం

చైర్మన్ యలవర్తికి స్వీట్లు తినిపిస్తున్న కార్యకర్తలు

బొమ్ములూరులో విలేకరులతో మాట్లాడుతున్న డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

గుడ్లవల్లేరు ప్రధాన కూడలిలో టపాసులు కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

గుడివాడ టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి జరిగిన పోరాటంలో అధర్మాన్ని ప్రజలు మట్టి కరిపించి ధర్మానికి విజయం చేకూర్చారని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) అన్నారు. నంద్యాలలో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల నేతలు సోమవారం హర్షం వ్యక్తంచేస్తూ బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని టీడీపీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ గెడ్డపై కూడా టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మాట్లాడారు. పారిశ్రామికవేత్త నుగలాపు వెంకటసురేష్‌బాబు మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని, అభివృద్ధికి నాంది అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, పొట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, కిలిమి వెంకటరెడ్డి, టీడీపీ నేతలు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, మిక్కిలినేని రమేష్, పరాస నరేష్‌మోహన్, అట్లూరి శశి, అట్లూరి నానాజీ, చింతల ప్రసాద్, అల్లాడ శ్రీనివాసరావు, దేవరపల్లి కోటి, సుమిత్రకుమార్, పంద్రాజు సాంబశివరావు, వెంపల అప్పారావు, కమ్మిలి ప్రకాష్, డి. మణేశ్వరరావు, తెలుగు మహిళా పట్టణాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు

గుడివాడ రూరల్: సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, సీఎం పాలనను ప్రజలు ఆమోదిస్తున్నారనడానికి నిదర్శనమే ఈ గెలుపు అన్నారు. నంద్యాలలో భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) అన్నారు. సోమవారం బొమ్ములూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మిఠాయిలు పంచిపెట్టుకొని బాణాసంచా కాల్చి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, సర్పంచ్ వాసే లక్ష్మిఉన్నారు.

గుడ్లవల్లేరులో...

ముఖ్యమంత్రి పేద, బడుగు వర్గాలకు అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు నంద్యాల ప్రజలు ఆకర్షితులై టీడీపీ అభ్యర్థిని గెలిపించారని ఏఎంసీ మాజీ చైర్మన్ కొసరాజు వెంకటాద్రిచౌదరి అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్‌లో బాణాసంచా పేల్చి మిఠాయిలు, కేక్‌లు పంచిపెట్టారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటాద్రిచౌదరి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు మిఠాయిలు తినిపించారు. కార్య క్రమంలో పొట్లూరి రవికుమార్, సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు, వై.పి.సి. ప్రసాద్, నవాబు, వల్లభనేని వరప్రసాద్, మాజీ సర్పంచ్ పి. నరసింహారావు, వెంకటేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో...

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల మండల టీడీపీ నాయకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా పార్టీ కార్యదర్శి కాకరాల సురేష్, సీనియర్ టీడీపీ నాయకులు కొల్లి వెంకట కృష్ణారావు, పెదబాబులు మాట్లాడుతూ చంద్రబాబు పనితీరుకు ఉప ఎన్నిక తీర్పు నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తుమ్మల పల్లిలో మండల డీసీ ఉపాధ్యక్షుడు యలమంచిలి సతీష్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, లోకేశ్ సేవా సమితి అధ్యక్షుడు యలమంచిలి నరేన్‌బాబులు బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ వచ్చే ఎన్నికల్లో అడ్రస్ లేకుండా పోతుందన్నారు. 2050 వరకు టీడీపీ ప్రభుత్వమే ఉంటుందన్నారు. రుద్రపాకలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పాలడుగు ధర్మపాల్, గ్రామ ప్రముఖుడు పాలడుగు నానారావు, ఎంపీటీసీ సభ్యుడు జాన్ అంబేద్కర్‌లు నంద్యాలలో టిడిపి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వచ్చే 2019 ఎన్నికల్లో అన్ని సీట్లు టీడీపీ కైవసం చేసుకుంటుందన్నారు. కుదరవల్లిలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, సర్పంచ్ దుర్గా, ఎల్.ఎన్.పురంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సువారి వెంకట రంగారావు, దానేని సన్యాసిరావు, సింగవరపు బాబురావు, నానుపాత్రుని సత్యనారాయణ, తమ్మినేని రోమేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. పోలుకొండలో డీసీ అధ్యక్షుడు బొర్రా సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మానేపల్లి బుజ్జిబాబులు ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేశారు. పెదలింగాలలో సీనియర్ పార్టీ నాయకుడు కలపాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. నందివాడలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు.

నంద్యాల గెలుపు సీఎం శ్రమ ఫలితం

గుడివాడ టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పడుతున్న శ్రమకు ఫలితమేనని ది గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అన్నారు. నంద్యాలలో టిడిపిపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం అన్నారు. 2020 - 2040 మధ్య రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలపాలని ముఖ్యమంత్రి కఠోర శ్రమకు ఈ విజయం నాంది అన్నారు.

పెన్షనర్ల సంఘం వైద్య శిబిరం రేపు

గుడివాడ (రాజేంద్రనగర్): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు సంఘ గౌరవ అధ్యక్షుడు పి. సీతారామయ్య సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు కీళ్ళ మార్పిడి ఆపరేషన్‌కు నగదు రహిత వైద్యం నిమిత్తం గుంటూరు సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ద్వారా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 11622, 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 03697

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11621

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,120 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,714 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

స్టీల్ గ్లాసుల పంపిణీ

జగ్గయ్యపేట: దుర్గాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనంత వరపు రాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం కొడుకు, కోడలు విశ్వనాథ్, శ్రీదుర్గ దంపతులు స్టీల్ గ్లాసులను సోమవారం పంపిణీ చేశారు. దాతలను ఎంఈవో రవీంద్ర, స్కూల్ హెచ్‌ఎం ఎన్‌ఆర్‌పీస్ రెడ్డి, టీచర్ భారతిలు అభినందించారు.

మిలీనియం మార్చ్‌లో ఉద్యోగులు పాల్గొనాలి

జగ్గయ్యపేట: సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన మిలీనియం మార్చ్‌కు ఓపీఎస్ ఉద్యోగులు మద్దతుగా పాల్గొనాలని జిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం కౌన్సిలర్ టీఎల్ నరసింహారావు కోరారు. స్థానిక రెవెన్యూ, అగ్నిమాపక శాఖల కార్యాలయంలో సోమవారం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1న జరిగే మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు లక్ష్యంగా జరిగే ఆందోళనకు ఇతర ఉద్యోగులు మద్దతుగా రావాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను డీటీ కొండలరావు, వీఆర్వోల సంఘం రాష్ట్ర నేతలు నారాయణరావు, ఆర్.శ్రీనివాసరావు ఇతరులతో కలిసి విడుదల చేశారు.

పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల కన్వీనర్‌గా తిరుపతిరావు

జగ్గయ్యపేట: పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల అసోసియేషన్ కన్వీనర్‌గా స్థానిక విశ్వభారతి కళాశాల అధ్యాపకులు, న్యాయవాది జె.తిరుపతిరావును రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు నియమించారు. విజయవాడలో జరిగిన సమావేశంలో తిరుపతిరావుకు నియామక పత్రం అందజేశారు. సైకాలజితో సమాజాభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరారు. విశ్వబారతి జూనియర్ కాలేజిలో జరిగిన కార్యక్రమంలో పలువురు బీసీ నేతలతో కలిసి ఎస్సై ప్రియకుమార్ అభినందించారు. ఎం.రాంబాబుగౌడ్, పద్మా, శివయ్య, బాపిరాజు, రాఘవాచారి, దేవరకొండ శ్రీను పాల్గొన్నారు.

'పేట' వీఆర్వోల అధ్యక్షుడిగా కిశోర్

జగ్గయ్యపేట: మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా మల్కాపురం వీఆర్వో దారం కిశోర్ ఎన్నికయ్యారు. స్థానిక వీఆర్వోల భవన్‌లో జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా టి.బాబురావు, కోశాధికారిగా ఏ.ఏసోబులు ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకులుగా వీఆర్వోల అసోసియేషన్ రాష్ట్రనేతలు ఆర్.శ్రీనివాసరావు, రాంబాబులు వ్యవహరించారు. తహసీల్దార్ డి.చంద్రశేఖర్, డీటీలు కొండలరావు, మనోహర్‌లు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

నంద్యాల బాటలోనే కాకినాడ: తాతయ్య

జగ్గయ్యపేట: నంద్యాలలో ప్రజలను ఎంత రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూసిన విజ్ఞతతో ఓటు చేసి ప్రజలు గెలిపించారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. కాకినాడ నుంచి తాతయ్య స్థానిక విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడారు. నంద్యాల విజయం జగన్ అహంపై ప్రజలు కొట్టిన చెంపదెబ్బగా వ్యాఖ్యానించారు. నంద్యాలలో తాను ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే పార్టీ పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని, విజయం ఖాయమని తెలిసిందన్నారు. నంద్యాల విజయంలో తనకు పాలుపంచుకునే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు, పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడలోను పార్టీ బంపర్ మెజార్టీతో కార్పొరేషన్ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధే గెలిపించింది: సునీత

చంద్రబాబు చేసిన అభివృద్ధే నంద్యాలలో పార్టీని గెలిపించిందని జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జగన్ కల్లబొల్లి మాటలు ప్రజలు విశ్వసించ లేదని, నంద్యాల ప్రజలు రాజకీయ పరిణితికి పార్టీ గెలుపు నిదర్శనమన్నారు.

అవకాశ వాద రాజకీయాలకు చెల్లుచీటి: ముల్లంగి

నంద్యాల విజయం శిల్పా బ్రదర్స్ వంటి అవకాశ వాద రాజకీయ నేతలకు గుణపాఠం అని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి అన్నారు. జగన్ సీఎంపై చేసిన కాల్చాలి, నిలదీయాలి అన్న వ్యాఖ్యలను ప్రజలను ఎంత ఏవగించుకున్నారో ఫలితం తేట తెల్లం చేసిందన్నారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: చారుగుండ్ల కొండా

నంద్యాలలో పార్టీ విజయంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించారని రాష్ట్ర ఆర్యవైశ్య వర్తక వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చారుగుండ్ల కొండా అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. కాకినాడలోను ఆర్య వైశ్యులు టీడీపీకి మద్దతు ఇస్తారని ఆయన తెలిపారు.

కన్నుల పండువగా గణేష్ ఉత్సవాలు

విరజాజి వినాయకుడు

మక్కపేట నుంచి నిమజ్జనానికి తరలివెళుతున్న భక్తులు

లింగగూడెంలో ....

జగ్గయ్యపేట: పట్టణంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామిని విరజాజి పూలతో అలంకరించారు. షరాబు వర్తకసంఘం సభ్యులు పాల్గొనగా అర్చకులు టీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

అలరిస్తున్న కాణిపాకం వినాయకుడు

స్థానిక ఆర్టీసి డిపో సెంటర్‌లో కాణిపాకం వినాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులు నవరాత్రులు నిర్వహిస్తున్నారు.

వాసవీ లైబ్రరి వీధిలో విశేషంగా నవరాత్రులు

స్థానిక వాసవీ లైబ్రరి వీధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్, ఆ వీధి వ్యాపారులు సంయుక్తంగా గత రెండు దశాబ్దాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు ఐకమత్యంతో, సంప్రదాయబద్ధంగా ఉత్సవాలను జరుపుతున్నారు. వినాయక మండపాల్లో అన్నసంతర్పణకు పట్టణంలో శ్రీకారం చుట్టింది ఈ వ్యాపారులే. మంగళవారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు.

- **వత్సవాయి:** గ్రామాల్లో, వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ముక్త్యాల వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు బారులు తీరారు. ఆయా గ్రామాల నుంచి ట్రాక్టర్‌లపై విగ్రహాలను ఏర్పాటు చేసి పురవీధుల మీదుగా మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. మక్కపేట, పోచవరం తదితర గ్రామాల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
- **పెనుగంచిప్రోలు:** మండలంలోని లింగగూడెంలో ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మూడు రోజులపాటు పూజలందుకున్న వినాయకుడిని సోమవారం మునేటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏనుగుల ధర్మారెడ్డి, బక్కా వెంకటరెడ్డి, బరిగల వెంకట్రామయ్య, బరిగల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గణనాథుడిని స్థానిక మునేటిలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.
- **జగ్గయ్యపేటరూరల్:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసుకున్న విగ్రహాలకు సోమవారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. రావిరాల గ్రామంలో చిరుమామిళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామోత్సవాన్ని నిర్వహించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

వేదాద్రిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

నంద్యాలలో ఓడింది ప్రజాస్వామ్యం

◆ నైతిక విజయం వైసీపీదే ◆ ఉదయభాను స్పందన

జగ్గయ్యపేట: నంద్యాలలో డబ్బు, అధికారంతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని, నైతిక విజయం తమదేనని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను అన్నారు. తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించిన 21 మంది తమ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి ఎన్నికల్లో విజయం సాధించాలని చంద్రబాబుకు సవాల్ చేశారు. నంద్యాల ఓటమిపై ఉదయభాను తన కార్యాలయంలో స్పందించారు. ఓటర్లకు పింఛన్లు, ఇళ్లు, కార్డులు ఇస్తామని ప్రలోభ పెట్టారని, మాట వినకుంటే రద్దు చేస్తామని బెదిరించారని ఆరోపించారు. నంద్యాలలో ఓడింది వైసీపీ కాదని, ప్రజాస్వామ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు అంతా నంద్యాలలోనే మకాం వేసి, పోలీసులతో డబ్బులు పంచి పెట్టించారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వందల కోట్ల హామీలను గుప్పించిందని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నా, ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్, జిల్లా వైసీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నంబూరి రవి, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉదయభాను తదితరులు

నంద్యాలలో టీడీపీ విజయం

◆ నవ్యాంధ్రకు శుభపరిణామం

◆ టీడీపీ సమన్వయకమిటీ సభ్యుడు చినబాబు

జగ్గయ్యపేటలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న చినబాబు, కార్యకర్తలు

జగ్గయ్యపేట: నంద్యాల విజయం నవ్యాంధ్రకు శుభపరిణామమని నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం చినబాబు అన్నారు. నంద్యాల టీడీపీ విజయం సాధించిన సందర్భంగా చినబాబు ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. తాతయ్య ఇంటి వద్ద నుంచి మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఇంటి వరకు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెట్టెంకు స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతు నంద్యాలలో పార్టీ విజయాన్ని కాంక్షిస్తు తాతయ్య ఎన్నికల ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా నరసింహారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, మారేపల్లి శౌరి, షేక్ సత్తార్, యార్డు డైరెక్టర్ నూకల బాలకృష్ణ, బాలేసైదా, రాచర్ల సతీష్, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

కాకానినగర్‌లోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ రోడ్డులో భక్త మండలి నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో సోమవారం మహిళలు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు అనంతరం మహిళలు ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. – జగ్గయ్యపేట

రాబోయే ఎన్నికలకు దిక్సూచి

పెనుగంచిప్రోలు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల పెనుగంచిప్రోలులో సోమవారం టీడీపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినిమాహాల్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సినిమాహాల్ సెంటర్ నుంచి తిరుపతమ్మ దేవస్థానం వరకు బైపాస్‌రోడ్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచాను పెద్దయెత్తున కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, తిరుపతమ్మ దేవస్థాన చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ధర్మకర్త బొల్లం లింగయ్య, మాజీ జడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, సొసైటీ అధ్యక్షుడు నల్లపునేని వెంకట నారాయణ, టీడీపీ ప్రముఖులు ముండ్లపాటి ప్రభాకరరావు, నల్లపునేని పూర్ణచంద్రరావు, చుంచు రమేష్, నల్లపునేని కొండ, కొలిపాక బ్రహ్మం, షేక్ చిన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు. సుబ్బాయిగూడెంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్, ఎంపీపీ వెల్ది జ్యోతిల ఆధ్వర్యంలో ఘనంగా కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ ప్రముఖులు కోయా వాసుదేవరావు, బొల్లం వెంకటనారాయణ, సుకాశి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. కొణకంచిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సామినేని రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు కాకుమాను అశోక్ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

● **జగ్గయ్యపేటరూరల్:** నంద్యాలలో జరిగిన ఎన్నికలు వైసీపీకి చెంపపెట్టు అని జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీ అన్నారు. సోమవారం గండ్రాయిలో ఎన్నికలలో విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు కనపర్తి ప్రసాద్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

● **వత్సవాయి :** నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు మండల పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వత్సవాయి గాంధీ బొమ్మసెంటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఈ ఉప ఎన్నిక టీడీపీకి దిక్సూచి అన్నారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్ నుంచి వైరారోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రామారావు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ పెద్ది రామారావు, సొసైటీ అధ్యక్షుడు నెల్లూరి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీసెల్ నాయకుడు మేడేపల్లి ప్రాన్సీస్, నీటి సంఘం అధ్యక్షుడు జవ్వాజి దశరధరామయ్య, రైతు నాయకులు కిలారు సూర్యనారాయణ పాల్గొన్నారు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● జయసంతోషి (ఇండేన్)	24.8.17వరకు	222359, 223492	9848824365
● అన్నపూర్ణ(హెచ్‌పీ)	25.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య(ఇండేన్)	26.8.17 వరకు	225666	9848824365

రైతుబజార్ ముందు ఆక్రమణలు తొలగించాలి

సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రతినిధులు

జగ్గయ్యపేట: రైతుబజార్ ముందు మెట్లను, పార్కింగ్ స్థలాలను ఆక్రమించి ప్రైవేట్ వ్యాపారులు చేస్తున్న వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని సోమవారం జరిగిన ఆహర సలహా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. డీటీ కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నేతలు, గ్యాస్ డీలర్లు, డీలర్ల సంఘాల నేతలు పాల్గొన్నారు. రైతుబజార్ లోపలకు వెళ్లేందుకు అడ్డంగా వ్యాపారాలు చేస్తున్న వారిని నియంత్రించాలని కోరారు. రైతు బజార్ లోపల అమ్మకందారులు వినియోగదారులతో మర్యాదగా మాట్లాడేలా చూడాలని పలువురు సభ్యులు కోరారు. కీసర రాంబాబు, డీలర్లు మూర్తి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

జగ్గయ్యపేటరూరల్: అనుమంచిపల్లి గ్రామంలో మంగళవారం జీఎంఆర్ వరలక్ష్మీ పౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చిల్లకల్లు టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్ తెలిపారు. శిబిరంలో ఆంధ్రా హాస్పటల్స్‌కు చెందిన వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతులు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి

జగ్గయ్యపేటరూరల్: రైతులు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సమీకృత వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ రత్న ప్రసాద్ సూచించారు. గరికపాడు కృషివిజ్ఞాన కేంద్రంలో సోమవారం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ అధ్యక్షతన సంకల్ప సిద్ధి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా అదే సంకల్పంతో దేశానికి వెన్నుముఖ అయిన సంపదను వృద్ధి చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రైతుల్లో సంఘటితం అయ్యేందుకు సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని తీసుకువచ్చారని చెప్పారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ మాట్లాడుతూ నీరు సంస్కృతికి సంపదలకు చిహ్నమని, ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాల్సిన అవసరం ఉందని, నీటి అవస్యకతను తెలుసుకుని రైతులు సంకల్ప సిద్ధితో ముందుకు వెళ్లాలని సూచించారు. రైతులచేత సంకల్ప సిద్ధి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లెల గాంధీ, తొండపు జగన్మోహనరావు, కాసవరం కాలవ చైర్మన్ యానాల గోపిచంద్, డీడీఎం నాబార్డు విజయ, ఉయ్యూరు ప్రిన్సిపాల్ సైంటిస్టు జాన్సీ, ఏడీఏలు విజయలక్ష్మీ, కల్యాణ్‌కుమార్, వీరయ్య, అభ్యుదయ రైతు రేపాల మోహనరావు, ఆత్మచైర్మన్ లవయ్య, కేవీకే శాస్త్రవేత్తలు జ్యోతి, వెంకట సుబ్బయ్య, అనురాధ, శివకుమార్, వ్యవసాయ పరిశోధనస్థానం కోఆర్డినేటర్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ, ఏడీ ఆర్ రత్న ప్రసాద్

ముక్త్యాల రాజా వాసిరెడ్డికి ఘన నివాళి

సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎగ్జిక్యూటీవ్ ప్రెసిడెంట్ జీవీకే ప్రసాద్

జగ్గయ్యపేటరూరల్: ముక్త్యాల రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ 45వ వర్ధంతిని ముక్త్యాలలో సోమవారం నిర్వహించారు. కేసీపీ సిమెంట్స్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీకే ప్రసాద్, రాజా సమాదివద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ముక్త్యాల లోని రాజా కాంస్య విగ్రహానికి కేసీపీ ఉద్యోగులు, గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీకే ప్రసాద్ మాట్లాడుతూ ముక్త్యాల రాజా, వారి సతీమణి వాసిరెడ్డి లక్ష్మమ్మ, శాసన సభ్యులుగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవ చేశారని, ఆయన చేసిన సేవలు నేటికి ప్రజలు కొనియాడటం విశేషమన్నారు. ఈ సందర్భంగా ముక్త్యాలలో భారీ అన్నదానం నిర్వహించారు.

కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంస్థ ఉద్యోగులు

ఘనంగా 16 రోజుల పండుగ

మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠింపబడిన లక్ష్మణ సమేత సీతారామాంజనేయస్వామి దేవాలయంలో 16రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బాణావత్ వీరబాబు అర్చకత్వంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వంద సంవత్సరాలు దాటిన దాచేపల్లి రోశయ్య, జఠావత్ సక్రిలను ఆలయ కమిటీ సభ్యులు నూతన వస్త్రాలతో సత్కరించారు.

- జగ్గయ్యపేటరూరల్

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 31, వంగ 26, వంగ (గుండ్రం)22, బెండ 12, పచ్చిమిర్చి 20, బజ్జిమిర్చి 24, కాకర 14, బీర 14, క్యాబేజి 19, క్యారెట్ 45, దొండ 19, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 21, గోరుచిక్కుళ్లు, 21, దోస 10, సొర 10/8, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 42/27, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 24, బీట్‌రూట్ 26, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 52, కాప్సికం 42, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప --, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 14/7 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8 కోడిగుడ్డు -1 రూ.3.85

విజయానందం

కర్నూల్ జిల్లా నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ భారీ విజయం సాధించడం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయం కార్యదర్శి, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్‌కు స్వీట్ తినిపిస్తున్న సీఎం చంద్రబాబు

- వత్సవాయి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 80191 97375

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 25437

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99481 92492

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) H = I + V బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)\ (m_1\ m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)\ (m_1\ m_2/r^2)$
సి) $(4\pi/\mu)\ (m_1\ m_2/r^2)$
డి) $F = m_1\ m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

మార్మోగిన శివనామ సంకీర్తన

నందిగామరూరల్: మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం శివనామ సంకీర్తనతో మార్మోగింది. సోమవారం భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఆదిదేవునికి పంచామృత అభిషేకాలు, విశేషపూజలు జరిగాయి. మల్లిఖార్జునస్వామిగా సంగమేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

సంగమేశ్వరుడు

మొక్కలు నాటుతున్న ఈవో హేమలత

రామలింగేశ్వరస్వామి ఆలయంలో వనం మనం

నందిగామ: నందిగామ రామలింగేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో సోమవారం వనం, మనం కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన గన్నవరపు అప్పారావు స్వామివారికి సమర్పించిన భూమిలో గోశాలతో పాటు మారేడు చెట్లను, పలు రకాల పూల చెట్లను ఈవో హేమలత నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోశాలతో పాటు దాతలు ఇచ్చిన స్థలంలో స్వామివారికి అర్చన కోసం పలు రకాల చెట్లను నాటి పోషణ చేస్తామని చెప్పారు. దాతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు బాలకృష్ణశాస్త్రి, వైఎస్ఆర్‌కె శర్మ, పి. సుబ్బారావు, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ లగడపాటి పుష్పరేణి

పంట కుంట పనులు ప్రారంభం

నందిగామరూరల్: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పంట కుంటల నిర్మాణం చేపడుతుందని జొన్నలగడ్డ సర్పంచ్ లగడపాటి పుష్పరేణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జొన్నలగడ్డ పంట పొలాల్లో పది పంట కుంటల ఏర్పాటు పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో 34 పంట కుంటలు ఉన్నాయని, కలెక్టర్ లక్ష్మీకాంతం కోరిక మేరకు మరో పది పంట కుంటల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతు పొలాల్లో కుంటలు తీయాలని కోరారు. దీని వల్ల భూగర్భజాలలు పెరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు లగడపాటి బాబి, ఉప సర్పంచ్ వేమూరి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు ఎమ్మెల్యే నివాళి

నందిగామ: నందిగామ మాజీ సర్పంచ్ అమరనేని జ్యోతి పితృ వియోగానికి గురయ్యారు. ఆమె తండ్రి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సోమవారం ఉదయం కన్నుమూశారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చంద్రశేఖర్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, రాటకొండ మల్లిఖార్జునరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, కౌన్సిలర్లు, విద్యాసంస్థల అధినేతలు సందర్శించి నివాళులర్పించారు. జ్యోతితో పాటు ఆమె సోదరుడు వెంకయ్య చౌదరిని పరామర్శించారు.

అభివృద్ధికే పట్టం

- మిఠాయిలు పంచి,బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు
- ప్రజా తీర్పుపై ఎమ్మెల్యే సౌమ్య హర్షం
- చందర్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసిన నేతలు

నందిగామ: అరాచకానికి, అభివృద్ధికి జరిగిన పోరులో అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నంద్యాలలో టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించడంపై దేశం శ్రేణులు పట్టణంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఫలితాల సరళి విజయం దిశగా సాగుతున్న తరుణంలోనే ఎమ్మెల్యే సౌమ్య కార్యకర్తలు, నాయకులతో కలసి ర్యాలీగా గాంధీ సెంటర్ చేరుకొని సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, రాటకొండ మల్లిఖార్జునరావు, ఎంఎ ఖాజా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, శ్రీరాములు, పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి : కోట

నంద్యాల విజయం ద్వారా అభివృద్ధి వైపే ఉంటామని ప్రజలు స్పష్టం చేశారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమ ప్రజలు జగన్ వంటి ఫ్యాక్షన్ నాయకు డితో నడవడానికి సిద్ధంగా లేరన్నారు.

అనాసాగరంలో సంబరాలు

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల నందిగామ శివారు అనాసాగరంలో సంబరాలు జరిపారు. టీడీపీ నాయకురాలు మెల్లంపూడి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం బాణా సంచా కాల్చి పార్టీ కార్యకర్తలు సంబరాలు జరిపారు.

బాణా సంచా కాలుస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

అనాసాగరంలో టీడీపీ నేతల సంబరాలు

చందర్లపాడు టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

చందర్లపాడు: నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చారు. స్థానిక ఎన్టీఆర్, రమణ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కల్లూరి గోవిందరావు, కట్టా అప్పారావు, మన్నెం శ్రీనివాసరావు, మన్నెం వేణు ప్రసాద్, మద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవినీతి పార్టీని మట్టుబెట్టారు..

వీరులపాడు: రాష్ట్రంలో ప్రజలు అవినీతి పార్టీని మట్టుబెట్టి అభివృద్ధి పార్టీకి పట్టంకట్టారని, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదనరావు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో మండలంలోని పెద్దాపురం, వీరులపాడు, కొణతాలపల్లి అల్లూరు, జయంతి, దొడ్డదేవరపాడు, జుజ్జూరు గ్రామాల్లో తెలుగురైతు, తెలుగుయువత తోపాటు పార్టీ కార్యకర్తలు, బాణసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజేంద్ర, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, డీసీ చైర్మన్ దగ్గుల కేశవరెడ్డి, అల్లూరి పీహెచ్‌సీ చైర్మన్ దగ్గుల లక్ష్మీనారాయణరెడ్డి, జయంతి గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టిపల్లి గంగాధర్, నాయకుడు కర్నాటి మహేష్, నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, ఎంపీపీ జయ పాల్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపురాజు, జయంతి సర్పంచ్ గువ్వల సత్యనారాయణ, కొణతాలపల్లిలో నాయకుడు కొండ్రగుంట శ్రీనివాస కుమార్, కేపీ శర్మ, దొడ్డదేవరపాడు సర్పంచ్ బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, సొసైటి అధ్యక్షుడు జమ్ముల రవికుమార్, వెల్లంకిలో యర్రంరెడ్డి వెంకటేశ్వరరావు, చంద్ర సురేష్ పాల్గొన్నారు.

కంచికచర్ల రూరల్‌లో..

కంచికచర్లరూరల్ : నంద్యాల ఎన్నికలో జగన్ ధర్మానికి, న్యాయానికి ఓటు వేయాలన్నారని ప్రజలు అదేపని చేసి ధర్మం వైపు తమ ఓటు వేశారని, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మాగంటి పుల్లారావు, బత్తుల విజయమ్మ,వేమా వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్ , నన్నపనేని నరసింహారావు, మహమ్మద్ రఫి, నంబూరి దుర్గారావు, విశ్వనాథం పాల్గొన్నారు.

చందర్లపాడులో టీడీపీ నేతల విజయోత్సవం

వీరులపాడులో దాములూరి మధు ఆధ్వర్యంలో

అధ్వానంగా రైతు బజార్ రోడ్లు

నందిగామ: నందిగామ రైతు బజార్ వద్ద రోడ్లు బురదకయ్యలుగా మారాయి. నిత్యం రైతు బజార్‌కు వచ్చే వందలాది మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రైతు బజార్ నిర్మాణ పనులలో భాగంగా రవాణా వాహనాలు పెద్దఎత్తున తిరగడంతో చుట్టుపక్కల గుంటలు పడ్డాయి. దీనికి తోడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల గుంటలలో నీరు చేరడంతో పాటు బురదకయ్యగా మారింది. వినియోగదారులతో పాటు రైతుబజార్‌కు కూరగాయలు తీసుకువచ్చే రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు రైతుబజార్‌కు రాలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు ఈబురదలో జారి పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా రైతుబజార్ అధికారులు, ఏఎంసీ పాలకవర్గం స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. తక్షణం గ్రావెల్ పర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

బురదకయ్యగా మారిన రోడ్లు

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నందిగామ: అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు బహుళ అంతస్థు భవనాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నందిగామ ఫైర్ సిబ్బంది ప్రదర్శన ద్వారా వివరించారు. సోమవారం రైతుపేటలోని విష్ణుప్రియ బహుళ అంతస్థు భవనంలో ఫైర్ అధికారి భాస్కరరావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు గ్యాస్ లీకైనప్పుడు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకైప్పుడు చేపట్టాల్సిన చర్యల గురించి వివరిస్తున్న సిబ్బంది

మార్మోగిన శివనామ సంకీర్తన

నందిగామరూరల్: మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం శివనామ సంకీర్తనతో మార్మోగింది. సోమవారం భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఆదిదేవునికి పంచామృత అభిషేకాలు, విశేషపూజలు జరిగాయి. మల్లిఖార్జునస్వామిగా సంగమేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

సంగమేశ్వరుడు

అభివృద్ధికే పట్టం

- మిఠాయిలు పంచి,బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు
- ప్రజా తీర్పుపై ఎమ్మెల్యే సౌమ్య హర్షం
- చందర్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసిన నేతలు

నందిగామ: అరాచకానికి, అభివృద్ధికి జరిగిన పోరులో అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నంద్యాలలో టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించడంపై దేశం శ్రేణులు పట్టణంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఫలితాల సరళి విజయం దిశగా సాగుతున్న తరుణంలోనే ఎమ్మెల్యే సౌమ్య కార్యకర్తలు, నాయకులతో కలసి ర్యాలీగా గాంధీ సెంటర్ చేరుకొని సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, రాటకొండ మల్లిఖార్జునరావు, ఎంఎ ఖాజా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, శ్రీరాములు, పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి : కోట

నంద్యాల విజయం ద్వారా అభివృద్ధి వైపే ఉంటామని ప్రజలు స్పష్టం చేశారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమ ప్రజలు జగన్ వంటి ఫ్యాక్షన్ నాయకు డితో నడవడానికి సిద్ధంగా లేరన్నారు.

అనాసాగరంలో సంబరాలు

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల నందిగామ శివారు అనాసాగరంలో సంబరాలు జరిపారు. టీడీపీ నాయకురాలు మెల్లంపూడి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం బాణా సంచా కాల్చి పార్టీ కార్యకర్తలు సంబరాలు జరిపారు.

బాణా సంచా కాలుస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

అనాసాగరంలో టీడీపీ నేతల సంబరాలు

చందర్లపాడు టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

చందర్లపాడు: నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చారు. స్థానిక ఎన్టీఆర్, రమణ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కల్లూరి గోవిందరావు, కట్టా అప్పారావు, మన్నెం శ్రీనివాసరావు, మన్నెం వేణు ప్రసాద్, మద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవినీతి పార్టీని మట్టుబెట్టారు..

వీరులపాడు: రాష్ట్రంలో ప్రజలు అవినీతి పార్టీని మట్టుబెట్టి అభివృద్ధి పార్టీకి పట్టంకట్టారని, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదనరావు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో మండలంలోని పెద్దాపురం, వీరులపాడు, కొణతాలపల్లి అల్లూరు, జయంతి, దొడ్డదేవరపాడు, జుజ్జూరు గ్రామాల్లో తెలుగురైతు, తెలుగుయువత తోపాటు పార్టీ కార్యకర్తలు, బాణసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజేంద్ర, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, డీసీ చైర్మన్ దగ్గుల కేశవరెడ్డి, అల్లూరి పీహెచ్‌సీ చైర్మన్ దగ్గుల లక్ష్మీనారాయ ణరెడ్డి, జయంతి గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టిపల్లి గంగాధర్, నాయకుడు కర్నాటి మహేష్, నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, ఎంపీపీ జయ పాల్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపురాజు, జయంతి సర్పంచ్ గువ్వల సత్యనారాయణ, కొణతాలపల్లిలో నాయకుడు కొండ్రగుంట శ్రీనివాస కుమార్, కేపీ శర్మ, దొడ్డదేవరపాడు సర్పంచ్ బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, సొసైటి అధ్యక్షుడు జమ్ముల రవికుమార్, వెల్లంకిలో యర్రంరెడ్డి వెంకటేశ్వరరావు, చంద్ర సురేష్ పాల్గొన్నారు.

కంచికచర్ల రూరల్‌లో..

కంచికచర్లరూరల్ : నంద్యాల ఎన్నికలో జగన్ ధర్మానికి, న్యాయానికి ఓటు వేయాలన్నారని ప్రజలు అదేపని చేసి ధర్మం వైపు తమ ఓటు వేశారని, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మాగంటి పుల్లారావు, బత్తుల విజయమ్మ,వేమా వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్ , నన్నపనేని నరసింహారావు, మహమ్మద్ రఫీ, నంబూరి దుర్గారావు, విశ్వనాథం పాల్గొన్నారు.

చందర్లపాడులో టీడీపీ నేతల విజయోత్సవం

వీరులపాడులో దాములూరి మధు ఆధ్వర్యంలో

మొక్కలు నాటుతున్న ఈవో హేమలత

రామలింగేశ్వరస్వామి ఆలయంలో వనం మనం

నందిగామ: నందిగామ రామలింగేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో సోమవారం వనం, మనం కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన గన్నవరపు అప్పారావు స్వామివారికి సమర్పించిన భూమిలో గోశాలతో పాటు మారేడు చెట్లను, పలు రకాల పూల చెట్లను ఈవో హేమలత నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోశాలతో పాటు దాతలు ఇచ్చిన స్థలంలో స్వామివారికి అర్చన కోసం పలు రకాల చెట్లను నాటి పోషణ చేస్తామని చెప్పారు. దాతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు బాలకృష్ణశాస్త్రి, వైఎస్ఆర్‌కె శర్మ, పి. సుబ్బారావు, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ లగడపాటి పుష్పరేణి

పంట కుంట పనులు ప్రారంభం

నందిగామరూరల్: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పంట కుంటల నిర్మాణం చేపడుతుందని జొన్నలగడ్డ సర్పంచ్ లగడపాటి పుష్పరేణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జొన్నలగడ్డ పంట పొలాల్లో పది పంట కుంటల ఏర్పాటు పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో 34 పంట కుంటలు ఉన్నాయని, కలెక్టర్ లక్ష్మీకాంతం కోరిక మేరకు మరో పది పంట కుంటల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతు పొలాల్లో కుంటలు తీయాలని కోరారు. దీని వల్ల భూగర్భజాలలు పెరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు లగడపాటి బాబి, ఉప సర్పంచ్ వేమూరి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు ఎమ్మెల్యే నివాళి

నందిగామ: నందిగామ మాజీ సర్పంచ్ అమరనేని జ్యోతి పితృ వియోగానికి గురయ్యారు. ఆమె తండ్రి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్ర శేఖర్ సోమవారం ఉదయం కన్నుమూశారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చంద్రశేఖర్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, రాటకొండ మల్లిఖార్జునరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, కౌన్సిలర్లు, విద్యాసంస్థల అధినేతలు సందర్శించి నివాళులర్పించారు. జ్యోతితో పాటు ఆమె సోదరుడు వెంకయ్య చౌదరిని పరామర్శించారు.

అధ్వానంగా రైతు బజార్ రోడ్లు

నందిగామ: నందిగామ రైతు బజార్ వద్ద రోడ్లు బురదకయ్యలుగా మారాయి. నిత్యం రైతు బజార్‌కు వచ్చే వందలాది మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రైతు బజార్ నిర్మాణ పనులలో భాగంగా రవాణా వాహనాలు పెద్దఎత్తున తిరగడంతో చుట్టుపక్కల గుంటలు పడ్డాయి. దీనికి తోడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల గుంటలలో నీరు చేరడంతో పాటు బురదకయ్యగా మారింది. వినియోగదారులతో పాటు రైతుబజార్‌కు కూరగాయలు తీసుకువచ్చే రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు రైతుబజార్‌కు రాలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు ఈబురదలో జారి పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా రైతుబజార్ అధికారులు, ఏఎంసీ పాలకవర్గం స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. తక్షణం గ్రావెల్ పర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

బురదకయ్యగా మారిన రోడ్లు

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నందిగామ: అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు బహళ అంతస్థు భవనాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నందిగామ ఫైర్ సిబ్బంది ప్రదర్శన ద్వారా వివరించారు. సోమవారం రైతుపేటలోని విష్ణుప్రియ బహుళ అంతస్థు భవనంలో ఫైర్ అధికారి భాస్కరరావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు గ్యాస్ లీకైనప్పుడు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకైనప్పుడు చేపట్టాల్సిన చర్యల గురించి వివరిస్తున్న సిబ్బంది

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : అర్జున్‌రెడ్డి
విజయ : వీఐపీ-2
మయూరి : వివేకం
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : వివేకం
స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	27 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	27 వరకు	275238	9848824365

చెత్తాచెదారంతో పెండ్యాల ప్రధాన రహదారిలోని డ్రెయిన్

సిమెంట్‌రోడ్డుపై గ్రామస్థులు తోలుకున్న గ్రావెల్

వ్యర్థాలతో బావి నీరు

పెండ్యాలలో మౌలిక సదుపాయాల లేమి

● పారిశుధ్యం అధ్వానం
● ప్రత్యేకాధికారులకు పట్టదు

కంచికచర్లరూరల్ : పెండ్యాల గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. పెండ్యాల గ్రామం ప్రత్యేక అధికారుల పాలనలో సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గ్రామ కార్యదర్శి తమకు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆరు వేల జనాభా కలిగిన పెండ్యాల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాన్ని ఎస్సీ కేటగిరీకి నిర్దేశించగా, ఎస్సీలు లేకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. దీంతో ఇప్పటి వరకు సర్పంచ్ ఎన్నిక జరగలేదు. మండల ప్రత్యేక అధికారుల పరిపాలనలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. పెండ్యాల ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రెయిన్లలో చెత్త పేరుకు పోవడంతో తీవ్ర దుర్గంధం వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు వారానికి ఒక్కసారి కూడా అందడం లేదని, వాడకానికి వినియోగించే శతాబ్దాల కాలం నాటి బావిలో బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదని గ్రామస్థులు తెలిపారు. బావిని దాదాపు 20 మోటార్‌లతో బీసీ కాలనీ వాసులు వినియోగిం చుకుంటున్నారు. బావిలో వ్యర్థ పదార్థాలు, మద్యం బాటిల్స్ పేరుకుపోయి పాకుడు పట్టి ఉందన్నారు బ్లీచింగ్ చల్లించాలని గ్రామస్థులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. బీసీ కాలనీలో రోడ్లు మురుగునీరు చేరి నడవడానికి వీలులేక అవస్థలు పడుతున్నామని అన్నారు. వందమంది గ్రామస్థులు సొంత నిధులను వెచ్చించి సిమెంట్ రోడ్డుపై అడుగున్నర ఎత్తులో గ్రావెల్ తోలుకుని రాకపోకలు సాగిస్తున్నామన్నారు. తమ సమస్యలను పరిష్క రించాల్సిందిగా గ్రామస్థులు కోరుతున్నారు.

గ్రామ కార్యదర్శి నానిబాబును వివరణ కోరగా ఎప్ప టికప్పుడు వ్యర్థాలను, చెత్తను తొలగిస్తున్నా మన్నారు. గ్రామంలో ఎక్కడా పారిశుధ్యం లోపించలేదని, తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

అధికారులే బాధ్యత వహించాలి

బావిలో బ్లీచింగ్ చల్లాలని కార్యదర్శి చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదు. అనారోగ్యానికి గురైతే అధికారులే బాధ్యత వహించాలి.

-నాగరాజు

సత్కారం

నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చిరుమామిళ్ల శ్రీనివాసరావును ముఠా కార్మికుల సంఘం నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఠా కార్మిక సంఘం నాయకులు నరసింహారావు, వెంకటేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు. (నందిగామ)

బెల్టుషాపు నిర్వాహకులకు రిమాండ్

కంచికచర్లరూరల్ : బెల్టుషాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం నిల్వ చేస్తున్న ఇద్దరికి 15రోజులు రిమాండ్ విధించినట్లు ఎక్సైజ్ సీఐ ఆర్.వి.రామశివ సోమవారం తెలిపారు. వీరులపాడు మండలం చౌట్లుపల్లి గ్రామానికి చెందిన చెరుకుమల్లి జ్యోతి, కంచికచర్ల మండలం మోగులూరు గ్రామానికి చెందిన పల్లెపోగు ఏసు నివాసాలలో పది మద్యం బాటిల్స్‌ను గుర్తించి కేసులు నమోదు చేసి నందిగామ కోర్టులో హాజరుపరచగా 15 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు సీఐ రామశివ తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే వారి సమాచారాన్ని తెలియజేయాలని గ్రామస్తులను కోరారు.

మీకోసంలో 78 అర్జీలు

కంచికచర్లరూరల్ : మీ కోసం కార్యక్రమంలో 78 అర్జీలు అందాయని ఎంపీడీవో వై.పి. రెడ్డి సోమవారం తెలిపారు. నివేశన స్థలాల కోసం 38, హౌసింగ్‌కు ఐదు, రేషన్‌కార్డుల కోసం ఆరు, జాతీయ కుటుంబ సంక్షేమ పథకం కోసం 16, పింఛన్ కోసం 12 అర్జీలు అందాయని తెలిపారు.

నందిగామ మండలంలో

నందిగామరూరల్ : మీకోసం కార్యక్రమంలో సోమవారం ఏడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. రేషన్, పింఛన్ కోసం పది, హౌసింగ్ కోసం ఒక దరఖాస్తు వచ్చిందని ఆయన చెప్పారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	31	32
వంగ	24	24
బెండ	12	13
పచ్చిమిర్చి	20	20
బజ్జీ మిర్చి	22	22
కాకర	12	11
బీర	14	14
కాలిఫ్లవర్	19	19
క్యాబేజి	18	19
క్యారెట్	45	45
దొండ	18	17
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	20	21
గోరు చిక్కుళ్లు	20	20
దోస	12	10
సొరకాయ	10	10
అరటికాయ	10	8
చామ దుంప	26	25
మునగకాయ	5	5
కంద	25	25
బీట్‌రూట్	26	22
కీరదోస	20	18
బీన్స్	52	55
కాప్సికం	42	46
చిలకడ దుంప	26	28

మిక్‌లో జాతీయ స్థాయి కార్యశాల

కంచికచర్ల : స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభించినట్లు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎం.శ్రీనివాసరావు చెప్పారు. మొదటిరోజు సోమవారం ఆంధ్రా యూనివర్శిటీ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ రాంజి ఫైనేట్ ఎలిమెంట్ ఎనాలసిస్ ఆఫ్ కాంపోజిట్ మెటీయల్స్ అనే అంశంపై అవగాహన కలిగించారు. ప్రొఫెసర్ జి. రాజేష్ ఫ్యాబ్రికేషన్ ఆఫ్ కంప్లీట్స్ బయో డెగ్రాడబుల్ కాంపోజి మెటీరియల్స్ అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్‌బాబు, ప్రోగ్రామింగ్ సమన్వయకర్త కె.శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు.

సహాయనిధి మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

నందిగామ : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు వెచ్చిస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాలను సోమవారం ఆమె లబ్ధిదారులకు అందజేశారు. నందిగామకు చెందిన చల్లా నరసమ్మకు 1.10 లక్షలు, షేక్ బడేమియాకు రూ.48 వేలు మంజూరు కాగా, పత్రాలను అందించారు. ఏఎంసీ చైర్మన్ చిరు మామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, చిరుమామిళ్ల మీరయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్‌లను అందజేస్తున్న గ్రామ సర్పంచ్ విశ్రాంతమ్మ

సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కంచికచర్లరూరల్ : దాతలు అందిస్తున్న సహాయాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించాలని సర్పంచ్ బంకా విశ్రాంతమ్మ, న్యాయవాది బండి మల్లికార్జునరావు సూచించారు. మోగులూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బండి వాసు 90 స్టీల్ ప్లేట్‌లను అందజేశారు. మాజీ సర్పంచ్ ఎస్.కె.హుస్సేన్, ఎస్ఎంసీ చైర్మన్ బంకా రమేష్, హెచ్ఎం విజయలక్ష్మీ, బండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్లు

మిర్చికి అత్యధికంగా రూ.8200 ధర

నందిగామ : నందిగామ మార్కెట్ యార్డులో సోమవారం మిర్చికి రూ.8200 ధర లభించింది. రైతులు 3500 టిక్కీల మిర్చిని తీసుకువచ్చారు. వీటిలో అత్యధికంగా రూ.8200 ధర, అత్యల్పంగా రూ.3500 ధర లభించింది. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, వర్షాలు పడినా రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు నిర్భయంగా మిర్చిని యార్డుకు తీసుకు రావచ్చని తెలిపారు. యార్డు డైరెక్టర్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 11620

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 22663

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11620

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) H = μ_0[B +M] బి) M = μ_0[B +H]
సి) B = μ_0[H +M] డి) B - M = μ_0H
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధ్రువాన్ని ఉంచాల్సిన భూమి ధ్రువం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్వర్ణ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో------
ఎ) అయస్కాంత ద్వి ధ్రువాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధ్రువాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధ్రువాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటీ డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) B = (μ_0 /4π)(2M/ d^3)
బి) B = (μ_0 /2π)(M/ d^3)
సి) B = (μ_0 /2π)(2M/ d^3)
డి) B = (μ_0 /4π)(M/ d^3)
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్పర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) 4π x 10^{-7} బి) 4π x 10^{7}
సి) 2π x 10^{-7} డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటీ డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) H = I + V బి) $H^2 = I^2 + V^2$

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధ్రువం, మరో అయస్కాంత ధ్రువాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధ్రువసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధ్రువం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధ్రువం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధ్రువం ధ్రువసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) 1/ 10^{4} ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) F = (μ/4π) (m_1 m_2/r^2)
బి) F = (μ_0/4π) (m_1 m_2/r^2)
సి) (4π/μ) (m_1 m_2/r^2)
డి) F = m_1 m_2/r^2
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధ్రువం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధ్రువాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25 x 10^{-4} టెస్లా బి) 0.39 x 10^{-4} టెస్లా
సి) 0.29 x 10^{-4} టెస్లా డి) 0.35 x 10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధ్రువసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధ్రువాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధ్రువం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) M = 390 d^3 ఆంపియర్ - మీటర్^{2}
బి) M = 250 d^3 ఆంపియర్ - మీటర్^{2}
సి) M = 210 d^3 ఆంపియర్ - మీటర్^{2}
డి) M = 195 d^3 ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = --------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధ్రువాల ధ్రువసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,120 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,714 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

స్టీల్ గ్లాసుల పంపిణీ

జగ్గయ్యపేట: దుర్గాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనంత వరపు రాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం కొడుకు, కోడలు విశ్వనాథ్, శ్రీదుర్గ దంపతులు స్టీల్ గ్లాసులను సోమవారం పంపిణీ చేశారు. దాతలను ఎంఈవో రవీంద్ర, స్కూల్ హెచ్‌ఎం ఎన్‌ఆర్‌పీస్ రెడ్డి, టీచర్ భారతిలు అభినందించారు.

మిలీనియం మార్చ్‌లో ఉద్యోగులు పాల్గొనాలి

జగ్గయ్యపేట:సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన మిలీనియం మార్చ్‌కు ఓపీఎస్ ఉద్యోగులు మద్దతుగా పాల్గొనాలని జిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం కౌన్సిలర్ టీఎల్ నరసింహారావు కోరారు. స్థానిక రెవెన్యూ, అగ్నిమాపక శాఖల కార్యాలయంలో సోమవారం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1న జరిగే మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు లక్ష్యంగా జరిగే ఆందోళనకు ఇతర ఉద్యోగులు మద్దతుగా రావాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను డీటీ కొండలరావు, వీఆర్వోల సంఘం రాష్ట్ర నేతలు నారాయణరావు, ఆర్.శ్రీనివాసరావు ఇతరులతో కలిసి విడుదల చేశారు.

పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల కన్వీనర్‌గా తిరుపతిరావు

జగ్గయ్యపేట: పశ్చిమ కృష్ణా సైకాలజిస్టుల అసోసియేషన్ కన్వీనర్‌గా స్థానిక విశ్వభారతి కళాశాల అధ్యాపకులు, న్యాయవాది జె.తిరుపతిరావును రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు నియమించారు. విజయవాడలో జరిగిన సమావేశంలో తిరుపతిరావుకు నియామక పత్రం అందజేశారు. సైకాలజితో సమాజాభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరారు. విశ్వబారతి జూనియర్ కాలేజిలో జరిగిన కార్యక్రమంలో పలువురు బీసీ నేతలతో కలిసి ఎస్సై ప్రియకుమార్ అభినందించారు. ఎం.రాంబాబుగౌడ్, పద్మా, శివయ్య, బాపిరాజు, రాఘవాచారి, దేవరకొండ శ్రీను పాల్గొన్నారు.

‘పేట’ వీఆర్వోల అధ్యక్షుడిగా కిశోర్

జగ్గయ్యపేట: మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా మల్కాపురం వీఆర్వో దారం కిశోర్ ఎన్నికయ్యారు. స్థానిక వీఆర్వోల భవన్‌లో జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా టి.బాబురావు, కోశాధికారిగా ఏ.ఏసోబులు ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకులుగా వీఆర్వోల అసోసియేషన్ రాష్ట్రనేతలు ఆర్.శ్రీనివాసరావు, రాంబాబులు వ్యవహరించారు. తహసీల్దార్ డి.చంద్రశేఖర్, డీటీలు కొండలరావు, మనోహర్‌లు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

నంద్యాల బాటలోనే కాకినాడ: తాతయ్య

జగ్గయ్యపేట: నంద్యాలలో ప్రజలను ఎంత రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూసిన విజ్ఞతతో ఓటు చేసి ప్రజలు గెలిపించారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. కాకినాడ నుంచి తాతయ్య స్థానిక విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడారు. నంద్యాల విజయం జగన్ అహంపై ప్రజలు కొట్టిన చెంపదెబ్బగా వ్యాఖ్యానించారు. నంద్యాలలో తాను ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే పార్టీ పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని, విజయం ఖాయమని తెలిసిందన్నారు. నంద్యాల విజయంలో తనకు పాలుపంచుకునే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు, పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడలోను పార్టీ బంపర్ మెజార్టీతో కార్పొరేషన్ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధే గెలిపించింది: సునీత

చంద్రబాబు చేసిన అభివృద్ధే నంద్యాలలో పార్టీని గెలిపించిందని జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జగన్ కల్లబొల్లి మాటలు ప్రజలు విశ్వసించ లేదని, నంద్యాల ప్రజలు రాజకీయ పరిణితికి పార్టీ గెలుపు నిదర్శనమన్నారు.

అవకాశ వాద రాజకీయాలకు చెల్లుచీటి: ముల్లంగి

నంద్యాల విజయం శిల్పా బ్రదర్స్ వంటి అవకాశ వాద రాజకీయ నేతలకు గుణపాఠం అని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి అన్నారు. జగన్ సీఎంపై చేసిన కాల్చాలి, నిలదీయాలి అన్న వ్యాఖ్యలను ప్రజలను ఎంత ఏవగించుకున్నారో ఫలితం తేట తెల్లం చేసిందన్నారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: చారుగుండ్ల కొండా

నంద్యాలలో పార్టీ విజయంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించారని రాష్ట్ర ఆర్యవైశ్య వర్తక వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చారుగుండ్ల కొండా అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. కాకినాడలోను ఆర్య వైశ్యులు టీడీపీకి మద్దతు ఇస్తారని ఆయన తెలిపారు.

కన్నుల పండువగా గణేష్ ఉత్సవాలు

విరజాజి వినాయకుడు

మక్కపేట నుంచి నిమజ్జనానికి తరలివెళుతున్న భక్తులు

లింగగూడెంలో ....

జగ్గయ్యపేట:పట్టణంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామిని విరజాజి పూలతో అలంకరించారు. షరాబు వర్తకసంఘం సభ్యులు పాల్గొనగా అర్చకులు టీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

అలరిస్తున్న కాణిపాకం వినాయకుడు

స్థానిక ఆర్టీసి డిపో సెంటర్‌లో కాణిపాకం వినాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులు నవరాత్రులు నిర్వహిస్తున్నారు.

వాసవీ లైబ్రరి వీధిలో విశేషంగా నవరాత్రులు

స్థానిక వాసవీ లైబ్రరి వీధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్, ఆ వీధి వ్యాపారులు సంయుక్తంగా గత రెండు దశాబ్దాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు ఐకమత్యంతో, సంప్రదాయబద్ధంగా ఉత్సవాలను జరుపుతున్నారు. వినాయక మండపాల్లో అన్నసంతర్పణకు పట్టణంలో శ్రీకారం చుట్టింది ఈ వ్యాపారులే. మంగళవారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు.

- **వత్సవాయి:** గ్రామాల్లో, వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ముక్త్యాల వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు బారులు తీరారు. ఆయా గ్రామాల నుంచి ట్రాక్టర్లపై విగ్రహాలను ఏర్పాటు చేసి పురవీధుల మీదుగా మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. మక్కపేట, పోచవరం తదితర గ్రామాల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
- **పెనుగంచిప్రోలు:** మండలంలోని లింగగూడెంలో ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మూడు రోజులపాటు పూజలందుకున్న వినాయకుడిని సోమవారం మునేటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏనుగుల ధర్మారెడ్డి, బక్కా వెంకటరెడ్డి, బరిగల వెంకట్రామయ్య, బరిగల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గణనాథుడిని స్థానిక మునేటిలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.
- **జగ్గయ్యపేటరూరల్:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసుకున్న విగ్రహాలకు సోమవారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. రావిరాల గ్రామంలో చిరుమామిళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామోత్సవాన్ని నిర్వహించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

వేదాద్రిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

నంద్యాలలో ఓడింది ప్రజాస్వామ్యం

◆ **నైతిక విజయం వైసీపీదే** ◆ **ఉదయభాను స్పందన**

జగ్గయ్యపేట: నంద్యాలలో డబ్బు, అధికారంతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని, నైతిక విజయం తమదేనని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను అన్నారు. తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించిన 21 మంది తమ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి ఎన్నికల్లో విజయం సాధించాలని చంద్రబాబుకు సవాల్ చేశారు. నంద్యాల ఓటమిపై ఉదయభాను తన కార్యాలయంలో స్పందించారు. ఓటర్లకు పింఛన్లు, ఇళ్లు, కార్డులు ఇస్తామని ప్రలోభ పెట్టారని, మాట వినకుంటే రద్దు చేస్తామని బెదిరించారని ఆరోపించారు. నంద్యాలలో ఓడింది వైసీపీ కాదని, ప్రజాస్వామ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు అంతా నంద్యాలలోనే మకాం వేసి, పోలీసులతో డబ్బులు పంచి పెట్టించారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వందల కోట్ల హామీలను గుప్పించిందని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నా, ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్, జిల్లా వైసీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నంబూరి రవి, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉదయభాను తదితరులు

నంద్యాలలో టీడీపీ విజయం

◆ **నవ్యాంధ్రకు శుభపరిణామం**
◆ **టీడీపీ సమన్వయకమిటీ సభ్యుడు చినబాబు**

జగ్గయ్యపేటలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న చినబాబు, కార్యకర్తలు

జగ్గయ్యపేట: నంద్యాల విజయం నవ్యాంధ్రకు శుభపరిణామమని నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం చినబాబు అన్నారు. నంద్యాల టీడీపీ విజయం సాధించిన సందర్భంగా చినబాబు ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. తాతయ్య ఇంటి వద్ద నుంచి మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఇంటి వరకు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెట్టెంకు స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతు నంద్యాలలో పార్టీ విజయాన్ని కాంక్షిస్తు తాతయ్య ఎన్నికల ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా నరసింహారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, మారేపల్లి శౌరి, షేక్ సత్తార్, యార్డు డైరెక్టర్ నూకల బాలకృష్ణ, బాలేసైదా, రాచర్ల సతీష్, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 25వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 25వ తేదీవరకు గ్యాస్ బుక్చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు - నేనే మంత్రి

తిరుమల - వివేకం

సత్యనారాయణ - అర్జున్‌రెడ్డి

మినీసత్యనారాయణ - జై జానకి నాయక

మీకోసం అర్జీలను స్వీకరిస్తున్న ఆర్డీవో సిహెచ్.రంగయ్య

మీకోసంలో తొమ్మిది అర్జీలు

నూజివీడు : మీకోసంలో సోమవారం తొమ్మిది అర్జీలు అందినట్లు ఆర్డీవో సిహెచ్.రంగయ్య తెలిపారు. రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరుకు చెందిన డి.గంగాధర్‌రావుకు 1983లో ఆర్.ఎస్.నంబర్ 360-6లో 60 సెంట్లు, 7లో 60 సెంట్లు, 8లో 68 సెంట్లుభూమికి ప ట్టాలివ్వగా గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో సాగు చేసుకోలేక పోవడంతో పక్కనే ఉన్న వీరయ్య, రాములు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. ముసునూరు మండలం లోపూడికి చెందిన కోటగిరి వేణు గోపాలరావు,శేషగిరిరావు, ప్రమీలాకుమారి తదితరులకు వెలగల చెరువు కింద భూములు ఉన్నాయని, ఫీడర్ చానళ్ళను కొందరు పూడ్చి నీరు రాకుండా చేశారని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. డీపీవో బాలయోగి, ఉద్యానవన అధికారి కె. అజయ్‌బాబు, సీడీపీవో మంగమ్మ, వైద్యాధికారిణి కె.జె.వి.కుమారి, సహకార అధికారి శైలజ, ఐకేపి ఏరియా కో ఆర్డినేటర్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హరియాతండా ఉపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

నూజివీడు రూరల్ : హరియాతండా ఎంపీయూపీ పాఠశాల నుంచి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు జె.వెంకటేశ్వరరావు, డి.కోటేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఎం.జయలక్ష్మి, ఇ.అనితలతో పాటు ఓగిరాల తండా ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయుడు పి.వి. శ్రీనివాసరావులను సోమవారం వెంకటాయపాలెం సర్పంచ్ బాణావతు గోప్యా, వైస్ ప్రెసిడెంట్ పి.సువార్త ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.డి.సమర్పణరావు, సిబ్బంది రజినీకుమారి, మణికుమారి, విజయకుమారి, రాజ్యలక్ష్మి, శంకర్‌రావు, మురళీ, శ్రీలక్ష్మి, హేమలత, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్‌లో నూజివీడు విద్యార్థుల ప్రతిభ

నూజివీడు టౌన్ : కృష్ణా వర్సిటీ డిగ్రీ ద్వితీయ సెమిస్టర్ ఫలితాల్లో నూజివీడు విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. శారదా కళాశాల బిఎస్సీ విద్యార్థులు కె.సౌజన్య 381 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్ సాధించగా మౌనిక 373తో ద్వితీయ స్థానం, బీకాంలో బి.ఎన్.వి.ఎస్ సాయి విద్య 256 మార్కులతో బీకాం జనరల్లో పి.నాగరమ్య 258 మార్కులతో టౌన్‌ఫస్ట్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.సంతోష్ తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కె.శంకర్‌రావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నూజివీడు సిద్ధార్థలో

సిద్దార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభచూపినట్లు ప్రిన్సిపాల్ ఎమ్డీ ఇద్రిస్ తెలిపారు. బీఎస్సీ సీబీజడ్ గ్రూపులో విజయశ్రీ 409 మార్కు లు, ఎంపీసీ గ్రూపులో సిహెచ్ లావణ్య 383 మార్కులు, ఎంపీసీఎస్ గ్రూపులో సిహెచ్ అపర్ణ 344 మార్కులు, ఎంఎస్‌సిఎస్ గ్రూపులో బి.రేణుక 315 మార్కులు, బీకాం కంప్యూటర్స్‌లో షేక్ బాజితున్ 254 మార్కులతో ఉత్తమఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ ఇద్రిస్ తెలిపారు. విద్యార్థులను కళా శాల ఛైర్మన్ మేడా మోహన్‌రావు, కర స్పాండెంట్ ఎం.సత్యనారాయణ, డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు తదితరులు అభినందించారు.

చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పేదల ధర్నా

ముసునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ధర్నా

సాగు భూములకు పట్టాలివ్వాలని ధర్నా

సోమవరంలో

చాట్రాయి : సోమవరం గ్రామంలో పేదలు ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో సాగుదారులు చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా సోమవారం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు మాట్లాడుతూ పేద సాగుదారులకు పట్టాలు ఇవ్వడానికి అటవీ చట్టాలు అనుమతించడం లేదని చెబుతున్న అధికారులు భూ స్వాములు కబ్జా చేసిన భూములకు పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. భూస్వాములు ఆక్రమించిన అటవీభూములను స్వాధీ నం చేసుకుని పేదలకు పంచాలని, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీసంఘం నాయకులు బూతం మారయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర రావు, నాగరాజు పాల్గొన్నారు.

రమణక్కపేట పేదలు

ముసునూరు : రమణక్కపేటలో ఎన్నో ఏళ్ళుగా పేదలు సాగు చేసుకుంటున్న అటవీ, బంజరు భూములకు సాగుహక్కుకల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పేదలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ రమణక్కపేటలో ఆర్.ఎస్ నంబర్ 4-33లో 490.64 సెంట్లు 1-1లో 522.66 సెంట్లు భూమి ఉండగా, కేవలం 544 ఎకరాలు నెం.4 నోటిఫికేషన్ చేశారన్నారు. ఈ భూములను గత 70 ఏళ్ళుగా సాగుచేస్తున్న పేదలకు సాగుహక్కుకూడా రికార్డు చేయకుండా రెవెన్యూ, ఫారెస్ట్ యంత్రాంగం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే నోటిఫికేషన్ రద్దు చేసి పేదలు సాగు చేస్తున్న భూములకు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మీ ఇంటికి మీభూమి గ్రామసభలో ఈ సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా ఆయన స్వయంగా సాగుదారుల భూములను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. త్వరితగతిన పేదల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఐప్వా నాయకురాలు పి.కళావతి, సాయిల శ్రీనివాసరావు, పందెర్ల వెంకన్న, వట్లూరి కోటిలింగం, చందమాల ఇస్మాయేలు, దాసరి శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు భూమిలో ఆక్రమణల తొలగింపు

ముసునూరు : చెక్కపల్లిలోని రైతు భూమి ఆక్రమించుకుని వేసుకున్న గుడిసెలను కోర్టు ఆదేశాలతో సోమవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు తొలగించారు. చెక్కపల్లి గ్రామానికి చెందిన పంతం తులసీ రత్నానికి చెందిన ఆర్.ఎస్.328లో 4 ఎకరాల 22 సెంట్ల భూమి ఉంది. గత నాలుగేళ్ల క్రితం స్థానికులు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారు. తులసీ రత్నం కోర్టును ఆశ్రయించడంతో 2015లో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి తహసీల్దార్ డి.వనజాక్షి కోర్టు ఆదేశాల మేరకు సర్వే చేసి ఆ భూమి తులసీ రత్నంకు చెందినదిగా నిర్ధారించారు. కోర్టు ఆదేశాల మేరకు తహసీల్దార్ కె.బి.సీతారామ్, ఎస్సై కె.శివనారాయణ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించారు. అర్హులైన నిరుపేదలకు ప్రత్నామ్నాయంగా స్థలాన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ఐ మరియన్న, రెవెన్యూ వీఆర్వోలు, ఏఎస్సై ఫ్రాన్సిస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న వారితో ముద్దరబోయిన

11 మందికి సీఎం సహాయం

నూజివీడు : నిరుపేదలకు వైద్య సాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు.

పట్టణంలోని 11 మందికి మం జూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. నూజి వీడుకు చెం దిన వంగల దేవిశరత్ చంద్రకు రూ.38వేలు, సింగళ్ళ నరసింహారావుకు రూ.85 వేలు, షేక్ హసన్‌కు రూ.25వేలు, శనిపురపు సత్య నారాయణకు రూ.26వేలు, రామిశెట్టి నిర్మలా దేవికి రూ.70 వేలు, ఎం.పుష్పావతికి రూ.30 వేలు, నాయుడు వెంకటేశ్వ రరావుకు రూ.60 వేలు, ముసునూరు జగదీష్‌కు రూ.15వేలు, కస్తూరి మురహరికి రూ.46వేలు, వేముల మోషేకు రూ.50వేలు, కోడేటి కల్యాణ్ కు రూ.20 వేలు మొత్తం రూ.4.67 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరకూరి దుర్గాప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు లాయర్ కుమార్, కృష్ణంరాజు, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, సత్యప్రకాష్, నాగమణి, దేరంగుల పద్మావతి, కందుల సత్య నారాయణ, సమన్వయ కమిటీ సభ్యులు టి.సత్యనారాయణ, జగదీష్, భాస్కర్, గోగినేని మధు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 9985402464

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 9985411773

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 11626

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 23	పచ్చిమిర్చి - రూ.22	కంద - రూ.28
బెండ - రూ. 12	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28
బీర - రూ.17	చామదుంప - రూ.29	దొండ - రూ.22
కాకర - రూ.12	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.37	దోస - రూ.15	చిక్కుడు - రూ.28
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

షాపు వేలం 31న

విస్సన్నపేట : పుట్రేల మారెమ్మ దేవస్థానానికి చెందిన ఐదో నెంబరు షాపు రెండేళ్ల లీజుకు 31న వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టి.వీరస్వామి తెలిపారు. పూజా సామాగ్రి ఏర్పాటుకు లీజుకు ఇస్తామన్నారు.

నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో

చనుబండలో

ముసునూరులో

టీడీపీ నంద్యాల సంబరాలు

నూజివీడు : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంతో కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం నూజివీడు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలను పంపిణీ చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంక టేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దుర్గాప్రసాద్, జిలా ఎస్టీ సెల్ అధ్యక్షులు భద్రు, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కుమార్, కృష్ణంరాజు, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, సత్యప్రకాష్, సత్య నారాయణ, టి.సత్యం, వల్లభనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ ఆధ్వర్యంలో

నూజివీడు మండల టీడీపీ అధ్యక్షుడు పొట్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక ద్వారకా సెంటర్లో బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచారు. మండల టీడీపీ అధ్యక్షుడు పొట్లూరి సత్యనారాయణ, మొర్సపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు పొట్లూరి శాంతికుమార్ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : మండలంలో టీడీపీ శ్రేణులు విజయోత్సవం జరుపుకున్నారు. ముక్కొల్లుపాడు, రావిచర్ల, అన్నవరం, మీర్జాపురం, పల్లెర్లమూడి, ఎంఎన్‌పాలెం తదితర గ్రామాల్లో కేక్‌లను కట్ చేసి పంచారు. బైక్‌ర్యాలీలు నిర్వహించారు.

చాట్రాయి మండలంలో

మండలంలో టీడీపీ శ్రేణులు సం బరాలు జరిపారు. చాట్రాయి, చనుబండ, సూరం పాలెం, పోలవరం, చీపురుగూడెం తదితర గ్రామాల్లో బాణ సంచాకాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బొట్టురామచంద్రరావు, మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మరిడి వెంక టేశ్వరరావు, మండల టీడీపీ ప్రచార కార్యదర్శి నక్కా రాము తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు. కోట జోషి, అంబటి సత్యనారాయణ, కందుల కృష్ణ, కొత్త గుండ్ల విశ్వనాథ్, పరసా శ్రీనివాసరావు, చీకటి చెన్నారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసునూరు మండలంలో

మండలంలోని టీడీపీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గద్దె రఘుబాబు ఆధ్వర్యంలో గుడిపాడు నుంచి వేల్పుచర్ల వరకు 100 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ముసునూరు మెయిన్ సెంటర్లో ఎంపీపీ మల్లిపెద్ది విజయ, మధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షులు రాధాకృష్ణ, మండల కాపు సమాఖ్య అధ్యక్షులు చలమలశెట్టి గిరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు రంగు వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్, లక్క పాము కాంతారావు, కార్యకర్తలు, నాయకులుపాల్గొన్నారు

ఆగిరిపల్లి మండలంలో

మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాల్లో టపాకాయలు కాల్చి సందడి చేశారు. ఈదరలో వార్డుసభ్యుడు దొండపాటి రామయ్య ఆధ్వర్యంలో గ్రామ స్థులకు స్వీట్లు పంచి పెట్టగా ఆగిరిపల్లి, నూ గొండపల్లి గ్రామాల్లో నూగొం డపల్లి ఎంపీటీసీ సభ్యుడు మల్లవల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టారు.

విస్సన్నపేట మండలంలో

మండల టీడీపీ అధ్యక్షులు నెక్కళపు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కృష్ణమోహన్ (చిట్టిబాబు), పట్టణ టీడీపీ అధ్యక్షులు రాధాకృష్ణ, నాయకులు రామారావు, మాధవరావు, కొంగల శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ నాదెండ్ల చెన్నకేశవరావు (కేశబాబు) తదితరులు విజయోత్సవం నిర్వహించారు. పుట్రేలలో సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచారు.

బెట్టింగ్ సొమ్ముతో తెలుగు తమ్ముళ్లు కళకళ

నూజివీడు : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై నాయకులు, కార్యకర్తలు లక్షల రూపాయలు పందెం వేసి గెలుపొందారు. విజయోత్సవంతో తెలుగుతమ్ముళ్ల ర్యాలీలు, విందులు ఏర్పాటు చేశారు. సుమారు రూ.3 కోట్లు పందెం రూపంలో చేతులు మారినట్లు తెలుస్తోంది. ఆదివారం రాత్రి కూడా పలువురు వైసీపీ, టీడీపీ అభిమానులు ఫోన్‌లు చేసి మరీ పందాలు కట్టారు. వైసీపీ గెలిస్తే రూపాయికి రూపాయిన్నర, టీడీపీ గెలిస్తే రూపాయికి రూపాయి ఇచ్చేలా పందాలు సాగాయి.

వేదపాఠశాలలో బాలికల కూచిపూడి నృత్యం

అలరించిన కూచిపూడి నృత్యం

ఆగిరిపల్లి : శ్రీశోభనాద్రి లక్ష్మీ నరసింహ వేదపాఠశాలలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అలరించింది. విజయవాడకు చెందిన వేదాంతం పార్ధసారథి శిష్య బృందానికి చెందిన 30 మంది బాలికలు శివస్తుతి, అన్నమాచార్య కీర్తనలకు నర్తించారు. కూచిపూడి నాట్యం మహిళలను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల కార్యదర్శి సూరి శర్మ, సిబ్బంది, వేద విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

పాఠశాల కార్యదర్శికి చెక్కు అందజేస్తున్న రామ్‌ప్రసాద్

వేద పాఠశాలకు రూ.25 వేల వితరణ

ఆగిరిపల్లి : శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేదపాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.25వేలు వితరణగా అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నం హిందు కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు జోష్యుల రామ్ ప్రసాద్ రూ.15వేలు, మచిలీపట్నం మున్సిపాల్టీ పూర్వ సూపరింటెండెంట్ ఆలపాటి జనార్ధనరావు రూ.10 వేలు అందజేశారు. పాఠశాల కార్యదర్శి సూరిశర్మకు రామ్‌ప్రసాద్ చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేశారు. అనంతరం జోష్యుల రామ్‌ప్రసాద్, సంధ్యా వందనం అంశాన్ని విద్యార్థులకు వివరించారు.

సీపీఎం ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళి

విద్యుత్ పోరాట అమరవీరులకు ఘననివాళి

విస్సన్నపేట : విద్యుత్ అమర వీరులకు సీపీఎం మండల కమిటీ సోమవారం ఘన నివాళులర్పించింది. పోరాటంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, కిషోర్ తదితరులకు విస్సన్నపేట గాంధీబొమ్మ సెంటర్లో సీపీఎం మండల కార్యదర్శి వి.నాగరాజు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సీపీఎం నాయకులు ఎం.జ్ఞానరత్నం, ఎస్ఎఫ్ఐ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రకాష్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురికి జైలు

నూజివీడు టౌన్ : మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురికి ఏడురోజుల జైలు విధించినట్లు పట్టణ ఎస్సై వెంకట్ కుమార్ తెలిపారు. ఈనెల 26,27 తేదీల్లో నూజివీడులో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై ఎనిమిది కేసులు నమోదు చేసి ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపర్చగా ఐదుగురికి రూ.2,500 చొప్పున అపరాధ రుసుం విధించగా, ముగ్గురికి ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై వెంకట్‌కుమార్ తెలిపారు.

చైతన్యంతో బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట

చాట్రాయి : తల్లిదండ్రులు, యువత చైతన్యవంతులయితే బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చని ఎమ్డీవో నాగేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం ప్లాన్ ఇంటర్నేషనల్ మహితా సంస్థ ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు నిరోధంపై అవగాహన సదస్సు జరిగింది. ఎమ్డీవో మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి, చెడులు తల్లిదండ్రులు పిల్లలకు తెలియచెప్పి వారికి విషయ పరిజ్ఞానం కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు ఎలా నిరోధించాలో తెలియ చెప్పాలన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలల అక్రమ రవాణాలో భారతదేశం రెండోస్థానంలో ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రసాద్, కాసా కో-ఆర్డినేటర్ వరకుమార్, మండల కో-ఆర్డినేటర్ సంధ్యా నాని, యువజన బాలల సంఘాల సభ్యులు, కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్డీవో

ఆగిరిపల్లిలో భారీ వర్షం

ఆగిరిపల్లి : ఆగిరిపల్లి పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఉరుములు, మెరుపులతో జోరువాన కురిసింది. వరితో పాటు మెట్టపైర్లకు కూడా ఈ వర్షం బాగా మేలు చేసింది. ఈ వర్షంతో కొన్ని ప్రాంతాల్లో రైతాంగం వరినాట్లకు సన్నద్ధమైంది. చెరువుల్లోకి కూడా నీరు చేరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

జడ్పీ పాఠశాల స్టాఫ్ కార్యదర్శిగా అనురాధ

ఆగిరిపల్లి : ఆగిరిపల్లి జడ్పీ పాఠశాల స్టాఫ్ కార్యదర్శిగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు బత్తుల అనురాధ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. పాఠశాలలో సోమవారం జరిగిన సమావేశంలో జాయింట్ సెక్రటరీగా జలసూత్రం వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. హెచ్ఎం కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమిష్టిగా పని చేసి టెన్త్‌లో నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు.

అంగన్‌వాడీలకు చిన్నసైజు కోడిగుడ్లు !

విస్సన్నపేట : అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్న కోడిగుడ్లను అందించటంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీని కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తులు కోళ్ళ ఫారాల్లో చిన్న సైజు కోడి గుడ్లను అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. 40 నుంచి 50 గ్రాములు బరువు ఉండా ల్సిన కోడిగుడ్లు 15 నుంచి 20 గ్రాముల బరువు మాత్రమే ఉన్నాయని పలువురు తెలిపారు. ఐసీడీఎస్ అధికారులు స్పందించి బరువు కలిగిన కోడిగుడ్లను సరఫరా చేసేలాగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే సదరు వ్యక్తి కాంట్రాక్టు రద్దు చేసి మరొకరికి అప్పగించాలని కోరుతున్నారు.

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-అర్జున్‌రెడ్డి
న్యూప్యాలెస్ - నేనేరాజు నేనే మంత్రి
శ్రీకృష్ణా - వివేకం
వెంకట్రామా - జయ జానకి నాయక

కార్పొరేషన్ల రుణాలకు ఆన్‌లైన్ సమస్య

పట్టణ పరిధిలో ఇంటర్వ్యూలకు హాజరైన వారి జాబితా ఆన్‌లైన్‌లో నమోదు కాక అవస్థలు

తిరువూరు: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు ఆన్‌లైన్ కష్టాలు ఎదురౌతున్నాయి. జిల్లా స్థాయిలో వివిధ మునిసిపాలిటీలలో ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులకు ఈ సమస్య తలెత్తడంతో రుణం అందటం ప్రశ్నార్థకంగా మారుతోంది. అర్బన్, రూరల్ ప్రాతిపదికన వివిధ కార్పొరేషన్ల రుణాలు కోరుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. పట్టణ పరిధిలో ఇంటర్వ్యూలకు హాజరైన వారి జాబితా ఆన్‌లైన్‌లో నమోదు కాక సిబ్బంది కుస్తీలు పడుతున్నారు. తిరువూరు పట్టణ పరిధిలో పలువురు దరఖాస్తు చేసుకోగా ఆన్‌లైన్‌లో వీరు రూరల్ ప్రాంతాలకు చెందిన వారుగా నమోదు కావడంతో పట్టణ పరిధిలోని జాబితాలో వీరి పేర్లు నమోదు కావటం లేదు. జిల్లాలోని 8 మునిసిపాలిటిలలో ఇదే సమస్య వస్తోందని తిరువూరు మునిసిపల్ సిబ్బంది పేర్కొంటున్నారు. తిరువూరు పట్టణంలో అభ్యర్థులు మునిసిపల్ కార్యాలయంలో, మండలంలోని అభ్యర్థులు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. తొలుత వీరు రుణం కోరుతూ మీసేవలో దరఖాస్తు చేసుకున్న సమయంలో పట్టణ పరిధిలోని వారు వార్డు నెంబరు వేయకపోవడంతో ఆ దరఖాస్తులు మండలం పరిధిలో నమోదు అయ్యాయి.

పట్టణ పరిధిలో మొత్తం 334 మంది దరఖాస్తులు అందించగా సాంకేతికపరమైన కారణంతో కేవలం 70 మంది దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్ కావడం గమనార్హం. జిల్లాలోని దాదాపు అన్ని మునిసిపాలిటిలలో ఈ సమస్య ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. ఆయా కార్పొరేషన్‌ల అధికారులు పట్టణం, మండలం పరిధిలో వచ్చిన దరఖాస్తుల్ని అర్బన్, రూరల్ లాగిన్ లోకి మార్పు చేస్తేనే తాము ఇంటర్వ్యూలు పూర్తి అయిన వారి వివరాలు ఆన్‌లైన్ చేయడం కుదురుతుందని మునిసిపల్ సిబ్బంది తెలిపారు. ఈనెల 28తో ఎంపికైన అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియకు చివరిరోజు. వివరాలు ఆన్‌లైన్ కాకపోవడంతో ఈ ఏడాది రుణం అందుతుందో లేదోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఒక వైపు ఇంటర్వ్యూలు జరుగుతుండగానే అభ్యర్థుల జాబితా ఆన్‌లైన్ చేయడం విశేషం.

టీడీపీ నంద్యాల విజయోత్సవాలు

గంపలగూడెంలో టీడీపీ కార్యకర్తల సంబరాలు

తిరువూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ అధిక్యతతో గెలుపొందటంతో పట్టణంలో టీడీపీ శ్రేణులు విజయోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం ఫ్యాక్టరీ సెంటర్‌లోని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఏఎంసీ చైర్మన్ తాళ్ళూరి రామారావు, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి భారీ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బొమ్మసాని మహేష్, మాజీ జడ్పీటీసీ గద్దె రమణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ సోమవరపు నరసింహారావు, కౌన్సిలర్లు యండ్రాతి మాధవి, షేక్ అబ్దుల్ హుస్సేన్, చింతలపాడు సొసైటీ అధ్యక్షుడు కారుమంచి సుబ్బారావు, బొబ్బా కుమార్, మోదుగు వెంకటేశ్వరరావు వెదురు వెంకటనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో...

గంపలగూడెం: నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంపై మండల పార్టీ ఆధ్వర్యంలో తోటమూల, గంపలగూడెం, ఉటుకూరు గ్రామాల్లో విజయోత్సవం నిర్వహించారు. తోటమూల రింగ్‌సెంటర్ నుంచి గంపలగూడెం గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు. గౌడబజారులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోటమూల రింగ్‌సెంటర్లో కేక్ కట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ళ వీరారెడ్డి, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల వెంకట కృష్ణారావు, వై.పుల్లయ్యచౌదరి, సీతారామప్రసాద్, కాజా రవికుమార్, సత్యంబాబు, జంగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోటమూల - చీమలపాడు రోడ్డు నిర్మాణం ప్రారంభించాలి

గంపలగూడెం: తోటమూల - చీమలపాడు నూతన ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలని తహసీల్దారు వై.వి.ప్రసన్నలక్ష్మికి మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. రహదారి విస్తరణకు టెండర్ ఖరారు అయి దాదాపు 2 నెలలు అవుతున్నా కాంట్రాక్టర్ పనులు ప్రారభించలేదని వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. నాయకులు వీరారెడ్డి, వెంకటేశ్వరరావు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆర్లపాడు - గంపలగూడెం: తెలుగుభాష వారోత్సవాలు పురస్కరించుకుని మండలంలోని ఆర్లపాడు జిల్లాపరిషత్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు తెలుగు పాఠ్యాంశాలకు సంబంధించి క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. విజేతలకు శ్రీనిధి జూనియర్ కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తిలో తెగుళ్లపై అవగాహన ఉండాలి

ఎ.కొండూరు: పత్తి సాగు చేస్తున్న రైతులు పంటపై వచ్చే తెగుళ్ళపై అవగాహన కలిగి ఉండాలని విజయవాడ రైతు శిక్షణా కేంద్రం ఏఓ పద్మజ అన్నారు. మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామంలో పత్తిపంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విత్తనశుద్ధి దగ్గర నుంచి పంటపై వచ్చే తెగుళ్ళపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా పత్తిపంటలో కాయతొలుచు పురుగు, ఎండుతెగులు నష్టపరుస్తాయని ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సూచనల మేరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే దిగుబడులు సాధించవచ్చునన్నారు. తిరువూరు ఏడీఏ వెంకటేశ్వరరావు, ఏఈఓ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి సస్యరక్షణపై సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

ప్రభుత్వ పనితీరుకు నంద్యాల ఫలితం నిదర్శనం

ఎ.కొండూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గత మూడు సంవత్సరాలుగా నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేయడం మూలంగానే ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని, జగన్ ఎన్ని ఆరోపణలు చేసినా నమ్మలేదన్నారు. ఈవిజయంతో పార్టీ మరింత ఉత్సాహంగా ముందుకు వెళుతుందని, గెలుపు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, మునియ్య, తదితరులు పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న అలవాల రమేష్‌రెడ్డి

సుందరయ్య కాలనీలో గణనాధుడి ఊరేగింపు

కోలాహలంగా గణనాధుడి నిమజ్జనం

తిరువూరు: గణపతి నవరాత్రోత్సవాలు పురస్కరించుకొని స్థానిక సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుడి విగ్రహానికి సోమవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో ఆదివారం రాత్రి సిద్ధిబుద్ధి సమేత గణనాధుడి కల్యాణ వేడుకను నిర్వహించారు. కాలనీలోని మహిళలు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా ఆలంకరించిన వాహనంపై గ్రామంలో ఊరేగించి వైభవంగా నిమజ్జనం చేశారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

తెలుగు భాషపై క్విజ్ పోటీలు

తిరువూరు: తెలుగుభాష వారోత్సవాల ముగింపు పురస్కరించుకొని తెలుగుభాషా వికాస సమితి, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు భాషపై క్విజ్ పోటీలు నిర్వహించారు. సోమవారం మండలంలోని గానుగపాడు మండల పరిషత్ పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. తొలుత గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలుగు భాష వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధి యం.రాంప్రదీప్, పాఠశాల హెచ్‌యం శేషంరాజు, తదితరులు పాల్గొన్నారు.

సాధనతో అసాధ్యం సుసాధ్యం

తిరువూరు: విద్యార్థులు ఒక లక్ష్యంతో సాధనచేస్తే అసాధ్యాలు సుసాధ్యాలు అవుతాయని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ట్రైనింగ్ జిల్లా ఆఫీసర్ చాగంటి ప్రభాకరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎల్ఆర్ ప్రతిభ డిగ్రీ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అప్పుడే ఆయా అంశాలపై మనకు పట్టు లభిస్తుందని ఆయన అన్నారు. పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

తిరువూరు: మండల పరిషత్ కార్యాలయంలో వివిధ కార్పొరేషన్ల రుణాల మంజూరుకు బ్యాంకర్లు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరుకాగా ఆయా బ్యాంక్‌ల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు, స్క్రీనింగ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 00421

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 9985489452

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 98498 25565